మేధాదక్షిణామూర్తయేనమః.

శ్రీ శంకరవిజయము

(మాధవీయమగు "సంక్షేపశంకరవిజయము"న కాంధ్రీకరణము)

ఇది

భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మ

ప్రణీతము.

—:•:—

బందరు

నేషనల్ ముద్రణాలయమునందు ముద్రితము.

1931

కాపీరైట్ రిజిస్టర్డ్]

31338
3-1-71

విజ్ఞప్తి

శ్లో॥ ఓం నమః ప్రణవార్థాయ। శుద్ధజ్ఞానైకమూర్తయే।
నిర్మలాయ ప్రసన్నాయ। దక్షిణామూర్తయే నమః॥

శ్లో॥ మూకం కరోతి వాచాలం। పంగుం లంఘయతే గిరిం।
యత్కృపా తమహం వందే। శంకరాచార్య సద్గురుం॥

శ్లో॥ నారాయణ సమారంభాం। శంకరాచార్య మధ్యమాం।
అస్మదాచార్యపర్యంతాం। వందే గురు పరంపరాం॥

గుణక్షీర గ్రహణచణులగు సుమనఃపరమ హంసలారా!

మాచల్లపల్లి సంస్థాన విద్వద్వతంసులై యుండి యిప్పుడు కీర్తిశేషులయిన సర్వజ్ఞమూర్తులును మహాతపోనిధులునగు బ్రహ్మశ్రీ అద్దేపల్లి సోమనాథశాస్త్రిలవారు మాధవీయమగు శంకరవిజయము నందెక్కు డభిమానము కలిగి యున్నద్దాని నిజాశ్రితులచేఁ బఠింపఁ జేయుచుండుటఁ బ్రథమమున నది చూడ నాకవకాశము కలిగె. ఆ కోశము సంపాదించి యందలి విషయములు సంగ్రహించిన కొంత కాలమునకు శ్రీ సద్గురువర భూరికరుణాప్రసారమున దానినాంధ్రీకరించు సాహసమొంతుదయించె. రసాలంకృతి నియమాదివిరహితమైయును శివగురుస్తవము వాఙ్మనఃకర్మంబులఁ బూతంబులఁ జేసి నన్నుఁ గృతార్థుం జేయునను నమ్మికతో సాక్షాచ్ఛంకరులై యగు శ్రీ జగద్గురువర్యుల సచ్చరిత్రమును శ్రీసర్వేశ్వర ప్రేరణమున వ్రాయఁబూనిన నన్నుఁ దత్కృపా ప్లవమూరు వత్సరములకు నాపూనిక సంద్రపుటొడ్డునఁ జేర్చెను.

నాకు లజ్జాభయంబులు మెండు. నేనిది వ్రాయుతఱి నేరికైనం జూపిన నేమగునోయను లజ్జయును నేమందురోయను భయం

గిన ధార్మికాగ్రణుల కెంతయుఁ గృతజ్ఞతా పూర్వకాభివందనము లర్పించువాఁడను. మఱియునుమునుముందుగనె గ్రంథమూల్యము నొసంగి ముద్రాలయాధికారులవలని జాలమెల్లనోర్చి వేచియున్న మిన్నల క్షమయుం బ్రశంసార్హము.

ఈ గ్రంథమునలోపము లింకేవియున్న నవి శ్రీవిద్యారణ్య గురు వరేణ్య గ్రంథస్థములని కాని యింకన్యములని కాని కోవిదులెంచక యజ్ఞుఁడనగు నావిగనెభావించి నన్ను మన్నించెదరు గావుత. ప్రమాదికములగు దోసఁగుల నేరైననాకెఱుక పఱచిన-చో వినయ పూర్వకముగ గ్రహించి వానింబునర్ముద్రణమున సవరించికొని యట్లు తెల్పినవారియెడ నిరంతరముఁ గృతజ్ఞుఁడ నయ్యెదనని మనవి చేయుచున్నాఁడ.

చ॥ దోసఁగులుగల్గు-చోఁ దొలఁగఁ ♦ ద్రోసిగొనంబులు గల్గనేనిసం।
తసమునఁ గైకొనన్బుధవ ♦ తంసములారా ! మిమున్భజింతు ని
ద్ది సుమతులైనవారలకు ♦ డీటగుబాటయెకాదె? భవ్యకో
శసమితి ధాత్రినిల్పుట ల♦ సద్దయవిజ్ఞులు సూచినంగదా !॥

ఇట్లు
విద్వద్విధేయుఁడు
భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మ.
గ్రంథకర్త

మోపిదేవి
కృష్ణామండలము
1 జూలై 1931 సం॥

శుద్ధపత్రము.

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
2	14	షన	సను
3	1	యోబి	యోధి
7	10	నొప్వ	నొప్పు
9	11	ర్మ్రవత	ర్మాప్తు
9	18	గాఁగ	దాఁగ
9	28	న్వితను	న్వర్తిత
10	11	త్రిముల్	త్రియై
10	18	ణాన్యా	ణస్థా
17	22	దున	దుఁడ
21	15	ట్యాగ్రి	ట్యగ్రి
23	5	నీవ	నీద
28	26	నసుం	నిసుం
32	18	ధ్య	ధ్య
38	4	షాల	శూల
38	7	నొప్వ	నొప్పు
42	4	యుక్త	యుక్త
45	1	దను	దను
46	17	త్నూతా	త్నూత
50	20	చ్చుగ౯	చ్చుఁగ౯
50	22	యూలుఁ	యులుఁ
51	11	నంగ	సంగ
51	15	మె	లో
56	20	విపు	లిపు
65	22	కధ	కథ
67	18	రవ	రర
71	4	ణ్యమై	ణ్యమా
72	16	రణు	రను
76	1	వనా	గణా
76	18	తో౯	తా౯
77	17	దీక్షా	వీక్షా
80	26	నీరవా	నీరధ
83	12	న్వీత్త	న్వీత్వ
91	8	వేశ్మాం	వేశాం
95	2	ధుల్యం	ధున్యం
95	4	రహిన్మ	రహోత్థ
98	1	జ్ఞాను	జ్ఞాన్య
98	18	శితు	శిత
102	12	నఘ!	నఘు
104	24	నొప్ప	నొప్పు
108	10	జన	నిజ
112	4	వంతు	పంతు
113	21	త్తమ	త్తను
116	18	లంగాం	లగ్నాం
116	19	తర	కర
117	5	ల్పొదు	ల్పొడు
121	5	డయ్యు	డయ్యో
125	19	నభా	నఖా
125	24	చయా	యూతా
129	2	సరో	శిరో
129	10	నమ్మ	యమ్మ
130	13	పథి	సుధ
135	14	తాలా	తారా
141	5	బాలిత	బావిత
141	26	క్షుఁద్దె	క్షుద్రై
144	1	దనునం	దనువం
144	16	కలి	కవి

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు	పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
145	24	తిరయు	తియు	213	5	నత	సత
147	17	దిప్ట	దేనో	215	25	బల	బిల
152	6	గరంగ	గరిగ	216	19	బఊపె	బఊపి
153	11	క్మ్రంబై	ర్త్రంబై	219	7	తిగ	తిగు
156	26	తార	తాప	224	1	నగ	గన
160	2	డాల్చ	బోల్చ	234	18	ధపు	ధింపు
161	7	క్షిని	క్షీణిం	234	27	యొద	యొఃద
161	15	యనం	యనుం	236	18	నెంద	నెంద
163	25	శిత	శిత	239	4	దతీ	దిపీ
163	25	జయ్యాన	జెచ్చర	243	28	నము	ననము
165	22	దతి్ర	రతి్ర	247	25	మహా	గహా
174	23	జిన	జన	250	6	గానన	గాన
175	18	తాశయు	తాతిశయ	256	7	జాగుగా	బాగుగా
175	18	యంబు	యము	257	15	దేహ	గేహ
175	25	నుసు	నసు	258	4	జ్ఞాన	జ్ఞాత
178	3	దాని	భావి	260	3	ంద్ర్ధ	గేహ
182	26	జెవ్పి	జెప్పి	263	23	సందియ	సంతస
183	15	నూను	నూర్ధ్వ	268	27	నార	సార
191	17	లవె	లవ	270	5	రంభి	రంబి
192	2	టెష్టా	చెష్టా	274	15	ంబాసుర	న్మృద్యము
195	25	పార్ధ	పారార్ధ	277	14	శ్వ	విశ్వ
197	18	పర్ణం	పర్ణత్రం	277	17	తత్త్వం	దత్త్వం
198	12	ప్రిదు	ప్రిధు	278	5	రత్వ	రత
199	9	మన	మద	279	28	శువ	శున
199	17	కయ	కరయ	280	28	మాక	మాక
200	9	సాధు	సాధు	283	2	కగు	తగు
203	9	నల్ల	యల్ల	284	10	రుది్ర	రుద్రి
208	1	త్సించు	త్సింతు	288	14	ధరలు	ధరులు
209	18	తోర్ధ	తోర్ధ్వ	288	21	చెడు	చెదు
210	1	ణుండ	ణమ	292	23	వేవేగ	వేలేగ
210	25	గడు	గర	292	26	నంత	నెంత
211	17	హిమ	హాము	296	6	ఫులగ	ఫుంగ
212	10	దటం	దటుం	297	8	నన్న	వాండే

పుట	పఙ్క్తి	తప్పు	ఒప్పు
300	2	కను	జగు
300	3	మయి	మయూ
304	22	లక్ష్మ్ర	లక్ష
322	1	దండ	దంత
323	5	నడి	సండి
324	21	ముల	బలము
329	20	ల్కుచు	ల్కుడు
335	24	నవ	నావ
342	26	ఘూతు	విఘూతు
347	11	మృన్న	మూత్రన్న
348	21	నెపు	నెప్పు
348	24	నెప్పు	నొప్పు
358	25	ప్రితీ	ప్రిలీ
359	3	ధృతి	ఘృతిం
359	7	న్సె	నె
362	14	డండ	డంగ
370	17	టెంచ	టెంచి
375	11	దత	దద
383	21	దాగ్జ	వాగ్జ
386	27	నాద్య	నాది
387	27	చినరి	చిసారినం
389	9	దేశ	వేశ
389	11	నొక	నొకొ
390	12	ప్రమ	ప్రమ
391	6	నంభ్రి	సంభ్రి
391	17	శ్రోవు	శ్రోవులు
392	19	భాగ	భాగ్య
396	26	నొ	నెంచనొ

ఆంధ్రీకృత శంకరవిజయమును గూర్చి

పండితాభిప్రాయములు

40 ఏండ్లనుండి శ్రీశంకర ప్రతిష్ఠలెన్నియో చేయించి తద్విజయధ్వజమును వ్రాయించి యీగ్రంథపీఠికయం దెన్నఁబడియున్న

1. శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మానందసరస్వతీ స్వాములవారు — కాశీ.

నాదెళ్ల పురుషోత్తమశాస్త్రులుగారికి ... మీ ఆశీర్వచన పాత్రుఁడగు భమిడిపాటి వేంకట సుబ్రహ్మణ్యశర్మగారిచే రచింపబడి మీ కుమారునిచే పరిశోధింపబడి శ్లాఘింపబడిన శ్రీమచ్ఛంకరవిజయ గ్రంథరాజమును పంపినందులకు నేను మిగుల సంతసించి నాశక్తికి దగినటుల నభిప్రాయము వ్రాసిపంపుచున్నాను... ఇహపరసాధనమగు గురుభక్తి నభివృద్ధినొందించుటకు అద్వైతవిశిష్టాద్వైతద్వైతమతాచార్యులు క్రమముగా నవతరించిరి. ఆంధ్రులుమాత్రము తమ మతోద్ధారకులగు శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యులవారి దిగ్విజయ చరిత్రమును పఠించుట, తన్మూర్తిని పూజించుట, తద్వర్ధంతిని జరుపుట మాని గురుభక్తికి దూరులయిరి. ఈకొఱతను దొలగించుటకై పూర్వము కొక్కొండ వేంకటరత్నశర్మగారు ఆంధ్రమున వచనకావ్యముగ రచియించి సంస్కృతభాషానభిజ్ఞులకు మహోపకారమును జేసిరి. ప్రకృతమున భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు గురుభక్తితో శ్రీమచ్ఛంకర విజయమును మృదుమధుర వాగ్భరితముగ పద్యాత్మకముగ రచియించి ముద్రింపించిన గ్రంథమును జూచి మిగుల నానందించినవాఁడనై శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యానుగ్రహమున చతుర్విధ పురుషార్థసిద్ధి నొందుగాతమని యనేక నారాయణ స్మరణములను జేయుచున్నవాఁడను.

గ్రంథకర్తృ విద్యాగురువులు

2. శ్రీ కప్పా వేంకటేశ్వరశాస్త్రులుగారు — అనంతవరము.

నేను మీ గ్రామము వచ్చినప్పుడిందలి ప్రథమాశ్వాసమును సాకల్యముగా జదివితిని సంప్రదాయశుద్ధమైన యాంధ్రీకరణమునకు మృదుమధురమైన గ్రంథశైలికి నానందించితిగాని కవితారచనయందు నూతనప్రయత్నము కలవాఁడవగుటచే శాస్త్రార్థ ఘట్టముల నెట్లు రచింపగలవోయని యనుకొంటిని. ఇప్పుడు కొన్ని ఘట్టముల జూచితి. సంస్కృత శంకరవిజయమున నున్న సర్వవిషయముల చక్కఁగ దెలిగించుచు నచ్చటచ్చట వ్యాఖ్యానమున విమర్శించిన విశేషములగూడ నీగ్రంథమున రచించుటచే నీశంకరవిజయము విద్వదామోదపాత్రమై యాంధ్రదేశమునకు మహోపకార మొనర్పగలదనుట యతిశయోక్తి కాజాలదని తలంచుచున్నాఁడను.

సరసచతుర్విధ కవితాసామ్రాజ్య ధురంధరులు

3. శ్రీ నాదెళ్ల పురుషోత్తమశాస్త్రులుగారు — మచిలీపట్టణము

ఉత్సాహము- పూర్వపుణ్యమునను గవిగఁబుట్టి మొట్టమొదటనే। సర్వపూజ్యమైన మేటి శంకరార్యచరితఁ దా। నిర్వహింప బుద్ధిపుట్టనెగ్గ నారచోద్యమా। సర్విశుభసుఖంబులందుదుండు వంశవృద్ధితోన్॥ కం॥ ఆరంభకవనమైయును సారంబు సలక్షణతయు సాహిత్యంబు। న్నారాశుద్ధియు నోరుపు। మీఱంబనిపూర్తి సేఁత మేల్మేలననా॥ తే-గీ॥ భమిడిపాటి సుబ్రహ్మణ్య బాలకవిర। చితము శంకరవిజయ మంచిత ముచితము। తనరుఁదత్కృతి యాచంద్రతారకముగ। నశెడు నాదెళ్ల పురుషోత్తమాఖ్యుఁ డాస్థ॥

శ్రీకింకవీంద్రఘటాపంచాననవిద్వత్కవి బాలకలానిధిబాలసరస్వతీశతావధానులు

4. శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రులుగారు — కడియము.

భవద్విరచిత శంకరవిజయము నక్కడక్కడఁ జదివినాఁడను. చక్కని ధారకలిగి యున్నది, ప్రథమ ప్రయత్నమైనను లాక్షణిక సమయానుసారిగా హృద్యముగా నుండుట మిక్కిలి ప్రశంసనీయము. అందు మొదట చిరంజీవి మా దక్షిణామూర్తి వ్రాసిన పీఠిక సవిమర్శముగాఁ బ్రత్యక్షర పరిశోధనముగాఁ జదివినాఁడను. గ్రంథమునందలి విశేషావిశేషములనుగూర్చి యతఁడువిస్తరించి వివరించినాఁడు. కావున నితరులద్దానిం గుఱిచి వివరింపఁబనిలేదు. భగవంతుఁడు మీకిట్టి సద్గ్రంథరచనకుఁ బ్రోత్సాహకుఁడై యాయురారోగ్య భాగ్యప్రదాతయగుఁగాక

వైయాకరణశిరోభూషణులు, మహామహోపాధ్యాయులు

5. శ్రీ తాతా సుబ్బారాయశాస్త్రులుగారు — విజయనగరము.

తాము రచించిన యాంధ్రశంకరవిజయగ్రంథము ననేకభాగముల ముఖ్యముగ శాస్త్రచర్చలు కలవానిని జూచితిని, అట్టి విషయమును సంస్కృతమున రచియించుట శ్రీ మాధవాచార్యులవారికే తగియున్నది. ఆవిషయములలో దమరు సిద్ధాంతభంగము రాకుండ నాంధ్రీకరించి నందులకు మిగుల సంతసించితిని. కావ్యరూపమున శాంకరసిద్ధాంతమును వెలువరించు గ్రంథమాంధ్రమున లేదు. ఆకొఱతనుదీర్చి తమరాంధ్రభాషా సేవను జేసినందులకు కృతజ్ఞుడను. విషయ కాఠిన్యమును బట్టి కొంతవఱకు నారికేళపాకముగా నున్నను విషయపరిజ్ఞానము గల వారికి సంతోషదాయకముగా నుండునని నావిశ్వాసము. తమరీవిధముగ నింకను ఆంధ్రభాషాసేవ చేయునట్లు భగవంతు డనుగ్రహించుగాక.

కుమారాభ్యుదయాంధ్ర వాల్మీకిరామాయణాద్యనేక గ్రంథకర్తలు,

6. శ్రీ వావిలికొలను సుబ్బారావుపంతులుగారు — చుండూరు.

తమరు నాయందలి యనుగ్రహమునఁబంపిన భవద్విరచిత శ్రీ శంకరవిజయము శిరసావహించి గ్రహించితిని. ఇట్టిగ్రంథ మాంధ్రులకత్యంతావశ్యకమై

గవర్నమెంటు గరల్సుహైస్కూలు పండితులు, వైయాకరణులు

10. శ్రీ కొత్తూరి వేంకటశాస్త్రులుగారు—మచిలీపట్టణము.

కం॥ శంకరపదకమలార్చన। సంకలితా భమిడిపాటి సత్కులజాతా। వేంకట సుబ్రహ్మణ్యా। శంకరవిజయానురచన సఫలసుజన్మా॥ చ॥ పరమపవిత్రమై కలుషభంజకముం బరిశుద్ధముమ్మనో। హరమును నౌచు గాంగఝరమట్లు లెసంగదు తావకాంధ్ర శం। కరవిజయాఖ్య సత్కృతిప్రగల్భ కవీశ శిరోవధార్యమై। వరలును భవద్యశోవిశదభానురచంద్రికలాకలాపమై॥ ఉ॥ మూర్తిని గొన్న వేదతతిం బోలెడు శంకరుగాథ బుద్ధివి। స్ఫూర్తి మతంబులున్ విబుధపూజ్యుఁడు మాధవునాద్యసత్కృతిం। గీర్తితరీతి దానిఁ దెలిఁగించిన యంశముఁ దెల్పదక్షిణా। మూర్తిసుధీంద్రసంగ్రథితముం గన నచ్చెరువయ్యెఁ బీఠికన్॥ ఆ॥వె॥ కుందనమునఁ బొదుగ నందమౌ కురువింద। కందళంబుభంగిఁ గ్రాలుచుండు। ఘనమనీషి రంజకంబైన పీఠిక। భవ్య తావక ప్రబంధమునకు॥

గీర్వాణాంధ్రపాఠశాలాసాహిత్యోపాధ్యాయులు, శతావధానులు

11. శ్రీ అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రులుగారు—కొవ్వూరు

సంస్కృతాంధ్రభాషా రచనలు జటిలముగఁగూడ శంకర విజయము తెలుఁగుసేఁత తెలుఁగువారికుపయుక్తమగుపని. మహాపురుషులగు శ్రీజగద్గురు శంకరాచార్యుల వృత్తాంత మీపొత్తమునం జేసి యాంధ్రలోకమున మిగుల వెల్లడి గాంచును. శాస్త్రీయసందర్భములతోఁ గూడిన దీనిని దెలుఁగునవ్రాసి శ్రమపడిన యీకవివర్యు లాంధ్రుల కృతజ్ఞతకుఁ బాత్రులని నాయాశయము.

బ్రహ్మాండపురాణాది గ్రంథకర్తలగు కావ్యసత్కృతితీర్థ బిరుదాంకితులు

12. శ్రీ జనమంచి శేషాద్రిశర్మగారు — కడప.

తమరు దయాపూర్వకముగా నంపిన శ్రీశంకరవిజయమును బరమాదరమున శిరసావహించి ధన్యుఁడనైతినని తలంచుచు నాయెఱింగిన తావులఁ బఠించితిని, బ్రహ్మశ్రీ నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారి పీఠికయుఁ బఠించితిని. బ్రహ్మశ్రీ భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు శ్రమించి యాంధ్రీకరించి రనుట నిస్సంశయము. పరివర్తనము నాయెఱింగినంతవఱకు బాగున్నది. కొన్ని తావుల మూలార్థమును బెంచియుఁ గొన్నితావుల సంగ్రహించియుఁ దెనిఁగించిరి ఇది సనాతనాచారము. ఏయేతావుల విస్తృతముగా వ్రాయవలయునో ఎందెందు సంగ్రహింపవలయునో కవిహృదయమె యద్దానిని నిర్ణయించుకొనును. కవిత్వము ముద్దులు మూటగట్టుచున్నయట్లున్నయది. శైలి సులభముగానున్నది. ఎందో సమాసభూయిష్ఠముగానున్నను, ప్రాయశఃసర్వజన సుబోధముగా నున్నదని నా దృఢవిశ్వాసము. ఇక్కార్యమొనరించి గ్రంథకర్తగారు ధన్యులైరి. ఇట్టి యుత్తమగ్రంథముల రచించుమహాభాగ్యమీ గ్రంథకర్తలకుం గల్గినది. అదియే వీరు ధన్యులని వేనోళ్లఁ జాటుచున్నది. ఇఁక నిందలి పీఠికఁగూర్చి:— బ్రహ్మశ్రీ

శాస్త్రిగారు చక్కని పీఠిక వ్రాయించిరి. గ్రంథమును పలుసారులు పఠించిరి. విశేషాంశములం బరికించిరి. మంచి శైలితో వ్రాసిరి. శ్రీశంకర భగవత్పాదులవారింగూర్చి యనేకాంశములం దెలిపిరి, ఎల్లరు కృతార్థులు గావలయునను వీరి సంకల్పము ఫలించునదియె. మతముల సంగ్రహించి తెలుపు తావుల వీరి నిష్పక్షపాతిత్వము స్పష్టమయ్యెను. గ్రంథమునకీపీఠిక యనుకూలముగాఁ గుదిరి బంగారునకు వెలిగారమునకుఁగల సంబంధమును స్మరింపఁజేయుచున్నది. ఇంక శ్రీశంకరాచార్యుల జననకాలనిర్ణయమున ననేకసంశయము లున్నవి. వేను పడినంతవఱకు వీరు మంచిమార్గము నవలంబించిరి. అంతకంటె శ్రమంపడ వలనుపడదని నేనెఱుంగుదును. ఈగ్రంథ మాంధ్రమండలముల వ్యాపించి గురుభక్తి నెలకొల్పుఁగాక.

భోగీశ్వర సత్యవత్యుపాఖ్యానాద్యనేక గ్రంథకర్తలు,

13. శ్రీమల్లంపల్లి మల్లికార్జునారాధ్యులుగారు — పుల్లేటికుఱ్ఱు.

కం॥ వేంకటసుబ్రహ్మణ్యుల । శంకరవిజయంబు మిగుల సంతసమొసఁగెన్।
శంకరకృప నానూర్య శ్రీ । శాంకం బకళంకమగుచు నలరు జయమునన్॥
కం॥ శంకరుఁడా! కృతినాథుఁడు । శంకరవిజయం! కృతికి సంజ్ఞ పయమా।
శంకరవిజయంబా! భళి । వేంకటకవి పుణ్యమేమొ చేర్కొనవశమే?॥
తే॥గీ॥ సరసపదసద్గుణాంచిత సాధువృత్త। సకలశుభలక్షణోపేత సత్స్వభావ।
భమిడిపాటి వేంకటకవి బ్రహ్మకవిత। అరయ నెవ్వారినలరింప దవనిసహహా?
తే॥గీ॥ దక్షిణామూర్తికృపఁజూచి తగినపీఠ। మునఁబ్రతిష్ఠించె మీకవితనుఁగవీంద్ర।
కృతివిభుఁడుగూర్మి మీకు మీకృతికు మీరి। కాయురైశ్వర్యవృద్ధులనమరఁగూర్చు
శ్లో॥ అస్మాకమపి యుష్మాకం। దేశికాః పురుషోత్తమాః। తత్ప్రసాద లవో భూయో
భూయో భూయాదభీష్టదః॥

నాగరఖండాద్యనేక గ్రంథకర్తలు, అభినవసరస్వతీ పత్త్రికాధిపతులు,

14. శ్రీజానపాటి పట్టాభిరామశాస్త్రులుగారు — జానపాడు.

తెనిఁగించిన మీ శంకరవిజయము మాయభినవసరస్వతీ కార్యాలయము నలంకరించినది. అత్యంతశ్రద్ధతో శ్రీమేధాదక్షిణామూర్తిశాస్త్రిగారి పీఠిక సమగ్రముగఁజదివి పదింటికి రెండుపుటలు చొప్పున గ్రంథమంతయుం జదివితిని. తర్కమీమాంసాదిశాస్త్రపరిచయముతోఁ జక్కని సాహిత్యముతో నవగాహన చేసికొనఁదగిన విద్యారణ్యకృత శంకరవిజయమును సరిగా నాంధ్రీకరించియు విజ్ఞప్తిలో మీరుచూపిన వినయమున కచ్చెరువందితిని. “నమంతి సంతస్త్రైలోక్యాదపి లబ్ధుం సమున్నతి” మను నభియుక్తోక్తి మీయెడ బాగుగాఁబట్టినది. మీగ్రంథములో నాకు దోషములై కనుపట్టినవికావు. మీగ్రంథమునకు మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారి పీఠిక మఱింతవన్నెఁదెచ్చినది. శ్రీశాస్త్రిగారి పిత్ర

పాదులగు పురుషోత్తమశాస్త్రులవారి సహాయముంగూడ నీతద్గ్రంథరచనయందు మీకుండవచ్చును. కనుకనే వారి యద్భుతోత్తరరామాయణముం బోలియు న్నట్లు కనఁబడెడిని. వేయేల? మీగ్రంథము భాగవతాదులంబోలె సామాన్యులగు చదువరులకు వేగముగా సుబోధమగు నడకగలదిగావున్నను ఛందస్సాహితీ ధురంధరుల కత్యంతామోదము గలిగించుటకు సంశయముండదని నాతలంపు.

మహారాజ కళాశాలాంధ్ర గీర్వాణోపాధ్యాయులు దేవవ్రతచరిత్రాది కర్తలు

15. శ్రీ మేడేపల్లి వేంకటరమణాచార్యులవారు — విజయనగరము.

మయాయంగ్రంథ ఆమూలాగ్రం మాతృకాంనికటేనిధాయాపాఠి. మాతృకామనుసరత్యాంధ్రీకరణమితిమే నిశ్చయః. కవితాశైలీ సంస్కృతపదభూయిష్ఠానిర్దుష్టాచ. విచిత్రాపిస్థాలిత్య గంధోకుత్రాపిన దృశ్యతే. బృహదుపాధి పరీక్షార్థం పఠనీయేషు గ్రంథేష్వయమగ్ర్య తమ ఇతిమేమనీషా.

గీర్వాణాంధ్రకవివరులు బహుగ్రంథకర్తలు విమర్శకులు న్యాయవాదులు.

16. శ్రీనాగపూడి కుప్పుస్వామయ్యగారు బి.ఏ.—తిరుపతి.

భవద్విరచితాంధ్ర శంకరవిజయమున నందందుఁగాంచి యంచితామోదమానసుండనయితి. కైతనేఁతకిది తొల్లిటి జతనంబని మీరు వ్రాసినారు కావునఁ బ్రథమకవిత్వమే యిట్లు సొంపుగా నుండ నుత్తరకాలంబున మీరచన లెంతటిప్రౌఢముగానుండునో యెఱుంగరాదనితోఁచెడు. మీకవిత్వము ధారాళంబగు ధారాశుద్ధిగలిగి లలితప్రౌఢరచనల నొప్పారుచున్నయది. అందందు మనోహరములగు వర్ణనలును జిత్రరచనలును గానంబడియెడు. కేవల శాస్త్రచర్చావిషయకములగు పట్టులును యథామూలంబుగ నాంధ్రీకరింపఁబడినవి. కవి వతంసులగు శ్రీనాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రులుగారు వ్రాసిన పీఠిక నిష్పక్షపాతముగాను సమంజసముగాను నున్నది. నవలలు మొదలగు పొత్తముల మొత్తములు కుప్పలుగానుప్పతిల్లు నిక్కాలంబున నీగ్రంథము కథ్యమానవిషయములంబట్టియు నురుచిరశైలింబట్టియుఁ జీకికాకారులు నుడివినవడువున నుత్తమకావ్యములలో నొకటిగ నెన్నఁదగియున్నది. కవిత్వశక్తితో నీశ్వరగురుభక్తి యొదవుట మేలిపసిండికి నెత్తావి యమరినచందమునఁ గొమరారు.

చ॥ సరసపదార్థసంగతుల సంస్కృతభాషను జెన్నుమీఱు శం। కరవిజయంబు ప్రౌఢతరకావ్యము దానినెఱుంగు టెంతొదు। ష్కరమయిన న్మనోజ్ఞమగు శైలిని బండితులాదరించున। ట్లరుదుగ దాని మీరలిటు లాంధ్రనుసేఁత నుతింపఁగాఁదగుఁ॥ చ॥ మతిఁదలఁపంగ నబ్బురమమందముగా నొదవుంగవిత్వని। ర్మితికిది యాదియత్నమని మీరువచించెదరట్లులైయుఁ బం। డితజనసమ్మతంబుగఁ బటిష్ఠత మీఱఁగఁ గావ్యమున్రచించి। చితిరి బుధుల్ప్రమ న్వినుతిసేయఁగఁబోలును నాంధ్రమున్గృతిన్॥ శా॥ అద్వైతభ్రాంతితమః ప్రభాకరము భక్తవ్రాత మోహాపహ।

ద్వైతజ్ఞాననిధిసద్మంబు భవబంధచ్ఛేద దక్షంబరీ। తాప్రతంబాతిణహరంబుశంకరగురు ధ్యానంబు మీరెంతయుం। జేతఃప్రీతిగవార్చిసి తత్కథలవాసిం గాంచి నారిమ్మహిన్॥ కం॥ దురితాజ్ఞానతిమిరభా। స్కరమపవర్గప్రదంబు శంకరభగవ। చ్చరణస్మరణము తద్గురు। చరితాఖ్యానంబుగూర్చు సకలశుభంబుల్॥ కం॥ శంకరమును సంస్కృతి నా। శంకరమును నైన గురుని చారిత్రంబు। న్నంకరపదపంకజముల। కంకితమొనరించుటది సమంచితమకదా॥ కం॥ దిటవున శంకరవిజయము। బటురచనలనుడివి భమిడిపాట్యన్వయ ధూ। ర్జటిపదభజన నిరత వేం। కటసుబ్రహ్మణ్యానామ కవి కృతియయ్యెన్॥

శ్రీ గౌరాంగ రామకృష్ణ పరమహంసచరిత్రాద్యనేక గ్రంథకర్తలు

17. శ్రీ కూచి నరసింహముపంతులుగారు బి.ఏ.ఎల్.టి. పిఠాపురము.

తమరు దయతో నంపిన యాంధ్రీకృత శంకరవిజయమందినది. అనారోగ్యస్థితిలో నుండుటచేతఁ దమగ్రంథమచ్చటచ్చటఁ గొన్ని పద్యములుమాత్రమే చదివి చూడఁగలిగితిని. ఇది తమ ప్రథమప్రయత్నమయినను నేఁజదివిన పద్యములలోని కవితాధార చక్కఁగాను హృద్యముగాను నున్నది.

సంగీతసాహిత్య కవితాపారీణ వేదాంతభావ్యభావనా పరాయణ వాగ్గేయకారక బిరుదవిరాజితులు, శంకరకథాదిగ్రంథ రచయితలు, న్యాయవాదులు,

18. హరి నాగభూషణముగారు బి ఏ. — మచిలీపట్టణము.

బ్రహ్మశ్రీ భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు విరచించిన శ్రీశంకరవిజయ మటనట నవలోకించితిని. ఇయ్యది మాధవాచార్య కృతమున కనువాదము. శ్రీవిద్యారణ్యాపర నామధేయులగు శ్రీమాధవాచార్యులు శ్రీశంకరాచార్య నపరావతారముగ నెఱుంగఁబడు మహామహుఁడు. ఉత్తమకావ్య నాటకాలంకార విద్యాభ్యాసకులు పఠించి యత్యుత్తమ సాహిత్యసంపద నందుటకును పౌరాణికులు పురాణంబుగఁ బఠనశ్రవణములొనర్చి కృతకృత్యులగుటకును ముముక్షువులు గురుకథాముఖంబున సమస్తవేదాంతసిద్ధాంతములఁ గరతలామలకంబులొనర్చికొని స్వస్వరూపానందావిర్భావ భాసమానులగుటకునుశ్రీమాధవాచార్యులు సంస్తూయమాన శయ్యాపాకంబులతో శాస్త్రవిషయంబులను బ్రదర్శించుచు శ్రీశంకరవిజయగ్రంథమును రచించి లోకసంగ్రహ మొనర్చియుండిరి. ఇట్టిగ్రంథమాంధ్రీకరించుటయన్న సామాన్యమేధావులకగు కార్యంబుగాదు. ఇట్టిచోఁ బనిఁబూని గ్రంథమంతయు నిర్వహించుట ననేకవిధంబులఁ బ్రస్తుతిఁజేయఁదగియున్నది. సామాన్యదురవగాహంబగు నిది పరివర్తనమొందుట యాస్తికులకు మిగుల సంతోషావహమే. దీన శ్రీమజ్జగద్గురుని దివ్యచరిత్ర మందఱును బఠించి కృతార్థులుగాఁగలరు. ఈగ్రంథరచనమును గూర్చియు శైలి మున్నగువానిం గూర్చియు గ్రంథపరిశోధకులును బీఠికారచయితలు నగు బ్ర॥ నాదెళ్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారు విపులముగఁ జర్చించి న్యాయవిమర్శనముఁ గావించి

శ్రీకృష్ణ భారతకర్తలు, బహుప్రబంధరచయితలు కవిసార్వభౌమ బిరుదాభిరాములు.

20. శ్రీశ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిలుగారు—

రాజమహేంద్రవరము.

ఇది శ్రీవిద్యారణ్య మాధవాచార్య కృత శంకరవిజయమున కాంధ్రీకరణము. బ్ర. భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్యశర్మ ప్రణీతము, పదియాశ్వాసముల పెద్దగ్రంథము. దీనికి బ్ర. నాదెళ్ళ మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారు మంచి పీఠిక వ్రాసినారు. దాన నీగ్రంథ ప్రాశస్త్యము లోకవిదితముకాఁగలదు. నేనిం దక్కడక్కడఁ గొన్నికొన్ని భాగములు చదివినాఁడను. కవిత్వ మతిసులభమనికాని, అతికఠినమనికాని చెప్పుటకు వలనుపడదు. సమయోచితముగాఁ గూర్పఁబడినది. కవి వైదికసంపత్తికల పండితవంశమం దుదయించినవాఁడగుట చేతను సంస్కృతము మిక్కిలిగాఁ జదివినవాఁడగుట చేతను సంస్కృత పదములే యిందుఁ దఱచుగా వాడఁబడినవి. ఇది గుణమెకాని దోషముకాదు. నేను నామొదటికవిత్వమం దిటులే వాడితిని. రానురాను దెలుఁగే ప్రాధాన్యము నొందె. ఇక్కవి కవిత్వము నిట్లేకావచ్చును. ఇందెక్కడనే నొక్కొకచో నతిస్వల్పదోషములున్నను, గవిత్వము మృదుమధురముగా మనోహరముగా నున్నదని చెప్పుటకు సందేహమక్కఱలేదు. సకల జగద్గురువైన శంకరభగవత్పాదాచార్యుని చరిత్రమిట్లు రచించుటంజేసి కవిజన్మము సార్థకమైనదని నేనిట వేఱ వ్రాయనవసరములేదు. నాకు నెన్నియోనాళ్ళనుండి శంకరవిజయము వ్రాయవలయునని సంకల్పము కలిగియున్నది. కాని సిద్ధింపలేదు. నేను రచింపకున్నను మావెలనాఁటి వైదికుఁడును, మాయాయజూకాన్వయ సంభవుఁడును, మాగోత్రసంబంధియు విశేషించి మాభావుకుల (నాదెళ్ల పురుషోత్తమశాస్త్రిలుగారి) ప్రియశిష్యుఁడు నగు నావాఁడు రచించి నాఁడుకావున నిది నేను రచించినట్లే సంతసించుచు నీగ్రంథము సర్వలోక సమాదరణీయంబై విరాజిల్లుఁగావుత మని కోరుచున్నాను.

ఉభయభాషాకవులు, విమర్శకులు,

21. శ్రీరాళ్లపల్లి అనంతకృష్ణ శర్మగారు—మైసూరు.

నా దెల్ల మేధాదక్షిణామూర్తిశాస్త్రిగారికి నమస్కారములు. నా విలంబమును మన్నింపఁగోరెదను. తాము నన్ను జ్ఞప్తియుంచుకొని దయతోఁ బంపిన 'శంకర విజయము' యోగ్యతయందు మాత్రమే కాక ప్రమాణమందును గొప్పది. ... చదివినంతలో శ్రీ వేంకట సుబ్రహ్మణ్యముగారికవితాధోరణి చాల ముద్దుగా నున్నది. ఆడంబరములును అవకతవకలును లేవు. ధారాళమైన నడక. సంస్కృతమునుండి ఆంధ్రీకరించుటయే చాల కడిఁది. అందును మాధవాచార్యులవంటి సర్వతంత్రస్వతంత్రుల గ్రంథములను దెనిఁగింపఁజేయివేయుట చిన్న సాహసము గాదు. శ్రీశర్మగారు ఈకార్యమును జాల సమర్థతతో ఓర్పుతో నిర్వహించినారనుటలో సందేహములేదు. ఇంతకన్న నెక్కువమీకు మనవిచేయఁజాలను. మన్నింపవేఁడెద.

అవధాని శిరోమణులు, గోష్ఠీవన మాహాత్మ్యాది ప్రబంధకర్తలు తర్కవ్యాకరణాది శాస్త్రప్రవీణులు,

22. మధ్వశ్రీ కాశీ కృష్ణాచార్యులుగారు—గుంటూరు.

బ్రహ్మశ్రీ భమిడిపాటి వేంకట సుబ్రహ్మణ్య శర్మాంధ్రీకృతమగు "శ్రీ శంకర విజయము" నాకడకు వచ్చి బహుకాలమైనది. గ్రంథమా, నన్నూటయెనిమిది పుటలు కలది. నేనా, ప్రత్యక్షర పరిశీలనముగాఁ జూడక అభిప్రాయమును సూచించు స్వభావము కలవాఁడను గాను. నాయవకాశమా, చాల తక్కువ. అందుచే నీయుత్తరమున కింత యాలస్యము పట్టినది. గ్రంథము నిర్దుష్టముగ మృదుమధురశైలిచే నలరారుచున్నది. గురువిషయకమగుటంజేసి యుభయలోక ఫలసాధకమనక తప్పదు.

మఱియు, శ్రీమేధాదక్షిణామూర్తి విరచితమగు పీఠికపయి నాధారపడియుండ నీగ్రంథమునం దెవరాదరణము చూపరు?

భమిడిపాటి వేంకటసుబ్రహ్మణ్య శర్మ

(శ్రీ మదాంధ్ర శంకర విజయ గ్రంథ కర్త)

విషయసూచిక

విషయము.	పుటసంఖ్య
ప్రథమాశ్వాసము.	
గురుస్తుతి	2
అవతారిక	4
కవివంశ వృత్తాంతము	7
షష్ఠ్యంతములు	10
శ్రీ శంకరు దర్శింప కైలాసమునకు దేవతలేగుట	12
శంకరుఁడు దేవతల కభయ మొసఁగుట	14
కుమారస్వామి భట్టపాదుఁడై సుధన్వుకడ బౌద్ధుల గెల్చుట	16
భట్టపాదుఁడు వేదమార్గస్థాపనకై గిరినుండి దూఁకుట	17
సుధన్వుఁడు బౌద్ధుల ప్రేరణ నుభయవాదులఁబరీక్షించుట	18
భట్టపాదు జయమునకు మెచ్చి రాజు బౌద్ధనిగ్రహ మొనర్చుట	19
ద్వితీయాశ్వాసము.	
కాలట్యగ్రహారస్థ విద్యాధిరాజవైభవము	21
శివగురు విద్యాభ్యాసము	22
దేశికుండు శివగురుం గార్హస్థ్యము గొనుమనుట	22
శివగురువు గురునితో గార్హస్థ్య మొల్లననుట	23
తండ్రి కొమరుని బుద్ధి మరల్ప నింటికిం గొంపోవుట	25
శివగురు వివాహ ప్రయత్నము	26
శివగురు వివాహ మహోత్సవము	27
శివగురుని గార్హస్థ్యము	30
శివగురుఁడు సత్పుత్త్రాభావమునకుం గుందుట	31
శివగురువు భార్యతో వృషశైలమున శివు నారాధించుట శంకరుఁడు శివగురునికి స్వప్నమున వరమిచ్చుట	32
సతీమణీ దోహదాభివర్ణనము	33
శ్రీ శంకర భగవత్పాదావతారము	35
శ్రీ శంకర శైశవాభివర్ణనము	37

తృతీయాశ్వాసము.

మాహిష్మతీ పుర వర్ణనము	42
మండన మిశ్రు వృత్తము	43
ఉభయ భారతీమండన మిశ్ర ప్రేమోదయము	44
మండనమిశ్రు జనకుడు కన్యావరణము పని పూనుట ఉభయభారతీ జనని జనక పర్యాలోచనము	46
మండనమిశ్రు వివాహ ప్రయత్నము	49
ఉభయభారతీ మండనమిశ్రు పరిణయము	51

చతుర్థాశ్వాసము.

శ్రీశంకర బాల్యాభివర్ణనము.	56
శంకర పితృవియోగము	57
శ్రీశంకరు గురు కులవాసము	60
శంకరుడు దరిద్రసతీ నిలయమునకు భిక్షకేగుట	61
ఆమలక గ్రహణానంతర లక్ష్మీ స్తవము	62
లక్ష్మీ సాక్షాత్కారము	63
శ్రీ శంకర భగవత్పాదాభివర్ణనము	65
తన్మహిమ వివరణము	70

పంచమాశ్వాసము.

శంకరుడు పూర్ణానది నింటిదరికి తెచ్చుట	80
కేరళప్రభుడు శ్రీశంకరు దర్శించి వినుతించుట	82
అగస్త్యాదిమునులు శ్రీశంకరు జూడవచ్చుట	85
అగస్త్యుడు శంకరావతార పూర్వోత్తరముగ్గడించుట	86
శంకరు నల్పాయువునకై వగచు జననినాశ్వాసించుట	87
శంకరుడు సన్న్యసింప జనని నొడఁబఱచినప్రకారము	88
శంకరకృతకృష్ణ విగ్రహోద్ధరణము	91
శంకరుడాశ్రమ లాంఛితుడై గోవిందతీర్థు సన్నిధికేగుట	92
గోవిందతీర్థుకడ శుశ్రూష	93
వర్షర్తువర్ణనము	98
యతిగురువానతిని గాశిఁజేరుట	103
శ్రీవిశ్వేశ్వరస్తుతి	105
అన్నపూర్ణాస్తవము	107

శిరదుమాధవాశీసందనము	109
ఢుంఠివిఘ్నేశ్వరవినుతి	111
ఒక విప్రకుమారుడు శంకరుఁగోరి యతియగుట	113
చండాలురూపున శివుడు శంకరు నెదుర్కొని పరికించుట	117
ప్రత్యక్షమైన శివుని శంకరుడు పొగడుట	119
బ్రహ్మసూత్రభాష్యనిర్మాణమునకై శివుడాజ్ఞాపించుట	120
శంకరుడు బదరికావనమునకరిగి భాష్యాలువ్రాయుట	121
శంకరశిష్యుడౌ సనందనుడు పద్మపాదుడైనవిధము	123
పాశుపతమతస్థులకు వేదవిహిత సమాధానాలు చెప్పుట	124
శంకరభాష్యప్రశస్త్యాభివర్ణనము	126

షష్ఠాశ్వాసము.

వృద్ధబ్రాహ్మణుడయి వ్యాసుడు శంకరుం బరీక్షించుట	132
భాష్యపరిశీలనానంతరమున వ్యాసుడు శంకరుం బొగడుట	138
వ్యాసుడు శంకరునకింక బదారేండ్లాయువిచ్చుట	140
శంకరుడు కుమారిలభట్టును జయింపజనుట	141
కుమారిలుడను భట్టపదుడు తన్నుద్ధరింపజేయ శంకరుఁగోరుట	144
భట్టపాదుడు శంకరునికి మండనమిశ్రు జయించు పనిగల్పించుట	149

సప్తమాశ్వాసము.

శంకరుడు మండనుగెల్వ మాహిష్మతీపురి కరుగుట	151
శంకరమండన సంవాదము	154
సూర్యాస్తమయ వర్ణనము	159
ప్రభాత కాలవర్ణనము	160
సరస్వతీసాక్షిక శంకరమండనమిశ్ర వాదోపక్రమము	161
శ్రీశంకరమండనమిశ్రుల సంవాదము	164
మండనమిశ్రు పరాజయము	169
మండనమిశ్రునకు శంకరుడు జైమినీయేంగితము తెల్పుట	170
జైమిని ప్రసన్నుడై శంకరుపల్కులు సార్థకములనుట	173
జైమిన్యుపదేశమున శంకతీఱమండనుడు శంకరు నుతించుట	174
ఉభయభారతి శంకరుతో దనభావిదశ దెల్పి వాదాభిముఖియౌట	177
ఉభయభారతి శంకరుతోడి వివాదమున గళాస్థానము లడుగుట	180
శారదను శంకరుడు గడువడుగుట అమరకరాజమృత కళేబరమునజేర శంకరుడు పద్మపదుతో ననుట }	181

పద్మపాదుడు శంకరునకు మత్స్యేంద్రయోగి కథజెప్పుట 182
నిస్సంగునికి పాపపుణ్యములంటవని శంకరుడు తెల్పుట 184
శంకరుడు స్వశరీరమునకు శిష్యుల గాపలియుంచుట 185
శంకరుడు పరకాయప్రవేశమున నమరకరాజై వెలయుట 186
మంత్రులు మృతకళేబర మెటనున్న దహింపజేయ శాసించుట }
శంకరుడు రాజురూపున రాణులగూడి కామశాస్త్రపారగుడౌట } 188
శంకరశిష్యులు చింతించి గురుని వెదకుటకై వెడలుట 190
శంకరశిష్యులు పాటకులై రాజసభను గురుమేల్కొల్పుట 194
శంకరుడు రాజదేహమునుండి భటులు దహింపించు తనమేనజేరుట }
శ్రీలక్ష్మీనృసింహ స్తుతి పద్యరత్నములు } 196
శంకరు డగ్నినుండి వదలి మండననింటికేగి శారదనోడించుట 198
అవతారము చాలించు శారద శృంగగిర్యాదులందు నిలుపబడుట 199
మండనుని యతింజేసి శంకరుడు సర్వసంశయములుం బాపుట 200
శంకరాచార్యుడు శ్రీశైలమున విడియుంట 205
ఒక కాపాలికుడు శంకరుని శిరము దనకీయ నొప్పించుకొనుట 206
సమాధినున్న యాచార్య శిరము ఖండింప గాపాలికుడరుగుట 210
పద్మపాదునుండి నృసింహాకృతివెడలి కాపాలికుం గడతేర్చుట 211
శంకరాచార్యకృత నృసింహస్తవము 213
నృసింహుడు శాంతింప పద్మపాదు డాచార్యునకు మ్రొక్కుట }
సతీర్థులతో బద్మపాదుడు తన నృసింహదేవానుబంధము దెల్పుట } 215

అష్టమాశ్వాసము.

శంకరాచార్యుడు గోకర్ణేశుని దర్శించుట 218
ఆచార్యకృత హరిహరస్తుతి 219
శంకరునుక్తిచే మృతబాలుడు సజీవుడగుట }
ఆచార్యకృత మూకాంబికాస్తవము } 221
ప్రభాకరుడు మూగకొడుకు నాచార్యునకుజూపి యంగలార్చుట 224
ప్రభాకరపుత్రు తత్త్వవేత్తృత బయల్పడుట 226
తత్త్వజ్ఞ హస్తామలకుతో శంకరుడు శృంగగిరిజేరుట 228
ప్రియశిష్యుడౌ నానందగిరిని శంకరుడు సర్వజ్ఞుజేయుట 230
ఆనందగిరియే తోటకాచార్యునను పేరందుట 231
శంకరభాష్యమున వార్త్తికమొనర్ప సురేశ్వరునకనుజ్ఞ 232
సురేశ్వరు నమ్మరాదని యితరశిష్యులు పట్టుపట్టుట 233
పద్మపాదుడింకొక నిబంధనము వ్రాయ ననుజ్ఞాతుడౌట 238

సురేశ్వరుచే నదిమాన్ని సతీస్థలువిశ్వసించు కోశము వ్రాయించుట 239
సురేశ్వరుడు తారచించిన నైష్కర్మ్యసిద్ధికి శాపమిడుట 240
ఆచార్యుడు సురేశుచే శ్రుతికాణ్వభాష్యవృత్తుల జేయించుట 241
ఆచార్యుడు శిష్యులందఱిచే భాష్యనిబంధనలు వ్రాయించుట 243
పద్మపాదుడు తీర్థయాత్రల కనుజ్ఞబడయుట 245
శంకరుడు యోగదృష్టిం దెలిసి మాతను సందర్శించుట 248
ఆచార్యకృతశివస్తవము 249
ఆచార్యకృతవిష్ణుస్తుతి 251
శంకరుడు తల్లికి నుత్తరక్రియలు చేయుట }
శంకరుడు స్వజనులకు శాపమిచ్చుట } 252
పద్మపాదుడు దక్షిణదేశయాత్రం గాళహస్తికేగుట 253
పద్మపదుడు మేనమామయూర విడియుట 256
బంధువులకు పద్మపదుడు ధర్మోపదేశ మొనర్చుట 258
స్వయంకృత శంకరభాష్యటీక పద్మపదుడు మామకిచ్చుట 260
పద్మపదకృతభాష్యటీక మేనమామ తనయింట దగులబెట్టుట 261
పద్మపదుడు శిష్యులకు రామేశ్వర మహిమకై రామకథ చెప్పుట 262
స్వకీయగ్రంథనాశమును పద్మపదుడు వినుట }
గ్రంథపునస్సృష్టికి బూనుపద్మపదునాత్మమ మందమతిం జేయుట } 266
కేరళగత మహానురాలయేశ్వరమున శంకరున్శిష్యులు దర్శించుట 267
పద్మపదుడు గ్రంథనాశము గురునితో జెప్పి మందమతిత్వకై వగచుట 268
తామున్ను విన్న తద్గ్రంథమెల్ల నాచార్యుడు చెప్పి వ్రాయించుట 270
కేరళేశ కృత నాటకత్రయము న్శంకరుడు చెప్పి వ్రాయించుట 271

నవమాశ్వాసము.

శంకరాచార్యుడు మధ్యార్జునప్రాంత జనుల శిష్యుల జేసికొనుట 273
రామేశ్వర గత వివిధ శాక్తేయు లెల్లరు శంకర శిష్యులగుట 274
లింగధారు లాచార్యునితో వాదించుట 281
ఆచార్య బోధకని వారామోదమున దచ్ఛిష్యులగుట 285
మఱల గొందఱు శైవులు మఱింత వాద మొనర్చుట 288
ఆచార్య కృతబోధనీ లింగధారులును దచ్ఛిష్యులగుట 294
శంకరాచార్యు లనంతశయనమున వైష్ణవుల వశపఱచికొనుట 295
పంచాయతన పూజనాచార్యు డుపదేశింప బెక్కుఱు చక్కబడుట 298
వైఘనసులు నాచార్య బోధవలన జక్కబడుట 304
హైరణ్య గర్భమత నిబర్హణము 309

వహ్నిమత నిషూదనము	311
సౌరమత దూరీకరణము	312
శ్రీ శంకర సంయమిగణవరమానకు సశిష్యుడై పయనము	315
గాణాపత్యమత విపాటనము	318
హరిద్రా గణపతి మత నిరసనము	320
ఉచ్ఛిష్ట గణపతి మత నిరాసనము	322
నవనీత స్వర్ణ సంతాన గణపతి మతత్రయ విధమనము	325
దిగ్విజయార్థ మాచార్యుని కర్ణాటదేశ గమనోద్యమము	326
క్రకచుడను కాపాలికునితోడి వివాదము	327
చార్వాక మత ఖండనము	332
సౌగతునితోడి వాగ్వాదము	335
క్షపణకునితోడి జైనమత ఖండనము	337
శబలుండను బౌద్ధునితోడి వాదము	339
మల్లపురంబున మల్లారిభక్తుల మల్లించుట	340
మరుంధాపుర విష్వక్సేన భక్తులకు సద్బోధ కావించుట	343
క్రొంచాది మన్మథ భక్తుల బంచపూజనపరుల నొనర్చుట	345
మాగధపురమున గుబేరభక్తుల నద్వైతసక్తుల నొనర్చుట	346
ఇంద్రప్రస్థమున నింద్రమతస్థుల సత్పథస్థులఁ జేయుట	348
యమిశేఖరుడు యమప్రస్థ యమభక్తుల మరలించుట	350
నాచికేతోపాఖ్యానము	352
సంయమీంద్రుడు ప్రయాగన్వరుణ భక్తుల నద్వైతుల జేయుట	355
ఆచార్యుండు శూన్యవాదితో వాదించుట	357
లక్ష్మణుండను వరాహభక్తునికి విదేహముక్తి గలుపుట	358
సాంఖ్యు నద్వైత మతావలంబుగావించుట	360
కాపిలాఖ్యయోగితో వాదించి క్రిమ్మఱించుట	361
పరమాణువాదులతోడి వాదము యమివరుడు కాశిజేరి కర్మవాదులకు మర్మము దెల్పుట	364
చంద్రసేవా చరణుడౌ శివాభరణు నద్వయజ్ఞు జేయుట	366
అంగారకాది గ్రహార్చకుల కద్వైత బోధ సలుపుట సత్యశర్మాదులను పైతృకవ్రతుల మోక్షగతుల జేయుట	367
గరుడానంత భక్తులకు సద్బోధ గావించుట	368
సిద్ధార్చనాసక్తుల మరల్చుట	369
గంధర్వార్చనపరులకు బ్రహ్మంబుంగఱపుట	370
భూతభేతాళభక్తుల బంచార్చనాసక్తులగావించుట ఆచార్యుడు పశ్చిమాంభోనిధి ప్రాంతముంజేరుట	371

నీలకంఠాచార్యునితోడి ప్రౌఢవాదము	373
నీలకంఠపండితుడు సశిష్యుఁడై యాచార్యునకు శిష్యుండగుట	377
ఉజ్జయినికరిగి భట్టభాస్కరకవీంద్రుని నోడించుట	378
అర్హన్మతని బర్హణము	380
శంకరుడు హర్షాభినవగుప్తాది పండితుల జయించుట	381

దశమాశ్వాసము.

అభినవగుప్తకృతాభిచారికమున శంకరునకు భగంధరమూనుట	385
శిష్యానీక భిషగ్వరులు శంకరునకు జికిత్స చేయుట	387
అనుపశాంతరోగుఁడై శంకరుడు వెజ్జులనంపివేయుట	388
శంకరు పనుపున నశ్వినీదేవతలు రోగనివృత్త్యుపాయము దెల్పుట	389
పద్మపదుజపప్రభావము నభినవగుప్తమృతి—శంకరరుజానివృత్తి శ్రీ శంకరయమికి గౌడపాద మహాయోగీంద్రు దర్శనంబగుట	390
శంకరుడు గౌడపాదగురుని బొగడుట	391
శ్రీ గౌడపాదయమీంద్రుడు శంకరుని బ్రశంసించుట	392
శ్రీ గౌడపాదులు శంకరవిరచిత భాష్యంబుల గాంచుట	393
శ్రీ శంకరుడు శారదాపీఠమధిష్ఠింప గాశ్మీరమునకు వెడలుట	394
సర్వజ్ఞపీఠ మధిష్ఠింపబోవు శంకరు వాదులవరోధించుట శ్రీశంకరగురుండు తన్నడిగినవారికెల్ల సమాధానము చెప్పుట	395
విజితవాదియైన శంకరుడు శారదప్రశ్నకు సమాధానమిచ్చుట	398
శ్రీ శంకర గురుసార్వభౌముని సర్వజ్ఞ శారదాసింహాసనారోహణమహోత్సవము	399
గురుసార్వభౌముని బదరికావనప్రయాణము	401
శంకరుడు కేదారమున నుష్ణకుండ నిర్మాణమొనర్చుట	402
శ్రీ శంకర యమిసార్వభౌము బిలువ సురలువచ్చి నుతించుట	403
విష్ణ్వజాది ప్రార్థితుండై శంకరుడు కైలాసంబున జేరుట	406

శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః.

పీఠిక.

శ్లో॥ శంకారూపేణమచ్చిత్తం । పంకీకృత మభూదద్వయా;
కింకరీయస్య సామాయా । శంకరాచార్య మాశ్రయే॥
శ్లో॥ అవిద్యా భానుసంతప్తో । విద్యారణ్య మహాంభకే,
యదర్కకరతప్తానా । మరణ్యం ప్రీతిదాయకమ్॥

దోషజ్ఞులకువినతి — గుణజ్ఞులకు మనవి,

ఈ 'శంకరవిజయము' యథామతిఁ బరికించిన నన్నుఁ దత్కర్త పీఠిక వ్రాయఁగోరఁగా నల్పజ్ఞుఁడనయ్యు, జగద్గురువుల యెడ నుండవలసిన భక్తిచేతను గ్రంథకర్తయెడఁగల సోదరాదరమునను నన్యథాకరింపనేరక, 'సంతస్సంతి పరోక్తిమాత్రక జుషః కిం చింతయానంతయా' యను విద్యారణ్యోక్తి సంస్మరించి యిట్లు వ్రాయఁ గడంగువాఁడను.

ఉపక్రమము:—

సృష్టిలో మానవత్వమునందలి వైలక్షణ్యము పారత్రిక విచారైక వివేక సమభిజ్ఞేయము. అందవతారత్వము విజ్ఞాన క్రియాశక్తి సంయోగలక్షితము. మానవుఁడు బుద్ధిసాధ్యముల నూహించుచుండును. అవతారపురుషుఁడు మానవ సామాన్య దురధిగమ్యములం దెలిసి యనుయాయులకుఁ బ్రాప్యములుగా నొనర్పఁగలుగును. సామాన్యజనునికి నవతారమూర్తికి నంగారమునకును రతనమునకు నుండునంతరముకలదు. వస్తుత్వమున నుభయమున కేకత్వమే. తేజముననే తారతమ్యము. కావుననే,

యద్యద్విభూతి మత్సత్త్వం । శ్రీమదూర్జిత మేవవా।
తత్తదేవావగచ్ఛత్వం । మమతేజోఽంశసంభవమ్॥

అని శ్రీకృష్ణభగవానులు పల్కిరి.

అవతారములు:—

ఈ యవతారములు దేశకాలానుసారములగుచు యొక్కొక్క పరమలక్ష్యము గలిగి సముద్భూతము లగుచుండును. అందుఁ దఱచుగాఁ గాలవాహినియొక్క ప్రశాంత ప్రవాహమున కంతరాయ జనకమగు ధర్మగ్లానియొదవి యధర్మాభ్యుత్థాన మగునప్పుడు సంస్కరణావశ్యకత కలిగి యనేకసద్హృదయములం దేశకాలమున నుదయించిన ధర్మసంస్థాపనైక లక్ష్యంబగు నిచ్ఛాశక్తి ప్రాబల్యమునఁ క్రియాశక్తిస్వరూపమై యేర్పడినదే యవతార మనఁబరఁగుచుండును. అదియే బ్రహ్మములు సర్వమయుఁడగు నీశ్వరు ధ్యానింప నవతరించిరనుట. అట్టివారు లోకసంగ్రహార్థ మాచరించు కర్మములు.

యద్యదాచరతి శ్రేష్ఠ । స్తత్తదేవేతరో జనః ।
స యత్ప్రమాణం కురుతే । లోక స్తదనువర్తతే ॥

యనునట్లు ప్రజాసామాన్యానుష్ఠేయము లగుచుండును. అందుఁ గొందఱి చరిత్రములం దుపదేశాంశములు పెక్కులుండును. అవి సోపపత్తికముగఁ దెలిసికొనుటయుఁ దదుద్బోధనముల సభక్తికముగ నలవఱచికొనుటయు జిజ్ఞాసువుల కవశ్యకర్తవ్యములు. అందెవ్వరిదేశమునకు సంబంధించినవి వారు ముందెఱుంగవలయుఁగదా.

శ్రీశంకరావతారమునకుఁ బూర్వపుదేశస్థితి:—

మన భరతఖండమున శ్రుత్యుక్త ధర్మానుసరణము విహితమైయుండు. తదాచరణమున నొకప్పుడు కర్మభాగమునకుఁ బ్రాధాన్య మొదవె. జైమిన్యుక్త పూర్వమీమాంసోదిత క్రతువిశేషములెల్ల ద్విజులొనర్చుచుండెడివారు. యజ్ఞములొనర్చినందువలన జీవుఁడే సోమయాజి, హృదయమే యగ్నికుండము, ధ్యానమే యగ్ని, యింద్రియసుఖములే యాజ్యము, క్రోధాదికములే యజ్ఞపశువులు నను తత్త్వజ్ఞానసిద్ధియు దానఁ జిత్తశుద్ధియుఁ బడసి తద్ద్వారమునఁ బరమగమ్యమగు మోక్షమందవలయునను జ్ఞానము క్రమక్రమముగా క్షీణించి కామ్యములు హెచ్చుఁ జొచ్చె. దాను

తాను యాగాదికర్మముల కతిశ్రద్ధానుగతి ప్రోత్సహించె. క్రూర బల్యాత్మక జీవహింసయుం బ్రబలె. కొందఱు కోమలహృదయుల కందు వైముఖ్యమేర్పడె. ఎట్లయిన, జ్ఞానవైరాగ్యోద్ధరణావశ్యకత గలిగె. అట్టియెడఁ గామ్యకర్మారణ్య విచ్ఛేదనమొనరించి వైరాగ్యబీజావాపమొనర్ప గౌతమ బుద్ధుఁడు కరుణామయ స్వరూపమై యవతరించెను. అతఁడహింసా పరమధర్మ ప్రతిష్ఠాపనముఁ గావించువాఁడై, సంసారము దుఃఖభాజనమనియు, రాగాదికములుడిగిన నది యడఁగుననియు, భూతదయ, సత్యము, త్యాగము, నిష్కామత, సాధుజీవనము, సంతృప్తి, మననము, సద్బోధ మున్నగునవి యలవఱచికొన్న సత్ప్రవర్తకులు ద్విజులయినను నద్విజులయినను స్త్రీలయినను బురుషులయినను నిర్వాణము నొందఁగలరనియుఁ దేటతెల్లముగా దేశభాషలలో నుపన్యసింపఁజేయఁజొచ్చె. శ్రోతలకుఁ జిరాభ్యాసనలభ్యమగు వేదాధ్యయనము, నధికద్రవ్య సాధ్యమగు క్రతునిర్వహణము, మహాదేహ బాధాకరమగు తపశ్చరణము మున్నగునవేవియు నక్కఱలేకుండ సార్వజనీనముగా సూక్ష్మమున మోక్షమబ్బు త్రోవ కలదన్నదే యాకర్షకముగదా! ఇంకఁ బైపెచ్చు బుద్ధుఁడు తనకుఁ దన ధర్మమునకుఁ దన సంఘమునకు శరణుఁ జొచ్చిన 'భిక్షువు'లకు వర్షబాధలుతొలఁగ నెలవులుగా 'విహారము'లంగూడ నేర్పఱచినమీఁదట 'వింటికంటె గుడిపదిల' మనికొననివారెవరు? అతఁడు దేశాటన మొనర్చునకొలఁదిఁ దన్నీతిబోధారసాస్వాదనపరులైన ప్రజ లక్షీరోదకమునకు మత్స్యములట్లు చేరుచుండెడివారు. వేనవేలుగ నాతని కనుయాయులయిరి. తన్మతమనతికాలమున నార్యావర్తమెల్ల వ్యాపించి యనేక శతవత్సరములు నిరంకుశపరిపాలన మొనర్పఁజాలిన దటుండ నన్యదేశములకుఁగూడఁ బ్రాకి యనల్పవ్యాప్తిఁగాంచి యిప్పుడు మానవకోటిలోఁ జతుర్థాంశము నాక్రమింపఁజాలినదై యున్నది. కావుననే, బుద్ధుఁడు పాశ్చాత్యార్వాచీన చారిత్రకులచే 'The Light of Asia' అని పొగడ్తొందఁగలిగె.

ఈతని మతము దయా హింసా ప్రతిపాదకమై స్థూలదృష్టిని బ్రస్తుతిపాత్రమైనను దుదకది సౌత్రాంతిక వైభాషికోదిత 'క్షణభంగవాదము'గాఁ బరిణమించి ప్రత్యభిజ్ఞాన శక్తికిని దానఁబ్రవృత్తికిని భంగముఁ గలిగించునట్టి పునాదిలేని గోడయయి శ్రుత్యైకవేద్యమగు పరమగమ్యము నందింపఁజాలనిదయ్యె. ఇంక మహావీరాభిధానుఁడై పిదప జినుఁడనఁబరఁగిన వేఱొకమతకర్త ననుసరించిన వారును వేదప్రామాణ్య మంగీకరింపక పరమాణు కారణవాదులై జీవుఁడు సమీచీన జ్ఞానచరితములచేఁ గర్మాష్టకబంధ విచ్ఛిత్తి నందిన నలోకాకాశముక్తి యబ్బుననిరి. కాని, వారిజీవుఁడు సావయవుఁడై నాశముగలవాఁడగుట మోక్షమందఁజాలఁడయ్యె. ఇట్టివారు లోకాయతికులని వ్యవహరింపఁబడుచుండిరి. తత్తన్మతానుయాయులు పరలోకము కలదను 'మతి' లేక 'అస్తినాస్తిదిష్టమ్మతిః' అను పాణినీయ సూత్రము ననుసరించి 'నాస్తిక' శబ్దవాచ్యులుగాఁ బరిగణింపఁబడవలసిన వారయిరి. క్రమముగా విపరీతస్థితులును బొటిల్లనయ్యె.

బౌద్ధభిక్షువులందు నిర్వాణపారవశ్యమున సోమరితనమును గర్మత్యాగమున నిరీశ్వరత్వమును బొడకొనెను. తద్విహారములందు స్త్రీపురుషులకుండిన నిర్ణయములు నంతకంతకుఁ దొలఁగి దుర్ణయములు ప్రబలి యీ బౌద్ధమతప్రవక్తలు సంఘమునకు భారముగాఁ దోఁచిరి. పెక్కుర కేవగింపుపుట్టె. కర్మాచరణమునకు బుద్ధి మఱలె. కొందఱు పూర్వమహర్షిప్రోక్త వివిధదర్శనరూప సూత్రానుసారముగా మతోద్ధరణము కావింపఁ దొడఁగిరి. అందెన్నికఁ గన్నవి— గౌతమ, కణాద, కపిల, పతఞ్జలి, జైమిని, బాదరాయణ ప్రోక్తములు,—న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంసా, వేదాంతాభిధాన ప్రథితములు షడ్దర్శనములు. వేదప్రామాణ్య పునః ప్రతిపాదనోద్యోగులగు ప్రాజ్ఞులెల్లఁ దత్తన్మతానుసారులైరి. మఱికొందఱా వేదముననే తలకొకముక్క పట్టుకొని యొక్కొక్క నూతనమతము నుద్ధరింపఁజొచ్చిరి. దానఁ దాంత్రికములు హెచ్చె.

ఎవరిమతము వారిదయ్యె. 'శాక్తైః పాశుపతైరపి క్షపణకైః కాపాలికైర్వైష్ణవైరపరైరన్యైః' అన్నట్లసంఖ్యాకములగు మతములును దత్తత్ప్రవర్తకులు నేర్పడిరి.

ఇందెల్లఁ బూర్వమీమాంసామతమును బునరుద్ధరించిన భట్టపాదాపర నామధేయవిజ్ఞేయుండగు కుమారిలభట్టు కార్తికేయావతారముగా నెంచఁబడినవాఁడై, తన నిరంకుశ ప్రతిభావిశేషమున ననల్పవ్యాప్తిఁగన్న బౌద్ధమతమును బూర్తిగాఖండించి, వేదచోదిత శ్రౌతస్మార్త నిత్యనైమిత్తిక కర్మాచరణంబు నుజ్జీవింపఁజేసినవాఁడయ్యె. అది కొంతవఱకు శ్రేయోదాయకమే యయినను, 'ఏవం త్రయీధర్మమనుప్రపన్నా గతాగతం కామకామా లభన్తే' యనునట్లు ప్రజలర్థవాదానుస్మృతిఁ గర్మము లాచరించుటచేఁ జిత్తైకాగ్ర్యమొదవదయ్యె. మఱలఁ దత్త్వజ్ఞాన విరహిత శుష్కకర్మాచరణైకపరత్వమేర్పడెను. ఒకఁడేటికీడ్చిన నింకొకఁడు కోటికీడ్చెనన్నట్లయినది. బౌద్ధులు వైరాగ్యమనుపేరఁ గర్మమునకు దూరగులయిరి. తద్భిన్నులు కేవల కర్మానుగంతలయి జ్ఞానపక్షమునంతయుం ద్రోక్కరయిరి. మఱియు, భైరవులు, శాక్తేయులు, గాణాపత్యులు మున్నగు కొందఱియందు ఘోర దురాచారములు ప్రబలఁజొచ్చె. ఈ యీవిభిన్న మతస్థులకును లోకాయతికులకును బరస్పర సంఘర్షణము పెచ్చుపెరిఁగి లోకోపద్రవకారణము కానయ్యెను. ఎటఁజూచినను సత్యజ్ఞానము మృగ్యమై ధర్మవిప్లవ మేర్పడెను. అట్టి సందిగ్ధసమయమున, దుర్మతనిర్మూలనము గావించియు, సన్మత సామరస్యమొదవించియు, సత్యజ్ఞానము వెలయించి, శాంతినెలకొలిపి క్షీణించిన సకలధర్మములఁ బునరుజ్జీవితములొనర్ప దక్షుండెవ్వాండయిన నవతరించుఁగాత మని లోకము వేచియున్నతరుణమున, నుత్తమజ్ఞాన వైరాగ్య ప్రతిపాదకముగ నద్వైతమత సంస్థాపనము గావింప లోకక్షేమంకరులయి శ్రీశంకరభగవత్పాదుల వారవతరించిరి,

శ్రీశంకరాచార్యులు — తచ్చరితాంశములు:—

ఈ యవతారపురుషుండు,

‘నబభూవ పురాతనేషుత । త్వదృశో నాద్యతనేషు దృశ్యతే ।
భవితా కిమనాగతేషు వా । ననుమేరో స్సదృశో యథాగిరిః ॥’

అని ప్రశంసింపఁబడిన మహానుభావుండు. తచ్చరితాంశములింక ముమ్ముందెఱుంగఁదగినది.

శంకరులం గూర్చి నేర్చికొనుట కాధారములు ప్రాచీన కవికర్తృకములగు ‘విజయములు’. తద్రచయితలు, వ్యాసాచలకవి, మాధవాచార్యులు, చిద్విలాసయోగి, సదానందులు, ఆనందగిరి మున్నగువారు. ఈ ప్రాచ్యవిద్వన్మణులు తదుద్బోధనక్షీర గ్రహణైకదక్షులగు పరమహంసలు. కథానాయక కాలనిర్ణయాదికాంశములు వారికిఁ బ్రధానములు కావు. నవీన పాశ్చాత్యసాంప్రదాయానుయాయులగు విమర్శకులకుఁ జరితాంశ గ్రహణైక పరత్వమెండు. అట్లగుట, శంకరుల కాలముంగూర్చి గతశతాబ్దమునఁ బెక్కురు పరికించిరేకాని నిర్ధారణము కాలేదు. అయినను,

‘నిధినాగే భవహ్న్యబ్దే । విభవే మాసిమాధవే ।
శుక్లే తిథౌ దశమ్యాంతు । శంకరార్యోదయస్స్మృతః ॥’

అను చాటువుంబట్టియు, నర్వాచీనభట్ట నీలకంఠ పండిత ప్రోక్త ‘శంకరమందార సౌర’ భాంచితమగు,

‘ప్రాసూత తిష్య శరదామతియాతవత్యా ।
మేకాదశాధికశతోన చతుస్సహస్ర్యాం ॥’

అనుదానిని బట్టియుఁ బాశ్చాత్య విమర్శకులందొకఁడగు మోక్షమూలరు 788 A. D. కావలయుననెను.

శ్రీ విరూపాక్షపీఠస్థ గురుసాంప్రదాయమునందుఁ దెలియనైన కలియుగవత్సరము 3889 కిది సరియగును. మఱియు, శ్రీశంకరార్య శిష్యవరేణ్యుండగు సురేశ్వరాచార్యుండు 8 వ శతాబ్దియందుండినట్లు శ్రీశృంగగిరి మఠగురు పరంపరవలనఁ దెలియనగుటయుఁ గొంతవఱకిందులకుఁ దార్కాణ కానోపు. తజ్జన్మనక్షత్రమార్ద్రయని జ్యోతిషికసిద్ధాంతము. అట్లయిన జన్మతిథి

‘దశమి’ కానేరదు. ‘పంచమి’యే కావలయు. ఇంకులకు ‘శంకర’ నామమునంబట్టి యక్షరసాంఖ్య సమన్వయముం జెప్పుదురు. ‘కాది నవ’సంజ్ఞను, ‘అంకానాం వామతో గతి’ యను విధిని ‘శంకర’ శబ్దవాచ్యజన్మతిథి యొక వైశాఖ శు ౫ యయి తేలును. మాధవాచార్యులకు మాత్రము.

‘లగ్నే శుభే శుభయుతే సుషువే కుమారం,
జాయా సతీ శివగురోర్నిజతుంగ సంస్థే।
సూర్యే కుజే రవిసుతే చ గురౌ చ కేంద్రే॥’

యని యించుక తజ్జననకాల గ్రహస్థితికూడ నివరించిన వాఁడయ్యె. ఇట్లుండ, శ్రీమత్పరమహంస బ్రహ్మానంద సరస్వతీ స్వాములవారి ప్రేరణమున విరచింపఁబడిన ‘శంకరవిజయధ్వజము’ తుదిని నిడదవోలు సంస్థాన విద్వాంసులచే గుణింపఁబడినట్లున్న జాతకచక్రమొక్కండిట్లు I కానుపించు.

I

కు	ర బు శు	రా	ల చ
గు	రాశి ఈశ్వర		
శ	కే		

II

* గు	ర బు శు		ల చ
కే	రాశి విభవ		
*కు			రా
		* శ	

వారిచ్చిన 1 చక్రమున (1) కుజ (2) రవిసుత—నిజతుంగ సంస్థితియు (3) గురుకేంద్రగతియుఁ గలుగలేదు. (4) గ్రహస్ఫుటమునను సరిపడదు. (5) ఇంక, వారొప్పించితిమన్న, ‘సురగురు శశిహోరాస్వార్కి-దృష్టా సుధర్మే’ యను వరాహమిహిరోక్తికణాద బుద్ధాదిరాజదీక్షిత పరమగుట నిటవర్తింపదు. (6) వారుదాహరించిన ‘నాభి’ యోగము కన్యామిథునలగ్న జాతకులకుఁ బట్టనేరదు. శుభచంద్రసంయుక్తియుఁ గొఱవడినది. (7) ‘పంచత్రింశా

బ్రతః పరంభూయా' త్రిచి ఫలితముగల 'పర్వత' యోగమును జాతకు
నికిఁ బట్టుకయ్యెనగుట నీకోటి కానేరదనవలెను.

కావున II మాకోటిగా నీయఁబడినది. ఇందు మాధవోక్త
తత్తద్గ్రహతుంగ కేంద్రస్థిత్యాదులొప్పి, యింకను

లక్ష్మీశంఖామలోత్తమ కాహళ కేసరీగారుడ శారదా పారి
జాత వసుమతీ శుభవాసి శృంగాటక పర్వతాంతరాంశావతారా
దిక బహుళ ప్రబలయోగ కరగ్రహస్థితియు నొదవినది. దాన,
షోడశాబ్ద ప్రభృతికము సాద్వాత్రింశత్కమునగు విద్యాప్రచా
రము, శత్రువిజయము, జితేంద్రియత, తత్త్వవేత్తృత, ధర్మకర్మ
నిష్ఠ, పీఠాధిరోహణము, శాశ్వతకీర్తి మున్నగునవి ప్రాప్తించి,
చరిత్రాంశములకు సరిపడినదైనది. ఇంక, నిద్దైవజ్ఞులకు వదలి,
గురుపాదుల జన్మప్రదేశాదికముం గూర్చి ముచ్చటించికొందము.

శ్రీ శంకరులు జన్మించినది మళయాళదేశస్థ చూర్ణీనదీ
ప్రాంత కాలట్యగ్రహారమనియుఁ దజ్జనకుఁ డచ్చటి నంబూద్రి
బ్రాహ్మణులందు విద్యాధిరాజ బిరుద విరాజితుండగు శివగురుం
డనియుఁ దజ్జనని యార్యాంబాపర నామధేయయగు శ్రీసతియని
యు విజయములఁ బెక్కింటఁ గలదు. ఏయానందగిరియో
యొక్కరుంపమాత్రము తద్భిన్నముగా నాతండు చిదంబరమున
నొక సన్యాస విప్రపత్నికి నట రాజానుగ్రహమున నుదయించె
ననెను. అదినిరాధారము. ఇంక, 'మణిమంజ' ర్యాదులందు
మతవిద్వేష కారణమునఁ జేర్పఁబడిన యపవాదములను బాటింపఁ
దగినవికావు. కాని, తచ్చరిత్రమునఁ దురీయాశ్రమ స్వీకార
విషయమొక్కటి మాత్ర మిటఁ జర్చనీయము.

అతని సన్యాసముకలి వర్జ్యమనికొందఱును, దాంత్రికమని
మఱికొందఱును సందేహించిరి. అట్లనుటకు,

'ఊఢాయాః పునరుద్వాహం। జ్యేష్ఠాంశం గోవధం తథా।
కలౌ పంచ న కుర్వీత। భ్రాతృజాయాం కమండలుం॥

అను వర్జ్యపంచకము నందలి కమండలువు సన్న్యాసిపరమని యెంచుటకు కారణము కానోపు. కాని యది మున్ను గృహస్థాశ్రమమునఁ బ్రవేశించుతఱి, స్నాతకకాలమున ధరించెడి వారన్న 'సోదక కమండలు' వని విద్వదభిప్రేతము. ఇంక, 'సన్న్యాసంపల పైతృక' మ్మను దానికి నిర్ణయ సింధుకారుఁడు, 'యాపి సన్న్యాసంపల పైతృక మితికలౌ నిషేధః, సోఽపి త్రిదండాదిపరః' అని వివరించియున్నాఁడాయె. కావున, నది కుటీచక బహూదకాది పరముకాని పరమహంస విషయముకాదనిస్పష్టము. మఱియు నాతని యమిత్వము తాంత్రికము కాదనుటకు, 'శిఖాయజ్ఞోపవీతాభ్యాంశ్రితే ర్భారోభవిష్యతి' యను శాంకరోక్తిలోనే సూచితము. అదియటుండఁ జిద్విలాస కృతియందు,

'సన్న్యాసిభిర్విధేయాంస్తు| విశ్వేశశ్రుతిబోధితాన్ |
ఇత్యాధక్రమసన్న్యాసం| బోధయామాస తత్త్వవిత్ ||'

అనుశ్లోక మాచార్యులది విధివిహితమైన వైదిక సన్న్యాసమేయని ధృవపఱచుచున్నది.

"ఆచినోతిహిశాస్త్రాణి| హ్యాచారేస్థాపయత్యపి
స్వయమాచరతేయస్మా| త్తస్మాదాచార్యఇష్యతే||"

యనునట్లధీతిబోధాచరణంబులచే లోకమునకుఁ దామార్గదర్శకుండయిన యనింద్య చరిత్రుండగుటఁ దదాచరణమునఁ గల ధర్మసూక్ష్మముల నరసి తెలియవలయు. ఆతఁడు బ్రహ్మచర్యమునుండియే తురీయమునఁ జేరుటయందలి ప్రాశస్త్య ముద్బోధింపనే తానట్లొనర్పఁ గృతనిశ్చయుండయ్యె. కాని, 'నమాతుః పరదైవత' మ్మని నమ్మినయట్లు నెఱపువాఁడగుట, నందుల కామె యనుజ్ఞకై వేచియుండె. ఏకపుత్త్రవిషయమున నామె వెంటనే సమ్మతింపమికి వగచి, నక్రవశంగతత్వ క్లిష్టస్థితిప్రాపింపఁ జేసికొని యైనఁ దుదకెట్లో యొడఁబఱచి యాశ్రమియై,

'వేదాంతవాక్యేషు విచారవంతః| భిక్షాన్నమాత్రేణచ తుష్టిమంతః|
అశోకవంతః కరుణైకవంతః | కౌపీనవంతః ఖలుభాగ్యవంతః ||'

అని తెప్పించెనని సంతసించె. అట్లయ్యు నిజమాతృచరమస్థితి నందయ్యె యాపె కూర్ధ్వగతియొసఁగె. ఇదియెల్ల మాతృభక్తి విశేషమునకుం దార్కాణగా గ్రహింపఁదగినది. మఱియుఁ దాను 'ప్రాచీన పుణ్యజనితాత్మ విచారచిహ్న' మెన్న, గోవింద పాదులతోడి ప్రథమసంభాషణముననే,

'స్వామిన్నహం నపృథివీనజలం నతేజో।
నస్పర్శనో నగనం నచతద్గుణావా।
నాపీంద్రియాణ్యపితు; విద్ధితతో౽వశిష్టః।
యఃకేవలో౽స్తి పరమస్సశివో౽హమస్మి॥'

యని ప్రత్యుత్తరమిడఁజాలిన సర్వజ్ఞుండయ్యు, గురూపదేశములేకుండ నాత్మవిచారము చేయఁదగదని తచ్ఛుశ్రూష కావించి గురుభక్తిపచరించె. తాను జ్ఞానియయ్యుఁ దీర్థయాత్రల సేవించి, దాన దేశాటనావశ్యకతయు, మహాస్థల సందర్శన ప్రయోజనము నుద్ఘాటించె. మఱియు, నొక్కటఁ గామతంత్రగ్రహణమొనర్పవలసిన సందర్భమొదవినప్పు డణిమాదిసిద్ధులందిన మహానుభావుండగుటను, 'వ్యధాయి దేహాంతర సంశ్రయాన్య । స్నతేన లిప్యేతహికర్మణా౽న్యః॥' అను లోకశాస్త్ర ప్రసిద్ధనిశ్చయమునను దేహాంతరమున నట్లొనర్చుటచే, యమికిముండమాలాతంత్రోదిత సదాచారత్వాదులు నిషిద్ధములని ప్రసిద్ధకావించె. ఇంక సాధన చతుష్టయ సంపత్తిగల శిష్యులకును బ్రహ్మవిద్యాధికారము కలదనుటకుఁ బ్రభాకరాది శిష్యులకుఁ దత్త్వోపదేశము కావించి యుద్ధరించె. విధ్యుక్తపరోపకా రానుష్ఠానమునకై కేరళదేశీయ నిజబంధువర్గమునైనను శపించినవాఁడై దుర్జననిగ్రహము విహితధర్మముగా నుపపాదించె. ఇంక విజగీషుతా విశేషమెల్ల దుర్మతనిర్మూలనైకధర్మ మర్మంబగు నవతారపురుష కర్మంబుగా నెఱుంగునది.

ఇట్టి 'శంకర' భగవత్పాదావతారము ఋగ్వేదోక్తసూక్తపదమున సూచితమఁట. మఱియు, స్కాంద కూర్మపురాణములందును,

‘శివేమదంశసంభూత। శ్శంకరశ్శంకరోత్తమః।
చతుర్భిస్సహశిష్యైశ్చ। కలావవతరిష్యతి॥’

మున్నగు సూక్తులు ప్రతిపాదించెననుటయు నటుండనిండు. సప్తమహాయనముననే యఖిలశ్రుతి పారంగతత్వము నొందఁజాలిన యనన్యసామాన్య వైదుషీ శేముషీ సముపేతుండై,

‘సద్వాదశేవయసి తత్రసమాధినిష్ఠైః। బ్రహ్మర్షిభిశ్శ్రుతి శిరోబహుధావిచార్య।
షడ్భిశ్చ సప్తభిరథోనవభిశ్చ ఖిన్నైః। భవ్యం గభీరమధురం ఫణితిస్మభాష్యం॥’

అని యభివర్ణింపఁబడినరీతిని, ‘విరతివనితాసంగముదితుం’డై పెక్కులద్వైత సారామృత పూరంబులగు కబ్బములుం దదను, గీతాసూత్రోపనిషద్భాష్యంబులును రచించిన మహానుభావుండు గదా! మఱియు నేటి ప్రయాణసౌకర్యములు లేక మతవిషయక వివాదములవలన రక్తపాతము లగుచుండిన కష్టకాలమున, నిష్ఠురమెలనసహించి, యాసేతుహిమాచలము పాదచారియై సంచరించి, వితండవాదశౌండ దుర్మతఖండనైకదీక్షుండై, సకలదిగ్దేశ విద్వద్వృషభుల డీకొని గెలుపొంది, దిగ్విజయపతాకనిలిపి షణ్మత స్థాపనాచార్యుండనఁ బ్రఖ్యాతిఁగన్న శంకరాఖ్యుండు సాక్షాచ్ఛంకర ప్రఖ్యుండుగాక వేఱొండు కానుండునే? అది యటుండనిండు. తన్మతసామగస్య విధానము వినుండు.

శాంకరమతము:—

ఆచార్యులవారిశక్తి కాపాలికాదిక సంస్కరణమునఁ గాక, న్యాయసాంఖ్య పూర్వ మీమాంసా మతఖండనములం దెక్కుడుగా వినియోగింపఁ బడవలసినదయ్యె. ఇందు న్యాయసాంఖ్యములును బదార్థవిచారణాదులందు న్యాయదర్శనముకంటెఁ గించిద్భేదము గల (చూ ౧౦ ఆ ౭–౨ ప) వైశేషికమును జీవేశ్వరభేదరూప ద్వైతజ్ఞాన బోధకములు. ఎట్లనిన,

న్యాయమతము:—

ఇందుఁ దత్త్వజ్ఞానోత్పాదనమునకుఁ బ్రత్యక్షానుమానోపమాన శబ్దములు ప్రమాణములు. వీనిలో ననుమానప్రమాణము

వలన నీశ్వరుఁడు నిమిత్తకారణముగాను బరమాణువు లుపాదాన కారణములుగాను నేర్పడిన దీజగత్తు. కాని 'శాస్త్రయోనిత్వాత్' అను ప్రమాణమున, బ్రహ్మ శ్రుత్యైకవేద్యమే యగుంగాని తార్కిక యుక్తి సాధ్యము కానేరదు. మఱియు, 'యతోవాయిమాని భూతాని జాయంతే, యేన జాతానిజీవంతి, యత్ప్రయంత్యభిసంవిశంతి' యను శ్రుతిననుసరించి, 'జన్మాద్యస్య యతః' అనుట నుపాదానత్వమణువులకుఁగాక యీశ్వరునకే సిద్ధించెడిని. పైన శారీరక మీమాంసయం దణువులకుఁ గారణత్వ నిరాసమును బ్రాప్తించినదాయె.

ఇఁక సాంఖ్యము:—

ఈ మతమున, జడమగు ప్రకృతియే సర్వమూలము, విశ్వయోని, సత్త్వరజస్తమోగుణాత్మికయు స్వతంత్రయు నయి పురుష భోగార్థము బహురూపభాగిని యగు జగన్నిధానమయి వెలయుచున్నది. ఇంక, బంధమోక్షములు లేని యాత్మప్రకృతి సంసర్గమున సుఖదుఃఖాదు లనుభవించుచున్నట్లు కానవచ్చును. ఇట్లు 'బ్రహ్మ' కంటె భిన్నమును స్వతంత్రమునగు నచేతనమొకటియు, సత్యమగు చేతనానంతరముం జెప్పినదైనది. 'ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ' యను ప్రమాణమున, సృష్టికంటె ముందుండినది 'సత్' శబ్దవాచ్య మొక్కటియేయయి నేను బహుత్వావస్థ నొందుదునుగావుత మని 'యీక్షించె' నని కదా! అట్టియెడ 'ఈక్షతేర్నాశబ్దం' అనునట్లచేతనమైన దీక్షింపఁజాలదనుట నది జగత్కారణమున వలనుపడదయ్యె.

ఇంకఁ బూర్వమీమాంసామతము:—

ఇందు శబ్దమునసేస్సృష్టి. దీనినే 'కర్మ బ్రహ్మవాద' మందురు. దీన జగత్తు సత్యము, జీవులు నిత్యులునయి యనంతముగా నుందురనియు, శ్రుత్యుక్తకర్మాచరణమునఁ గలిగిన 'యపూర్వమే' జీవునికి స్వర్గదమనియుఁ జిరకాలార్జిత పుణ్యవిశేషమే ఫలదాయిని యనియు నేర్పడును. 'ఫలమత ఉపపత్తేః' అను బాదరాయణ

సూత్రమునను, ‘యాంతి మద్యాజినోపిమాం’ మను గీతోక్తిని బట్టియు మోక్షదాత తత్తత్స్వాహాకార గమ్య పరమపురుషుఁడు కాని యచేతనమగు ‘నపూర్వము’ కానేరదయ్యె.

ఇట్టి తత్తన్మత ఖండనానంతరమున,

‘అలింగకమచక్రాంక । మజటాస్థ్యసురామిషమ్।
అరక్తకమనూచ్ఛిష్టమ్ । షడస్మాభిరనుష్ఠితమ్॥’

అని శైవ, వైష్ణవ, గాణాపత్య, శాక్తేయ, సౌర, కాపాలికములను నాఱుమతములందప్పుడుండిన పూర్వోక్త దురాచారములఁ దొలఁగించి, తత్తన్మత సామరస్య ప్రతిపాదకముగా,

‘ఆదిత్య మంబికాం విష్ణుం । గణనాథం మహేశ్వరం’

అను పంచాయతనరూపసగుణ పూజావిధానముం గఱపె. దాన, నన్నృతజడదుఃఖాత్మక మాయావరణముం దరింపఁ దోవఁ జూపె.

ఇంక మోక్షప్రసంగమున, గుణసంబంధాత్యంతనాశమున నగు నభోవత్స్థితి కణాదముక్తికాఁగా నది యానంద సంవిత్సహిత మౌట గౌతమముక్తియయ్యెనని శంకరులు వల్కిరి. నైయాయికముగా నేకవింశతి దుఃఖధ్వంసనరూప నిత్య సుఖాభివ్యంజకజన్య జ్ఞానమునను మోక్షత్వాపాదనమైనది. శ్రీ భగవత్పాదమతమునను స్వస్వరూపభూత సత్యజ్ఞానమున నగు వక్ష్యమాణోపనిషత్ప్రతిపాది తాద్వైతసిద్ధాంతము పరమగమ్యముగా నిట్లుద్బోధింపఁ బడియె.

‘‘బ్రహ్మైకం పరమార్థసచ్చిదమలం విశ్వప్రపంచాత్మనా।
శుక్తీరూప్యపరాత్మనేవ బహుళజ్ఞానావృతం భాసతే।
తద్జ్ఞానాన్నిఖిల ప్రపంచనిలయా స్వాత్మన్యవస్థాపరం।
నిర్వాణంజనిముక్త మభ్యుపగతం మానంశ్రుతేర్మస్తకం॥’

అని ‘సత్యం జ్ఞాన మనంతంబ్రహ్మ’ ‘విజ్ఞానమానందం బ్రహ్మ’ ‘సర్వంఖల్విదంబ్రహ్మ’ ముఖానేకశ్రుతి శిరః ప్రతిపాదిత ‘బ్రహ్మమే’ యజ్ఞానావృతమై ముక్తిపుఁజిప్ప రూప్యాత్మక పరస్వ

రూపముచేత వలెనే ప్రపంచముగా భాసించుచున్నదనియు నట్టి పరావరైక్యమగుదానిం దెలియుటవలన నజ్ఞానసహితముగా విశ్వముపోయినం దనయందాత్మనస్థితియే మోక్షస్వరూపమనియును సిద్ధాంతీకరించిరి. ఇట్టి శ్రీ శంకర భగవత్పాదుల పరమాద్వైత సిద్ధాంతమునుగూర్చి నిష్పాక్షికబుద్ధిం బరీక్షించి మోక్షమూలం జెప్పంగం జాలిన మోక్షమూలరు.

'Strange as Shankara's 'Monism' may seem to us, yet,the current idea that God created the World out of nothing can, strictly speaking, mean nothing else than that nothing can ever exist by the side of God,that God out of his own energy supplied both the material and the efficient cause of the World.'

అని వివరించియున్నాండనుటయు, నితరపాశ్చాత్య విమర్శకాగ్రణుల యనుమోదము నిందుల కొదవెననుటకు,

'When I find Shankara's position not questioned by such a strict logician as schopenhaur, Shankara need fear no future.'

అను వాక్యము నుదాహరించుటయు నప్రస్తుతము కాదని వచించి యింకం బ్రస్తుత మూలగ్రంథవివరణమునకుం గడంగు వాండను.

సంక్షేప శంకరవిజయము:—

ఏతన్మత ప్రవక్తృవరేణ్య సచ్చరిత్రము వివరించిన పూర్వోక్త విజయములందెల్ల విద్యారణ్యాపర నామధేయ విజ్ఞేయ మాధవాచార్య కర్తృకమగు 'సంక్షేపశంకరవిజయము' సారవంతమును బ్రౌఢతమమునయి, రమ్యవృత్తానేక విశిష్టంబును శబ్దార్థాలంకారాది గరిష్ఠంబును రసానుగుణవర్ణనాభూయిష్ఠంబునగు తత్కృతివతంసంబన్నిటం బ్రశంసార్హము. ఇకావ్యమే వ్యాసాచలకవి ప్రోక్తమని కొందఱయభిప్రాయము. కాని సత్యమదికాదు. ఏలయనం, దద్గ్రంథాదిమ శ్లోకముననే, తద్రచయిత,

శ్లో॥ ప్రణమ్య పరమాత్మానం। శ్రీవిద్యాతీర్థరూపిణం।
ప్రాచీన శంకరజయే। సారస్సంగృహ్యతేస్ఫుటమ్॥

అనుటచే నిందలి 'విద్యా' శబ్ద మద్వైత రాజ్యలక్ష్మీ టీకా కారుఁడన్నట్లు, 'భారతీ' పదద్యోతకమై మాధవాచార్యుల దీక్షా గురువుల నుద్దేశించినదన్నను, లేక సరసతరముగాఁ దత్సాక్షాద్విద్యాగురువులే యగు 'విద్యాతీర్థుల' కే సంబంధించినదన్నను నిది మాధవకృతియే యనవలెఁగదా! మఱియు దీనఁ బ్రాచీనకృతి యొక్కఁ డుండినట్లు నీకృతి తత్సంక్షిప్తకృతి కావించినట్లును స్ఫుటముగాఁ దెలియఁగలము. తత్ప్రాచీన శంకరజయకారుఁడు 'వ్యాసాచలకవి' కానగుననుట కొక్కఁడ నాపైన వక్ష్యమాణ శ్లోకములగపడెడిని.

'వ్యాసాచల ప్రముఖపూర్వక పండితశ్రీ।
భృత్సంభృతోచ్చతరకావ్యతరోస్సుగూఢాత్।
విద్వన్మధువ్రతసుఖోసురసానిసర్వా।
ణ్యాదాతుమర్థకుసుమాన్యహమక్షమోఽస్మి॥
యస్మాదనల్పధిషణోస్సృణినాగ్రహీతుం
శక్యంతదత్రసరసంసకలం గృహీత్వా
కాంచిన్మహేశ్వరగురుస్మృతభావమాహ
స్సంక్షేపశంకరజయప్రజనంకరోమి॥'

ఇట్లు, వ్యాసాచల కృతోచ్చరతకావ్య ప్రశంస యొసర్చిన వాఁడు తద్భిన్నుఁడు కావలయుంగదా! ఇంక నిందలి సారగ్రహణ విషయము 'సురసాని సర్వాణి' 'సరసంసకల' మ్మనియుననుటలో స్ఫుటతరము నగుచున్నది. ఇట్లుండ,

"నేతా యత్రోల్లసతిభగవత్పాద సంజ్ఞో మహేశ
శ్శాంతిర్యత్రప్రకచతి రసశ్శేషవానుజ్జ్వలాద్యైః
యత్రావిద్యాక్షతిరపిఫలంతస్యకావ్యస్యకర్తా
ధన్యోవ్యాసాచలకవివరస్తత్కృతిజ్ఞాశ్చధన్యాః॥"

అను శ్లోకమందలి 'వ్యాసాచల' శబ్దమునకు ధనపతిసూరి, తానన్యోచ్చతర వ్యాసాచల కృతిజ్ఞుండయిన ధన్యత నందమింగా వలయు,

"వ్యాసఇవాచల స్థిరశ్చాసౌ కవిశ్రేష్ఠశ్చేతి వ్యాసాచల కవివరో మాధవోధన్యః"

అని మాధవపరముగ నర్థము సాధింపఁజూచె. కాని, తద్వ్యాసాచల కృతద్వాదశ సర్గాత్మక 'విజయము'ఁ జూడఁ జాలిన వారెట్టి క్లిష్టసాధనములకుఁ బాల్పడరు. అది యటుండె. ఇది పేరను 'సంక్షేపవిజయ' మయ్యు షోడశసర్గాత్మకము. ఇందుఁ బూర్వ మీమాంసాప్రచారము మెండగుటయు మాధవకృతమే యనుటకుం దార్కాణ. కాని, వ్యాసాచలకృతి పరిశీలకందలి శ్లోకము లిం దటనట యథాతథముగా గ్రహింపఁబడినట్లు మాత్రము కానుపింపనౌను. అందో, వింతలేదు. "ఏలయన, నిక్కివి, 'ప్రాక్కవిహృద్యపద్యేష్వేషాఽపి మత్పద్యనివేశభంగీ' యనియే యుపక్రమించినవాఁడయ్యె.

మాధవాచార్యుఁడు:—

'సంక్షేపశంకరవిజయ' కారుఁడగు సీమాధవాచార్యుండు 14వ శతాబ్దిలోనివాఁడని చారిత్రికులు కొంతవఱకు నిరూపించి యున్నారు. ఇతఁ డాంధ్రబ్రాహ్మణుఁడే యందురు. ఈతని తండ్రి మాయణుఁడు. సోదరుఁడు సాయణుఁడు. మాధవసాయణులు పుంభావసరస్వతులు. విజ్ఞాననిధులు. వీరికి క్షీరనీరన్యాయసిద్ధి. వీరి కృతులం దుభయకర్తృకములు పెక్కులు కానుపించెడిని. వీరల వేత్తృత్వము వాచాతీత మనుటకుఁ దద్విరచిత గ్రంథానేకములం గొన్నిఁటి దిఙ్మఖముగాఁ జేర్కొందుము.

వారు మనుపరాశర స్మృతి వ్యాఖ్యలు, వ్యవహారమాధవీయ కాలమాధవీయములు మున్నగు ధర్మశాస్త్ర గ్రంథములును, పురాణ సార సూతసంహితా తాత్పర్యాదులగు పౌరాణికములును, సిద్ధాంతబిందు సూర్యసిద్ధాంతటీకలు, ముహూర్తమాధవీయ ప్రముఖములు నగు జ్యోతిషకల్పములును, శ్రీవిద్యాతీర్థదీపికా విద్యారత్న సూత్రభాష్యప్రభృతిక మంత్రశాస్త్ర రహస్యసముచ్చయములును, ధాతువృత్త్యాదిశాబ్దికకోశములును, వైద్యనిదానసంహిత

యను నాయఃర్వేదసారమును, జైమినీయన్యాయమాలాదినై యాయికములును, వివరణ ప్రమేయ సంగ్రహ సర్వ దర్శనసంగ్రహాది మత వివరణములును, పంచదశి, జీవన్ముక్తివివేకము, యోగ వాసిష్ఠసార సంగ్రహము, నష్టోత్తర శతోపనిషద్దీపిక మున్నగు వేదాంతోద్బోధక కృతి రత్నములును, దుదకివి యవి యననేల, దుర్భేద్యవిజ్ఞాన పేటికయగు వేదమునకే ప్రత్యేక వివరణరూప భాష్యములును, శతాధికముగా విరచించి మించిన సకలకలాపరిపూర్ణులగుట, నిజయశశ్శర చ్చంద్రికాపూరితాశాంతులయిరి. తత్తద్గ్రంథోదిత బోధామృత వారాంనిధి వీచికాపరంపరల నవగాహ క్రీడలందేలఁ జాలిన యార్యావర్త ప్రజలు శ్రౌతస్మార్త నిత్యకర్మానుష్ఠాన యోగ్యతా వాప్తినందఁజాలిరి. ఇట్లు నూతన వైదికయుగకర్తలయిన యీ మాధవసాయణులకుండిన లౌకికప్రజ్ఞ మఱింత యద్భుతావహము.

ఇందు జ్యేష్ఠుండగు మాధవార్యుండు.

ఆగ్రత శ్చతురో వేదాః । పృష్ఠతస్సశరం ధనుః।
ఉభాభ్యాంచ సమర్థోహం । శాపాదపి శరాదపి॥

యనునట్లు, హరిహర బుక్కరాయలయొద్దఁ బ్రధానమంత్రి పదమునొంది శస్త్రవిద్యా ప్రావీణ్యము మెఱయఁ దురుష్కులతోఁ బోరి, గోవాకోట నధీనము కావించికొని, నిజబాహుబలోపార్జిత రాజ్యుండయి, విజయనగర సామ్రాజ్య సంస్థాపనముఁ గావింపఁ జాలిన వీరాగ్రగణ్యుండు. పెక్కురు విప్రోత్తముల కగ్రహారము లొసంగిన నెఱదాత. ఈతఁ డన్నిట సృష్టికింబ్రతిసృష్టి యొనర్పఁ జాలిన శిల్పకళా వైదుష్యము కలవాఁడనుట కిప్పటికిని పెక్కులు తార్కాణములు కలవు. పరమార్థ మింకొక్కటి గమనింపఁ దగినది. ఈతఁడును బ్రహ్మచర్యముననే తురీయము గ్రహించి,

ఏకాదశాఖ్య రుద్రేతి । సంభవిష్యామ్యహంకలౌ।
పంపాక్షేత్రే సురనుతే । విద్యారణ్యేతి నామతః॥

అను నాచార్యోక్తి ననుసరించి శాంకరపీఠము నధిష్ఠించిన యవతార పురుషుఁడు. ఇట్టి యభినవ శంకరులు విరచించిన గ్రంథ రాజము.

> పీయూష ద్యుతిఖండమండన కృపారూపాంతరశ్రీగురుః।
> ప్రేష్ఠేమ సమగ్రహార్ద్రమధురవ్యాహార సూనోత్కరః।
> ప్రౌఢోఽయం నవకాళిదాసకవితా సంతానసంతానకో।
దానినీ ♦ ముగ్ధ యాట। పాటలనె తూఁగు నానంద ♦ పరవశ
మున। సకలవిదులకుఁ జెప్పఁగా ♦ సరసమగునె?॥ ౪౫
సీ॥ కావున నాగార ♦ కార్యంబులను నేర్పి। నళినాక్షి నేలుమో ♦
నలలితాంగ!। ధర్మార్థకామప్ర ♦ ధానకార్యంబుల; నతిశయిం
పకు మీపె ♦ నమలధీక। ఉచితానుచితభక్తి ♦ నూహింప
నేరదీ, కుందకుట్మలదంతి ♦ గోలసుమ్ము। కోపప్రసాదవా ♦
క్కుల తీరెఱుంగదీ; యబల; యెట్టులనీపెనాదుకొనెదొ?।
గీ॥ తెలియనేరనిదానిని ♦ దెలియఁజెప్పి। చేయనేరనిదానిని ♦ జేయఁ
జేసి। సరసముగనేలుకొనుము యీ♦సారసాక్షి। నమలగుణగణ్య!
యువనీసు ♦ రాగ్రగణ్య॥ ౪౬
చ॥ సకలము గుర్తెఱింగి జన ♦ సన్నుతులందిన మీకుఁజెప్పనే।
నకుశలుఁడన్మదీయసుత ♦ యజ్ఞయటంచునుమాత్రమీడఁజె।
ప్పకనిలుపోపలేక, యిటు ♦ పల్కఁగసాహసమూనినాఁడ నీ।
వికశలవాణి నేలుఁడతి ♦ వేలదయాకలితేక్షణంబులన్ ॥ ౪౭
వ॥ అని వరుసకును వరజనయిత్రీజనయితలకును వేఱువేఱుగాఁ
జెప్పి యప్పద్మనయననప్పగించి నయనంబులనుండి యశ్రుకణం
బులజసంబుగా స్రవింప ముగుదయగు నాచిన్నియన్నుల
మిన్నంజేరి యిట్లనియె॥ ౪౮
ఉ॥ అమ్మరొ! రమ్మ;ముద్దులిడు♦మమ్మ! తనుంగనుకొర్కెఁజేసిదా।
నమ్ముల నీశ్వరార్చల నొ ♦ నర్చితిమీశుకృపం బసిండిరా।

పమ్మను నవ్వునిన్నుఁగను ♦ భాగ్యమెసంగెను, నాఁటినుండి ని।
క్క_ముగ నీముఖాంబుజముఁ♦గాంచి సుఖించితిమింతకాలమున్॥

ఉ॥ నేఁటికిఁ బెద్దదానవయి ♦ నేస్తముతో శ్వశురాలయంబునం।
దాటలఁ బాటలన్మఱచి ♦ యత్తకు మామకు భర్తకింక జం।
జాటముగల్గువారలకు ♦ సర్వసపర్యలఁ జేయుకాలమో।
పాటలగంధి! వచ్చెఁదగు ♦ భంగిననీవట సంచరింపుమీ॥ ౫౦

చ॥ అరుణగభస్తి యభ్యుదయ ♦మందకపూర్వమె నిద్రలేచి యు।
ద్ధురతరభక్తిరాజిల న ♦ తుల్ పతికత్తకు మామకిచ్చి సం।
బరముననింటికార్యముల ♦ భవ్యులుమేలనఁజేసివారలా।
దరమున నిచ్చుదీవెనలఁ ♦ దాల్చిసుఖంబును గాంచుమమ్మరో!॥

సీ॥ అత్తమామల భక్తి ♦ నారాధనముఁజేయు, మాత్మేశుఁగనుము
శ్రీ ♦ హరిగనెపుడు। తోడికోడండ్రతో ♦ నీడుగాఁజరియింపు
మాఁడుబిడ్డలతోడ ♦ జోడుఁగనుము। బావల మఱఁదుల ♦భక్తి
వాత్సల్యంబు; లను జూడు పెద్దలఁ ♦ గనుము భక్తిఁ। బర
పూరుషులతోడ ♦ భాషింపఁదలఁపకు; మితరులయిండ్లకు ♦
నేగఁబోకు॥

గీ॥ మతిన! యీవార్తతిని జిత్త ♦ గతముఁజేసి। మెలఁగు మతిజాగ
రూకతఁ ♦ గలిగి పుట్టి। నింటికిని మెట్టినింటి క♦హీనయశముఁ।
దెమ్ము ననుఁగన్నతల్లి! స ♦ తీమతల్లి!॥ ౫౧

మ॥ పతిచేతోగతిగుర్తెఱింగి చరియిం ♦ పం జెల్లుస్వాధ్వికిన్
యతివా! యాతఁడుపాగతుండయినఁబా♦ద్యర్ఘ్యముల్ స్వాపచా।
రతతింజేసి ప్రసన్నుఁజేసికొన ధ ♦ర్మం, బొద్దు భోజింపఁచి మా।
ఖ్రతమీాఱంజరియింపఁగాఁజనదు హ ♦ ర్షంబునన్ నెప్పుడున్॥

కం॥ పతియే శ్రీహరియనుచును। సతి చిత్తమునందుఁదలఁచి♦సర్వా
వస్థా। స్థితులను దద్దర్శమునే। కుతుకమునను గౌరవఁయు ♦ గుణా
మదెపట్టీ॥ ౫౨

Presented by ... Library of ... Late ...

ఉ॥ కాంతరో? యట్లు చేయ భవు ♦ కంబగు నీకును మాకుఁ గూడస
ర్వాంతరసంస్థుఁడై నశివుఁ ♦ డందును మోదము దేవతాళియున్
స్వాంతమునందుఁ దుష్టిఁగను ♦ సర్వసుఖంబులుఁ గల్గుదాన, నే
నెంతవచింతు? సద్వ్రశము ♦ నిమ్ముగఁ గాంచి సుఖింపుమమ్మరో॥

వ॥ ఇట్లమ్మఖుపండితుండఖిలధర్మాభిజ్ఞయయ్యును బాలయగుటఁ దన కూరిమి తనూజయగు సతీమణి కర్తవ్యాంశంబు వర్తింపఁదగు తెఱంగు నెఱిఁగించి సకుటుంబముగా నందఱుచేననుమతుండై, పుత్రికావియోగంబు సహ్యంబుగాకున్ననెట్టులో యప్పట్టినట విడిచి యాత్మపురంబునకరిగె ననంతరనాదంపతులు. ౫౬

—♦ శివగురు గార్హస్థ్యము ♦—

కం॥ అంబుజలీలలనవ్వ్యము। ఖంబుల, శుభవస్త్రములను ♦ గమ
నీయసుదం। తంబుల నెసఁగుచు దేవయు। గంబువలెం జెందిరమిత♦
కల్యాణములన్॥ ౫౭

చ॥ భువనమునన్నిఖిత్రియముఁ ♦ బూర్వమె పూనకయున్న నన్యస
త్సవనములందు యోగ్యతపో ♦ సంగిదటంచు వచింతురి గాననా
శివగురుఁడర్హ యాగములఁ ♦ జేయఁగఁ గోరి విధిజ్ఞులై నభూ।
దివిజులఁ గూడి వహ్నులను ♦ దీరుగఁ బాగ్రిహించెను,
మూఁడిటన్॥ ౫౮

కం॥ బహువిత్తసాధ్యయాగని। వహమున లోకములనువశ ♦ పఱచి
కొనినయా। మహనీయు యజ్ఞహుతభా। గహరణమువలన
నమృతము ♦ గనరై రమరుల్?॥ ౫౯

కం॥ పితృదేవమనుజులతిహ। ర్షితులగుటను నిష్టవస్తు ♦ సిద్ధికరుండౌ।
క్షితిదివిజుంగని సుమన। స్తతినొప్పుట భూమిఁగల్ప ♦ తరువనిరి
జనుల్॥ ౬౦

గీ॥ ప్రతిదినంబును వేదపుఁ ♦ బఠననొప్పి। పరులకుపకృతిసల్పెడు ♦
వ్రతముకలిగి। యాగమహోర్కకృత్యంబు ♦ లాచరించు। నతనికి
సమంబులయ్యె క్ష ♦ ణాభములుగ॥ ౬౧

—♦ శివగురుఁడు సంతత్యభావమునకుఁ గుందుట. ♦—

శా॥ రూపంబందును గానుఁ బోర్వన ధరా ♦ రూపుండు వేదాదివి।
ద్యాపారంగతుఁ డర్థవంతుఁ డునగ ♦ ర్వ్యగ్రేసరుండార్యసే। వాపా
రీణుఁడు నైయు భూసురుఁడు స ♦ ద్వత్సాప్తిలేకెంతయుం।
దాపంబందె జరాయుతుండగుచు నాం ♦ తర్యంబులోఁ బుత్త్రికై॥

చం॥ ప్రమదముఁ గూర్పవయ్యె బహు ♦ భాగ్యములన్నివిలసిల్లు నిల్లువి।
త్తము బహుసస్యయుక్తవసు ♦ ధాతలమంచితధేనుసంఘమా
గమగతసర్వవేత్తృతయుఁ ♦ గైవసమంచితమానసంబుఁ బు
త్త్రిమణిని బొందనట్టి ద్విజ ♦ తామణికిన్నియు నంతరంబునన్॥

కం॥ ఇప్పటికిఁ గలుగకుండెనఁ। దప్పక యుదయించునుతుఁడు ♦ దదనం
తరమం। చెప్పటికప్పుడె దిష్టము। నిప్పగిదింగడపె నీహ ♦ నెట్టు
లొ యతఁడున్॥ ౬౪

ఉ॥ అంతట నిత్యకృత్యనిచ ♦ యంబులఁ దీర్చి స్వకాంతతోడ దుః।
ఖాంతరుఁడౌచు విప్రుఁడనె ♦ నంబుజనేత్రిరొ దేనినంద స।
త్సంతులు కోరువారొ! యటు ♦ వంటి సుతానననీక్షలేక య।
ర్థాంతరమయ్యెఁ బ్రాయమెటు ♦ లందఁగలార మొసత్తనూభవున్॥

ఆ॥ వె॥ అతివ యాత్మజాతుఁ ♦ డావిర్భవించిన। వెనుక మృతియు మ
నకు ♦ విపులసుఖద। మట్టిపట్టిఁ గనక ♦ పుట్టియుఁ బుట్టని।
వాఁడనైతి నేఁడు ♦ వసుధలోన॥ ౬౬

ఉ॥ నిక్కము; పుత్త్రిపౌత్త్రిసర ♦ ణిం ధరలోనఁ బ్రసిద్ధినందుటా।
ఫక్కినె కాంచనట్టి మన ♦ భవ్రము నెవ్వరు సెప్పికొందురి? స।
మ్యక్కుగసూనపల్లవ ఫ ♦ లాళినె సంగునగంబు నెన్న కె।
క్కెక్కుడుగాఁ దలంతురిఫల ♦ హీనమనారతముండలోదరీ॥ ౬౭

చం॥ అనివచియించుభర్తఁ గని ♦ యాసతివల్కు; గిరీశకల్పకం।
బును భజియింప నిష్టఫల ♦ పుంజము శాశ్వతమైతనర్చు, బా।
లుని నుపమన్యు భక్తు నతి ♦ లోకు నొనర్చెనుగాదె? యంతక।
స్సునెవరిఁ గొల్తుమార్య మన ♦ సంబునఁ దత్ఫలదుండెవండిఁకన్॥

—♦ శివగురువు భార్యతో వృషశైలమునకరిగి యట శివునారాధించుట. ♦—

గీ॥ ఇట్లు భార్యోక్తిఁ గ్రోలి మ ♦ హీసురుండు। పుత్రుఁ గోరుచు
సోమార్ధ ♦ మూర్ధుఁ బ్రణత। వశ్యు సోమార్ధు నీశుఁ ద ♦ పంబు
చేతఁ। దృప్తుఁ జేయఁ బ్రయత్నించె ♦ దిటపు భక్తి॥ ౬౯

శా॥ ఈశాగారముచెంతనుండెడు ధుని ♦ న్వేలాగతిన్ స్నాతుఁడై।
చీ శానార్చనొనర్చె దుంపలను దిం ♦ చీరీతిఁ గొన్నాళులా।
పై శారీరసుఖంబులన్మఱచి త ♦ త్పాదాబ్జభృంగంబునై।
లేశాహారముఁ గూడఁగైకొనక కొ ♦ ల్చెన్భక్తిమె నీశుఁదాన్॥

ఉ॥ ఆయనఘాత్ము భార్యయు న ♦ హర్నిశలం దనభర్తతోడ స।
త్కాయముఁ గష్టపెట్టి గర ♦ కంఠభజించె వృషాద్రియందు ని।
ట్లాయతకాలమేగ ఫణి ♦ హారుఁడు నొక్కదినంబునందు ని।
ద్రాయుతుఁడైన విప్రునకుఁ ♦ దాఁగనుపించి వచించెనీగతిన్॥

—♦ శంకరుఁడు శివగురునకు స్వప్నమునఁదోఁచి వరమొసంగుట. ♦—

కం॥ ఏటికిటుతపముఁ జేసెదు?। పాటింపుమునన్నటంచుఁ ♦ బలికెడు
శివునిం। బాటించివిప్రుఁడనియెను। మేటిసుతుంగుఱిఁచి తపమ ♦
మేయ మిదంచున్॥ ౭౨

ఉ॥ దేవర వల్కినిట్లు గను ♦ తింప నమోఘము మద్వరంబు, వి।
ప్రా! వరలక్షణాఢ్యగుణ ♦ భాసితుఁడౌచును సర్వవేదియా।
కోవిదు నల్పజీవుఁ గనఁ ♦ గోరుదువో? భూరితరాయువుల్కధీ।
భావితులైన పుత్రులనుఁ ♦ బల్వురఁగాంచఁ దలంచెదో? యనన్

చం॥ విని శివగుర్వభిఖ్యుఁడను ♦ విశ్వమునంజిరజీవులైన దు।
ష్టనియతులాత్మజాతులయి ♦ సంభవమందుటకన్న సర్వస।
జ్జనసుతుఁడౌచు సర్వగుణ ♦ సంయుతుఁడైన సుతుండొకండె చా
లును; భవ! యట్టిపట్టి ధర ♦ లోఁగనఁ గోరెద నిమ్ము
పేర్మితోన్॥ ౭౪

చం॥ అనివినుతించు విప్రుఁ గని ♦ యట్టులెసత్సుతుఁడుద్భవించు, భా
ర్యనుగొని యింటికిం జని ఘ ♦ నాస్థను నన్భజియింపుమంచుఁదాఁ

జనెశివుఁడంత మేల్కని ద్వి ♦ జవర్యునకుం సుషుప్తినున్నభా।
ర్యనుడగురీతి మేల్కొలిపి ♦ యప్పటివృత్తముఁ జెప్పె నొప్పుగన్॥

కం॥ పతి సెప్పినవృత్తముఁ ద। త్సతిసంస్తుతిఁజేసె మిగుల ♦ సంతు
ష్టిని స। త్సుతుఁడు దయమందు నగజా। పతికరుణను మనక
టంచుఁ ♦ బలుమఱుకలఁ దాన్॥ ౭౬

చం॥ శివపరులౌచు స్వప్నమును ♦ జేతమునందును సంస్మరించుచు
స్నవనముఁజేరి పారుల స ♦ భక్తికభోజన దక్షిణప్రదా।
నవిపులతృప్తులం గతునొ ♦ నర్చుచు దీవనలందిదానసం।
భవమగుతుష్టినందిరెద ♦ భవ్యమనస్కులు విప్రదంపతుల్॥ ౭౭

— ♦ సతీమణీదోహదాభివర్ణనము ♦ —

సీ॥ అంతట నొకదినా ♦ భ్యంతరంబున మహే; శ్వరుతేజమాశివ♦
గురుసుభోతు। మాణాస్నగతమయ్యె ♦ మాన్యుఁడౌ శివగురుఁ।
డగ్రజానుజ్ఞఁ దా ♦ నాహరించెఁ। బతిభుక్తశేషముం ♦ బతి
వదనిరేజ; భృంగయౌ నంగన ♦ పొంగుచుఁగొనె। మృగశాబ
నేత్రి భ ♦ ర్తృగయౌచు నారాత్రి; శివగర్భగర్భసం ♦ సిద్ధిఁ
బడసె॥

గీ॥ నంతగర్భంబు వృద్ధియై ♦ యంగమగుచు। దివసమధ్యంబునందు
దే ♦ దీప్యమాన। నరనిరీక్షణదుశ్శకృ ♦ నలినమిత్రి। తేజమ
ట్లొప్పనత్తఱిఁ ♦ భ్రాజితమయి॥ ౭౮

ఉ॥ భూమిజలాదులే విభుని ♦ మూర్తులు విష్టపసప్తకవ్వయం।
జేమహిమాధ్యుచేతనహి ♦ యింపఁబడెం బరమాత్ముఁడెవ్వఁడా?
సోమధరుస్ధరించినవి ♦ శుద్ధసతీమణి, గర్భభారసం।
క్రామితయౌచు మందగతిఁ♦గాంచెను సుంతయనంగఁజిత్రమే?॥

చ॥ సకలశరీరసంగియగు ♦ శంకరుఁడీ పెశరీరమందునిం।
చుకయునునుక్కిదుష్టులకుఁ ♦ జొప్పడునట్టులొనర్పఁడయ్యెనిం।
తకుఁగపమున్నయుత్సుకతఁ ♦ దామరసేక్షణమేనదెల్లదో?।
తకమగురీతిదివ్యమగు ♦ భామముచేతసమాక్రమించియున్॥ ౮౦

చ॥ రమణిసుగంధపుష్పనిక ♦ రమ్ములఁ బూనవశక్తయైనయ।
ప్రమితభరమ్ముచేనెసఁగు ♦ నాభరణమ్ములఁగోరునే? గురు।
త్వముగలదాచునెయ్యదివి ♦ భాసిలునట్టిపదార్థమున్నహా।
స్తమున వహింపఁగావెఱచు ♦ సాధ్విసదోహదయాటనత్తఱిన్॥

ఉ॥ బందుగులెల్ల నాసుదతి ♦ ప్రాకటగర్భముఁ గాంచెనంచునా।
నందముతోడదుర్లభమ ♦ నర్ఘ్యమపూర్వమునైన వస్తువుం।
బొందికగాఁగఁ దెచ్చివిరి ♦ బోఁడికొసంగఁగ దానిఁగొంచునా।
నందముగాంచె;గర్భభర ♦ ణంబనఁ గష్టముగాదె నాతికిన్॥ ౭-

చం॥ పలికితి మర్త్యధర్మమును ♦ బట్టి యదిట్టులఁ గానియాసతీ।
తిలకము కష్టమించుకయు ♦ దేవధృతింగనదయ్యె నాకు బా।
ధలుతొలఁగు న్సుధాకిరణ ♦ ధారిని శంకరు భక్తి నొప్పునే।
వలఁ బరితుష్టుఁగానొనరు ♦ పంగ సుఖంబగునందురంచితుల్॥ ౭3

మ॥ వినయోపాగతగాన శాస్త్రవిలస ♦ ద్విద్యాధరశ్రేణి భ।
క్తినిబద్ధంబగునట్టిగాన మనుర ♦ క్తిన్సల్పఁగా శ్వేతరూ।
పని కామోన్నతమౌవృషంబుపయిన ♦ న్భాసిల్లు నీశానునిం।
గనెనిద్రాయుతయౌచు స్వప్నమున న ♦ గ్రింబందు సస్మేరయై॥

చం॥ జయ! జయ! దేవదేవ! విల - సద్దయనొప్పెడుదృష్టిఁజూచిమా।
భయమునుబాపి మమ్ముఁబరి ♦ పాలనఁజేయు మటన్నపల్కువి।
స్మయమెదనొప్పఁగావిని ప్రస ♦ న్నతగాంచి నిరీక్షఁజేసి యే।
మియుఁగనకంత నిద్రఁగని ♦ మేలగువాక్కులఁగ్రమ్మఱిట్లనున్॥

శా॥ చంచన్మంచముఁ జేరునట్టితఱి హా ♦ స్యంబొప్పువాక్యంబులం।
గొంచెంబైన వినంగలేని సుదతీ ♦ కోటిస్ఫురద్రత్నము।
త్సంచారంబున నన్నులంగలిచి స♦ త్సారస్వతాఖ్యానసం।
బంచల్లీలనునెక్కుపట్టిఁ గనెస ♦ ద్ధర్షంబున న్నిద్రిలోన్॥ ౭౬

గీ॥ సాత్త్వికోద్వృత్తులందున ♦ సమతగలిగి। వైషయికవృత్తులం
దుపై ♦ రేమగలిగి। యొప్పుతత్సతిచేష్టగ♦ ర్భోల్లసత్సు। పుత్త్రి
చిత్రకథం జెప్పు ♦ పోల్కి నొప్పె॥ ౭2

గీ॥ ఆపెకుచపర్వతప్రభా ♦ హారిదినీను | శైవలంబట్టులోష్ణ గో ♦
మావళియును | బాలుఖేలనముంగూర్చి ♦ బ్రహ్మదేవు | చేతఁ
గృతమైనవేణువు ♦ రీతినొప్పె॥ ౮౮

ఉ॥ ఆజలజారిధారె, సతి ♦ కాత్మభవుండయి పుట్టెత త్క్రుచ |
వ్యాజముచేత దుగ్ధమును ♦ బానమొనర్చునటంచునెంచి యం |
భోజభవుండు వేలుపుల ♦ బువ్వనునింపిన హేమకుంభము |
ల్లాజతగా నురంబున ను ♦ తారముగా సమకూర్చెనింతికిన్॥ ౮౯

గీ॥ గర్భగతుఁడైనయపుడె య ♦ య్యర్భకుండు | ద్వైతమాధ్యమి
కాఖ్య మ ♦ తద్వయంబు | నమలధీగర్హ్యమగుట నా ♦ రమణి
దైన | హేమకలశాభకుచమధ్య ♦ మేవగించె॥ ౯౦

—♦ శ్రీశంకర భగవత్పాదావతారము. ♦—

ఉ॥ సూర్యుఁడు మేషమందున వ ♦ సుంధరజాతుఁడు నక్రరాశియం |
దార్యుఁడు కేంద్రమందుఁ దుల ♦ యందు శనైశ్చరుఁడొప్ప
చుండఁగా | నార్య కుమారుఁబోలె శుభ ♦ మైనముహూర్తము
నందుఁ గాంచెనా | శ్చర్యముదోఁప భూసురుని ♦ జాయ సులక్ష
ణపాత్రుఁబుత్రునిన్॥ ౯౧

చం॥ శివగురుఁడంత సూనునిశ ♦ శింబురుడించెడివానిఁ గాంచితా |
శివజలధిన్మునింగియును ♦ శీఘ్రమె సీటమునింగి యంతభూ |
దివిజుల నర్హులంబిలిచి ♦ దీప్తసుతాంచితజాతకర్మమం |
దవనిని గోవులన్ధనము ♦ నత్తఱిహర్షముతోనొసంగెఁదాన్॥ ౯౨

కం॥ గజహరిగోవ్యాఘ్రాదు స | హజవైరముగల్గుమృగము ♦ లన్ని
యు నరితం | ద్యజియించి మైత్రితోనెసఁ | గె జగద్గురుకుద్భవం
బొ ♦ గిం గనువేళన్॥ ౯౩

మ॥ దివిజానీకముపుష్పవృష్టిగురిసె ♦ న్దివ్యంబుగానాడిరా |
దివిషద్వారవధూటికానికరమా ♦ దేవర్షి గానంబుఁజే |
సె వరిష్టస్వనయుక్తమౌ మహతిచే ♦ క్షేమంకరుండౌశివుం |
డవనిజ్జన్మమునందు కాలమునన్నా ♦ హాయంచులోనుబ్బుచున్॥

సీ॥ ఫలసూనపల్లవ ♦ ప్రతతి నత్తతినొప్పె; భూజాతలతికలు ♦ పు
డమిలోన। నిర్మలాంబువులచే ♦ నెగడెనాపగలెల్ల; నంబుదతతి
సువ ♦ ర్షంబు నొసఁగె। వాయువద్భుతగంధ ♦ వాసితుండై వీచె;
దిక్కులన్నియునచ్ఛ ♦ దీప్తిఁ జెలఁగె। వనలంబులు ప్రదక్షి ♦
ణాద్భుతార్చులఁదేజ; రిల్లె సర్వసుహృత్వ ♦ ముల్లసిల్లె॥
గీ॥ సద్వయాభిఖ్యమత్తవైరి ♦ హస్తపుస్త। కంబులిలజారె, నిగమశి♦
రంబులెల్ల। నవ్వె, వ్యాసుహృదబ్జంబు ♦ నవవికాస। మందె నా
భవ్యుఁడుద్భవం ♦ బందునపుడు॥ ౯౫

కం॥ సుమనోజ్ఞగంధమై స। త్సుమనోవిమలంబునగుచు ♦ శుభసూ
చకమై। సుమనోనిచయోరితమా। సుమనోవర్షంబుగురిసెఁ ♦ జో
ద్యముగాఁగన్॥ ౯౬

ఉ॥ అర్యముతోఁ ద్రిలోకియు సు ♦ రాగముతోడ ధరాతలంబు వి।
ద్వర్యనివిద్య నమ్రతను ♦ భాసిలునట్టుల నాపతివ్రతా।
వర్య సమస్తసద్గుణ వి ♦ భాసితుఁడైన తనూజుతోడ న।
య్యార్య మహాస్యుతోడఁబెలె ♦ నద్భుతతేజముతోడ రాజిలెన్॥

చం॥ శివగురుఁడంతఁ గాలపువి ♦ శేషములందిలకించినట్టి భూ।
దివిజుల సత్కరించి సుతు ♦ దిష్టపుచర్యను బ్రచ్ఛసేయ వా।
రనని నితంబు సర్వవిదుఁ ♦ డౌచు రచించునుశాస్త్రపాళి, శా।
స్త్రవులగుపండితాగ్రణుల ♦ భ్రాజితబుద్ధిజయించిమించెడిన్॥ ౯౭
గీ॥ ఇంతయేటికి? భూతల ♦ మెల్లఁ దనదు। యశముచే వ్యాప్తము
గఁజేయు ♦ ననిరి పితయు। నాయువెంతనలేదు వా ♦ రిద్దిసెప్ప।
లేను విజ్ఞులమంగళా♦ శీలమనరు। ౯౯

శా॥ బంధుజ్ఞాతిసుహృత్ప్రియాంగనలు శు ♦ భ్రప్రాభవారిష్టని।
ష్ఠుం ధన్యుం గనఁ గాన్కలంగొని మహా ♦ త్సుక్యంబుతోఁ
జేరి యా। గంధేభప్రతిమానయానలు నిదా ♦ ఘుంబందుఁ బూ
ర్ణేందుసం। బంధంబుం గవినట్లు బాలుఁగనితా ♦ పంబెల్లఁజల్లార్చఁ
గన్॥ ౧౦౦

గీ॥ బాలుతేజంబుచే సూతి ♦ కాలయంబు। దీపమే లేక మిగుల నం♦
దీప్తమగుచుఁ। జీఁకటిని, బాహఁ… ♦ లువుఁజూడ। సకలజను
లకు మిగుల నా ♦ శ్చర్యమొదవె॥ ౧౦౧

—♦ శ్రీశంకరశైశవాభివర్ణనము ♦—

గీ॥ శంకరానుగ్రహంబున ♦ …డగుట। సకలజనులకు శమ్మని ♦
శమ్ము నిడుట। శంకరాభిధ బాలున ♦ కంకితముగఁ। జేసె జన
కుండు సంతోష ♦ సిద్ధితోడ॥ ౧౦౨

తరల॥ సకలశక్తియుతుండునై యును ♦ సర్వవేదియునై యును।
త్సుకతతో నరజాతి రీతిగ ♦ శోభనంది చరించె, నిం।
చుకహాసింపఁ దొడంగె నంతట ♦ శుద్ధకుక్షివిసర్పణం।
బకలుషంబుగఁ జేసి ప్రాఁకఁగ ♦ నంతనేర్చెసుతుండటన్॥ ౧౦౩

ఉ॥ బాలుఁడు డోలికం జెలఁగు ♦ పాన్పునఁ గ్రాలఁగ సన్మనంబులెం।
తో లలితంబులై యెసఁగెఁ ♦ దోరపుఁ గాంతుల సీనురత్నగు।
చ్ఛాలిని జూడనేర్వఁగ వి ♦ డానన సంతతి హంససంతతిం।
బోలె వినీలమై వఱలె ♦ బుద్ధులునట్టులె యొప్పె నత్తఱిన్॥ ౧౦౪

సీ॥ బాలుండు పక్రక్కఁ దాఁ ♦ బాదమ్ములం జిమ్మ। వాదుల జెంద
ముల్ ♦ వ్రియ్యలయ్యె। నుండియుండియునుడు ♦ తెల్లిండో
మూఁడో పల్కు; ద్వైతవీరులు మౌన ♦ మూఁతఁగొనిరి। సంచా
రమును బాద ♦ సరసిజమ్ములఁ జేయ; వైరులు దశదిశ ♦ ల్పారి
రప్పుడు। గంభీరవాక్కుల ♦ జృంభితంబులఁ జేయ; నరులు కానన
సీమ ♦ కరిగిదాఁగి॥

గీ॥ రంతఁబలుకంగ నడనంగ ♦ నంత నేర్వ। వికలమయ్యెను బికమ
రా ♦ లకన్నికాయ। మహిమ మహిమధాముసేతుని ♦ యభ్యు
దయము। నెవరు వర్ణింపఁగాఁగలా ♦ రీవసుమతి॥ ౧౦౫

ఉ॥ ధారుణి విద్రుమాంచితల ♦ తాతతిసంవృత కాఁగ నింకఁగా।
క్ష్మీరపరాగపాటలఁగఁ ♦ జెల్వగు పత్త్రిభ చేనొనర్చుచు।

న్మేరుధనుర్ధరుండుఁ గను ♦ మొల్లఁగ బాలునిలీలఁ బూనినం|
చారమొనర్చి భూప్రజలు ♦ చంద్రనిభుండని సంస్తుతింపఁగన్॥
గీ॥ శిరమునందును హిమకర ♦ చిహ్నముంట| నిటలమందును
భుజముల ♦ నేత్రఫాల| లక్షణములుంట స్ఫటికస♦దృక్షతనువి|
భాసితుండౌట భవుఁడని ♦ ప్రాజ్ఞులనిరి॥ ౧౦౭
చ॥ వ్యసనములేనియట్టిబుధ ♦ వర్యునకంచితవిద్యఁబోలె నీ|
తిసరణినొప్పనట్టినర ♦ దేవునకంచితరాజ్యలక్ష్మియ|
ట్లసమలసచ్ఛరత్సమయ ♦ యామవతీపతికాంతిమహాద్రి సం|
తసమును దల్లిదండ్రులకుఁ ♦ దానొనరించుచునుండె వృద్ధితోన్॥
చ॥ ఉరముననాగచిహ్నముఁ బ ♦ దోదకజంబునఁ జామరంబుఁ జం|
దురుశకలంబుఫాలమున ♦ దోర్ద్వయిఁ జక్రధనుర్గదాదులు|
న్శిరముననాత్రిశూలమును ♦ జెల్వమొనర్పఁగనొప్పుబాలును|
త్కరమగువిస్మయంబొదవఁ ♦ గాంచిరికన్నులుమూయ కెల్లరున్॥
ఉ॥ సర్గములందుఁ బ్రాథమిక ♦ సర్గమువిశ్రమమంద, దేహభృ|
ద్వర్గమనారతంబుమల ♦ వంతముగాఁగ సమర్త్యలోకసం|
సర్గము దౌర్గతింగన ల ♦ సచ్ఛుభమోక్షమగమ్యతంగనన్|
భర్గుఁడె విశ్వసృట్సృజనఁ ♦ బాలనఁజేయఁగఁబుట్టెమర్త్యుఁడై॥
శా॥ వాణీశప్రముఖామరౌఘనుతుఁడౌ ♦ వారాశిశాయింపుతా|
వాణీసాక్షికసర్వవిత్త్వుఁడయినం ♦ బాల్యార్హముంజేసె స|
చ్ఛ్రేణుల్సంస్తుతిఁజేయ నాత్మమహిమన్ ♦ స్వీయోరుమాయన్విని
ర్మాణాదుల్పొనరించు కేశవుని సా ♦ మ్యంబొప్పఁగా నత్తఱిన్॥
మ॥ చపలాశన్విలసిల్లు శైశవపు సం♦స్థంజెందియు శ్శంకరుం|
డపుడాత్మన్గనె భూస్థలింగల భవి ♦ ష్యద్భూతరాజిన్వటా
గపలాశాంతరశాయియౌ జలధిజా ♦ కాంతుండునౌ శార్ఙ్గపా|
ణి పవిత్రాత్మను గుక్షిలో
ఉ॥ లోకము నిర్మిమేమసువి ♦
శ్రీకమనీయపాలుని సు ♦

నీకసుకర్ణవాళిపుట ♦ నిత్యసుపేయసువాక్యజాలునిం,
బ్రాకట వాసుదేవగతి ♦ వామనలీలుని విప్రబాలునిన్॥ ౧౧౩

క॥ శ్రీమానినీశవాగ్విభు। సోమసమానార్భకునకు ♦ సొంపునఁ
గూర్చెన్। గోమలమై నవమేఘ। శ్యామలమా కేశపాశ♦సంత
మసంబున్॥ ౧౧౪

ఉ॥ వ్యాకులమయ్యెఁ బాశుపత ♦ వైష్ణవబౌద్ధదిగంబరేంద్రచా।
ర్వాకకుబేరముఖ్యమత ♦ వాదులచే నిగమాధ్వ దాని సు।
శ్రీకముగానొనర్పఁగ ధ ♦ రిత్రిజనించి చరించుచుండె ఘూ।
రాకృతి దుర్భటావివి ♦ హారశివంకరశంకరుండహో॥ ౧౧౫

◆ ఆ శ్వా సాం త ము . ◆

క॥ బాలేందులసితఫాలా!। ఫాలలసచ్చంద్రరుక్ప్ర ♦ భాసితదశది।
శీలా! జయశీలస్మితలీలా! మిహిరాగజాను♦లీలానిరతా॥ ౧౧౬

శా॥ శ్రీశారాధితకోమలాంఘ్రికమలా! ♦ శ్రీకంఠశోభాలస।
త్కాశేందుప్రతిమానభాసురశుభా ♦ కారా! యతీశాంతరా।
కాశస్థాంచితపాదనీరజ! జటా ♦ గంగా! రవీంద్వగ్నినే।
త్రా! శీతాగసుతాన్వితా! భసితలి ♦ ప్తా! మోహినీపూర్థవా!॥

ఇది శ్రీ శ్రీమద్భమిడిపాట్యన్వయ .... వేంకట
సుబ్రహ్మణ్య శర్మాభిధేయాంధ్రీకృతంబైన
శ్రీ శంకరవిజయంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీ శంకరవిజయము

తృతీయాశ్వాసము

శ్రీ గళసుషమాజితజం।
బూగుణ గిరిజానురక్త! ♦ పోషితభక్తా!।
భోగీంద్రహార! సంశ్రిత।
యోగిహృదంబుజవిహార! ♦ నానకలేశా॥

గీ॥ అవధరింపుము బాలచం ♦ ద్రావతంసుఁ। డవని నీరీతి బాలత♦
నందినంత। సకలవిద్యావిదంచిత ♦ సత్కులంబు। లందు బృం
దారకుల్జన్మ ♦ మందిరపుడు॥ ౨

క॥ కమలాపతి, విద్వరుఁడో। నిఖిలాభిదుఁడై నపుడమి ♦ వేల్పు
నకుసుత। ప్రముఖతఁ బద్మసంభవుఁడను। విమలుండై పుట్టెశత్రు♦
వితతులు బెదరన్॥ ౩

క॥ సవనోన్మీలితయశుఁడై భువినొప్ప ప్రభాకరాఖ్య ♦ భూసురు
నింటన్। బవనుండు హస్తతిష్యను। లవరాఖ్యతఁ బుట్టె నరివి ♦
లాసహరుండై॥ ౪

ఆ॥ వె॥ ఎవనియశముసూడ♦నెల్లశత్రులవాక్య। సరసినొంచియొప్పు♦
సకలదిశలఁ। దోటకాంచితాఖ్య ♦ తో నొప్పునెవ్వండు। పవన
దశశుభాంశ ♦ భవుఁడతండు॥ ౫

గీ॥ మదవదరితతినిగ్రహ ♦ విదితకీర్తి। యైన నందీశుఁడయ్యు దం ♦
డాఖ్యుఁడనఁగ। సర్వవిద్యారహస్యవి ♦ త్స్వామియగుచు। భవ
మునం దెశిలాదవి ♦ ప్రభవనమున॥ ౬

ఉ॥ పొందికమండనుండనెడు ♦ భూసురుఁడై జనియించె నాశతా।
నందుఁడు చిత్సుఖాహ్వయుఁడ ♦ నంగ జలేశ్వరుఁడుద్భవించెనా
నందగిరిప్రసిద్ధవిజ ♦ నాథపురోహితుఁడుద్భవించె సా।
నందముగా ననూరుఁడు స♦నందనుఁడై జనియించె నిమ్మహిన్॥

క॥ పరమతవిద్విషులౌ ని। ర్జరులెల్లరుపరమగురుని ♦ చరణంబు జగ।
చ్ఛరణముఁ గని కొలువఁగ భూ। సురపుంగవవృత్తిలగుచు ♦
శోభిలిరెలలోన్॥ ౮

గీ॥ ధరను జార్వాకశాస్త్రవి ♦ ధానమునను। గురిద్ధుఁడౌ ధాతశపి
యింప ♦ నిద్ధరణిని। మండనుండయ్యెఁ జిత్రశి ♦ ఖండిజుండ।
టందురి, నందియొశివునిచ్ఛ ♦ నయ్యెనందురి। ౯

సీ॥ పూర్వకాలమునందుఁ ♦ బుండరీకజునొద్ద; సర్వజ్ఞకల్పులౌ ♦
సర్వమునులు। నియతయుజ్మతులౌచు ♦ నిగమంబులఁ బఠింప;
వారలలోన దూ♦ర్వాసుఁడనెడు। కోపనముని పరా ♦ కున వేద
పఠనంబు; సందొక్కటందప్పె ♦ నందువలన। వర్ణసంభవశబ్ద ♦
వారమెవ్వరో? యట్టి; యరవిందభవపత్ని ♦ యుపహసించె।

గీ॥ దానఁ గోపించి యగ్నివి ♦ ధంబులైన। చూపులంజూచుచా
పెకు ♦ శాపమిచ్చె। భూతలంబున నోదుర్వి ♦ నీతురాల!। కాం
తవై పుట్టు నునవ్వు ♦ కతన ననుచు॥ ౧౦

ఉ॥ అంబుజసంభవాంగన దు ♦ రంతవిషాదముతోడఁ దత్పదా।
బ్జంబులవ్రాలిమ్రొక్కి పలు ♦ భంగులసంస్తుతిఁజేసెనమ్మునీం।
ద్రుంబహురీతులౌనుతుల ♦ తోడ ఋషీశులువేడిరాత్మజా।
తుంబహుదోషుఁ దండ్రిదయ ♦ తోఁగనురీతిసతింగసందగున్॥

మ॥ అనివాణీసతియున్మునీంద్రులుఁబ్రిస ♦ న్నాంతర్యుఁగాస్తోత్రపా।
ఠినిజేయన్మునివల్కుఁ. బల్కునమ్రృపా ♦ లేశంబును న్లేదుగా।
ని నరాకారుని శంకరార్యుని సురా ♦ నీకస్తుతుం జూచినం।
తనె యీకాంత నిజస్వరూపముఁగనుం ♦ దవ్యంబుముమ్మా
టికిన్॥ ౧౨

మ॥ అనిదూర్వాసుఁడు శారదాసతికి శా ♦ పాంతంబువాక్రుచ్చినం|
తనె యాకాంత జనించె శాపగతిచే ♦ త న్శోణతీరంబునం|
దనయాత్వంబున విష్ణుమిత్రుండను గో ♦ త్రాదేవుగేహంబునం|
దుర సల్లక్షణయుక్తయై విదుషియై ♦ దుష్టేభపంచాస్యయై॥ ౧౩

గీ॥ సహజభవసిద్ధయు మ్మ్తా శా ♦ పావధూటి! మానవతనందవలసె
న ♦ మత్తయెయుఁ దలఁపుబ్రాసినవ్రాఁతను ♦ దలఁగఁజేయ|
నెవరుశక్తులుగాఁగలా ♦ రీవసుమతి?॥ ౧౪

గీ॥ సకలమైననిగమముల ♦ సర్వశాస్త్ర| ములను గావ్యాదికంబుల♦
లలననేర్చె| నింతయేమిటి? కాకాంత ♦ యెఱుఁగనట్టి| దీజగతి
లేదనుచు బుధ ♦ రాజివలుకు॥ ౧౫

—♦ మాహిష్మతీపురవర్ణనము. ♦—

మ॥ ధరనొప్పుంబురమర్త్యసూనవిచయా ♦ ద్యానాళి నాకాశసం|
చరదంభోజసుహృన్నిరోధచణ వి ♦ స్తారోచ్చసౌధాళి చే|
ఖరరాజిన్వికసత్కుశేశయల స ♦ త్కాసారసంఘంబుచే|
నిరవద్యగ్గపయోధికన్యకన మా ♦ హిష్మత్యభిఖ్యాకమై॥ ౧౬

మ॥ విలసత్సాంగయజుర్ముఖంబులగు స ♦ ద్వేదాళిచేనొప్పి వా|
గ్లలనానాయకుడైన వాదమునగె ♦ ల్వంజాలి వేదోక్తరీ|
తులఁగర్మంబులఁ దామొనర్చుచునుసం ♦ తుష్టాత్ములంజేయుచీ|
యిలనొప్పారెడు విప్రులంజెలఁగుఁ దా ♦ నెంతేపురీరాజమై॥ ౧౭

శా॥ ఆవీటంగలరాజులాకృతిని బా ♦ హ్వౌరూఢి ధీశక్తి స|
త్సేవాసక్తులఁ దుల్యులంగభవ రా ♦ జీవాక్షమిత్రార్యభూ|
దేవోత్తంస మృకండుపుత్త్రులకు భ ♦ క్తిన్సంశ్రితత్రాణదా|
నావిర్భావములందు నారదహరీ ♦ నాత్మోద్భవప్రాభవుల్॥ ౧౮

సీ॥ సౌధోన్నతత్వపు ♦ సరణివాకొననేల?; యంబరచుంబి శి ♦ రంబు
లనిన| బరిఘాగభీరతఁ బలుకనేటికి? నదీ; శానుఁడీ యాకృతి ♦
నూనె ననిన| సరసులసౌరు ను ♦ చ్చముగ నేలవచింప?; సుమ

ధురజీవన ♦ దము లె యనిన। నుపవనసాత్త్వం ♦బుపసర్జితముం
జేయ; నేల? యింద్రినసంబుం ♦ బోలుననిన।
గీ॥ తరుణులెల్లరు గంధర్వ ♦ తరుణులె యగ। రూపమును జేయనే
ల ని ♦ రూపణంబు? । సురపురమెసాటి యాపీటి ♦ శోభ కెన్న।
నన్ని లక్షణసంపత్తు ♦ లమరియుంట॥ ౧౯

—♦ మ ం డ న మి శ్రు వృ త్త ము. ♦—

శా॥ ఆపీట న్ధరణీసురుండు హిమమి ♦ త్రాఖ్యుండు విద్యాబ్ధిందా।
ధీవై శద్యపుఁద్రాటిచే మనమునం ♦ దీపించు కన్యాంబుచే।
దేవాభుండగు దేశికో త్తముండు ర ♦ క్తిన్ మార్గముం జూపఁ ద।
త్సేవాసంభవమైన సారసుధఁ దా ♦ సేవించి యొప్పారెడిన్॥ ౨౦
గీ॥ అట్టిధాత్రీసురాగ్రిణి ♦ పట్టియగుచు। మండనుండన విశ్వరూ ♦
పుండనంగ । నామయుగ్మంబుచేనొప్పి ♦ సలినభవుఁడు। వుట్టె
మాహిష్మతీపురీఖ్య ♦ పట్టణముచ॥ ౨౧
చం॥ క్రమముగశుక్లపక్షపు మృ ♦ గస్ఫుటలాంఛనురీతి మండనుం।
డమితవిలాసుఁడై లిపుల ♦ నన్నిటి నేర్వఁగ నంతఁ దంద్రియు।
ష్టమమగుహాయనంబున ల ♦ సన్మతిఁ దానుపనీతుఁగా సుతుం।
గ్రమముగఁ జేసి దేశికున ♦ కాశగతుంబొనరించె విద్యకై ॥ ౨౨
ఉ॥ అంగయుతాగమంబుల ర ♦ యంబున గౌతమపాణినీయుశా।
స్త్రింగితముఖ్యవిద్యల న ♦ హీనమనస్కుఁడు చెప్పనంతలో।
నం గురుఁడానటంచన ఘు ♦ నంబుగ నేర్చెననంగ వింతలే।
దంగములాగమంబులుకు ♦ నాతఁడెపూర్వముతాస్పృజించుటన్॥
సీ॥ కలోద్ధదుండౌచు ని ♦ ష్కళుపాంతరంగుడై; హరిశంకరుల నా
త్మ ♦ సభినుతించి। పాపహారిణియైన ♦ యాపగాసన్నిధి; కంతేవ
సద్వ్యుతుం ♦ డౌచు నరిగి। కలిమలాపహమంత్ర ♦ ములఁ బఠిం
చుచుఁ గ్రుంకి; దేవర్షితృప్తి భ ♦ క్తిని బొనర్చి। యహారీశున
కు భక్తి ♦ నర్ఘ్యత్రయంబిచ్చి; గాయత్రినుతినిఁ జ ♦ క్కఁగ
నొనర్చి।

గీ॥ అమలమేధాప్రమండైన ♦ యగ్నిఁ ద్రుప్తుఁ। జేయసమిథల మం
త్రిరా ♦ జిం బవిత్రి। మైనవానిని వ్రేల్చుచు ♦ ననఘు గురుని
దంత విద్యలఁబరియించె ♦ మండనుండు॥ ౨౮

కం॥ కొమరునిఁగనెమంబును। హిమమిత్రుఁడుకాంచి తుష్టి ♦ నెంత
యునెనసెం। సమకన్న సుతులనుబడుగు। సమయంబునఁ గితలు
సంత ♦ సంబును గనదే? ౨౭

ఉ॥ దేశికవర్యుచెంగట సు ♦ ధీవరశేఖరుఁడైన మండనుం।
డాశుగతి త్రుప్తిఁకలితుఁ ♦ డౌచుఁ గలాకలితాత్ముఁడయ్యె రా।
కాశశిఁబోలె యౌవనముఁ ♦ గాంచెఁ బ్రజావ్రజమీక్షఁజేసివా।
ణీశ రతీశ జేత యితఁ ♦ డెంతయు విద్యల రూపమందనన్॥

ఉ॥ ఆహిమమిత్రుఁడాత్మభవుఁ ♦ డయ్యెఁ గలాపరిపూర్ణుఁడంచును।
త్సాహముతోడ దేశికుని ♦ సన్నిధికింజని తృప్తుఁజేసి దే।
వా! హితుమీదు శిష్యునను ♦ పం దగునంచునువిన్నవించియు।
త్సాహముతోసుతుంగొని స్వ ♦ ధామముఁజేరెనుశీఘ్రమౌగతిన్॥

—♦ ఉభయభారతీమండనమిశ్ర ప్రేమోదయము. ♦—

చం॥ గుణవతి భారతీసతిస ♦ తుల్ వచియింపఁగ విశ్వరూపుస।
ద్గుణముల సుందరాకృతిని ♦ గూడినవానిఁగ విన్నదై సుధీ।
మణియగు వానినే పతిఁగ ♦ మానసమందుఁదలంచె సౌసుస।
ద్గుణముగ్రహించు నాతిమతిఁ♦ గోరునొకో గుణహీనసంగతిన్॥

గీ॥ ఉభయభారతిసద్గుణ♦ విభవ మమల। రూపవిభవంబు దావిశ్వ♦
రూపుఁడవని। సురవరేణ్యులువలుక న ♦ త్తరుణి నాత్మ। నాయ
కునిగాఁగఁ గోరె ♦ మనంబునందు॥ ౨౯

ఆ॥ వె॥ ఒకరినొకరుసూచు ♦ నుత్సుకంబుమనంబు। లందునంజనించె♦
నందువలన। స్వప్నదర్శనంబు ♦ సంభాషణంబును। బొంది మే
లుఁగాంచి ♦ పొలుపుఁదక్కి॥ ౩౦

మ॥ కలల్గం గాంచినతీరు మేల్కని కనం ♦ గాలేక యన్యోన్యవా।
ర్తలచేతన్ హ్రుతచిత్తులై మదనసం ♦ తాపంబు రెట్టింపఁ జిం।

తలచేతం దసుతం దనూద్వయమునూం ♦ దామందంగాం దల్లిదం|
డ్రులు వీరూనినతీరుంగాంచి కొ ను ♦ ట్బుందెల్పంగాంగోరుచున్॥

శా॥ అన్నా! చిన్నతనంబునందె భవనే ♦ యంబైనకాయంబుంజూ|
డ న్నాకెన్నంగరానిసన్నముగం గ ♦ ట్టా! తోంచె నేవ్యాధినీ|
కున్నట్లేకనరాదు గర్వమును నీ ♦ కూహింపంగాలేదు ని|
ష్పన్నేష్టార్థముహానినందిన నని ♦ ష్టప్రాప్తియందానిటుల్॥ ౩౨

గీ॥ ఎన్నివిధములంజూచిన ♦ నించుకయును| రెంటియందున లోపం
బు ♦ కంటంబడద| దెందుచేనిట్టులైతివో ♦ యెఱుంగరాదు|
కారణములేక కలుగునే ♦ కార్యమిలను॥ ౩౩

చం॥ తలంప వివాహకాలముగ ♦ తంబునుగాదు, పరావమానమా|
కలుగదు లేదు నిర్ధనత ♦ కష్టపుసంసృతిభారమెన్న నా|
తలనె మెలంగుచుంట నది ♦ తావకభావుకహానిం గూర్పదెం|
దులకిట్టులైతివన్న!ధృతి♦తోం నొగిం దెల్పుము కార్శ్యహేతువున్॥

సీ॥ సమూర్మ్యర్థభావాప♦ జయములు పరితాప; హేతువులనుకొన్న♦
నోతనూజ!| విత్తతిం దర్కవి ♦ ద్వితతిసుదుర్గమా; ర్థాగ్రపాఠవి
గాన ♦ నవిషాసంగవు| విహితకార్యానీక♦ నిహితధీయుతుండవ|
నుక్తదుష్కృతకార్య ♦ సక్తింగలల| నైనంగానవు గాన ♦ నూ
ననక్కరలేదు; నారకమగు యాత ♦ నాభయంబు|

గీ॥ పుత్త్రి! సర్వకళాయుక్త ♦ పూర్ణచంద్రి| నిరసనముంజేయుశోభ
చే ♦ నెసంగునీదు| ముఖసరోజంబు దినదిన ♦ ముం గృశించి|
చెలువుందొలంగిన కతమును ♦ దెలుపుమయ్య॥ ౩౪

కం॥ ఈనియతి ననుదినంబును| సూనునిదయం దండ్రియడుగు ♦ చో
మండనుండ| మ్మా! నీనిర్బంధముచే| మానుగ సిగ్గును దొఱంగి♦
మనవి యొనర్తున్॥ ౩౫

గీ॥ శోణపున్నదతటని♦వాసుండునైన| విష్ణుమిత్త్రాఖ్యభూతల♦ విబు
ధుని సుత| సర్వవిజ్ఞ సురూపల ♦ సత్స్వవేష| యన్ని బుధులువ
ల్ల నెంతుంబా ♦ ణినిగ్రహింప॥ ౩౬

—♦ మండనమిశ్రుజనకుఁడు కన్యాహరణమునకై పారులఁ బంపుట. ♦—

చం॥ సరసనయంబుదోఁపఁ దను ♦ సంభవుఁడాడ(గ్రహించికన్యకా|
వరణకృతిం బ్రవీణులగు ♦ వారలఁ బారులఁ బారుఁడంప ని|
ర్వారును బవిత్రశోణనద ♦ రోధమునం గలయూరిఁగాంచిర|
త్రితి విపినాపగాగముల ♦ దాఁటివధూవరణాభిలాషచే॥ ౩౮

ఉ॥ చంకిగసర్వవిద్యలను ♦ చాఁబడియించియు జన్మధారుణీ|
కుండలిభక్తిఁ గొల్వఁగ వ ♦ సుంధరయందుఁ బ్రకాస్తిఁగాంచెనే|
మండనపండితుండ తని ♦ మాన్యపదాంబుజరేణుసక్తనై |
యుండుదుఁ దండ్రి! నిత్యము మ ♦ దుత్సుకసిద్ధినొనర్పు
మీవొగిన్॥ ౩౯

గీ॥ శ్రుతిపుటంబులఁ బుత్రివా ♦ క్తతిని భూసు| రుండు గ్రోలుచు
నుండఁగా ♦ మండనార్య| జనకసంప్రేషితులు సద్వ ♦ సనులు
విశద| యష్టులిర్వురు పారులా ♦ యాతులైరి॥ ౪౦

సీ. వచ్చినయట్టి య ♦ వ్వసుధామరద్వయి; నర్ఘ్యోపచారాళి ♦ న
ర్చఁజేసి| విశ్రాంతినందిన ♦ పిదప మెల్లఁగ వారి; యాయాసకా
రణం ♦ బడుగ వార | లనిరి మండనపండి ♦ తుని తండ్రి, త్వ
త్సుతా; శ్రుతవయఃకులసుశీ ♦ లతలఁ బుత్త్రిఁ| బోలునంచును
విని ♦ బాలనువరియింప; మముఁబంప వచ్చితి ♦ మమలధిషణ|
గీ॥ మండనుండును బుద్ధినా ♦ ఖండలగురుఁ| బోలుఁ దావకపుత్రి
నా ♦ పుడమివేల్పు| పట్టికొసఁగిన మణియుగ ♦ ప్రతిభఁగాం
తు| రిర్వురునటంచుఁ బలుకఁదా ♦ నిట్టులనియె॥ ౪౧

శా॥ నాకున్మీరనుమాటసమ్మతమె, యై ♦ నన్ రాత్రిమద్యోషతో|
నేకాంతంబున సంప్రతించి యటుపై ♦ నేమీకువార్తుత్తు నా|
లీకాభాష్యలతోడఁ జెప్పఁగవలెన్ ♦ లేకున్నఁ గష్టాప్తులం|
దోకంజాసనవంశ్యులార!పతుల ♦ న్దుఃఖాబ్ధిఁ గోముంత్రుసూ॥ ౪౨

—♦ ఉభయ భారతీ జననీజనక పర్యాలోచనము. ♦—

మ॥ అనిభార్యంగనిపల్కు భూసురుఁడు రా ♦ జాగారమందుండిపు|
త్త్రిని యక్లెక్కుడుకూర్మిఁ బెంచుకొనువి ♦ ద్యద్గాత్రిఁ బు

తిగ్మిం ద్విజా। గ్రుగ్యని సత్పాత్రునకుర్వి గూర్పఁగ వ్వజా ♦ గ్రస్య
ల్ప క్తినే తెంచి, రే। మని తెల్పందగు? నెంచిపల్కుమబలా! ♦ యా
పై నసర్వాంబనన్॥ ౪౫

శా॥ ఈరీతిస్వచియించుభర్తకను నా ♦ హేలావతీరత్నమో,
సారాసారవిదీశ! మీకుఁదెలుప ♦ నాసామర్థ్యమెవ్వారికో;
ప్పారుంజెప్పుదు వేదవాక్యముల నో ♦ ప్పోఘశక్తి సంపన్నుతుఁ
డై రమ్యాన్వయుఁడైన యోగ్యునకుఁ గ ♦ న్యం దానమీ
యందగున్॥ ౪౬

చం॥ స్థితిఁ గనదూరము న్వయమి ♦ శేషవయఃశ్రుతశీలముఖ్యసం,
గతులెఱుఁగంగ శక్యములు ♦ గా వటుకావున నేమిచెప్పనే।
మ్మతిఁగననన్న భర్తయను ♦ మానిని! యానియతిస్వచింప నె।
ట్లతుకును? భీష్మకుండుహరి ♦ కాత్మజనెంచక తానొసంగఁడే?॥ ౪౭

గీ॥ ద్వారకావిభుఁడైన యా ♦ శ్రీరమణుఁడు। తీర్థసేవాచ్ఛలంబు
నఁ ♦ దిరుగుచుండఁ। గుండినేశుండునో భీష్మ ♦ కుండు తనదు।
తనయయైనట్టి రుక్మిణిఁ ♦ దడయకిడఁడె॥ ౪౮

ఉ॥ ఏమధికంబటంచు మది ♦ నెంచకు దుర్జయబోధనిర్జయం।
బేమహితుండొనర్చి చరి ♦ యింపఁగఁజేసెనో వైదికాధ్వనా;
ధీమణి భట్టపాదుఁడు సు ♦ ధీయుతునీతని జేసెనన్నచో।
ధీమతి యాతఁడిట్టిఁడని ♦ తెల్పఁగశక్యమె? యెంచిచూచినన్॥

చం॥ వినుమిలలోన విప్రునకు ♦ విద్యయెభాగ్యముగాని యన్యమా।
ధనమ్ము ధనమ్ముగాదు సత ♦ తంబు దిగంతవిహారియైన వా।
నిని వెనువెంటనంటి ధర ♦ ణిం జరియించుసుమీ; సువిద్యమా।
నిని! ధరణీశచోరపరి ♦ నీతమునై క్షయమొందదెన్నఁడున్॥ ౪౯

మ॥ ధర సంపాదనరక్షణావ్యయనిమి ♦ త్తంబైన విత్తంబుఁ ద।
త్తరమా చిత్తమునెంతొ చింతఁగనఁగా ♦ దాఁజేయునిత్యంబుఁ ద।
స్కరధాత్రీరమణాంగనాస్వజనసం ♦ ఘంబద్ది చేకొందురం।
చురుభీతింగనుచుంటచే ధనికిలే ♦ దూహింపసౌఖ్యంబిలన్॥ ౫౦

ఉ॥ కొందఱు ధాత్రినీధనము ♦ గోపితముంబొసరింత్రు లుబ్ధులై।
కొందఱుదానిఁ గాలమొనఁ ♦ గూడినఁగూడ భుజింపఁజాలరీ।
చందముగా ధనార్జనముఁ ♦ జాలనొనర్చి ధరిత్రిఁ బెట్ట దా।
నిఁ దిలకించి తస్కరుల♦నీతులునై హరియింతురంతయున్॥ ౫౦

కం॥ కొందఱు కష్టముచే ధన। ముం దగురీతింగడించి ♦ మోహంబున దా। నిం దటినీతటమందును। బొందుగ దాఁపంగ జలమె♦ పోవఁగఁ జేయున్॥ ౫౧

గీ॥ కన్యలఁ జరంబు పిత్రుని ♦ కటమునందు। నుంపరా దెందుచేన న ♦ నువిదపెండ్లి। కాకపూర్వము వ్యక్తతఁ ♦ గనిరఁ బితరు। లధికనారకయాతన ♦ లనుభవింతు॥ ౫౨

ఉ॥ ఏలవివాద మాత్మభవ ♦ నేపరిపృచ్ఛనొనర్తు మాపెయే।
లీలవచింపనానొ యటు ♦ లేపొనరించుట మేలటంచు నా।
బాలమెలంగుచోటికి స ♦ భార్యుఁడునై చని పుత్రిఁజేరి యా।
బాలగుఱించి యీవిధిగఁ ♦ బల్కెను వత్సలభావమేర్పడన్॥ ౫౩

కం॥ శ్రీవిశ్వరూపజనకుఁడు। భావుకరతసుతునిగొఱకుఁ ♦ బంపించెను భూ। దేవులనిరువుర నాదెస। కేవిధిఁజెప్పుదునొ? చెప్పు ♦ మీవోపట్టీ॥ ౫౪

ఉ॥ చంచలనేత్ర తండ్రియును ♦ జక్కనిపల్కులవిన్నయంత రో।
మాంచమిషంబున న్ముదము ♦ పైకొనఁగా వచియించె లోనవ।
ర్తించెనుభావముం బిత్రుమ ♦ తిద్వితయంబు ప్రహర్షమందఁగా।
నంచితుఁడై నతిజనకుఁ ♦ డంతటను త్వరమిచ్చెదాననే॥ ౫౫

కం॥ అంతట భూసురయుగళము। సంతుష్టిని జనకగేహ ♦ సంచరవమలా। నంతామరునొక్కనిఁ గొను। చెంతయువేగంపుగతిని ♦ నిండ్లకునరిగెన్॥ ౫౬

గీ॥ పదియునాలుగుదినములు ♦ పైనమెలఁగు। మిత్రతారాలసద్దశ ♦ మీఁతిథున్ను। యోగ ప్వాలగ్నమం ♦ చు భయభార। తీసతి లిఖించి దానినై ♦ దెఱనకంపె॥ ౫౭

ఉ॥ అంతటవిశ్వరూపగురు ♦ నంతికము న్విహితేష్టకార్యులై।
సంతసమొప్పఁ జేరిరిద్వి ♦ జన్ములు వారలనిర్మలాస్యసం।
క్రాంతవిలాసముంగని స్వ ♦ కార్యప్రసిద్ధిని నిశ్చయించి తా।
నెంతయుఁదుష్టిఁ జెందెనుమ♦హీసురుహస్తగిరేఖఁగాంచుమన్॥ ౫౮

కం॥ ఆహిమమిత్రుండత్యు। త్సాహముతో విప్రతతికిఁ ♦ జగుకేలి
సముా। ల్యాహీనాంబరములనిడి। తాహర్షముఁ గాల్చెఁ జె
ప్పఁ ♦ జగు మాటలచేన్॥ ౫౯

—♦ మండనమిశ్రు వివాహప్రయత్నము. ♦—

మ॥ హిమమిత్రుండు ద్విజత్రియంబు తనతో ♦ నేహార్షముంగూర్చు
వా। క్యములంజెప్పెనొ? వానిఁ బుత్త్రినకు వ ♦ క్కాణించి
హార్దాభియం। దమునుఁగంగనొనర్చి యంతఁదనుజా♦ తుంగేహి
సీనాథుఁడే। యుమనీషం దగునట్టికార్యముల న ♦ త్యుత్సాహి
యై చేసెఁదాన్॥ ౬౦

ఉ॥ బంధుజనప్రియుండు నతి ♦ పండితుఁడౌ హిమమిత్రుఁడాత్మసం
బంధులఁగూర్చి సూనుని వి ♦ వాహసముంచితకార్యసంతతి
స్సంధిలఁజేయఁబల్కి విల ♦ సద్ధిషణామణులౌ మహాత్త్రిపి
త్సింధులఁబిల్వఁబంచెను వి♦శుద్ధముహూర్తవిచారకార్థమై॥ ౬౧

శా॥ వేదవజ్ఞావల్లిపచ్చి యుక్తసుముహూ ♦ ర్తంబు నిశ్చయించి ఘా
దేవోత్తంసునితోడ నేర్పున నివే ♦ దింపంగ నాతండు న
ద్భావంబొప్ప బహుజ్ఞభూసురసుహృ♦ద్బంధ్వాళితోఁ బోర్యస
ద్భావంబుల్వెలసిల్ల భూపల సుతున్ ♦ రంజిల్లఁజేసెన్వడిన్॥ ౬౨

గీ॥ మాన్యగుణుఁబుత్త్రిఁ బెండ్లికొ ♦ మరుఁగఁజేసి। బంధుశిష్టాదిస
త్పరి ♦ వారమొప్ప। గీతవాదిత్రనృత్తసం ♦ గీతమెసఁగ। శోణ
తటమునవిడిసె భూ ♦ సురుఁడుతుష్టి॥ ౬౩

గీ॥ శోణతటమునవిడిసిన ♦ చొప్పు విష్ణు। మిత్రుఁడీక్షించి యోగ్య
వా ♦ దిత్రములను। నెదురుకొనియర్హ్యవీక్షఁ దా ♦ నెదముదం
బుఁ। గని తనదుగేహమునకుఁ దో ♦ డ్కొనుచునరిగె॥ ౬౪

మ॥ హిమమిత్రాన్వితసోదరా స్త్రియుతుఁ డా ♦ హ్వావృష్టాత్మ్యుఁడై స్వీయ
గేహమునందంచితకంబళాసనమునం ♦ దాసీనుఁ గాఁజేసి హా।
ష్మమునుంగూర్చెడువాక్యులన్సమధుప ♦ ర్కంబై సనత్పాత్రస।
ఖ్యమునుంగూర్చిరొయినం॰ యిట్లనుమహా ♦ కౌతూహలం
బొప్పఁగన్॥ ౬౭

ఉ॥ మత్కులదైవసన్నిధిగ ♦ మాన్యతనం దెనుమద్గృహంబు భా।
వత్కవికీర్తిబంధుర ♦ వంబగునాదృతిఁగంటిఁ గాని నో।
సత్కులశేఖరుండవగు ♦ సౌమ్యుఁడవేడను? నేనునేడ? నో।
విత్కనుఁడయ కర్మములు ♦ విస్తృతభాగ్యమునందుమర్త్యుఁడున్॥

కం॥ నేనును నాతనుజాతియు। గోనిచయము గృహము ధనముఁ ♦
గోవిదవర! యీ యాసిథిజనుఁ డావకమహా। గాన భవస్మృతిక
నద్దు ♦ కలదే? యిచటన్॥ ౬౮

ఉ॥ పండితమూర్ధరత్నము! భ ♦ వత్ప్రియదర్శనమయ్యెఁ బుత్త్రిస।
న్మండనకారణంబున మ ♦ నంబున కెక్కుడుహర్షమయ్యె నా।
నుండనుచెంద్రవల్కుఁ ♦ మంజులముల్భవదుక్తులద్భుతా।
ఖండమధురంబుఁగూర్చెఁ ♦ గణ్యసమర్చకులిట్లుపల్కఁగన్॥

చం॥ అనియిటులిర్వురర్థ్యవచ ♦ నాళిని హర్షమునంది రందఱుం।
గనిరి విశేషమోహమున ♦ ఖండవిహారములన్లసత్క్రధా!
ళిని హాసనంబుల స్వకల ♦ లీలల మంగళగీతనృత్యవా।
ద్యనిచయమత్తఱింజెలఁగె ♦ నాశలలోఁ బ్రతిశబ్దమొచ్చఁగన్॥

గీ॥ సహజసిద్ధసురూపవే ♦ షములచేత। నొప్పుకన్యావరులకప్పు ♦
డుభయులుఁ బరి। కర్మమొనరింపవలెనను ♦ ధర్మనియతి। చేనొన
ర్చిరి యంగన ♦ స్క్రియనువేగ॥ ౭౦

ఉ॥ మంగళయుగ్మనంయుత సు ♦ మంగలులెల్లరు సవ్యభూవరా।
ప్యాంగములందలంకరణ ♦ మమృతకీర్తినొసర్ప వారెది।
వ్యాంగవిలాసనిర్జితము ♦ సై చెలువొందగనదయ్యెనద్ది, భూ।
మింగలవర్తనంబని స ♦ మృద్ధముగాఁగయిసేసి రెర్గియున్॥ ౭౧

శా॥ దైవజ్ఞుల్బహువిజ్ఞులైసను ముహూ ♦ ర్తస్వచ్ఛకాలంబుఁ జే।
టీవారంబును గూడియామకలకం ♦ ఠన్నారతిన్నమ్రతిఁ।
బ్రాగిణ్యంబునఁ బృచ్ఛచేసి పిదపం ♦ బద్మేక్షణాపౌత్రకన్యా।
గావాసంబగువాసరంబె సుముహూ ♦ ర్తాగ్రంబటంచెంచుచున్॥

ఉభయభారతీమండనమిశ్రపరిణయము.

ఉ॥ శ్రీహిమమిత్రపుత్రుఁడును వి ♦ రించిసమానుఁడు విష్ణుమిత్రపు।
త్రీహృదయాంబుజాతము ధ ♦ రిత్రిప్రియస్వీకరింప నుష్ణకా।
తూహలమాత్మయందమరఁ ♦ దూర్యరవంబులు సెలంగ వేదవి।
ద్యాబహుటవేదమొప్పఁ బ్రియ ♦ దాకరమూనెస్వకీయశాలిచేన్॥

చ॥ జరిగెఁ గరగ్రహోత్సవ ము ♦ జప్రతిమద్విజతాసమీరిత।
స్ఫురితచతుర్విధశ్రుతివ ♦ చోనిచయారవనంగతూర్యభా।
స్వరమునగజాదిమంగళను ♦ వాద్యనికాయయుతాంగనామణీ।
వరమృదుగానహాసకవి ♦ భాసకనాట్యనికాయమయ్యెడన్ ॥ ౨౮

శా॥ భేరీకాహళదుందుభిధ్వనుల వి ♦ ద్వేదధ్వనిన్నాయనీ।
నారీలాస్యకలావిలాసితసుగా ♦ నపోద్ధ్వనిం దిక్కులమో।
ప్పారంబూనెను విష్ణుమిత్రతనుజా ♦ హస్తాబ్జమున్మండనా।
ఖ్యారాజద్ధనమిత్రపుత్రుఁడు స్వహ ♦ స్తాబ్జంబుచే నత్రజేన్॥

ఆ॥వె॥ ఎవ్వఁడెద్దికోరు ♦ నిస్సుస్తుపునుగల్పు। తరువుఁబోలెఁ గూర్చి ♦
తరుగసట్టి। ముదమునందిరపుడు ♦ ముద్దియజనకుండు। మండ
నార్యపితయు ♦ నందిగంబ॥ ౨౯

ఉ॥ ఆపయివిశ్వరూపుఁడు, బ్ర ♦ హ్మత్వతుకాంతరుఁడై స్వగృ
హ్యాసూ। త్రోక్తపహితపరికాంతమున ♦ హోమమునగ్నినొనర్చె
యంతఁదా। నాపయివేర్చె లాజలఁ ద ♦ దాహుతిధూమము
నాపెపీల్చె న। దూరపుడొసంగెబ్రదక్షిణముఁ ♦ గొయ్యలిత్రో ౨౨
నోనరించె నగ్నికిన్॥

ఉ॥ హోమసమాప్తితోషితబ ♦ హుద్విజుఁడై హిమమిత్రపుత్రుఁడు।
ర్వీమఖభుక్ప్రదత్తవర ♦ వృద్ధినిగాంచి స్వబంధునర్గము।

న్నానమనచస్సులందనిసి ♦ సాగఁగనంపి యహార్చితుష్కము|
న్నాభమను గూఢదీక్షఁగొని ♦ పావకసన్నిధినుండె హృష్టుఁడై ॥

సీ॥ పరిణయంబైనపిదప న ♦ వ్వరుఁడు తనదు| వేశ్మమునకేగఁ బ్రి
స్థాన ♦ విధినొసర్చ| వధువుఁగొని తల్లిదండ్రులు ♦ వారుసఁజేరి|
పలికిరెవ్విధ వత్సల ♦ భావమొప్ప॥ ౭౯

చ॥ వినుమవధానయుక్తమతిఁ బ♦విత్రహృదంతర! మండనార్య! మా
తనయ కుచంధయాభ పదిఁ♦బానిసుమంతయుఁ గుర్తెఱుంగదా|
మనుసవయస్కలంగలిసి ♦ బోలికబాఁగును బంతులాడుఁగు|
క్షినిత్యుధఁగాంచి గేహమును♦జేరెమునన్నము నుందినన్వెసన్ ॥ ౮౦

సీ॥ ఈమె యొక్కర్తె టంచుమే ♦ మింటిపనులఁ| దెలుపకుంటఁ జేసి
యీ ♦ కలికి వానిఁ| జేయనేరదు గాన వి ♦ శేషదయను| దన
యయందును బోలె ద ♦ ద్దయును జూపు ॥ ౮౧

మ॥ ఒకనాఁడొక్కయనిందితాత్మకలితుం ♦ డుర్వీసురుండేగుదెం|
చి కుమారీశుభలక్షణాళి గని మా ♦ చెంతన్నమీపించి పా|
యకమాత్రోసరెనిట్లు మీతనయ యా ♦ హాపుట్టుకన్మర్త్యగా|
నికలాదాంగిరమె, వల్కనుగ్రముగఁజ ♦ న్నే? యూపెయుగ్రం
బునన్ ॥ ౮౨

క॥ సర్వజ్ఞతాంకమిలనీ| దర్వీకరవేణికమరుఁ ♦ దగునయముసఁ|
దిర్వ్వరువిప్రులువాదము| నుర్వరఁ జేయంగసాక్షి ♦ యువిదయె
కానాన్॥ ౮౩

ఉ॥ ఇట్లనిమాకుఁ దెల్పి బుధుఁ ♦ డేగని జేచ్చ ననంతరంబు మే|
మిట్లుగృహాంతరస్థయగు ♦ నిందిరకోడలటంచు నెంచి యె|
ప్పట్లను గేహకృత్యముల ♦ బాలనొనర్పఁగనీక భక్తినె|
ప్పట్లను జూపుచుంటిమి మదిఁ ♦ బద్మజభామినిఁబోలు బాలకున్

సీ॥ ఈమెయుత్తమునచియింపుఁ ♦ డీపలుకులు| స్నుషను గాపాడుసట్టి
దా ♦ సుదతియగుట| నీకుని క్షేపమయ్యె నీ ♦ కోకిలగళ| గాన
గృహకృత్యములమెల్లఁ ♦ గానునేర్పు॥ ౮౪

ఉ॥ బాలత నొప్పఁ గుప్పలుగ ♦ బాలికలందు వొసంగు తెక్కా-
చ్ఛీలవతుల్సతుల్గనఁగఁ ♦ జెల్లదిలన్మన మెల్లఁ గూడినా।
బాలతయందు దోషములు ♦ పారముగాఁ గలవారమా చు నా।
బాలతఁ బాసి శిక్షఁ గని ♦ భవ్యులమైతిమి గాదె! నేఁటికిన్॥

చ॥ పరజనసీమ తల్లిఁ గని ♦ పల్కునకె క్తములస్మదీయ హృ।
త్సరసిజముల్సరింమిది ♦ సాకుము తావకమంచు నేరుఁజె।
ప్పరుగద? యైననేనసిన ♦ పట్టున నేఁఫలమానొ? యల్లె యా
పరజనయిత్రికిష్టులగు ♦ వారలె యుక్తిగఁ జెప్పనొప్పగున్॥

క॥ అనివిష్ణుమిత్రుఁ డల్లునిఁ। గని వాత్సల్య భాషితములఁ ♦ గౌఁ
గొనుప్ప। న్విలిచి తనతనయఁ గనుఁగొని। యమధీపవిత్రవాక్సా
రసఘాంతరుఁడై ॥

ఉ॥ పొందితి సమ్మనీవొకయ ♦ పూర్వమహోదశ నట్టిదానినా।
నందము నేర్పనుంగలము ♦ నంబు నరక్షణఁ జేయుము మ్మ; యిఁ
కందగదమ్మ; బాలత య ♦ ఖండముదమ్మును నూకుఁ గూర
ట్లొందకిట్టి బాల్యముపరి ♦ హర్షముఁ గూర్పదు నమ్మమమ్మ

చ॥ రమణికిఁ దల్లిదండ్రులెక ♦ రగ్రహపూర్వము నందధీశ భా।
వముఁ గనుచుండు నావెనుక ♦ భర్తనధీశునిఁ గావచింతుర।
త్యములమనీషులట్లగుట ♦ సమ్మకొ భర్తృపదాబ్జ మేశర।
ణ్యముగఁ దలంపుమట్లయిన ♦ నాతి! జయింతువు లోకయుగ్మము

శా॥ అమ్మా! భుక్తినొసర్పకమ్మ; ధవుఁడా ♦ హారార్థియై రానిఁ
పోమ్ముల్ ప్రాసకుమన్య దేశములకే ♦ శుండేగు-వో నింక న।
చ్ఛమ్మెన్నటి మహర్షి శేఖరసతీ ♦ చారిత్రముత్కృష్టమా।
నమ్మాఁ గావున నీకుఁ దత్సరణి నూ ♦ నంజెల్లు నెక్కాలము

క॥ భోజననిద్రలు చెల్లును। రాజానన! పతియనంత ♦ రమ్మన
కా। యోజ విపర్యాసంబగు। నోజననీ మేలుకొనుట ♦
నాస్న్ఠ నంబున్॥

మ॥ పతిరుష్టుండగు నప్పుడెంగనయుం గో ♦ పంబూనకత్యంతశాం।
తతం జిత్తంబునఁదాల్చి మోర్చికొన జాం♦తంబౌనుసర్వంబు నీ।
గతిం జిత్తేశునను నిర్మలాత్ముండగునో ♦ గామ్యంబుసిద్ధించు న।
మ్మతహా సద్వ్రతమబ్బు నోర్పుచనె స♦త్కామంబులీడేరెడిన్॥ ౯౩

సీ॥ భర్తృసన్నిధియందును ♦ బరపురుషుని। మోముఁగని పల్కఁ
జనదు ప్ర ♦ శ్రీమతల్లి కాంత కేశాంతము నాసేల ♦ మంతనంబు।
టంచు మదినెంచి విమనస్కఁ ♦ డగును ధవుఁడు॥ ౯౪

మ॥ పతిగేహంబున కేగుదెంచినపుడో ♦ పద్మాక్షి గేహంపుఁగ్ర।
త్యాప్రతీక్షా మాని దుర్ధితంబతో యమునః బా♦దద్వంద్వసంక్షాళనం।
బతిభక్తింబొనరించి హృష్టుఁడగున ♦ ట్లాత్మేశు నింజేయుమో।
సతి చిత్తంబుననైహికంబగు సుఖా♦శం జెందక శ్రాంతముల్॥ ౯౫

కం॥ ధవుఁడింటలేనివో బాం। ధవులింటికివచ్చనెడలఁ ♦ దగునర్చ
నొస। ర్పవలె న్లేకున్నను వం। తవిదాహాతులగుదు రాశ ♦ చను
టనార్వరల్॥ ౯౬

చం॥ తిలసుమనాస! చూడుము మ♦ దెందలిదంభ్రములఁబోలెన త్తమా।
మల ననుజన్మసంచయస ♦ మంబుగఁజూడుము దేవరాళి బా।
వలఁగనుమున్నలంగనెను ♦ షక్కి నటుల్కనితేని మిత్రభా।
వలసితులాడు రమ్మరో! భ♦వత్ప్రియ భేద మొనర్పకుండ్రదీఁకన్ ౯౭

చం॥ అతులహితోపదేశనిహి ♦ తాంతరులై గురుబంధువర్గ స।
త్కృతులగు నవ్వధూవరుల ♦ దీవ్యదధీశనివేశసంప్రివే।
శితులనొనర్చె నత్యమల ♦ చిత్తుఁడునౌ హిమమిత్రుఁడంతఁగ్ర।
త్యతతినొనర్చె మండనబు♦ ధప్రవరుండు సభార్యుఁడై యటన్॥

చం॥ మరలఁ బ్రసన్నదుర్వాసన♦ మానిమొసంగెను శాపమోక్షమా।
నరసిజసంభవాంగనకుఁ ♦ జామరో? సర్వవిదీశుఁడైన శం।
కరయతి సర్వవేత్త్రతక ♦ ఖండపుసాక్ష్యమొసంగి నీగతి।
న్వెలవెడటంచుఁ ద్ధానుభయ♦భారతియన్ప్రథనొప్పెనందు చేన్॥

—♦ ఆశ్వాసాంతము. ♦—

కం॥ బాలేందుమకుట! గిరిజా। నాళీకాబ్జాప్త! పావ ♦ నా! నాకధు
ని। పాళీ! మేరుశరాసన!। నీలగళస్ఫురిత! సర్వ♦నిమిషినుతాఖ్యా!॥

మ॥ నిగమోత్తంసపదంబుసంభవ! భవా ♦ నీకాగసంపన్న! ప
న్నగరాట్తల్పశయానమార్గణ! గణే ♦ నద్యోతితోత్సంగ! సం
గగత్రిచ్ఛిద్వినుతా! నుతావన! పనా ♦ కస్సంయమీంద్రాఘచి
త్రిగత శ్రీపదపద్మ! పద్మభవను♦త్యా! మోహినీపూర్వగా!॥ ౧౦౧

మాలిని॥ సురనికరనితాంత ♦ స్తూయమానాచ్ఛలీలా!।
కరతలధృతశూలా! ♦ కంజనేత్రార్ధచేలా!।
నిరతవినతభక్తా ♦ నీకపాలా! యమేలా।
దరకలితకటాక్షా ♦ ధాన! భూధాత్రీశేశా!॥ ౧౦౨

ఇతి శ్రీమద్భమిడిపాట్యన్వయ.....................వేంకట
సుబ్రహ్మణ్య శర్మాభిధేయాంధ్రీకృతంబైన
శ్రీ శంకరవిజయంబునందు
తృతీయాశ్వాసము.

శ్రీ శంకరవిజయము

చతుర్థాశ్వాసము

శ్రీజానిప్రముఖామర।
రాజశిరస్థ్సలకిరీట ♦ రత్నద్యుతివి।
భ్రాజితపదనీరజ! గౌ।
రీజానీ! పశుపతీశ! ♦ శ్రీసకలేశా॥

శ్రీ శంకర బాల్యాభివర్ణనము.

గీ॥ అవధరింపుము; విప్రగే ♦ హమున నాత్మ। మాయచే బాలుఁ
డగుచు ను ♦ మాధవుఁడను। మదిని జనకుండు ముదమంద ♦
మొదటియేఁట। నే, గ్రహించెను వర్ణాళి ♦ నిస్స్వభావ॥

శా॥ అంతన్రెండవయేఁట నఖుంవిద ♦ గ్రావాసియౌ బాలుఁడ।
త్యంతోల్లాసత నక్షరంబులను వ్రా ♦ యంజల్కఁగా నేర్చె స।
త్యాన్వంతుల్వల్కుఁ పురాణకావ్యముల నం ♦ తన్నేర్పతోడన్విని।
న్నంతైనన్విసకుండ నంచితమసీ ♦ షుండంతయున్నేరిచెన్॥ 3

చ॥ గురుఁడనురక్తితోడఁ దన ♦ కున్వచియించిన విద్య సర్వకుం।
దురుతరమేధతోడుత బ ♦ హుజ్ఞులు మేలనఁగా గ్రహించుచు।
న్గురునకుఁ గష్టలేశమును ♦ గూర్పక తోటిసతీర్థ్యరాజికి।
న్గురుసముఁడౌచు నగ్గురున ♦ కున్నమకూర్చెఁ గడుం బ్రహర్షమున్

గీ॥ రజముతో నాడునెడఁగూడ ♦ ద్విజతనూజుఁ। డౌరజస్తమము
లకు న ♦ నాశ్రితుండుగ। నుండి దండిగ విపులన ♦ ఖండమేధ।
తోడఁ దానందె సుజనులు ♦ కూడి మెచ్చ॥ ౫

క॥ విధివిహితచౌలసంస్కృతి। సుధిషణవిప్రాత్తమౌఞ్జి ♦ సుషమ
రహించెం। బ్రిధితాజ్యాహుతివర్ధిత। మథితాగ్నిజ్వాలఁబోలె ♦
మహితంబగుచున్॥ ౭

చ॥ ఇతరజనోపదేశనిర ♦ పేక్షసుధీకలితావనీసుర
వ్రతతనయుండు ఆగమంబుల నం ♦ దప్రథితార్థరసోల్లసత్కృపా,
వ్రతతి నఖండకర్కశన ♦ యప్రముఖాఖిలశాస్త్రపాళి సు
ద్భుతముగఁ దాఁబఠించె బుధ ♦ పుంజములెల్లను సంస్తుతింపఁగన్

క॥ త్రిపదశ్రేయశ్చాతురిజయ। కృపమలధీకలితుఁడై మ ♦ హీసుర
సుతసంతతో। విదితనిజవాగ్వినిర్జిత। మదవదరాతులు బుధులస ♦
మర్థులు పలుకన్॥ ౮

చ॥ ఫణిపతివార్తికస్ఫురణ ♦ బాలకసత్క్రమవాక్యరాజిశో
రణి విని వాదిసంహతి, తి ♦ రంబుగ యుక్తివిరాజితోత్తరం।
బణుపరిమాణమిచ్చుటకు ♦ నైనఁ బ్రమాదముసంపు, వేదవి,
ద్గణ గణనీయ బాలకస ♦ కాశమునం దసమర్థముంటకున్॥ ౯

ఉ॥ ధీమణియందు సజ్జనను ♦ తింగను నియ్యనఘుండు దుర్మతా।
రామములన్నియుక్తుల వి ♦ రాజిలువాక్యకుఠారధారల।
న్నామవిహీనమౌనటులొ ♦ నర్పఁగ నంతఁడడీయసవ్వచ।
స్తోమునిరస్తులై రి విమ ♦ తుల్ స్వమతస్థితిఁ జేయనేరమిన్ ౧౦

క॥ యమునాజనకసువర్చ। స్సమతేజఃకలితబాల ♦ సమలంకృతవం।
శము నతులంబుగశివగురుఁ। డమితానందమున నెంచె ♦ నంతర
మందున్॥ ౧౧

— ♦ శంకరపితృవియోగము. ♦ —

చ॥ సుతుఁడు సమర్థుండయి ♦ వ ♦ చోనిచయావచనీయలీల న।
ద్భుతముదముంబొనర్ప జర ♦ తో యుతుఁడై జనకుండు లో
నఁ దా। సుతునుపనీతుఁ జేయఁగ వి ♦ శుద్ధముహూర్తము నెంచు
చుండనే। మృతిఁగనె నౌర; భానుభవుఁ ♦ డెంచఁడు మర్త్య ౧౨
కృతాకృతంబులన్॥

మ॥ సుతునిం గాంచుటదుర్లభంబు, ధరఁ ద♦త్సూనుపరిభావేక్షణం|
బతిపుణ్యప్రభవంబటన్న విబుధ ♦ వ్యాహారమీనాఁటికి|
క్షితమయ్యెన్బహుకష్టసంగతిని నం ♦ సిద్ధించెఁ బుత్రాప్తి, గా|
ని తదీయామోదయమిట్టిదాని కెటులే ♦ నింగూడెనే చూడఁగన్॥

ఉ॥ ఈవిధిఁగాలసంగతము మ ♦ హీసురుఁ గాంచితదీయపత్ని దుః|
ఖావిలచి[illegible] ♦ నాంబుభవప్రభవాశ్రుబిందువుల్|
భావహరేఖరిప్వయము ♦ పోలిక నుండెను తత్క్షణద్వయి|
న్లావుగఁ బార నిట్లనె గ ♦ ళధ్వని గద్గదమై చెలంగఁగన్॥ ౧౪

మ॥ హృదయేశా! భవదీయసన్నిధిని నే ♦ నేలోపమున్లేక సం|
పదలం గల్పకమట్టులిచ్చెడు భవ ♦ త్పాదాబ్జయుగ్మంబు స|
మ్మదమొప్పార హృదంబుజాతమున నా ♦ మోదంబుతో
నుంచి చే| యుదుఁగాదే? పరిచర్య నిట్టినను న ♦ య్యో! వీడఁ
గాఁజెల్లునే॥ ౧౫

సీ॥ బహుజన్మకృతపుణ్య ♦ పరిపాకమున నాదు; హృదయాసీరజ
మిత్ర♦పదమవైతి| వనుచు భక్తిశ్రద్ధ♦లను బూని కల్యంబు;
నసె లేచిమీపాద ♦ వినతిఁ జేసి| భవదీయవిధుతుల్య ♦ వదన
వీక్షనొనర్చి; గేహకార్యాళి ను ♦ త్సాహమొప్ప| దురితగతి
నొనరించి♦కుతుకంబువికసింప; సత్తమామలకుఁ బరి♦పత్తితోడ|

గీ॥ సకలపరిచర్యలనొనర్చి ♦ యకలుషాంశ| రంగమున నొప్పఁ మీ
యంచి ♦ తేంగితంబు| నెఱిఁగి వర్తించు నను వీడి ♦ యరుగ
నగునె?| భవుకవిద్యాజితాంభోజ ♦ భవుఁడ! ధవుఁడ!॥ ౧౬

చ॥ నిరతము నంబుజంబులవి ♦ నిర్జితికాంతులఁగానొనర్చుదే|
వరపదయుగ్మమున్విడిచి ♦ వైచి మదీయమనంబువేఱునే|
వరసనుగోరు నుల్లపిత ♦ వారిజసన్మకరందసక్తభృం|
గరమణి యన్యసూనతతిఁ ♦ గాంచి రసంబును గోరిలఁగోరునే॥

సీ॥ భవదీయపాదాంబు ♦ భవసేవనమెకాని; హృదయమన్యముఁ
గోర ♦ దించుకయును| భవ్యయుష్మద్గుణ ♦ పరిణుతిఁజేయుచె

తక్కఁ; బల్క వస్యంబుమ ♦ ద్వారక్క నాథ!! జీవితేశ్వర! భవ♦
ద్భావతుష్టినొసఁర్చు; కర్మముల్నిరతమం ♦ గమ్ములొనర్చు!
నార్య! వీక్షణమాత్రి ♦ నాహ్లాదమిడుయుష్మ; దాస్యవీక్షనె
క్కోఁగు ♦ నక్కటా పోవుదు!

గీ॥ చేతఁ లియున్నవి త్వజ్జల ♦ జాతతుల్య! పాదయుగళంబు నొత్తనె ♦
ప్పట్టుఁ గోరు! నిట్టినునువిడి యేగసి ♦ కెట్టిఘనము! భవుకవిద్యాజి
తాంగజ ♦ భవ్యుఁడ! భవ్యుఁడ!! ౧౯

ఉ॥ చేవఁ బోలె మిమ్ముల మ ♦ దిన్నజయించుచునుండునట్టి స!
స్నిగ్ధపాదాబ్జలిన్నిడిచి ♦ యేగుటయు క్తమె? వత్సరత్రియుం!
జా పరపుత్రి నెవ్వరికె ♦ సర్వణఁజేసితిరార్యపుత్రి! మీ!
తోడినిఘాతయంబునకుఁ♦దోడ్కొనిపొందు నమన్నవర్తియన్!

మ॥ నినుఁ జక్కని నొక్క కల్పమగునో ♦ నిరేజపత్రేక్షణా!!
యని నాకొననిసట్టి యుష్మదనురా ♦ గాధిక్యమేమయ్యె? మీ!
నునుఁ బ్రాపడసశక్యమైనయెడ నా ♦ కుల్యాప్సముంజేయు సద్!
గ్గనిదానంబునకున్న నుంగొనుచు నే ♦ గంజెల్లునో నాయకా!! ౨౦

సీ॥ సుతుఁడిదె వత్సర ♦ త్రితయుండు, 'నాయనా!;' యనుచుండఁ
గాఁ బ్రేమఁ ♦ గసరిదేల? ! జ్ఞాతిసంచయము సం ♦ జాతకష్ట
బునఁ; జుట్టియుండఁగ ♦ జూడరేల! బందుగులెల్ల సం ♦
ప్రాప్తదుఃఖంబునఁ; బలుమారు పిలిచినఁ ♦ బలుకరేల?!
మిత్రులెల్లరు న ♦ మ్రాశ్రుబాష్పులగుచుండఁ! గాంచనై నను
గని ♦ నంచరేల?!

గీ॥ బంధుబలములు గని దుఃఖించు ♦ విధముఁగాంచ! రేమి? పౌరుల
నిటులిడ్వ ♦ నేల? నాథ! ! కాంతలెందఱో మూడ నా ♦ క్కింత
యెనఁ! గన్న పమ్ములఁ గలరేల? ♦ విన్నమన్య!! ౨౧

మ॥ అకటా! భర్తృవిహీనయైన ధరణినే ♦ నాత్మన్నరింపంగనిం!
చుక కాలంబున్ననేర, నీవయినహా ♦ శోకాబ్ధిదాఁటంగ నా!

కింక మహర్షిసదృశుసద్దశమై కా ♦ దే, సత్సుఖంబందు నెం।
చి కృశాన్వర్చులలోఁ బడంగ సతి తాఁ ♦ జిత్తంబులో నెంచఁగన్॥

శా॥ ఆనారీహృదయస్థభావము సు ♦ వ్యక్తాలనిష్టుల్పనా ।
జ్ఞానుల్సన్న యెఱింగి యిట్లనిరి యా ♦ సాధ్వీమణిన్ వీక్షించి, యో।
హో నారీమణి! సాహసంబిటుల నీ ♦ కూనంగనర్హంబె? త్వ।
త్సూనున్ సద్గుణు నేరికిచ్చి చనను ♦ ద్యోగించితో? చెప్పుమా। ॥

చం॥ సుతునకు నెంచి చూడఁగ ని ♦ శుత్వము వాయదికింటిలోనసో।
సతి! భవదన్యసంశ్రయమె ♦ సంగదు, చూడఁగ; నీవటన్న నీ।
పతిగతిఁ గోరుచుంటివిట ♦ బాలకుఁ డెవ్విధి వృద్ధినందునో।
మతిఁ బరికించి యీపయి స♦ మంజసమౌ గతిఁ జేయుమమ్మరో!॥

చం॥ అని జనరాజివల్కవిని ♦ యాసతిలోఁ బతిశోకముంచి వ।
హ్నిని హృదయేశుదేహము ద♦హింప సనాభులఁ గోరి వారిచేఁ।
దనవిభు పారలౌకికముఁ ♦ దత్పరబుద్ధి నొనర్పఁ జేసి హా।
యనఘుత దీక్షఁ దా జరిపె ♦ నాత్మభవుం బ్రియమొప్పఁ గాంచుచున్॥

—♦ శ్రీ శంకర సద్గురుకుల వాసము. ♦—

చం॥ ఉపనయనంబుఁ బంచమస♦ మోదయమందొనరించు పెన్నశా।
స్త్రపరిగతంబె కావున బు ♦ ధప్రవిచారితమౌ ముహూర్తమం।
దుపగతమోదయై సుదతి ♦ యోగ్యుల బంధులఁ గూడి పుత్త్రుని న।
చ్చపుమతి నంపె దేశికుని ♦ సన్నిధికిన్ బ్రతిఁగానొనర్పఁగన్॥ ౨౬

మ॥ క్రమమొప్పంగ షడంగయుక్ప్రతిచతు♦ష్కంబభ్యసించె న్సమ।
గ్రముగా దేశికునొద్ద బాలుఁడు కుశా ♦ గ్రప్రస్ఫురన్మేధనా ।
సుమనోగ్రప్రవిభాసు నల్పతనుభా ♦ సుం బాలునీక్షించి లో।
కము సంవిస్మయమందె దేశికుని తోఁ♦గాంచెంగడున్ హర్షమున్ ౨౭

ఉ॥ శ్రోత్రియకల్పార్థులన్ బటువు ♦ శోధనతఁ బాఠములం బఠించుచు।
న్నాటివిహీనపరీక్ష్యశాల ♦ స్మృతిఁ బాఠముఁ జేయు పీటనే।
పాటవిహీయర్థుఁ డింకనొక ♦ పాటిబుధుండసమర్థుఁ డంచుఁ దా।
మాటికి మాటికిం దలఁచు ♦ మానసమందునఁ దద్గురుండహో॥ ౨౮

గీ॥ రెండుమూఁడు నెలల్దేశి ♦ కుండునెప్పు। పగిది శంకరుఁడఖిలశాస్త్ర ♦
నిగముఁడగుచు । నక్కడక్కడ గురుతుల్య ♦ శక్తిఁగాంచె।
నవనిజనులెల్ల మిగుల సం ♦ స్తవమొనర్ప॥ ౨౯

మ॥ శ్రుతులన్నాతయెయాఁ,డషంగములగా♦ర్గ్యంబోలుధాత్రిన్ స్మృ
స్మృతితుల్యుండు తదర్థపాళి వివరిం ♦ పంగా శ్రుతిప్రోక్తక
ర్మతతిన్వర్ణసఁజేయజై మినియె పా ♦ రాశర్యుసింబోలుఁ డ।
చ్ఛ్రితివాగ్జార్థవిబోధమూలముననా♦ శోభిల్లెఁగీర్తిల్లుఁడై॥ ౩౦

ఉ॥ తర్కముఁగాంచెఁ, గాపిలమ ♦ తంబుననందె నఖండమేధ, నా
య్యర్కునిఁబోలెఁ గ్రోలె నుర♦గాధిపయోగపయోర్ధునిన్మహో
దర్కుఁడభాట్టఘట్టగత ♦ తత్త్వమెఱింగె, ననేకయత్నసం
పర్కజనిర్మలాత్ముఁడయి న ♦ పారసుఖప్రదనందె బాలుఁడై. ౩౧

క॥ అర్భకాభ్యస్త నిఖిలవి ♦ ద్యాసుఖంబు। నద్వయామలసుఖమం
ద ♦ యడఁగియుండెఁ। గూపమంగుండు పాసియ ♦ మూసగా
జ। లంబులను దాఁగదొక్కో లో ♦ కంబునందు॥ ౩౨

♦ శంకరుఁడు దరిద్రిసతీనిలయంబునకు భిక్షకరుగుట. ♦

గీ॥ ఇలనతండిట్టులగ్గురు ♦ కులమునందు । వాసమొనరించుచు సతీ
ర్థ్య ♦ భాసమానుఁ। డగుచు నొకనాఁడు భిక్షార్థ ♦ మై దరిద్ర
భూసురావాసమునకేగె ♦ ముదితుఁడగుచు॥ ౩౩

ఉ॥ వచ్చినశంకరాఖ్యవటు ♦ వర్యునిఁగాంచి దరిద్రపత్ని, తా।
బోచ్చియనారకా! భవుక ♦ యోగ్యభనాద్యశసేవఁజేయునా।
సచ్చరితుండె ధన్యుఁడు ప్ర♦ జాపతి వంచనఁజేసె మమ్ము నా యు।
ష్మచ్చరణార్చఁజేసి యొక ♦మారును భైక్ష్యమొసంగకుండఁగన్॥

సీ॥ కుతపకాలమున నా ♦ గతులైన వ్రతి యతి; ప్రముఖాతిథుల
కెల్ల ♦ నమితభక్తిఁ। బాద్యార్ఘ్యములనిచ్చి ♦ భవ్యాసనంబున;
నుపవిష్టులనుజేసి ♦ యపుడె తుష్టి । మృష్టాన్నమొసఁగి సం ♦
హృష్టచేతస్కుల; నొనరించి సత్కృతి ♦ నొనరఁజేసి । తగుగతి

సంపదఁగా ♦ దగు, నట్లొనర్చిన; నుభయలోకపాలందు ♦ నభ
యుఁడగుచు|

గీ॥ సర్వసజ్జనసుతిపాత్రుఁ ♦ డూర్వరనగు| నట్లుగాకున్న దస్యుఁడై ♦
యవనిలోన| రిత్తఁడగుఁజుమ్ము, మాదృశ ♦ రిక్తజన్మ| మున్నఁ
బోయిన నేమున్న ♦ దన్న! ఫలము॥ ౩౫

ఉ॥ ఉన్నకొలంది నాగతుల ♦ కూర్జితభక్తిలసత్సుబుద్ధితో|
మన్ననతోడ నన్న మిడ ♦ మానిసియత్నమొనర్పఁజెల్లు, లే|
కున్నను జౌర్యరిక్తతల ♦ కోకముపొసని లోనెఱింగి నీ|
కన్నమిడంగ శక్తిఁగన ♦ నైతిఁగదా? జగదర్చ్యపాదుకా!॥ ౩౬

ఉ॥ దీనవచస్సులీగతి స ♦ తీమణిపల్కుచు నాత్రవతీంద్రు స|
న్మానితుఁజేసి యామలక ♦ మాన్యఫలంబునొసంగ నాత్రవతీ|
శానుఁడుఁ దత్సతీసుకృత ♦ సత్కృతినంది తదీయదీనవా|
కానిచయంబు సుంగని క ♦ నం గరుణార్ద్రమనీష నత్తఱిన్॥ ౩౭

—♦ ఆమలకగ్రహణానంతర లక్ష్మీస్తవము. ♦—

ఉ॥ ఆముని సంస్తుతించెఁ గమ ♦ లాక్షుసతిన్విధుసోదరిన్దరి |
ద్రిసుతావాణినిభవను ♦ ఖామరసంఘసతీసమావృత|
న్నిమముతోడఁగూడి నవ ♦ నీతసమానమృదుత్వయుక్తవా|
క్సామమునన్ధరామరున ♦ కుం గలరిక్తతఁ బాపుబుద్ధితోన్॥ ౩౮

శా॥ శ్రీనాథాంచితవక్షమందొనరు నే ♦ చిద్రూప, స్వాహాస్వధా|
ఖ్యానాళిన్విలసిల్లు నేజనని, సా ♦ ఖ్యంబిచ్చు నాత్మీయనా|
నానామంబులనెంచుమాత్రమున నే ♦ నారీవతంసంబు, నే,
నానారీమణి నెంతు నెప్పుడును న ♦ త్యంతంబు భక్తిన్మదిన్॥

శా॥ తల్లీ! నిన్నుఁ దలంతు భక్తియుతచి ♦ త్తంబందు, నావిన్నపం|
బుల్లంబందుననుంచి భీతమగునా ♦ యుల్లంబు నిర్భీకమై|
యుల్లాసంబున నుల్లసిల్లునటులో ♦ యోషామణీ! చేయుమం|
చల్లిల్లన్భజియింతు నిచ్చలు సరో ♦ జాతాదిసూనంబులన్॥ ౪౦

సీ॥ చింతామణీపీఠి ♦ కాంతరస్థంబగు; దళసహస్రము గల ♦ తమ్మి
పై న। రంగుబంగరుపుట్ట ♦ మంగంబునం దాల్చి; సలలితరత్న
భూ ♦ షలధరించి। యజ్ఞాభిధానశు♦ భ్రాసనమై పాణి; యుగ
ళంబుచేఁ బద్మ ♦ యుగముఁబూని। బంగారుకుంభంబు ♦ లం
గరద్వయినూని; సామజయుగము ప ♦ జ్జనమొనర్పఁ।
గీ॥ బాకవై రిముఖామర ♦ లోకమెల్ల। సన్నుతులొనర్ప దేవతా ♦
సారసాక్షు। లఖిలపరిచర్యలనొనర్ప♦నలరుచట్టి। యమ్మహాలక్ష్మి
నన్వహ ♦ మాత్మ నెంతు॥ ౭౧

సీ॥ హరియురస్థలవిభా ♦ స్వరశయ్యపై లీలఁ; బవళించుచుండును
నే ♦ పరమసాధ్వి। దారిద్ర్యరూపభూ ♦ మీరుహచ్ఛేదను;
తారమై పరఁగు నే ♦ సారసాక్షి। సకలసంపద్రత్న ♦ నికరంబు
నకు సీర; రాశియై యొసఁగు నే♦రాజవదన। భక్తచిత్తమయూర♦
పాథోద యగుచు నే; యమ్మ సత్కారుణార ♦ సమ్ముఁబిమ్ము॥
గీ॥ సఖిలలోకంబులేసతి ♦ నఖములందుఁ। దోఁచు, నిర్జరజలజవి ♦
లోచనాళి। మానికరత్నప్రభాభాస♦మానపాద। యైన శ్రీలక్ష్మిని
న్నిత్య ♦ మాత్మ నెంతు॥ ౭౨

మ॥ తిరమాభక్తిఁ దలంతు నన్వహము సా ♦ ధ్వీరత్నముస్సత్క్రమం।
దిరసంస్థామరరత్నముస్విధిమహా ♦ దేవాదిదేవాంగనా।
త్కారసంపూజితదివ్యరత్నము, స్వభ ♦ క్తవ్రాతచేతోంబుజ।
స్థిరవాంఛాప్రదరత్నముస్మరధిసం ♦ సిద్ధాంగనారత్నముస్॥ ౭౩

ఉ॥ అంబ! కదంబ సూనసిచ ♦ యాంచితకేశకలాపవర్తరో।
లంబ! కరద్వయాధృతవి ♦ లాసనరోజకదంబ! పంచబా।
ణాంబ! పదద్వయానమద ♦ జాదిసుపర్వకదంబ! భక్తచి।
త్తంబులనుంపుదేవి,సత ♦ తంబుఁ జెలంగుత మస్మనంబునస్॥

—♦ లక్ష్మీసాక్షాత్కారము ♦—

మ॥ అని యాశంకరదేశికేంద్రుఁడమల ♦ వ్యాహారపాళి స్తవం।
బును జేయంగఁ దదీయసంస్తుతివచః ♦ ప్రోద్యద్భాతసమ్మోదద

యగా| చును విద్యుత్ప్రతిమాంగకాంతుల దిశ ♦ లొప్పఁభిల్ల నా
మానివ| ర్యనిమోలిన్మరజిత్సతీమణి సకా ♦ రుణ్యావేక్షయై
నిల్వఁగన్॥ ౭౫

కం॥ కనె శంకరుఁడానందం| బున మేనంబులకలొదవ ♦ ముగహార
కాంత| ద్ధనుజారిప వతతత్పద| వనజంబులకెఱఁగి మాళి♦బద్ధాం
జలియై॥ ౭౬

గీ॥ సంతసంబును భక్తియు ♦ నంతరంగ| మందు విలసిల్ల నంగంబు♦
నందుఁ బులక| లొదవ నుత్తులనమృతజి ♦ న్మృదుల యొప్ప|
నిట్లులక్ష్మినుతించె మ ♦ హీసురుండు॥ ౭౭

శా॥ పద్మాక్ష! పద్మజముఖ్యనిర్జరమనః ♦ పద్మాంతరస్థాయిప|
త్పద్మాక్ష! పద్మజకామినీముఖసుప ♦ ర్వస్త్రీశిరః కల్పసూ|
నక్షాత్రయద్భ్రమస్ఫురత్పద! సదా ♦ నందస్ఫురద్భక్తహృ|
త్సద్మాక్ష! సద్మితపద్మ! నీకివెనమ ♦ స్కారంబులార్యస్తుతా॥ ౭౮

శా॥ మాతా! భూతలమందు ఖ్యాతిఁగను యు ♦ ష్మత్పాదకంజ
ద్వయిం| జేతోబ్జంబున భక్తిరాజిలఁగసం ♦ సేవించుమర్త్యుండు,
వా| చాతీతాదరయుక్త్వదీయమహితా ♦ పాంగౌఘవీక్షంగడు|
న్ప్రీతో నొప్పు నిరంతరంబు నుపల ♦ క్షించుం బ్రిహర్షోదధిన్

ఉ॥ ఇందుదినేశులక్షులు న ♦ హీనుఁడు తల్పమజుండు సూనుఁడా|
నందమె భోజ్యవస్తువు స ♦ నందనవారదముఖ్యయోగివి|
ద్బృందమువందిసంచయముఁ ♦ బేశలసత్కరుణేక్షణంబె యీ|
యందగు నట్టిదిట్టి నిను ♦ నమ్మరో! కాంచితి నైతి ధన్యుఁడన్॥

చ॥ అనివినుతించి ముంగలఁగృ♦తాంజలియై వటువర్యుఁగాంచిలో
కనిచయమాతయా శరధి ♦ కన్యక హర్షసమేతయాచు ని|
ట్లను భవదీయసంస్తుతిని ♦ హర్షితనైతిని నీదునెమ్మనం|
బునఁ గలకోర్కెయుండెలిసెఁ♦బుత్త్రిక! నీవిది యాలకింపుమా॥

ఉ॥ అంచితరీతిఁ బూర్వభవ ♦ మందు నొకించుకపుణ్యమైనఁ గా|
వించిరెపేర? లెట్లుఁ మద ♦ వేక్షణపాత్రులు కాఁగలారు? నీ

వించుక న్యూన నెంచక య ♦ హీనమతిం బొనరించినాఁడ వో।
పంచముఖావతార! యని ♦ పద్మ వచింపఁగ శంకరుం డనున్॥

గీ॥ అంబ! యియ్యది దివ్యఫ ♦ లంబు, దీని। నిపుడు నాకిచ్చె నీపతి ♦
యపరిగణ్య। పుణ్యమై దీనికింతగు ♦ గణ్యఫలము। వయనొ
సంగుము దయనీయ ♦ తముఁడ నైన॥ ౫౩

ఉ॥ ఈవిధి శంకరుం డవచి ♦ యిటుపఁగ సంతసమంది యమ్మహా।
దేవుని గేహముం గనక ♦ దివ్యఫలామృతముం బొనర్చి మ।
హ్యావళి విస్మయంబుఁగన ♦ నంత ననంతసతీవతంస మి।
చ్ఛావిధినేఁగెఁ బిమ్మట ల ♦ సన్మతులెల్లరు హృష్టచిత్తులై॥ ౫౪

—♦ శ్రీశంకర భగవత్పాదాభిషేచనము. ♦—

ఉ॥ శంకర దేశికేంద్రుఁ డని ♦ సన్మహిమంబునుగాంచి హర్షరో।
మాంకురితాంగుఁడౌచు నన ♦ యంబుఁ బ్రశంసలొనర్చి రిట్లు ని।
ష్పంకనివాసమందు సుర ♦ శాఖియటుల్ధరణీతలంబున।
న్శంకరుఁడీతఁ డిష్ట విల ♦ సత్ఫలమిచ్చు సురద్విజేష్టుఁడై॥ ౫౫

గీ॥ ధరణీసుర వేశ్మంబు ♦ ద్వార్షి వాస। వాంఛనీయ సమస్తసం ♦
పద్విశిష్ట। మగను రచియించి యంతటఁ ♦ బూర్వమట్లు। గురుని
సన్నిధి శాస్త్రార్థి ♦ నెఱిఁ గనితఁడు॥ ౫౬

కం॥ తమనీయ మైన కాంతలుఁ। దమకుం దగు పతిని బొంది ♦ తన చెడి
భంగి। న్సుమనస్కు- నితనిఁ జెంది ప। రమభాగ్యము నందె సుర్వ ♦
రం గళత్రన్॥ ౫౭

గీ॥ సాంతరార్థ సమగ్రవి ♦ ద్యాళి నభ్య। సించి యద్భుతకీర్తిచేఁ ♦
జెలఁగు శంక। రార్య సత్తనుత్ఫసమాన ♦ కార్యకథన। మైన
సౌర్వాంగ లేనట్టి ♦ శ్రీనిఁ జెందె॥ ౫౮

కం॥ సరసిజశోభామదధి। క్కరణచణంబై కలాప ♦ కరలాలితమై।
పరగర్వహారి యగు శం। కరుని పదద్వయ మనంత ♦ కాంతిం
జెలఁగెన్॥

చం॥ జలము హిమాంశురత్నమును ♦ జార్చిన చో నుపలంబునుండి స|
త్సలజము [illegible] ♦ కాలశిలాస్థలి వచ్చు నీరసం|
[illegible] ♦ గంజము తద్భవమైన యప్పుడా|
జలజము [illegible] ♦ సామ్యము నంది చెలంగు నిద్ధరన్॥

శా॥ [illegible] ♦ రిప్రోద్భవాభంబటం|
[illegible] ముని [illegible] ద్విజసతు ♦ ల్యంబంచు వాక్రొందురి|
[illegible] ♦ [illegible] తుంచు పద్మంబున|
[illegible] బొనముంచె, ద్విజసా ♦ నికేద్యహానాస్యమున్॥

[illegible] పవిత్ర [illegible] ప్రద ♦ [illegible] సంతతి నచ్చరితిం గా|
[illegible] ♦ విందము నాత్మహృ [illegible] జంబులం|
[illegible] ప్రముఖ ♦ హోమభుగోఘము [illegible]|
[illegible] గంజమును ♦ మిాఱుం బదంబుజమాస్యమూ
విధుల్॥ ౬౨

చ॥ [illegible] శోకముం ♦ గామముఖాదివిలుంఠకంబుం బా|
[illegible] ♦ [illegible] భక్షకంబుం వా|
[illegible] బుద్ధి [illegible] ♦ [illegible]|
[illegible] శంకర [illegible] ♦ [illegible] రంబుగన్॥ ౬౩

మ॥ [illegible] ♦ [illegible] స|
[illegible] ♦ [illegible] ఖ్యాండితం|
[illegible] ♦ య్యెం గానవేతల్లస
[illegible] మహాత్ముల [illegible] ♦ సంబంద [illegible]॥

మ॥ [illegible] యంబు నెంతయును వి ♦ [illegible] బుగానొంది య
వ్యనఘుల్ [illegible] సరస్వతీయమహాము ♦ నాద్వ్యపింపంగాం జేసి నై|
జ [illegible] లోకము [illegible] ♦ [illegible] ముం జేయుచు|
[illegible] యు ♦ [illegible] మం|
[illegible] నా ♦ [illegible] యనై॥

చ॥ శ్రుతివిదులార్య పాదపరి ♦ శోధనమస్మ్రృతి యాశ్ చదీయనా।
దితపదమాశ్ విముక్తినిమ ♦ దివ్యపథంబని యొంచరింతురు।
ద్భుతకలహాంబునేను బరి ♦ పూర్తివచించెద నార్యసేవనా।
రతపదకంజ రేణుపరి ♦ రంభణమిచ్చు విముక్తి నంచనా॥ ౬౬

గీ॥ శ్వేతన త్రచ్ఛదంబుగఁ ♦ జెలఁగు శంక। రోరుయుగమొప్పె దు
గ్ధార ♦ వోదిత్వాచ్ఛ। ఫేనపూరిత వేదండ ♦ పీవరకర, శస్త్రిహస్త
దివ్యశో భాపరి ♦ శస్తముగుచు॥ ౬౭

క॥ స్ఫాటికకుధరము మూఁడో। హాటకవల్లరులఁ గూడి ♦ యలరిన
యొడస। ఘ్మాటితిత్రికాంచీయుతకటి। సాటిగనంజాలి మిగుల ♦ జా
నగుధరలోన్॥ ౬౮

మ॥ ఒకహస్తంబునఁ గోశరూపనిగమాం ♦ తోల్లాసముంబూనియు।
న్యకరంబందు విబోధముద్రఁగొని ము ♦ హ్యోహానినిక్షిప్తకం।
టకసంఘోద్ధరణంబొనర్చు ఘనుఁడో ♦ నానొప్పె సంప్రేక్షక।
ప్రకరంబీక్షనొనర్ప నమ్మహితుఁడా ♦ ర్యస్తోత్రపాత్రుండునై॥

చ॥ కమలను కల్పపల్లవవి ♦ కాసముసందిన శంకరార్యహా।
స్తములిఁక మద్విలాసముసు ♦ దస్కరణంబొనరింపకున్నె? యం
చు మనమునందు నెంచి నిశ ♦ చోరులకుం బసుకాలపాట స
స్తమయమునుండి యాదిసముఁ♦దా స్వదళాదవమున్ఘటించెడిన్॥

గీ॥ తల్పువలెనుండు శంకరా ♦ నల్పమూంస। లాంఛితోరస్థలంబొ
ప్పె ♦ నాజయరమ। సకలలోకంబులకు నేగి ♦ శ్రమముఁనంది।
నెయ్యమున నాశ్రయించిన ♦ శయ్యనాఁగ॥ ౭౧

కం॥ కరమొప్పారును బహిరం। తరరిపునిగ్రహముఁజేయఁ♦ దగి వరె
ఘాశ్రీ। హారవకాచు జయస్తంభయు। గరుచిం దద్భుజయుగం
బు ♦ కాంత్యధికంబై॥ ౭౨

గీ॥ తామరసనాళతంతుమి♦ త్రత్వమంది। శారదహిమాంశుకిరణా♦
శాయి శుభ్రి। తనుజెలంగుచుఁ బ్రేఘక ♦ తతికి హర్ష। దాత
ఘనుఁగుచుఁ దగినొప ♦ పీత మొప్పె॥ ౭౩

మ॥ నిగమార్థంబుల నాలకించిన జనా ♦ నీకంబు హర్షంబు నె|
చ్చ గనంద బ్రతిపక్షహృద్వితతి గ ♦ చ్చ వివ్వచ్చం గాఁగన్నవా|
నగూంబుత్కటవిస్మయంబిడ సమ ♦ ర్థంబాచు రంబిల్లి నా|
భగవత్పాదసగ్రాజమకుటిలో ♦ భం జెందె నాశ్చర్యమై॥ ౭౪

కం॥ అరుణాంవరచ్ఛ సంగత| సురుచిరతప్తాంత కాంతి ♦ చొప్పరయఁగ
ను| మ్ధరవిమ్రి పల్లవగత | శరదిందుమయూఖకాంతి ♦ సామ్య
ము నందెఁ॥ ౭౫

నువిదతోడుతఁగూడి; గార్హస్థ్యభావంబుఁ ♦ గాంచినవన।
గీ॥ నలరియతదన్యతను నఖి ♦ లాత్మకముల। గుచునువెలసెడుశం
కర ♦ గురువరేణ్యు। ధామములనెల్లమనకుని ♦ ద్ధాత్రిలోన।
నెపుడుదయనొప్పుచు ననుగ్ర ♦ హించునొక్కొ?॥ ౨౫౨

కం॥ అజ్ఞావినయముఁబాపుచు। విజ్ఞభవాగ్న్యుపశమంబు♦వేచేయుచు
మో। గజ్ఞవరుండై తగునా। తజ్ఞుఁడు శంకరుఁడెనాకు ♦ మహి
నొసఁగుగతిన్॥ ౨౫౩

ఉ॥ మోహతమోహతింగనని ♦ పూజ్యునినెవ్వనిఁజేరిసంయము।
ల్బాహటమైనమాయనెడఁ ♦ బాసెదరో యమృతప్రదంబునే।
నోహరమున్ శ్రితాళికయి ♦ నుత్యతనందెడు నమ్మహాత్ముకా
తూహలవద్ద్రుగధ్వఁబడు ♦ తోడనెశోకపయోధిసీఁదనో॥ ౨౫౪
మ॥ మునునాకుండు ననాద్యవిద్యయనఁగా ♦ మోహైనపెంజీఁకటిం।
దనసద్గోతతిచేతఁబాపిగళిత ♦ ద్వైతంబునొనద్వయం।

బునుదీపింపఁగఁజేయుచుంబరమత ♦ వ్యూహాంధకారాధ్వహాం|
ఘనికాయంబుననుంను దుష్కథకుదం ♦ భంబూన్చుబెష్టొప్పెదో॥

శా॥ ముక్తిన్నాసినిగానొనర్పఁ దగు నో ♦ ప్పుంగాంచియున్నట్టి ర|
మ్యాక్తిన్స్వీయపదాంబుజాశ్రితహృదం ♦ హోనాశముంజేయుచా
సక్తిన్నవోగిరాకయున్నఁ బరిహా ♦ సంబున్జనుల్సేయ స|
ద్భక్తింబాల్చెడు నాకుదుఃఖముశమిం ♦ పంబోదుసద్దేశికా!॥

గీ॥ ఇట్టులురుఖేదముందన ♦ హితులుచెంద| నవగతయతీశమహి
ముఁడు ♦ నైయుఁబద్మ| పాదుఁడర్థంబుతోనొప్పు ♦ పలుకులఁ
దగ| ఖేదమునుబాపుచునుబలి ♦ కెనపుడిట్లు॥ ౨౫౮

ఉ॥ స్నేహితులార! ఖేదము ను ♦ జెందకుఁడీమనమెల్లఁగూడియు|
త్సాహమునూని గూఢముగ ♦ ధాత్రినిలావివరంబులన్వారి|
ద్వాహపథంబునందునశి ♦ వంకరు శంకరు దేవముఖ్యస|
ద్దేహానిగూహితుండంబున ♦ వెన్నునియట్టులరోయఁగావలెన్॥

భుజంగప్రయాతము॥ అనిర్విణ్ణచిత్తుండు ♦ నైతాఁబ్రియత్నం|
బునంజేయఁదుష్ప్రాప ♦ ముంబొందునర్థం|
బునున్మన్నుదివ్యోక్తి ♦ ముల్విఘ్నముంబాం|
దినంగాంచలేవేగ ♦ దివ్యామృతంబున్॥ ౨౫౯

కం॥ మఱియొకమెయిఁజొచ్చుటమన| గురువర్యుఁడు వెదకఁబడుట ♦
కుంగాఁడయిన| న్సురుచులరాహూదరశశి| ధరుఁడట్టులఁదెలియఁ
బడెడుఁ ♦ దనగుణములఁదాన్॥ ౨౬౦

గీ॥ హుతవహద్యుతియైన స ♦ ద్యతివరుండు| కామశాస్త్రంబునెఱుఁ
గన ♦ కామియయ్యెఁ| దనతనువునుండి వెడలికా ♦ మినులలీల|
లకుఁదగినజేనిమేనఁజె ♦ లంగఁబోలు॥ ౨౬౧

చం॥ అఫిరతతృప్తిమద్బుధవ ♦ రాగ్రణియాఁమనదేశికోత్తముం|
డవలిచోటమర్త్యులుక ♦ డున్సుఖియింతురు, రోగము|
ఖ్యవిపదనీకమంగనమిఁ ♦ గాలనువృష్టిదుఁడిందుఁడోట,ద|
స్యువితతిపీడఁబాయుటను ♦ మర్త్వనిస్వస్వసుధర్మనిష్ఠులై॥ ౨౬౨

గీ॥ కాన నాలస్యమునుఁబాడి ♦ కేవురయిముని । నిరవధిభవాబ్ధిసేతుఁ
  వౌ ♦ గురువరపద। సరసిజంబును వెదకంగఁ ♦ జనఁగవలయుఁ।
  గాని మనకిటఁ గాలంబుఁ ♦ గడపఁజనదు॥ ౨౬౩

కం॥ అనుచుంబల్కిన యబ్జప। మునివచనము నెల్లరునువి ♦ ధూతా
  తిశయా। త్మనిలిపి యటఁగొందఱగురు । తనువును మనుపంగ
  నునిచి ♦ తరలిరివేగన్॥ ౨౬౪

సీ॥ ఒకకొండనుండి వే♦ ఱొకకొండచొప్పునఁ; గలనగంబులనెల్లఁ♦
  గలియఁజూచి। యొకకాననూని యిం ♦ కొకకానరీతిగాఁ; గొ
  ల్లలా కానల ♦ నెల్లవెదకి । యొకగొబనుండి వే ♦ ఱొకగొబ
  మాదిగ్రా; గహ్వరంబులనెల్లఁ ♦ గాంచికాంచి। యొకదేశము
  విడి మ ♦ ఱొక్కదేశంబుగా; వివిధదేశంబుల ♦ వెదకివెదకి।
గీ॥ వేలుపులయిండ్లనిరసింపఁ ♦ జాలునట్టి । కలిమినలరారు గృహ
  ముల♦ నలరుచుండు । నమరక వసుంధరేశు దే♦ శములకంతఁ।
  జేరిరా శంకరయమీంద్రు ♦ శిష్యవరులు॥ ౨౬౫

చం॥ అట మృతిఁగాంచియు న్మరల♦నాయువునందుటఁజేఁడతండువి।
  స్ఫుటసుగుణంబులం బృథువి ♦ భుప్రితినట్లె దిలీపుసాటిఁగాం।
  చుటవిని దేశికుండెయను♦చుందలపోసి వినేయులెల్లను।
  త్కటవిరహోద్భవా ర్తివిడఁ♦ దారురుధైర్యముగాంచిర త్తతిన్॥

మ॥ తరుణీసక్తుఁగ గానలోలునిఁగన ♦ ధాత్రీశునాలించి య।
  ప్పురిలోనింకనెసంగు సంగతులనా ♦ మూలాగ్రిమున్మన్నెతిం।
  గిరికాన న్వసవారలెల్లరును సం ♦ గీతజ్ఞవేషంబుల।
  న్సరసంబౌగతిఁదాల్చి యప్పురములో ♦ నంజొచ్చిరంచద్గతిన్॥

గీ॥ అంత జేనికినాత్మవి ♦ ద్యాతిశయము । రీతిఁ దత్సంగ్రిహార్థ
  ధృ ♦ తాతిశయులు। గాన నెఱిఁగింపఁజేసి యా ♦ జేనిదైవ।
  యానతింగని తుష్టిని ♦ లోనికరిగి॥ ౨౬౮

సీ॥ కరకంకణధ్వను ♦ ల్వఱలఁ గెలంకుల; రమణీమణు ల్చామ ♦
  రములవీవ। వీనులకింపుగా ♦ గానంబు సంగీత; విదులైన కామి
  ను ♦ లెదుటఁబాడ। బంగరుంగట్టెనె ♦ సంగుసితచ్ఛత్రి; ముని

మణిమకుటమెుు ♦ ప్పనుపె విహీరింపఁ। నిందునిఁ దొరకెా ♦ బృంది
మట్టులఁదన్ను; సుదతినికాయమ్ము ♦ చుట్టికొలువ।

గీ॥ మేనిఁగని మహికిడిగిన ♦ సూనశరుఁడ। నంగ సాంతఃపురుం
డైన ♦ నాకవిభుని। మాదిరిగ నర్వాకేళీ వి ♦ నోదములఁగొ।
లువునలరున్నృపున్వార ♦ లు కనుఁగొనిరి॥ ౨౧౯

—♦ శంకరశిష్యులు పాటకులై దర్శించి రాజరూపధరగురుని మేల్కొలుపుట. ♦—

గీ॥ కాంచితద్భోగములకు న ♦ క్కజమునంది। తేనికనుసన్న నుప
విష్టు ♦ లై నితాంత। సుస్వరంబుగ మూర్ఛనా ♦ సుపదవిదులు।
సభవిమోహంబుగనఁ బాడి ♦ రభయతనిటు॥ ౨౨౦

లయగ్రాహి॥ భృంగవర! నీదయిన ♦ సంగతినివీడి గిరి; శృంగము
నరమ్యభవ ♦ దంగముసెలంగ। స్సంగమునుగాంచె శిశు ♦
భృంగతతి దానిమను; పంగఁ గలుపాంతరము ♦ లంగనుటచేసి।
పుంగటకటా! యిటుల ♦ నంగ సమయంబు నెఱుఁ; గంగను
బ్రపంచముదొ♦ లింగలుగుదానిం। బొంగుచునువీడి నిజ ♦ ముం
గనఁగలేకిటఁజె; లంగుచునువంచనము♦ నుంగనితివేలా?॥ ౨౨౧

గీ॥ శమదమాదిక పూర్వగు ♦ ణములవీడి। గర్వముంగనియిప్పుడ ♦
పూర్వమనము। ననుసరించుచు నావస్తు ♦ వనుచుఁదలఁప। నేల?
రోలంబ! మానూట ♦ నిఁకదలఁపుము॥ ౨౨౨

గీ॥ నేతినేత్యాది వేదవా ♦ గ్రీతినిపుణ। ముగను మూర్తంబులన
మూర్త ♦ ములనుదొ్రసి। తోర్రియఁగారానిదేని బు ♦ ధులును
స్వాత్మ। తనుదలంతురొ; యట్టి సు ♦ తత్త్వమీవె॥ ౨౨౩

ఉ॥ మిన్నది మున్ను గాఁగల య ♦ మేయజగంబును సృష్టిఁజేసి వి।
ద్వన్నిచయంబు గూఢముగ ♦ దానను జేరి సుయుక్తిసంచయం।
బన్న ఘనావఘాతనిచ ♦ యంబునఁ గోశతుషాళియందునం।
దిన్నఁగదేని బియ్యమటు ♦ తీయుదురట్టి సుతత్త్వమీవళీ!॥ ౨౨౪

చం॥ అతివిషమంబులైన విష ♦ యంబులనిచ్ఛఁజరించు నింద్రియా।
శ్వతతిని దోషదర్శనక ♦ శానిహతిన్మరలించి యంతనం।

చితనిజచిత్తరశ్మితతి ♦ చే నెట ధీరులుగట్టియుంతురా।
తతధృతితోడ నట్టి పర♦తత్త్వమపీవసుమీ! ద్విరేఫమా!॥ ౨౭౫

గీ॥ జాగ్రిదాదులునౌ నవ♦ స్థలనునేది। తాననుస్యూతమగుచున్న♦
సూనములను। దారమట్టులుపాధిని ♦ దాకకలరు। నట్టిపరతత్త్వ
మీావె తి ♦ వళివతంస॥ ౨౭౬

గీ॥ హాటకంబునకును సుకి ♦ రీటముఖ్య। వస్తుతాదాత్మ్యమట్టుల ♦
వరుసశ్రుతులు । పురుష ఏవేదమిత్యాదు ♦ లరయ నిఖిల।
కారణతఁజెప్పు దేనికా ♦ సారమీావె॥ ౨౭౭

ఉ॥ ఈమెయినొప్పు నేనెదివ ♦ సేశ్వరమండలవాసి నాగ్రిహ।
గ్రామణి మండలంబున వి ♦ రాజిలుచుందునటంచు వేదవి।
ద్గ్రామణు లాత్మశిష్యులకుఁ ♦ గావ్యతి హారముతోడ దేనినిం।
దాముపచింతురట్టిపర♦ తత్త్వమపీవసుమీ;ద్విరేఫమా!॥ ౨౭౮

కం॥ వేధానువచనసద్దా। నాదికముల శ్రిద్ధఁజేసి♦ యమలాంతరులౌ।
భూదేవవరులకెఱుఁగఁగ। నైధీపించెడుసుతత్త్వ ♦మళివర! నీవే॥

సీ॥ శమదమోపరమ ము ♦ ఖ్యముల్తైన సాధనం; బులచే నిజాత్మ
నె ♦ విలసదాత్మ। యందు విద్వద్వర్య ♦ సందోహ మెద్దాని;
వెదకి సుశ్రిద్ధఁద ♦ ద్విధమెఱింగి। యూత్తోరుతర నచ్చి ♦ దా
నందరూపమై; సంసృతిఁదిరిగియు ♦ జన్మమృత్యు। లక్షణక్లేశం
బు ♦ లనెపుడు చెందక; నిత్యసౌఖ్యంబుల ♦ నెగడుచుండు।

గీ॥ నట్టి పరతత్త్వమీావౌదు ♦ వళివతంస! । తలఁచికొనుము మన
మ్ములో ♦ పలనిజమ్ముఁ। దెల్లముగ మాడుపలుకులఁ ♦ దెలిసి
కొనుము। మోహము వహింపఁబోకుమీ ♦ వైహికమున॥

శా॥ నై పుణ్యంబలరార నిప్పగిది పీ ♦ ణాతంతునాదంబుచే।
నాపృథ్వీశునిమోి్రల వారు నిజకం ♦ ఠాలాపముంజేర్చియా।
త్మ్యపార్థమెసంగఁ బాడవినిచే ♦ యందగ్గకార్యంబు నా।
భూపాలుండునెఱింగి వారలఁ దగం ♦ బూజించిపంపెన్వడిన్॥

ఉ॥ సాధువరేణ్యుఁడైవఱలు ♦ సంయమి వారలచేతనిట్టులు।
ద్బోధితుఁడౌచు మెల్లఁగనె ♦ మూర్ఛనుదాఁగనియంతనాధరా।

నాథుని మేననుండి సుమ ♦ నస్కులు మెచ్చఁగనిర్గమించి యా।
భూధరగహ్వరంబునకుఁ ♦ బోయె స్వదేహములోనఁ జేరఁగన్॥

శంకరుఁడు రాజదేహమువిడిచి భటులు దహింపఁజేయుచున్న తనదేహమునఁజేరి
తాపోపశాంతి నొనుట.

ఆ॥ వె॥ పూర్వదృష్టమైన ♦ భూధరగుహఁజేరి। నృపతివర్య భృత్య ♦
నిహితవహ్ని। చేదహింపఁబడెడు ♦ స్వీయమౌ మెయిఁగని।
వేగదానఁజొచ్చె ♦ యోగవిదుఁడు॥ ౨౮౩

కం॥ అంతట నవ్వైశ్వానర। శాంతికి నయ్యాత్మవేది ♦ చంద్రుఁడు
నృహరిం। గాంతవదనుతుల నిటుల। శ్రాంతశరణ్యుని నుతించె♦
సలలితభక్తిన్॥ ౨౮౪

—♦ శ్రీలక్ష్మీనరసింహస్తుతి పద్యరత్నములు. ♦—

శా॥ శ్రీమద్వారిధివాస! చక్రధర! శౌ ♦ రీ! భోగిరాడ్భోగ సం।
స్థామేయాభమణి ప్రభాసితశుభాం ♦ గా! యోగిపూగేశ! ని।
త్యామోదా! శ్రితభక్తసంతత శర ♦ ణ్యా! దుర్భవాంభోధిపో।
తా! మానాథ! నృసింహ!నాకిడు మనం♦తా!నీకరాలంబమున్॥

మ॥ అజరుద్రేంద్ర మరున్నభోమణి సుధాం ♦ శ్వగ్న్యాదికానేకది।
వ్యజనానీక శిరస్స్ఫురన్మకుట దీ ♦ వ్యత్కోటిసంఘట్టితాం।
ఘ్రిజలేజామలకాంతికాంత! వరల♦క్ష్మీ సత్కుచాంభోజ హం।
స! జగద్భద్ర! నృసింహ!నాకొసఁగుమీ♦శా! నీకరాలంబమున్॥

మ॥ నగధారీ! భవకాననంబునదుమన్♦న్మార్గ్యంబున న్సంచరిం।
పఁగ మారోగ్రమృగంబుబాధనొనరిం ♦ పంబూనెఁదానందుచే।
తఁగఁడుంగష్టమునంది పర్విడఁగమా ♦ త్సర్యాభిధగ్రీష్మమె।
చ్చఁగఁబీడించెడుఁగాన నిమ్ము నృహరీ!♦స్తుత్యా!కరాలంబమున్॥

మ॥ అవనింజూడనగాధమూలమునున ♦ త్యంతంబు ఘోరంబునౌ।
భవకూపంబునఁజేరి దుఃఖశతస ♦ ర్పవ్యాకులాత్ముండనౌ।
చు వడిందీనతనాశ్రయించితి బుధ ♦ స్తోమార్చితా! నిన్నుఁగా।
నవెనన్ శ్రీనరసింహ! నాకిడుమనం ♦ తా! నీకరాలంబమున్॥

శా॥ మానాథా! ఘనపాపబీజమున జ ♦ న్మంబందికర్మోఘశా।
ఖానీకంబుననొప్పి యిందిియనికా ♦ యంబన్నపర్ణావళిం,
జానై మన్మథదుఃఖసూనఫలమా ♦ సంసారవృక్షంబుపై।
నేనిప్డెక్కి పడంగనుంటినృహరీ! ♦ యిమ్మాకరాలంబముల్॥

మ॥ అజ! సంసారమహాహివక్త్రిభయదా♦త్యంతోగ్రదంష్ట్రాంతర
స్థజగన్నాశకకాలకూటవిపద ♦ గ్ధంబయ్యె నారూపమో।
భుజగాదీశవిరోధివాహన! సుధాం ♦ భోరాశివాసాస్వభ।
క్తజనార్తిఘ్న! నృసింహ! నాకిడుమనం♦తా! నీకరాలంబమున్॥

మ॥ శ్రితసంరక్షణ! యీభవంబనెడు కా ♦ ర్చిచ్చిప్డునన్మట్టి వి।
ఘ్రితమాభీతినిఁగొల్పు హేతులఁదనూ ♦ రుట్నంతతింగాల్చిబా
ధితకాయుంబొనరించెఁగావున యమి♦ ధ్యేయాభిదా! నిన్నుఁజే
రితి లక్ష్మీనరసింహ! నాకిడుముతం ♦ డ్రీ! నీకరాలంబముల్॥

శా॥ నారావాస! భవంబునాఁబరఁగునా ♦ నాయంబునంజేరిదు।
ర్వారాక్షార్థములన్నగాలములఁగూ ♦ ర్పంబడ్డయర్థంబులం।
జేరఖండితతాలుమస్తకమునై ♦ చింతించుమీనంబనో।
శ్రీరామేశ! నృసింహ! నాకిడుముపే ♦ ర్మింద్వత్కరాలంబమున్

మ॥ భయముంగొల్పెడు నీభవంబనుమదే ♦ భంబోసమస్తార్తిసం।
చయనీహారపతంగ! నాదయినవ ♦ క్షంబున్సమర్మంబుగా।
నయముందావిడివేగఁదొండమునఁబిం ♦ డంబొనటుల్సేయన।
వ్యయ! నింజేరితిఁగాననిమ్ము నరసిం ♦ హా! నీకరాలంబముల్॥

శా॥ భూనాథా! యొకచోటనంధతనుని ♦ ర్మోదుండనై యున్ననా।
జ్ఞానాభిఖ్యధనంబునింద్రియముల ♦ న్సత్త్వాధ్యులౌచోరుల।
త్యానందంబునదొంగిలించినను మో ♦ హాంధోరుకూపాంతర।
స్థానుంజేసిరికాననిమ్మునృమృగేం ♦ ద్రా! నీకరాలంబముల్॥

మ॥ ఘనసంసారపయోధిలోనఁగడున్ను ♦ గ్రింబుంగరాళంబునౌ।
ఘనవక్త్రింబునువిస్తరించినను నీకామాఖ్యనక్రింబుమై।
త్రిని దామిఁగిరమేశ! రాగరసనో ♦ ర్మిబాధితుంజేసెఁగా।
వున లక్ష్మీనరసింహ! యిమ్ముసుగుణ ♦ వ్యూహా! కరాలంబముల్

శా॥ శ్రీకాంతాధవ! పద్మనాభ! హరి! నీ ♦ రేజాతనేత్రా! సురా।
నీకేనా! మధుసూదనా! మురరిపూ! ♦ నిత్యప్రమోదాంతరా!
వైకుంఠేశ్వర! వాసుదేవ! కరుణా ♦ వార్ధీ! జగన్నాయకా!।
నాకారిఘ్న! నృసింహ నాకిసుమనం ♦ తా! నీకరాలంబముల్॥

మ॥ అనుచున్భక్తిని శంకరుండునుతిఁజే ♦ యంగాదయాంభోధియై।
ననృసింహప్రభుసత్కృపేక్షణముచే ♦ నాకిప్రకాండాస్యమం।
తనెశాంతిఁగనెనంత సంయమియునా ♦ ధాత్రీధరోద్గహ్వరం।
బునరాహ్వాస్యబిలంబునుండితుహినాం ♦ శుండట్లు తావెల్వడెన్

—♦శంకరుఁడగ్నినుండివెడలి మండనునింటికరిగి శారదనోడించుట.♦—

చ॥ చిరతరమౌ వియోగమునఁ ♦ జేసి వివృద్ధినెసంగుప్రేమచే ।
వఱలెడు శిష్యులెల్లరును ♦ వహ్నిముఖంబుననుండి వచ్చుశం।
కరయమిఁజుట్టిరప్పు సన ♦ కప్రదునార్య సనందనాదుల।
ట్లురహినెసంగు నయ్యమియు♦లోఁగనెమండనగేహగేహఁదాన్॥

సీ॥ చిరవియోగమునఁజే ♦ సి వివృద్ధమైన స్నే; హార్ద్రంబుతోనొప్పి♦
నట్టిశిష్యు। లందఱుఁజుట్ట స ♦ నందనాదులచేత; సంవృతుండై
నట్టి ♦ సనకయోగి। యట్టులనలరు సం ♦ యమిచంద్రుఁడగు
శంక; రుండు మండనమిశ్ర ♦ పండితావ। సథమునకునువేగఁ ♦
జననెంచి యాకాశ; పథమును గైకొని ♦ బయలువెడలి।

గీ॥ మునుకనినయా ద్విజావాస ♦ మునకునేగి। గళితకర్మాభిమాని
యు♦ ఘనతరవిష। యవిషవినివృత్తతర్షుండు ♦ నైన మండ। నా
ర్యధర్మసతీసాహ ♦ చర్యఁగనియె॥

ఉ॥ మండనమిశ్రుఁడు న్నగగన♦ మార్గమున న్మహికేగుదెంచు నా।
దండివరేణ్యునింగని ప్ర ♦ ధానసదంగముఁ బ్రశ్రయంబున।
న్నిండుగనొంచి యంజలిని ♦ నిత్యసుభక్తిని బట్టి పూజల।
న్మెండుగఁజేసియుండెనని♦ మేషనిజాక్షులఁ బ్రావువాఁడొనాన్॥

ఉ॥ సత్యవచస్కుఁడంచురు య♦శంబును గాంచిన మండనార్యుఁడా।
యత్యధినాథుపాదముల ♦ యందుఁబడె న్గృహము న్శరీరమ్మా।

మర్త్యమరేశదేశిక! శ ♦ మప్రముఖార్హగుణాకరా! సుధీ।
స్తుత్య! మదీయమంతయును ♦ జూడఁగనీదెయటంచుఁదానొగిన్॥

గీ॥ మొదటఁ దనవిభుచేఁబూజఁ ♦ బొంది యాస। నమున విబుధు
నితోనొప్పు ♦ యమివరేణ్యుఁ। జేరి వినయావనతమూర్తి ♦ యై
రుచిరవ। చనవిశారద, శారద ♦ యనియెనిట్లు॥ ౩౦౨

గీ॥ ఎల్లవిద్యలకునునీవె ♦ వల్లభుఁడవు। సకలదేహులకార్య? శా ♦
సకుఁడవీవె। బ్రహ్మకధిపతియగు పర ♦ బ్రహ్మమీవె। శివము
భక్తులకిడు సదా ♦ శివుఁడవీవె॥ ౩౦౩

కం॥ మనసిజవైరీ! సభలో। నను గెలువక యేతగమన ♦ నకలనె
ఉంగ। ఘ్ననయత్నంబానరించుట। మనుజకథానుసరణమె సు ♦
మా మహిలోనన్॥ ౩౦౪

ఉ॥ ఈవు మమున్వివాదమున ♦ నిత్తఱిగెల్చుటచేత సిగ్గుమి।
మ్మావసుధాతలంబున య ♦ తీశ్వర! యేగతినావహించు ఛా।
యావిభుచేతనైన మహి ♦ తాభిభవంబెపుడేనినానె? తా।
రావిభు ముఖ్యదివ్య ♦ నికరంబునకు న్విపులాపకీర్తికై?॥ ౩౦౫

కం॥ మునునాకుఁగలుగుభావం। బునకుంజన నానతీయు ♦ ము బుధ
వరేణ్యా!। యనిపల్కు నుభయభారతిఁ। గని శంకయమియు
నిట్లు ♦ గానపుడనియెన్॥ ౩౦౬

అవతారముచాలించియేగు శారదను శృంగగిర్యాదులందు శంకరుఁడు నెలకొల్పుట.

చం॥ ఎఱుఁగుదునేనునిన్ను జన ♦ నీ! విధికింబ్రియపత్నిఁగా మహే।
శ్వరుని సగర్భ్యఁగాఁగసువ ♦ చః ప్రచయంబునకాద్యయౌనధీ।
శ్వరినిఁగఁ జిత్స్వరూపఁగనె ♦ సంగియు విశ్వముఁబ్రోవనిందిరా
దిరుచిరమూర్తులంగని ను ♦ తింగనుమాతనుగాఁగభారతీ!॥ ౩౦౭

గీ॥ జ్ఞానమూచేత నెలకొల్పఁ ♦ గాఁబడియెను। శృంగగిరిమున్నుగాఁగల ♦
క్షేత్రములను। శారదాభిధవైకోరు ♦ కోరికలనొ। సంగుచు వ
సింపుము బుధులు ♦ సన్నుతిఁగని॥ ౩౦౮

మ॥ అనుచుం బ్రార్థనచేయు శంకరునితో ♦ నారీతి నాఁగాకయం
చునుదాఁబల్కి యమీంద్రు వీడ్కొనిపరం ♦ జ్యోతిస్స్వ
రూపంబునై
తనధామంబునకేగెభారతి; తదం ♦ తర్థానమున్సభ్యులె
ల్లను నాకస్మికజాతముంగనుచుఁ జా ♦ లంజెందిరాశ్చర్యముల్॥

సీ॥ యతివరేణ్యునిచేత ♦ జితుఁడైన తనపతి; దగుయతిత్వముచేత ♦
నైనయట్టి వైధవ్యశోకంబు ♦ చేధారుణిందాక; నిసతిదానంత
ర్థి ♦ నింగనుఁగొని ఘనమోదముఁగనె మం ♦ డనమిశ్రుఁడును
సాధు; వగుదానినింగని ♦ యమివరుండు సంతుష్టుఁడయ్యెనా ♦
సభలోనిబుధులును; బలుతెఱంగుల నాపెఁ ♦ బ్రస్తుతించి

గీ॥ రంత మండనమిశ్రుండు ♦ నపుడువిధివి హితముగాఁగఁ బ్రజా
పతీ ♦ యేష్టిఁజేసి ధనమునంతయుఁనిడి ♦ యాత్మదహనునిల్పి
యాయమింగొల్చెనస్వామి ♦ దాసుఁడగుచు॥ ౩౦౦

—♦మండనునియతింజేసి శంకరుఁడు సర్వసంశయములు వాపుట.♦—

గీ॥ అంత శంకరగురుఁడు స ♦ న్న్యాసగృహ్య విధిని మండనబుధు
నకు ♦ విహితకృత్య ములనొనర్చి భవధ్వంస ♦ మునకుసూచ
కమగు "తత్త్వమసీ" త్యుక్తిఁ ♦ గఱపెఁజెవిని॥ ౩౦౧

గీ॥ బుధుఁడుసవిధిగ సన్న్యాస ♦ పూర్వముగను భిక్షుగొనెనంతగురు
వరుఁ ♦ డాక్షితిసురు నకునిగమమౌళినిష్ఠమై ♦ నపరమాత్మ
తత్త్వవాక్యమునకిటు ల ♦ ర్థంబుఁదెలిపె॥ ౩౦౨

ఉ॥ జాతినిరూపముంగని మె ♦ సంగుటచే నగుమేనుభాండపు
న్రీతినాత్మమైమఱి శ ♦ రీరమునాదనుమాటలోన నో
భూతలదేవ! భేదమను ♦ భూతమెయాటనభేదరూపవి
ఖ్యాతివిపర్యయోద్ధమగుఁ ♦ గావుననీవదికాదునమ్ముమీ॥ ౩౦౩

మ॥ అగుధాత్రాదులయట్లు సాధనములై ♦ యక్షంబులోసన్మతీ!
తగురీతింగన నింద్రియంబులకు నా ♦ త్మత్వంబులేదార్య! నా
దగునేత్రంబనుచో విభేదమదితా ♦ నొటన్స్పుష్టాదికం
బగుభావాళిని లేమిఁజేసిఘటసా ♦ మ్యంబేయగుంజూడఁగన్॥

తుండురు కృపఁ బొ । ల్చిన మనమలరఁగ ననియెను । ఘనతర
సంశయము వాయఁ ♦ గానీరీతిన్॥ ౩౨౩

సీ॥ వినుమొక్కసాయాహ్న ♦ మున నొక్క వేషంబు; ననెసంగు
పురుషునిః ♦ గనిమఱునటి । దినమున నినజను ♦ దృష్టమందున
నన్య; వేషంబుచేఁ గడు ♦ భూషితుఁడగు । నాపూరుషు నె
చూచి♦నప్పుడు గుఱుతెఱిం; గిన వాఁడతండితఁ ♦ డనుకొను
గతి । దేశకాలాదుల♦ తెఱఁగులు మాఱుట; దొసఁగు వాచ్యా
ర్థమం ♦ దెసఁగియున్న ।

గీ॥ ననఘ! లక్ష్యార్థమది బాధఁ ♦ గనదు, గాన । మునుపెకడు
ధృతి నార్జించు♦ కొనుటఁ జేసి । కర్మశతులకు వీడంగఁ ♦ గష్ట
మైన । దేహముఖమే నె యనెడు బు ♦ ద్ధిని విడువుము॥ ౩౨౪

గీ॥ ఘనవివేకాన నెసఁగు బు ♦ ద్ధిని సతతము । నాత్మభావనము నె
చేయు ♦ మయ్యదాన । భూరిదుఃఖదమైన సం ♦ సారబంధ
ములను విడిముక్తభావంబుఁ ♦ బొందెదీవు॥ ౩౨౫

గీ॥ ధ్వాంక్షగోమాయు వహ్నిసా ♦ ధారణమగు । మేన దుఃఖద
మైన పే♦ ర్మిని విడువుము । విడుమటులె బైటఁగలయట్టి ♦
విషయమమత । ననఘ యవిశంకమతిఁ బర♦మాత్మనిడుము ౩౨౬

ఉ॥ తీరముఃనుండి యింకనొక ♦తీరమునంజరియించు మీనమా ।
తీరముకంటె వేఱయిత ♦ దీయగుణంబుల నందకుండునా ।
తీరున జాగ్రదాదులను ♦ దేహిచరించుచు వానికంటెఁదా ।
వేఱగు వానిధర్మముల ♦ విద్వర ! చెందఁడుసుమ్ము నమ్మమీ ।

మ॥ సుమతీ! త్రాటిని గాంచి భ్రాంతిఁగనుచో♦క్షోణీతలచ్ఛిద్రదం
డ మహాశీవిషముఖ్యమేగతిని జూ ♦ డంగల్పితంబౌనొ! భ్రాం
త మనస్కుండగు వానికాగతినె ని ♦ ద్రా స్వప్న జాగ్రన్ముఖం
బమరుం; గావున బ్రహ్మమైతివిఁక నా♦ ద్యభ్రాంతినిన్వీడుమీ ॥

గీ॥ ప్రాజ్ఞ! పరిత్యక్తమంబగు ♦ పరమపదము । బుధునకగుఁ జేరు
వగ దూర ♦ ముగ నదియగు । మూఢునకు లోనవెలిఁజిత్తు♦
మొనసినను బ । యటవెదకి కానరేరహో! ♦యాత్మమహిమ॥

గీ॥ పలువురొక్క నీరశాలలోఁ ♦ గలిసియుత్త। రక్షణమునందు భిన్న
మా ♦ర్గముల నేగు। విధముగాఁ బెక్కుపేరుల ♦ వేశ్మములను।
బెరిఁగి దేహులు మృతినందు ♦ దురు చివరకు॥ ౩౩౦

గీ॥ పవలు రేయిని సుఖమును ♦ బడయఁజేయఁ। బడునది సుఖంబు
సుంతయు ♦ నిడదుదుఃఖ। కరమెయగుఁ గారణము లేక ♦ కలు
గదు సుఖ। మిలను హేతువునకునొండు ♦ హేతువుండు ౩౩౧

ఆ॥ వె॥ ఒక్కమాఱువినిన ♦ నొదవించుఁ బరిపక్వ। మతికినాత్మ
మతిని ♦ శ్రుతివచనము। నిరతమందమతికి ♦ గురుపదాంబుజ
సేవ। నల్లనల్లననిడు ♦ నల్లదాని॥ ౩౩౨

కం॥ క్షితిఁబ్రణ వాభ్యసన సమా। రితకృత్యముఁ జేయుటను
బ♦రి స్ఫుట వినయా। న్వితమతిగురుఁగొల్చుట ని। రతమగు
హృన్మలము; బోధఁ ♦ గనఁదగునంతన్॥ ౩౩౩

చం॥ పగలును రేయియున్ బరమ♦భక్తిని దేశికునందుఁ జిత్తమా।
నఁగవలయున్ బ్రసన్నుఁడును ♦ జ్ఞానవిదుండును నైన దేశికుం।
డగ తనయావిభుండెయగు ♦ నాతఁడు తన్నతి భక్తిఁగొల్చుర।
మ్యగుణుని శిష్యునింగనున ♦ మండద యాకలి తేక్షణంబునన్॥

గీ॥ కల్పలత యట్టులని జేష్ట ♦ కామితము ఫ। లింపఁజేయును గానఁ
బా ♦లింప వలయు। గురుని యానతి; దానికి ♦ ధరనసాధ్య।
మేదియును లేదు సుమ్ము ప్రి ♦ మోదదమది॥ ౩౩౫

తే॥ గురువు సెప్పిన చొప్పునఁ గొలుచుతలని। దేవతా కృపకల్గమి
దిద్దునతఁడె। గురువెదయతప్పు దిద్దనా ♦ దరువెలేదు। కాన
నాతని నలిగింపఁ ♦ గాదెవండు॥ ౩౩౬

కం. చెడుగుఁడిగి తగిన నడవడిఁ। బడు జనుఁడు కృతార్థుఁడౌను
మతి బాగోగుల్। విడవెడఁదగురుఁడెకఱపెడి। నడఁగ ననిష్టం
బునిష్ట♦ మందికకాఁగన్॥ ౩౩౭

తే. హితము గూర్చునుపాస్య దైవతమెయైనఁ। గొలువ వలెనెదొ
తెల్పఁగా ♦ గురుఁడెవలయుఁ। గానియెడ నెటనిష్టదుఁ♦డౌనతీంద్రి।
యునిఁ దెలియ నెట్టులజ్ఞున ♦ కౌనరదెపుడు॥ ౩౩౮

గీ॥ గురుఁడు హర్షింప హర్షించు ♦ సురగణంబు । నతఁడు కోపించు
నెడరుష ♦ నందునదియు । నెపుడును సదాత్మ భావన ♦ నెదఁ
గనియెడు । నొజ్జయున్నను విశ్వమ ♦ యుండఁ గాఁడె॥ ౩౩౯

చం॥ ఇటు పరమాత్మ తత్త్వమున ♦ హీనమనస్కుఁడు శంకరార్యుఁడు
త్కట మగు పేర్మితోఁ దెలుపఁ ♦ గావిని మండన మిశ్రుఁడంతవి।
స్ఫుటదయఁ బొల్చు మీఁదయిన ♦ చూపును నా పయి దేశికాగ్ర్య
కొల్పుటఁ గృతినైతి నంచు యతి ♦ భూపతి పాదయుగంబునం
బడెన్॥ ౩౪౦

గీ॥ అతనికి సురేశ్వరాభిఖ్య ♦ నఖిలదిక్ప్ర । తీకృతప్రఖ్యఁ జేసె
యు ♦ తిప్రవరుఁడు । జగతిఁ దుచ్ఛీకృత విధాతృ ♦ సౌఖ్యమైన
భాష్యకృన్ముఖ్యశిష్యతఁ ♦ బడసెనతఁడు॥ ౩౪౧

చం॥ ఇటుల సురేశ్వరాఖ్యను మ ♦ హింగని నిర్మముఁడౌచు నర్మదా
తటమున నొప్పునట్టి మగ ♦ ధ ప్రథితంబగు దేశమందు వి।
స్ఫుట సకలాగమాంతచయ ♦ మున్నతతంబును జింత సేయుచుం।
తట విధిలోక సౌఖ్యమునె ♦ దంగణుతింపక యుండె నాతఁడున్॥

మండనుని సురేశ్వరాచార్యుఁడు మగధను నిచి శంకరుఁడు వెడలుట.

సీ॥ ప్రణతబుధ శ్రీక ♦ రణముల దండించి; చెలువుగ వర్తింపఁ
జేయువాఁడు । మణిపాళి నెసఁగు భూ ♦ షణమట్లు సుగుణసం;
చయముచే సతతమొ ♦ సంగువాఁడు । కుమతంబులను వర ♦ న్యా
ములను క్తి కుఠార; ఖండితంబులఁ జేయు ♦ చుండువాఁడు ।
వరగుణ తచ్ఛిష్య ♦ పరివృతుండై యిట్లు; జితమండనుండయి ♦
చెలఁగువాఁడు।

తే॥ నగుచు శంకరయమివర్యుఁ ♦ డలరులగుమి । వటులు పాడుగు
చెట్లపైఁ ♦ దిరుగు నళుల । మధురగీతంబుతో నొప్పు ♦ మహిత
వనముఁ । గనుచు వెడలెను దక్షిణ ♦ కాష్ఠగుఱిచి॥ ౩౪౩

తే॥ సనకసన్నిభుఁడైన యా ♦ శంకరయమి । పతి, మహారాష్ట్ర
దేశమం ♦ దతులకోశ । ములఁ బ్రచారముఁ జేయుచు ♦ నలరి
శమిత । కుమతుఁడై యంతనరిగె శ్రీ ♦ కుధరమునకు॥ ౩౪౪

మ॥ వికసత్కుందవన ప్రసంగలసదు ♦ ర్వీజాత సంగప్రిశ।
స్త్రకనద్రమ్య సుగంధ గంధవహధూ ♦ తత్సూనజసంఘంబు మ
త్తకరి వ్రాతవధాతి శూరమృగనా ♦ థస్తోమమున్ సర్పరా।
ట్ప్రకరాచ్ఛాభరణప్రియంబునగు శ్రీ ♦ గ్రావంబుఁ దాఁగన్గొనెన్
తే॥ కలికలుషభంగయు, గిరిస ♦ కాశచలత। రంగయును నధరీకృత
తుంగయునగు। ఘనరసాతలగామిగం ♦ గనువినేయ। వరుల
తోడుతముక్నెశం ♦ కరగురుండు॥ ౩౮౬
సీ॥ పరిణతజనానీక ♦ పటుతరమోహాంధ; కారంబుఁ బాపి యొ♦
ప్పారునదియు। నాదిత్యవర్త్మనా♦స్వాదించుచుండెడు; తుంగ
శృంగాళిఁ జె ♦ లంగునదియుఁ। జూచెడుమనుజుల ♦ పాచితంబుల
నెల్ల; నిర్మూలములఁ జేసి ♦ నెగడునదియు। స్ఫుటగతినుత్కట
రటనంబొనర్చుభృం; గములఁ బక్షులఁగడుఁ ♦ గాలునదియుఁ।
గీ॥ కూలయుగరమ్యమైన పా ♦ తాళగంగ। చే ఘమాశ్లిష్టమై
పరిశ ♦ స్త్రిఁ గనినదియు। నైన యాశ్రీనగంబున ♦ య్యతివ
రేణ్యుఁ। డెక్కి శివలింగముంగని ♦ యెనతిభక్తి॥ ౩౮౭

శంకరాచార్యుఁడు శ్రీశైలమున విడియుట.

మ॥ ఘనహౌదంబునఁగాంచె శంకరుఁడు మో♦క్షప్రఖ్యసత్సంపదా
ర్జనుఁ బాదాబ్జనతార్జునుం బరిణత సం ♦ సారాఖ్యదుర్భీజభ
ర్జనుఁగా మాది విరోధి షట్కఘనతా ♦ సంతర్జనున్మల్లికా।
ర్జును శ్రీమద్భ్రమరాంబికాసచివుఁగా♦రుణ్యాబ్ధినార్యాధవున్॥
కం॥ తృష్ణారహితయుఁ దట భూ। జోష్ణవినాశకయుఁ గార్ష్ణ్య
యోగాంతకయా। కృష్ణాధునితటమున। నిష్ణాతుండనయ్యా
నతఁడ ♦ నేకాశ్రిపుఁడై॥ ౩౮౮
మ॥ అతిచిత్రాచ్ఛచరిత్రుఁడంచితయశో ♦ వ్యాప్తాఖిలాశాంతుఁడా
శ్రితవిద్వద్విపులార్థదుండునగు నా ♦ శ్రీశంకరాచార్య స।
ద్యతివర్యుండటఁ దావసించి యతిర ♦ మ్యాంచత్ప్రదానీకశా
సిత కోశాళిన సద్గృహాంతమునకై ♦ చెప్పె నృపధీరాజికిన్॥
చం॥ గురువరుఁడా సదాశ్రిపుల♦కుం జిర శాస్త్రయుతా స్థిరస్ఫూర్తిం

దిరముగఁ జేయునానిగమ ♦ దివ్యశిఖావర భాష్యజాతము।
స్వరదయఁదెల్పఁబాశుపత ♦ వైష్ణవశైవులు గెల్వరాసురే।
శ్వరముఖులైన యాశ్రిపులు ♦ వారిజయించిరి వాదమందునన్।
ఉ॥ అందులఁగొంద ఱాత్మ్యమగు ♦ నట్టిమతంబుఁ బరిత్యజించియా
నందము తోడుతన్గ తస ♦ నాతనమత్సర మానదోషులై।
చెందిరి శంకరార్యునకు ♦ శిష్యతఁగొందఱు కోపవశ్యతన్।
బొందితదంతకాములయి♦పృచ్ఛిరికాలముఁగల్మషాత్ములై॥ 3౧౨
సీ॥ కలుషాత్ములైన నీ ♦ చులు పల్కు-పల్కుల, నిగమాంతములె
యని ♦ నిక్కు-చుండి। తాముకల్పించిన ♦ నీమంబుల నెవేద;
ముల నీమములుగాఁ ♦ దలఁచుచుండి। శ్రుతిశిఖా ప్రతిపాద్యు♦
నతిశుద్ధుఁ బరమాత్ము;నామ్నాయమార్గంబు ♦ నకట!తఱచు।
గాదహించుచును సా ♦ తౌద్భ్రిహ్మమై యొప్పు; శంకరునందు
నీ ♦ శ్లాఘ్య విశిష్ట॥
గీ॥ బుద్ధిఁజేసెదు ఖలులెల్ల ♦ మున్నుకృష్ణ। నందుశత్రుతత్వమతి
నూని ♦ నట్టిపౌండ్ర। కాభిధుఁడుఁ బోలెనీధాత్రి ♦ యందుఁ
జరమ। గతిని బొందకయేల సు ♦ స్థితులగుదురు ?॥ 3౧3
మ॥ యతిలోకేశ్వర సూక్తి సక్తుల లర ♦ న్వ్యాధింగనెన్ గాణభు।
క్మత మెచ్చోటనోడాఁగెఁగా పిలము శ♦ ర్మంబు న్విడెన్ శైవమ
ర్మాత ముంగర్మపదంబు నందెఁగనె దా ♦ ర్గంబెన్నఁగాదుర్గతిన్।
క్షితిలో వైష్ణవముల్ సమర్థులయి పో♦షింతెవ్వరంచద్దయున్॥

—♦ఒకకాపాలికుఁడు శంకరుని శిరమును దనకీయ నొప్పించికొనుట♦—

మ॥ ధృతిఁగాపాలికుఁడొక్క-నాఁడుకననే♦తెంచెన్ స్వకీయోరుదో
షతతిండాచియు సాధువేషమున భా ♦ స్వద్దీప్తి మందోదరీ।
పతియట్లొప్పఁగఁ దాల్చివేగముగనా ♦ పాతాళగంగాతట।
స్థితునిన్ సంయమి సార్వభౌమునమలున్♦శ్రీశంకరాచార్యునిన్
సీ॥ వశ్యేంద్రియాశ్వులా ♦ వరసంయములచేత; ననిశంబును విమృ
గ్యుఁ ♦ డైనవాని। గామోరు రోషాది ♦ కామితత్రిసంతతి;
కక్రాంతమునవశ్యుఁ ♦ డైనవాని। సిద్ధాంతసూక్తిప్ర ♦ సిద్ధం

బును బ్రశస్య; మున్నైన సద్భాష్య ♦ మును సుధీనిధాను
తాశిష్యుల ♦ కానందమలరార; నుపదేశ మొనరించి ♦ మోగ
మూని॥

గీ॥ యమలపాతాళగంగా త ♦ టమున నేక। తమున నాసీనుఁడగు
వానిఁ ♦ గుమతవిపిన। నికరశాత కుఠారవా ♦ ఙ్నిచయునియతి।
పతిని శంకరుఁగనిమెంగా ♦ పాలికుండు॥ ౩౫౬

గీ॥ కనిముదంబంది చిరకాల ♦ మున కభీష్ట। మమరునటులోన
నిర్ధార ♦ ణమును జేసి। శిష్టు నిజలాభమునను సం ♦ తుష్టునియతి।
పతి గుఱిచి కృత్య శేషంబుఁ ♦ బలికెనిట్లు॥ ౩౫౭

చం॥ యమివర! సర్వవిత్త్వముద ♦ యాళుతయున్ ఘనశమా సుశీలభా।
వము మొదలైన యట్టియన ♦ వద్యములై తగుమీగుణంబులు।
న్విమలమతు ల్వచింపవిని ♦ వేడుకఁగూడిన మానసంబుతో।
మిముఁగననేగు దెంచితిన ♦ మేయమతీ! విదితప్రవృత్తినై॥ ౩౫౮

ఉ॥ ఈమహిలోన నీవొకఁడ ♦ వేసుమి మోహముఁద్రుంచి ద్వైతవా।
క్స్తోమము ధిక్కరించి కడు ♦ దూరముగాఁగ శరీరమానము।
స్థిమహితా! యొనర్చి యతి ♦ నిర్మలమైన సదద్వయంబు నం।
దే మహిత ప్రమాణముల ♦ నెల్లను గూర్చినవాఁడ వెన్నఁగన్॥

చం॥ ఒరులకు మేలుచేయుకొఱ ♦ కూనితివీమెయి నెల్లవేల్పులుం
దిరముగ నీయశంబునె ను ♦ తింతురు సంతతముందివంబునన్।
గరుణఁగటాక్ష వీక్షణము ♦ నందొలఁగించెదు సజ్జనార్తుల।
న్ధర నెవరీడు నీకు సత ♦ తప్రియభాషణ! దీనపోషణా॥ ౩౬౦

కం॥ సుగుణాల యుండవగుటను। జగదేకేడ్యుఁడవు సర్వ ♦ సంవే
దివిగా। నగళిత మానుఁడవు విజయి। వగుటంగళ హస్తితారి ♦
వాత్మజ్ఞవరా! ॥ ౩౬౧

గీ॥ అఖిల శుభగుణ నిలయులు ♦ నైపరావ। రజ్ఞులగుమిమ్ముబోఁటి
వా ♦ రలను జేరి। పొందఁగారాని కామిత ♦ ములనయినను।
బొందకూరక కార్యార్థు ♦ లెందుఁజనరు॥ ౩౬౨

ఆ॥వె॥ అనఘ! సర్వవిదుఁడ ♦ వైన నీవొనరించి। నఘనకార్యమును

గ♦ని ఘనకరుణుఁ డగు కపాలిఁ దృప్తు♦నిఁ గఁ జేయ యత్నించు
నను గృతార్థుఁ జేసి ♦ కొనఁ దలంతు॥ ౩౬౩

సీ॥ ఈమేనితో రాప్య ♦ భూమిధరముఁ జేరి యీశుతో విహరింప ♦
నెదనుగోరి శతవత్సరములు దు ♦ ష్కర తీవ్రతపముల; శివుఁ
గూర్చి నేఁ జేయ ♦ శివుఁడు విపుల । మగు తుష్టిఁ గని యిట్టు ♦
లనియె నాతోడుత; నా మెప్పునకు సార్వ ♦ భౌముశిరము నేని
సర్వజ్ఞుని♦డైన మూర్ఖముఁ గాని; హుతవహునందు వే♦ల్చితివ యేని॥
గీ॥ సమరు నీకోరుకొని నపు ♦ మర్థమనుచు నభవుఁ డంతర్హితుం
డయ్యె ♦ నంతనుండి తాదృశశిరంబులం గొను ♦ తలఁపుగలిగి
తిరుగుచుంటిని నాకవి ♦ దొరకవయ్యె॥ ౩౬౪

గీ॥ లోకహితమునఁ దిరుగు♦దయాకరునినుఁ । గంటి నఖిలజ్ఞ
దైవయో ♦ గమున నిప్పు । డింక నాయనుబంధ ము ♦ య్యెడు
నిజముగ దర్శనాంతంబుగాదె బం ♦ ధము జనులకు॥ ౩౬౫

గీ॥ సార్వభౌముని శిరమైన ♦ సర్వవిద్య తివరుశిరమైన నాదు సి ♦
ద్ధికి సుహేతు వందు మొదటిది నామది ♦ కందరాదు నీవె
యింకఁ బ్రమాణంబు ♦ కోవిదవర!॥ ౩౬౬

చం॥ స్థిరమగుకీర్తి నీకెసఁగు ♦ శీఘ్రమొసంగిన చో ధరిత్రిను
ద్ధురమగు సిద్ధిలాభమునఁ ♦ దుష్టియు నాకగు మేనికున్నన
శ్వరత గుణించి లోఁగడు వి ♦ చారము నుంబొనరించి యంతవి
ద్వరనుత! యిచ్చవచ్చిన వి ♦ ధంబునఁ జేయుము చెప్ప నేటికిన్॥

గీ॥ స్వేష్ట దాయకమా మెయి ♦ నెవరువీడ రనుచు నేనొడ్డుశీర్షంబు♦
నడుగనొల్ల నీరస విరాగయుతుల శ ♦ రీరమాను లితరులకు
మేలుఁ జేయను ♦ నితిరిమేని॥ ౩౬౭

గీ॥ ఆత్మఁ జిత్తంబు స్వార్థంబు ♦ నందుఁ గూర్చి కొనినవాకొటని
తరార్తిఁ ♦ గనరు జనులు వైరిఁ బరిమార్ప నింద్రుండు ♦ వజ్రము
కొఱకై దధీచిది వెన్నెముకఁ ♦ గైకొనఁడొకొ?॥ ౩౬౮

చం॥ ధరను దధీచిముఖ్యులగు ♦ ధన్యులు నిత్యముగాని మేనినిన్
బరులనిమిత్తమై విడిచి ♦ భవ్యము సర్వగతంబు సంతతు

స్థిరమును నొయశస్తనువుఁ ♦ జెంది జగంబులకెల్లనోయతీ।
శ్వర! పరితృప్తిఁగూర్చిర ని ♦ శంబునమూల్యలసద్గుణంబులన్॥

కం॥ పసులకు ముదమొనరుపఁ గొం। దఱు శాంతులు కరుణ
వఱలఁ♦దాల్తురు మేని। స్థరనాభోఁటులునుందురు। కరుణా విరహి
తులు స్వార్థ ♦ కాంక్షులునగుచున్॥ ౩౭౧

గీ॥ ఈషణంబులఁ బాసి మ ♦ హిం జరించు। చుండు మీకుండ
దొండు ప్ర ♦ యోజనముష। రోప కృతితక్క నా
భోఁటు। లుర్విఁగామ ♦ పరత యుక్తమయుక్తంబు ♦ నెఱుఁగ
రకట॥ ౩౭౨

మ॥ తనదౌజీవమునర్థికిచ్చెమును ను ♦ ద్యద్భక్తిజీమూతవా।
హనుఁడశ్లేయొసఁగెన్దధీచియనుము ♦ న్యగ్రుఁయిండువెన్నెమ్మునిం।
దుగినకు స్వీరలపాయశూన్యయశము♦దూర్ణంబుగానావిధూ।
డునళినాస్త్రముఁ గాంచిరంచు విబుధే♦డ్యుల్ మీరలాలింపరే?॥

గీ॥ మేనుతాల్చిన బుధులకు ♦ నేనడిగిన। దతివినింద్యమున ప్రదే♦
యంబునగును। నైనవిజ్ఞాత పరమార్థు ♦ లగు విరాగ। యుతు
లకు నొసంగరాని దీ ♦ క్షితినిగలదె?॥ ౩౭౪

చం॥ సకల సుధీవరేణ్యులును ♦ సంయమివర్య! వచించి రెల్లసా।
ధకులకు సిద్ధిఁగూర్పవసు ♦ ధాస్థలి నస్థలి తోర్థపీర్యము।
స్తకమె పశిశస్తమంచును వి ♦ చారమొనర్చిన మీరెకాశనా।
శొకరును గానుపింపరు మ ♦ హోదధివేష్టిత భూతలంబునన్॥

ఉ॥ భూరికృపార్ద్ర దృష్టినను ♦ బ్రోవుము శీర్షమొసంగుమీనమ।
స్కారమిదేయటంచుఁబద ♦ కంజములంబడినట్టివాని వి।
స్తారదయంగనుంగొని య ♦ తంద్రుఁడు శంకరమస్కరీంద్రుఁడో
తీరుగఁ బల్కెవానిదగు♦దీనతఁజేతములాఁగఁగాఁబడన్॥ ౩౭౬

ఉ॥ సోయగమైన నీనుడిక ♦ సూయనుబొందను లేశమైననో
ధీయుత! తుష్టితోడుత మ ♦ దీయశిరంబు నొసంగుదున్మహా।
పాయవిశిష్టమీమనుజ ♦ పాళిశరీరమటంచెఱుంగు వి।
ద్యాయుతుఁడర్థ్యధీనముగ ♦ నంగమునుంగడు తుష్టిఁజేయఁడే?॥

గీ॥ మహితయత్నంబునను రక్ష్య ♦ మాణుఁడయ్యు। హానిఁగాలసమా
కృష్ట ♦ మైకనుమెయిఁ గానసీమేనను బరార్థ ♦ మైన యెడల।
నదియెనరునకుఁ బరమార్థ ♦ మగు నిజముగ॥ ౩౭౮

గీ॥ కానన్నోసిద్ధి విదుఁడ! యే ♦ కాంతమునస।
మాధినుండెదరమ్ము నీ ♦ మతముఁజేయు।
దును బ్రికాశంబుగను శిరం ♦ బునిడనుత్స।
హింపనటుగాన విజనత ♦ నేకొనుమిఁక॥ ౩౭౯

చ॥ అనఘమదేక సంశ్రియులై ♦ యాటమదాశ్రవు లెల్లనిప్పుడెం।
చిన కృతి సుంతయేనిఁ దమ ♦ చేతములందు నెఱింగిరేనిహా।
నినిబొనరింతురింతయును ♦ నిక్కువమీ తనదైన మేనిఁబా।
యను నిజదేశికోత్తముని ♦ దాతను హానికి నోర్తురేరిలన్॥

గీ॥ అనుచునిటువారు సంకేత♦మును బొనర్చి। రంతఁగాపాలికుండు
హృ ♦ ష్టాత్ముఁడగుచు। నరిగె శంకరుఁడును దన ♦ దైనధామ
మునకుఁజనిచెప్పఁడయ్యెలోఁ ♦ ద నరుదాని॥ ౩౮౧

కం॥ వైదికులగు శిష్యులు స్నా। నాదికములకొఱకు దూర ♦ మరు
గఁగఁ గరుణా। మేదురుఁడౌగురుఁ డంబుజ। పాదునిభీతిని వివిక్త
పదముననుండన్॥ ౩౮౨

సమాధినున్న యాచార్యశిరము ఖండింపఁ గాపాలికుఁడు తలపడుట.

ఉ॥ కేలఁద్రిశూలమున్ గొనుచుఁ ♦ గీకటుఁడై భసిత త్రిపుండ్రము
న్ఫాలమునందు దిద్దిన్పక ♦ పాలమయంబగు మాలఁదాల్చికం।
కాలచయంబుచేఁ దనదు ♦ కాయము నెల్లనలంకరించి కా।
పాలికుఁడంతవచ్చె యతి ♦ వర్యుని చెంతకుముందుచూచుచున్

మ॥ కరము న్భైరవమూర్తియై పరఁగునా ♦ కాపాలికుంగాంచిశం।
కరుఁడంతందనదైనమేనిని విడం ♦ గాలోనఁగాంక్షించితాఁ।
గరుణాసీకమును న్సమాహితమనః ♦ కంజుండునైసంహరిం।
చిరహిక్స్వాత్మఁబరాత్మయందుననుగూ♦ర్చెందాఁబరార్థార్థియై

సీ॥ జతుప్రిదేశమునందు ♦ నత్రస్తుఁడైచుబు; కంబును నిల్పి ముః♦
ఖంబునెత్తి। జానుదేశముల ను ♦ త్తానంబులగు హస్త; ములు

నుంచి సగముక♦న్నులను దెఱచి। నాసికాగ్ర నిరీక్ష♦ణ మొనర్చు
వానిని; సిద్ధాసనమున శే ♦ షిత విబోధ। మాత్రుఁడై యుండి
చి ♦ న్మాత్రంబున హృషీక; వర్గంబునుంచి వి ♦ శ్వంపు సర్గ।
క॥ మునుసమాధిని మఱచి య ♦ మూల్యసౌఖ్య। మునదివంబును
నిరసించు ♦ బుధసమర్చ్య। యోగివర్యుని సనకాది యోగిస
ముని। శంకర యమీంద్రునిం గనెఁ ♦ బంకిలుండు॥ ౩౮౭
గీ॥ స్వమతి పూర్వార్జితోరుదో ♦ షసము పేతుఁ। డైన యానీచుఁ
డును శంక ♦ నవలఁ ద్రోసి। ఖడ్గముం గొని శంకరుఁ♦ గని వధింప।
దగ్గఱకు వచ్చునపుడె ప ♦ ద్మ పదుఁడెఱిఁగె॥ ౩౮౮
చం॥ అమలుఁడు పద్మపాదుఁడు య ♦ తాత్ముని శంకరదేశికుం
ద్రిశూ। లముఁ బయికెత్తి చంపఁ గఁద ♦ లంచెడు పాతకినా
కపాలిఁగాం। చి మిగులదేశిక ప్రియముఁ ♦ జేయఁదలంచెడు
వాఁడు గానఁగో। పముఁ గడునందితా నచట ♦ భాసిలెఁ బ్రో
జ్వల దగ్నికల్పుఁడై॥ ౩౮౯

పద్మపాదునుండి నృసింహాకృతి వెడలి కాపాలికుంగడతేర్చుట.

మ॥ పరమంబు న్స్మరదార్తి భంజకమునుం ♦ బ్రహ్లాదవశ్యంబునౌ
నరహర్యత్ము నిద్రైన సన్మహిమ దూ ♦ ర్ణంబాగతి న్వారిరు।
ట్స్ఫురణుండౌ వర మంత్రసిద్ధిఁ గనుట ♦ న్సద్భక్తి నంతస్స్ఫురదం।
బురుహాంబందుఁదలంచి మానవహరిం ♦ బ్రదుండయ్యెఁ దానత్తఱిన్
చ॥ తనదు సటాచయంబుజల ♦ దప్రభయంబున గ్రమ్ముచుండఁ బూ
తనిచయమెల్లఁ దీవ్రనిన ♦ దంబున భీతిఁగనంగ నుద్రియం।
బున సకల ప్రజాప్రతతి ♦ మూర్ఛనుగాంచఁగ నేమొకో యిదం
చును సురలాకులాత్ములయి ♦ చూడఁగ నంతయు దుర్నిరీక్ష్యుఁడై॥
క॥ అతివివృద్ధస్వమన్యు వి♦ స్మృతమనుష్య। భావుఁడును ద త్ర్రణత్సు
ద్ధ ♦ పటునిజస్వ। భావుఁడును నత్యుదగ్రన్ఫ ♦ పంచవక్త్రి।
భావుఁడును నౌచు నుఱికెఁ గా ♦ పాలికుపయి॥ ౩౯౦
శా॥ అంభోధుల్కడు క్షోభముంగవఁగ రౌ ♦ ద్రాకార మొప్పారఁగా।
నంభోదాధ్వము ఖారనద్రినిచయం ♦ బాకంపమున్ జెందఁగం।

గుంభిన్యగ్రముసంచలింపఁగ జనా ♦ ఖ్యుల్బ్రంశముం జెందఁగ
న్నంభీతిక్షణదాచరాదులఱవ ♦ న్నర్వాశలున్నిండఁగన్॥
మ॥ ఉరువేగంబునఁబైకిదూకి శతకో ♦ ట్యుగ్రంబునౌ నైజస।
త్కరజాగ్రోల్లసి త్త్రిశూలుఁడగునా ♦ కాపాలికుంబట్టిభీ।
కరుఁడైవానియురంబుగ్రచ్చె మునుర ♦ క్షస్సంచయాధీశువి।
స్తరవక్షంబును వ్రచ్చినట్లు సురసంతానస్తుతుల్పర్వఁగన్॥ 3౯౨
గీ॥ అబ్జపదుసందు నావిష్ణుఁ ♦ డైన నృహరి। యట్లు భయదోగ్రసిం
హుఁడై♦యాదురీహు। దేహమును దంష్ట్రలనుగ్రుచ్చి♦దివిజపట్టి।
కాట్టములఁగూలఁ జేసెఁదా ♦ నతిహసితము॥ 3౯3
ఉ॥ ప్రాకటమైన యాధ్వనిని ♦ బాహ్యగతుల్విని యందఱన్ గడున్
వ్యాకులచిత్తవృత్తులయి ♦ యాతురతంజను దెంచి కాంచిరి।
వ్యాకులచిత్తుఁడైన గురు♦ వర్యుని దత్సవిధంబునన్మృతుం।
డైకనిపించు భైరవుని ♦ నాత్తనృసింహరయున్ననందనున్॥
గీ॥ అంత నామర్త్య సింహుఁడ ♦ జాండభాండ। మును దనదుభూరి
తేజంబు ♦ ననువిదళిత। ముగ నొనర్చుచు గర్జించె ♦ భూరిగతిని।
బ్రతిరవంబెల్ల దిక్కుల ♦ బ్రబలు నటుల॥ 3౯౫
ఉ॥ పాటిలు స్వాత్మబోధనుద్యో♦పాధులను న్మథియించి శాస్త్రవా
చ్పాటనఁజేసి యొప్పెసఁగు♦శంకరసంయమివర్యుఁడుందదా।
ర్పాటచలత్సమాధియయి ♦ పద్మదళంబులఁబోలు కన్నులం।
గాటపువేడుకందెఱచి ♦ కాంచెఁగరాళముఖు న్నృసింహునిన్॥
సీ॥ చంద్రాంశు సమసటా ♦ జాలజటాలు భా; స్వన్నయనాంబుజ♦
వన్నిటాలు। నుద్యద్రవి సహస్ర ♦ సుద్యుతిభాసు వి; ధ్యండ
విస్ఫోట కృ♦ దట్టహాసు। కరజనిర్భిన్న భీ ♦ కర భైరవోరస్థ; లో
చ్ఛలద్రుధిరసి ♦ క్తోచ్చశరీరు। గళవైజ యంతీసు ♦ కౌస్తుభ
సంస్పర్ధి; కాపాలికాంత్ర మా ♦ లాపరివృతు।
గీ॥ సురదితి తనూజ విత్రాస ♦ కరసుఘోరతర నిజాకారవివ్యధి♦
తజగ దండు। నిరత దంష్ట్రాకరాళాస్య ♦ నిర్యదగ్ని। కీల సం
లీఢగగను యో ♦ గి వరనుతుని॥ 3౯౭

సీ॥ నిజరోమ కూపవి♦నిర్గత విస్ఫులిం; గముల దీపించు లో♦కముల
వాని। జృంభిత జంభారి ♦ శంభుదంభ స్తంభ; నారంభరద పేషుఁ
డైన వాని। లయమునకిద్ది కా ♦ లముగాదు కోపంబు; నుపసం
హరింపుమీ ♦ వో మహాత్మ। యనుచు ససాధ్వసు ♦ లును
గృతాంజలులును; నతను కంపులునైన ♦ శతధృతిముఖు॥
గీ॥ లైన దివిజులచే నర్ఘ్య ♦ మానుఁడైన। ఘనుని విద్యుచ్ఛలోగ్ర
జి ♦ హ్వు; నరసింహుఁ గాంచి మోదాశ్రులఁబినద్ధ ♦ కంఠుఁ
డగుచు। యతినరుఁడు చెంతగత భయుం♦డై నుతించె॥ ౩౯౮

శంకరాచార్య కృతనృసింహస్తవము

ఉ॥ ఓనృహరీ! యనర్థదము ♦ నుగ్రముసౌరుష సంహరింపుమీ।
ప్రాణికతోడఁ దావక రి♦పుండు హతుండయి ధాత్రినున్నవాఁ
డీ నిఖిల ప్రపంచమున ♦ హీనభవదుగ్రమనయ్యె భీతమై।
కానసనాతనంబునధి♦కంబునుసౌదయఁ గొల్పునాపయిఁ ౩౯౯
చ॥ నరహరి నీదు మేనిసుమ ♦ నస్కలు సత్త్వగుణాఢ్యమంచుఁ జె।
ప్పిరి కద కోపమించుకయుఁ ♦ బృథ్విని నీకుచితంబుగాదుగా।
న రుచిరశాంతిఁ బొందుమ ఘ♦నంబగు శర్మములోకమందఁగా।
హరివగునీవునాహరుని♦ దాగుణమున్వహింయించి తెట్లుగన్ ౪౦౦
గీ॥ సకలభయముల యందు ని ♦ న్నకలుషమతిఁ। దలఁచు పురు
షుండు భయములఁ ♦ దొలఁగి సుఖియగు నన నేమందు? మీ
దు దర్శనమగు నెడఁ గానదుర్లభమే మిముఁ♦గనుట దేవ॥ ౪౦౧
కం॥ మనమున మీపదకంజం। బును దలఁచినవాఁడు మృతిని ♦
బొంది విముక్తిన్। గనునినన మీకరాభిహా। తిని మృతుఁడగు
నితఁడు భవముఁ ♦ దిరిగియుఁ గనునే॥ ౪౦౨
ఆ॥వె॥ అత్యుదార గుణుఁడ ♦ వైనీవు వ్యసనార్దితుని హిరణ్య
కశిపు ♦తనయుఁ బ్రోచి ।త్రివి, సమస్తగతను♦ దితిజుండువలుకఁగ।
స్ఫుట ముదానిజేయ ♦ ముందెసఁగితి॥ ౪౦౩
సీ॥ అజ!రజోవృతుఁడవై♦ సృజియింతువని శంభుస్సకలమ్మానీ ప్రపం♦
చంబు దేవ। స్థితి విధియందున్న ను ♦ ద్వృత మహాయుధుఁడవై

ప్రోచెదు సత్వంబుఁ ♦ బూనిదాని। సంహారమున రుద్ర ♦ సం
జ్ఞుండవై తమో; గుణమున నఖిలంబు ♦ నణచెదీవు। జగదను
గ్రహణార్థ ♦ మగు జన్మగుణములు। గాని; నీకవియుని ♦
క్కముగ లేవు।

గీ॥ దేవనీదు పదంబు వా ♦ గ్ధ్యానములకు। నతిశయించి చెలంగు
దా ♦ ననవరతముఁ। ప్రాఁజదువులెల్లనో యోగి ♦ పూజితపద।
చకితములయి నినుందెల్ప ♦ జగములోన॥ ౪౦౪

శా॥ నీచేతన్విగతాసుఁడయ్యెఁగద యా ♦ నీచుండు తాఁగానవో।
వాచాగోచర! సంహరింపుము రుష ♦ న్వర్ణ్యాభయంబుం గృపా।
శ్రీ చెన్నారఁగనిమ్ము విశ్వమునకు ♦ న్బృందారకుల్వీరసీ।
దాచెల్వొంగని భీతులై శమముఁదా ♦ రక్షించుచున్నారిటన్॥

ఉ॥ హీనజనాళికి న్భవద ♦ హీనదయం గనఁ గా నశక్యమౌఁ।
గాన నేకోటి శంపలను ♦ గాదనిపొల్చెడు నీదుమూర్తినో।
మానవ పంచవక్త్ర! పర ♦ మ ప్రథితా! యుపసంహరింపుమ।
న్యాన! యతీతసీమయయి ♦ యొప్పు త్రిలోకిని బ్రోవుమి త్తఱిన్॥

శా॥ కల్పాంత ప్రవిజృంభితాంబుధర సం ♦ ఘాతస్థదంభోళిజా।
నల్పారావగ గర్వనాశక మహా ♦ ర్యక్రీడ దుద్ఘోణిపా।
నల్పఘ్రాణపుటోరు రంధ్రయుగని ♦ ర్యద్ఘోరఘూర్జారవా।
నల్పంబౌ భవదట్టహాసము నృహ ♦ ర్యఘౌమముం బ్రోచుతన్॥

సీ॥ ప్రళయ కాలమునందు ♦ గళితకారుణ్యుఁడై; జృంభించి నటి
యించు ♦ శంభునిదగు। ఫాలాక్షుమండలి ♦ పావకజ్వాలల; నా
లీఢమైనట్టి ♦ యఖిలలోక। ములఁ బుట్టినట్టి య ♦ ద్భుతమహా
భయారావ;మును ధిక్కరించుచొ ♦ ప్పౌగనినదియు! బ్రహ్మాండ
భాండోద ♦ రకుహరమధ్యమం;దలియనేకాంత్యదు ♦ స్థమగునునికి

గీ॥ కగ్నిరూపమౌచు ♦ ననవరతంబొప్పు।
నట్టి శ్రీనృసింహు ♦ నట్టహాస।
మిదివినుత్యమగుచు ♦ నేనొనర్చినయట్టి।
దురితములను దొలఁగఁ ♦ ద్రోచుఁగాత॥ ౪౦౫

చ॥ నియతుఁడనౌచు నుండఁగవ ♦ నేచరబాలుఁడొకండువచ్చియే।
లయమివరేణ్యదేనినొ త ♦ లంచుచునొంటరివౌచునిచ్చట।
న్భయమును వీడియుండెదవు ♦ బాగుగఁదెల్పుమటన్నవానిదా।
నయమునుగాంచి విస్మితమ ♦ నస్కుఁడనైయిటులంటివానితోన్

కం॥ కంఠమువఱకు నరత్వముఁ। గంఠీరవరూపమవలఁ ♦ గల మృగ
మును నుత్కంఠమున నివ్వనమునన। కుంఠితగతివెదకెద దొర ♦
కొనదదినాకున్॥ ౨౧౫

మ॥ అనినేఁబల్కుచునుండ నవ్వనచరుం ♦ డాకాననాంతంబునం।
దునఁదాఁజొచ్చి నృకేసరిన్ దృఢలతా ♦ స్తోమంబునంగట్టివెం।
టనగణ్యంబగుపుణ్యసంచయముచే ♦ నామ్రోలకుందెచ్చియుం
చిననేనానరసింహదేవుఁగడుఁ దుష్టిన్భక్తి సేవించితిన్॥ ౨౧౬

గీ॥ దేవదేవ మహర్షుల ♦ భావములకు। నైనఁదోఁపనినీవెట్లు ♦ కానన
చరు। నకు వశుఁడవైతి వనుచు వి ♦ నయమెసఁగఁగ। నేనడుగ
నిట్లుచెప్పెనా ♦ నృహరినాకు॥ ౨౧౭

మ॥ ధరనేకాగ్రమనస్కతన్వఱలి యు ♦ ద్యద్భక్తితో నీవనే।
చరబాలుంబలెఁ బూర్వులైన జలసం ♦ జాత ప్రభూతాదిని।
ర్జరులెవ్వారును బూర్వమెన్నఁడునువ ♦ త్సా నన్నుధ్యానింపరై।
రరహింగాన నుపాలభింపకుము ని ♦ ర్విణ్ణాత్ముఁడౌ వీనినిన్॥

క॥ అనియిట్లుతెల్పిభూరిద। యనునాపైఁ బఱపెనృహరి ♦ యంతర్ధానం।
బునుగనెననిజలజపదుం। డనవినిమోదరసమగ్ను ♦ లైరందఱటన్॥

ఆశ్వాసాంతము.

కం॥ యక్షేశమిత్ర! దితిజజ। నక్షయకర! భక్తరక్ష ♦ ణప్రియ! ఘన
మే। రుక్షితిధరకార్ముక! నిట। లాక్ష! మహాయోగిమాన ♦ సా
వాస! శివా! ౨౨౦

స్రగ్విణి॥ భూరికారుణ్య వి ♦ స్ఫూర్జితాపాంగ! సు। స్మేరరమ్యాస్య
రా ♦ జీవ! జీవస్వరూ। పా! రమేశాంబకా! ♦ పర్వతాపత్య
హృ। త్సారసానందకా! ♦ సర్వలోకాధికా!॥ ౨౨౧

శా॥ సర్వామ్నాయశిఖావిమృగ్యపదకం ♦ జా! కంజసంజాతదు।
ర్గర్వాధిక్యతిరస్క్రియాకరణద ♦ ఝా! దక్షిణామూర్తిరూ।
పోర్వీదేశికవర్య! వర్యమునిరా ♦ ట్ప్యూధాశ్రీపోదంచదం।
తర్వేద్యావసథా! సదాశివ! శివేం ♦ ద్రా! మోహినీపూర్ధవా!॥

గద్య॥ ఇది శ్రీమద్భమిడిపాట్యన్వయ......... వేంకట
సుబ్రహ్మణ్య శర్మాభిధేయాంధ్రీకృతంబైన
శ్రీశంకర విజయమందు సప్తమాశ్వాసము

శ్రీ శంకర విజయము

అష్టమాశ్వాసము.

శ్రీ ఫలదళార్చ్య! నిగమశి।
ఖాఘశిత విమృగ్యపాద కంజ! సమర్చా।
సాఫల్యద! నగదితిజా।
రీ! ఫణిభూషణ! మహేశ! శ్రీసకలేశా!॥

ఆ॥ వె॥ అవధరింపుమంత ♦ నయ్యతి సార్వభౌ। ముండు సకలతీర్థ♦
ములవినేయ। సంచయంబు వెంటఁ ♦ జనుదేరఁ జరియించెఁ।
గరము వేడ్కమదిని ♦ గడలుకొనఁగ॥ ౨

శంకరాచార్యుఁడు గోకర్ణేశుని దర్శించుట.

గీ॥ ఘోరకలినుండి కాపాడు ♦ కొనఁగఁబడిన। ధర్మమార్గంబు చేఁ
గడుఁ ♦ దనరునదియు। నంతికచలత్పయోధిర♦ యముకలదియు।
నైన గోకర్ణమున కంత ♦ యతిపతిచనె॥ 3

చం॥ అనిశము విశ్వనాట్యమున ♦ కద్భుతసూత్రధరుండు నంబుజా।
సన జలజాక్షముఖ్యసుర ♦ సంచయవంద్యుఁడు నర్ధవామభా।
గనియత కామినీకుఁడును ♦ గామముఖార్యవలేపభంజకుం।
డునగుమహేశునింగని యి ♦ టుల్వినుతించెఁగృతప్రణాముఁడై॥

గీ॥ వాదిదముతోడ నొకటన ♦ ద్వైతవాద। పుం జెలువుఁగాంచి
వేఁబొక్క ♦ టంజపలల। తా సుసాధిత జలదైక్య♦ తాసమర్థ।
నాగురుతనొప్పశివుమేని ♦ నేగణింతు॥ ౫

చం॥ సుమహిత వామదేహమను ♦ క్షోణిజనించినయంశుహాసనం।

ఘమునఁ జెలంగుచుండెడు మృ♦గంబుననొప్పెడుదక్షిణంపుహా।
స్తమున నెసంగి, దక్షిణాల ♦ సత్తనుభాకలమాగ్ర భక్షణో।
త్కమగుశుకంబునన్యకర ♦ కంజమునంగొను తేజమే నెకా॥ ౭
కం॥ మలపట్టి యచుతఁగలమం। గళసూత్రమెవని గళస్థ ♦ గతమున
కుంతా। తులశక్తిఁగఁజేసెనో, యా। విలసన్మహామే నె ధైవ♦
విధమునన్ త్రిశ॥ ౮
మ॥ అని యీరీతిగుణత్రయాతిగ సుధీ ♦ శావాప్య, గోకర్ణనా।
ధుని వాక్సూనచయంబుచేతనపుడెం ♦ తో భక్తినర్చించిమూఁ।
డునిశ ల్తాఁదిజగత్పవిత్రమయి దీ♦టుంగాంచకున్నట్టి యా।
ఘనపుణ్యస్థలినుండె శంకరయతి ♦ తన్మోభక్తశిష్యాళితోన్॥ ౯
గీ॥ అంతఁదీర్ఘప్రవాసియౌ♦ నాయతీందుఁ। డరిగెవైకుంఠకైలాస♦
వరసురూప। వహమును నతాఘహరమునై ♦ నహరిశంకరాఖ్య
దివ్యస్థలంబున ♦ కచిరగతిని॥ ౯
గీ॥ భేదవాదుల భ్రాంత్య ప ♦ నోదము కొఱ। కద్వయపు ముద్ర
నిలలోననగ♦ పఱచెడు। హరిహరుల భక్తిఁగొల్చి శం ♦ కరుఁడు
ద్వ్యర్థ। లగు వచనముల నవ్వారిఁ ♦ బొగడెనిట్లు॥ ౧౦

ఆచార్యకృత హరిహరస్తుతి.

ఉ॥ సోమకలావిలాసమును ♦ శుద్ధముఁ బాపవినాశకంబునా।
నాముని సంచయేడ్యమున ♦ నాదియు వంద్యమునైనమైనవి।
ఖ్యామిత తేజముంగొని ను ♦ హాద్భృతిగోకలనంబొనర్చుని।
ష్కామవిమృగ్యుఁడౌవిభుఁడ♦ఖండసుఖంబులమాకొసంగుతన్
గీ॥ మంధరాగంబునూని య ♦ మర్త్యులనమృ। తాదులనొసర్చెఁ
దా నవి ♦ పాదియగుచు। నెవఁడు భూధరలీలోచి. తవిమలతను।
నైనయవ్వేల్పు స్వదయనా ♦ పైననిడుత॥ ౧౨
కం॥ క్షితి హృదయోల్లాసకమా । ప్రితిభందీపింపఁజేయ ♦ భద్ర
వరాహీ। శిత్రువిగ్రహుఁడగు విభునకు। సత మ స్తమయాబ్జ
సామ్య ♦ శయుఁడనగుదునేన్॥ ౧౩
శా॥ ఏదేవుండు స్థురద్విషద్గజవధ ♦ న్లైలాగతింజేసెని।

తోయదంచత్కరుణారసాకరుఁడు నై ♦ యుత్కసరిత్కుండునై।
యాడీవ్యద్ఘన కేశునింబరము స ♦ ర్వారాధ్యుఁ బ్రాచీనుఁబ్ర।
హ్లాదోల్లాసకు సంస్తుతించెదము పం ♦ చాస్యన్లసద్భక్తితోన్॥

గీ॥ ధాత్రిబల్యాహరణరతిఁ ♦ దానవాము। నతఁగొనివహించె నెవఁడ
జి ♦ నంబును, దప। ములను గాంతారహితుఁడయి ♦ పొనరి
చెనెవఁ। డాశ్రములకాద్యుఁ డతఁడో ము ♦ ననిశముమము॥

మ॥ అధికోద్యత్తర వారిమైన యెవఁడు ♦ద్యత్సంగరంబందుఁదాఁ।
బ్రథితాస్త్రజ్ఞవరేణ్యు నర్జునునిఁ దూ♦ర్ణంబాగతింగెల్చెనో?।
విధువిభ్రాజితుఁడున్నరేద్యుఁడునుసం♦విద్రూపుఁడౌనాదయా।
నిధిచేనిష్ఫసనాథభావమును గం ♦ టిన్ముక్త బంధుండనై॥

మ॥ కననాళీకభవంబునై వెలయుద ♦ త్కంబైన ధామంబుచే।
తనువేగన్దశవక్త్రుఁ గాముకువిరో ♦ ధగ్రస్తునిన్సంహరిం।
చిన దేవుండు ధరాత్మజాకుచములం ♦ జెన్నారు నుష్ణంపుసా
త్త్వినితాంతాత్మ సుఖానుభూతినిడుతం ♦ జెల్వొదయన్మాకిలన్

ఉ॥ హాలహలంబుఁగైకొనియు ♦ నగ్ర్యగళంబున నొప్పువాఁడును।
త్తాళ సుకేతుఁడుంబరమ ♦ ధర్మమయుండును రోహిణీశుచే।
నోలివిచుంబ్యమానమయి ♦ యొప్పెడుమాళినెసంగు నాదయా
శీలుఁడు మమ్మనోముతన ♦ శేషసుధీనుతుఁడెల్లకాలముఁ॥

ఉ॥ ఆకలితాహితాపుఁడయి ♦ యంకమునందు వినాయకుండుదాఁ
బాకటభంగిఁగూర్పఁగ శి♦ రస్థలమందుఁ గలాపభూషయై।
పైకడువేడ్కఁగూర్పఁగఁ♦బ్రహర్షమునొందుచు నెప్డుఁబూతనా
మాకలనైహికప్రియము ♦ మాయుతభూమముమమ్మనోముతన్

గీ॥ విదితసర్వజ్ఞ భావంబు ♦మదనజయియుఁ। దఱచుగఁ గ్రతుద్వి
షత్కృతా♦దరముఁ జేర్మి। కేకసీపూంబుఁ బరమ బో♦ధైకధామ।
మునగు భూమంబుఁగనఁ జిత్త ♦ మునఁదలంతు॥ ౨౦

గీ॥ సకల జనముల చిత్త వి♦షయముదాఁటి। వెలుఁగునదియుఁ ద
మంబును ♦ దొలఁగఁజేయు। నదియుసద్వాసకృత హృద♦యం
బునునగు। భూమమునకేనమశ్శత ♦ ముంబొనర్తు॥ ౨

గీ॥ హరిహరుల నిట్లుయమివర్యుఁ ♦ డరఁటిపండ్ల। రుచి నతిశయించి
వఱలెడు ♦ వచనములనుఁ। బూజితులఁ జేసి చనెనంత ♦ ముదిత
చిత్త। యైన మూకాంబిక వసించు ♦ నచటికపుడు॥ ౨౨

శంకరుని శక్తిచే మృతబాలుఁడు సజీవుఁడగుట.

చం॥ అచ్చట నొక్కబాలుని గ♦తాసుఁదదేక తనూజుఁలాట చే।
నుచ్చతరంపు ఖేదమున ♦ నూరుల యందిడి యేడ్చువారి ను।
ద్యచ్చరితాఢ్యులైన ద్విజ ♦ దంపతులంగని శంకరార్యుఁడుం।
బొచ్చెము లేనియట్టిదయఁ♦బూనుటఁ దానును బొందె ఖేదమున్॥
గీ॥ యమివరుండిట్లు ఖేదంబు ♦ నందనంతఁ। "బ్రోవఁజాలని నరుని
కా♦రుణ్యమెన్న। ఘోరతరమైన ఖేదంబు ♦ కొఱకె యగు"న।
టంచు నతనూక్తి యొకఁడు వి♦న్నించెనపుడు॥ ౨౪
కం॥ అతనూక్తి దాని విని విజ్ఞతఁ బొల్చెడు శంకరుఁడు త్రిజగద
వనచణ। ద్భుతశక్తి నెసఁగునీకే। శక్తి నిజముగనట్టికరుణ ♦ చెలఁగు
ననియనె॥ ౨౫
గీ॥ అంత బాలుండు నిద్దుర ♦ నందిలేచు। వాని తెఱఁగున నసువుల♦
వఱలికడు సు।ఖముగ లేచెను సర్వజ్ఞ♦గద్ధితకర।మగు యతిచరిత్రఁ
గని జన ♦ మక్కజపడె॥ ౨౬
ఉ॥ సాలతమాలతాలసుర ♦ సాలముఖాఖిలతుంగ భూమిరు।
ట్పాళికృతార్ద్రమూలమున ♦ భంగురభద్రిచయాక్షతంబుఁ బ్రి।
క్షాళితభక్త కల్మషము ♦ సాధకసంపదనీకసిద్ధికి।
న్నాలయమౌనుమానిలయ ♦ ముంగని సంయమిలోని కేఁగెఁ దాన్॥
కం॥ ఆనందాశ్రువులొలుకఁగ। మేనఁబులకలెసఁగ సంయ ♦ మిప్రవ
రుండ। న్మానమగు భక్తినమితకృ। పానిలయన్దేవినిట్లు ♦ పరిస్తుతి
చేసెన్॥ ౨౮

ఆచార్య కృతమూకాంబికాస్తవము.

మ॥ త్రిదశేడ్యా! జననీ! త్వదంఘ్రిజలజో ♦ ద్దీప్తప్రభారార్ద్రంబుపై।
నఁదలిర్చుంగడు వానిలోన మహితా♦నరదాత్మ! మునున్నటయ।

ర్వాది దీపుల్రవిచంద్ర వహ్నులను దూ ♦ ర్ణంబాగతింజొచ్చిరా।
ల్పదివారాత్ముల నందులోకముల కా ♦ లోకంబు నెక్కాలమున్।

గీ॥ దేవి! యావాహనాసనా ♦ దికము లైన। యఱువదియునాల్గుభేద
ము ♦ ల రహిమీఱు। నట్టి యుపచారముల చేత ♦ ననిశమంత।ర
మున నీసేవఁ గావింతు ♦ రు మహితులిల॥ 30

శా॥ అంబా నీకు ముదంబొనర్పఁగ విశు ♦ ద్ధాజ్ఞాను చక్రింబుల।
దుంబత్రింబుల వేయిటం జెలఁగున ♦ ర్ణోజంబునన్ధన్యవా।
రంబాయర్వదినాల్గు సేవల నహో ♦ రాత్రిల్మహాభక్తితో।
డంబూజించును వేఱువేఱుగ నిరా ♦ టంకంబుగా నెప్పుడున్॥

ఉ॥ ప్రాకృతుఁడంబ! తావక స ♦ పర్యనొనర్చెడుఁదా బహిస్థలి।
స్థికలితుండు మధ్యముఁడు ♦ నింగొలుచున్నహిరంతరంబులం।
బ్రాకటభంగిను త్తముఁడ ♦ నారతమున్నినుఁ గొల్చులోననీ।
యేకతయందె సక్తులయి ♦ యేమియుఁ జేయరిలన్మహోత్తముల్

గీ॥ కలవు ముప్పదియెనిమిది ♦ కలలు వాని। లోనబోధినీముఖ్యంబు ♦
లైన యైదు।నగు నివృత్తి ప్రధానంబు ♦ లంబ! బంధులు వాని
పై నొప్పనీపదా ♦ బ్జము భజింతు॥ 33

చం॥ జగముల నన్నిటన్లయకృ ♦ శానునిరూపమున న్దహించి పొ।
ల్పుగ నమృతాకృతిం దడిపి ♦ భూధరరాట్తనయా! సృజింతువీ
జగములనా సుధాకృతినె ♦ సత్కృపఁ బ్రోచెదవట్టినిన్ను హే
చ్ఛగనుతిఁజేయువారగుదు ♦ రంబ! సృజించెడునట్టివారలై॥

ఉ॥ హైమవతీ! గురూత్తముని ♦ దానుడిచేమును జ్ఞాతవైనని।
న్నామెయెమైతి నేననుచు ♦ వంచితమైన సమాధియోగవి।
ద్యామతిఁ బ్రత్యభిజ్ఞకు మ ♦ హావిషయంబుగఁ జేయు ప్రత్యభి।
జ్ఞామత సార వేదులని ♦ శంబు కృతార్థతఁ గాంతురిమ్మహిన్॥

శా॥ అంబా! హైమమునుంజతుర్దళమునా ♦ నాధారచక్రంబునం
దుంబొల్పారెడు షడ్దళంబులను నెం ♦ తోవిద్రుమాభంబ్రికా।
స్త్రింబూర్ణంబుగనంది యొప్పెసఁగుస్వా ♦ ధిష్ఠానమందైహికా।
ఘంబుం బొందఁగఁ గోరువారు కొలువుం ♦ గావింతు నీకుందగన్

గీ॥ దశదళంబులనొప్పియౌ ♦ తల్లి! ధూమ్రవర్ణమౌ మణిపూరక
వరరథాంగ మున నిను సతంబు భజియించు ♦ జనులకెపుడు
నీపురబహిస్థలంబునఁ ♦ గాపురమగు॥ ౩౮

చం॥ సతతము పింగళాకృతిని ♦ సంగి ద్విషట్కదళాఢ్యమానమా
హాతమను చక్రమందు నిను ♦ నంబ! భజించెడువారికిన్ భవ
ద్విततపురంబులోపల ని ♦ వేశమెసంగెడు; వారలందు సు
స్థితులయి భూరిసౌఖ్య విత ♦ తింగనుచుందురు తుష్టినెప్పుడున్

గీ॥ తొమ్మిదియు నేడు దళముల ♦ తోడ ధూమ్ర శోభనలరారు
చుండు వి ♦ శుద్ధచక్రమున నిను భజించువారికా ♦ మోదద
మగు నీదుసాన్నిధ్యమౌ జన ♦ నీ! కననగు॥ ౩౯

గీ॥ ఘనసహస్రదళంబునై ♦ కప్పురంపు ఛాయనలరారు నాజ్ఞాసు ♦
చక్రమందు భక్తి నినుఁ గొల్చునట్టి స ♦ ద్భక్తవరుల కంబ!
త్వద్భోగతుల్యభో ♦ గంబాదవును॥ ౪౦

సీ॥ మున్ను గశ్రీచక్ర ♦ మునకు షట్చక్రంబు; నకుఁ జింతితైక్యంబు ♦
నకలుషమతి నెఱుఁగుటయును ననం ♦ తరము శ్రీచక్రంబు;
నకును దన్మంత్రంబు ♦ నకున భేద మును గుర్తెఱుంగుట ♦ యును
నంతఁ జక్రంబు; నకు మంత్రమున కభి ♦ న్నత నెఱుఁగుట
యును నంతటఁ ద్వదైక్య ♦ మును దలంచుటయును; ననఁ నాల్గు
విధములై ♦ యలరు నేక

గీ॥ తానుభవములఁ దనరు మో ♦ హంబుఁ దుంచి యంబ! ధ్రువ
మండలాఖ్య స ♦ హస్రపత్త్రకమలమున నిన్ను నిల్పి ధ్యా ♦
నము నొనర్చు చుండు సాధకవరుఁడు సా ♦ యుజ్యముఁగను॥ ౪౧

శా॥ ఆమూకాంబిక నిట్లు శంకరుఁడు స ♦ ద్వ్యాహారసూనాళిచే
నామోదంబునఁ గొల్చి సాధకని కా ♦ యంబెల్లఁ గీర్తింపఁ భి
క్షామాత్రోదనతృప్తుఁడౌచునుగడు ♦ న్యాంతాత్ముఁడై కామము
ఖ్యామిత్రౌఘము ద్రుంచి కొంతసమయం ♦ బచ్చోటబుచ్చె ధృతిన్

సీ॥ నిజకర్మనిష్ఠులై ♦ నిత్యంబును నిషిద్ధ; మును దూరముగ విస ♦
ర్జనముఁ జేసి యప్రమత్తతనొప్పు ♦ నవనీసురులఁ గాంచి; కల

దేశముల నెల్లఁ ♦ గలియఁదిరిగి । యును బ్రదేశంబును ♦ నగ
లేమి యుపమృత్యు వెట బైటినుండియే ♦ యేగుమరల । శ్రుతి
పాఠకులు ననా ♦ హిత వహ్నులునునైన; ద్విసహస్ర విప్రు
లు ♦ వెలయుదురెట ।

గీ॥ మధ్యమణిహార ముందిరియా ♦ నూపతి నగనాథరూఢుండు
నైరాత్రి ♦ నట్టిదేని నగజతో మధ్య గేశ్వరుం ♦ డలరఁ జేయు
బ్రీతి గృహాహుతాగ్ని వరగంధ ♦ భవ్యమెద్ది ॥ ౪౩

గీ॥ అట్టి శ్రీబలిసంజ్ఞమా ♦ నగ్రహార మునకుఁ దనశిష్య సంచ
యము ♦ వెనువెంటఁ । గొలిచిరానేగె శంకర ♦ గురువరుండు
సకల విబుధులు మిగుల సం ♦ స్తవ మొనర్ప ॥ ౪౪

ప్రభాకరుఁడు తనమూగకొడుకు నాచార్యునకుఁ జూపి యంగలార్చుట.

ఉ॥ ప్రాకటసన్మనస్కుఁడు ప్ర ♦ భాకరనాముఁడుం బ్రవృత్తిశా
స్త్రైకరతుండునుం గ్రతుచ♦యప్రవిజృంభిత కీర్తియున్బుధా
నీకనుతుండు శాస్త్రవిద ♦ నీకపుఁడుం బ్రథితానుభావుఁడున్
శ్రీకలితుండు నానాకథ♦రిత్యప్రమరాగ్రణియుం డెనచ్చుటన్ ॥ ౪౫

ఉ॥ ఆతనికి న్హిరణ్యమును ♦ దగ్రధరిత్రియును న్సుబాంధవు
జ్ఞాతులు గోవులున్మొదలు ♦ గాఁగల సంపదలెన్ని యున్నఁడా
చ్చేతమునందు నుంతవిల ♦ సిల్లదు సంతసమెన్నఁడుం దనూ;
జాతుఁడు ముగ్ధచేష్టుఁడయి♦సన్నిధినుండెడు కారణంబునన్ ॥ ౪౬

ఉ॥ మారునిమీఱు రూపమున ♦ మందమరీచి సమాన తేజము
న్ధారుణిఁబోలు తాల్మియును ♦ ధానిధితుల్య ముఖంబుగల్గి యో
ప్పారియుఁ బల్కఁడించుకయు ♦ నాదృతిమై వినఁడేవియున్మన
స్సారసమందు దేనినొవి♦చారము బాలుఁడు సేయుమందుఁడై ॥ ౪౭

మ॥ గ్రహమే దేనియుఁబట్టబాలుఁడిటు మూ♦కత్వంబునుంగాంచెనో
మహితంబౌ తొలిసేఁత చేతఁగనెనో♦ తత్తానుఁడిమ్మాద్కనం
చహముల్ రాత్రియు నా ప్రభాకరుఁడు లో♦నాలోచనం జేయుచు
న్బహువిద్యాపటులౌ బుధోత్తములసం ♦ ప్రశ్నింపఁగాఁగోరెఁ
దాన్ ॥ ౪౮

చం॥ బహువరకోశభారులగు ♦ పల్వురు శిష్యులునుం బ్రశిష్యులు।
న్మహితసుభక్తిఁ గొల్చుచు స ♦ మంజసమాగతిఁ దోడరా
మహా। మహుఁ డొక సంయమీశ్వరుఁడ ♦ మానుషుఁ డాపురిఁ
జేర వచ్చెనం। చు హితవరుల్వచింప విని ♦ సూనునిఁ దోఁగొని
యాద్విజాగ్రుఁడున్॥

గీ॥ జనని గురు నిష్టదైవంబు ♦ రిక్తహస్తుఁ। డగుచుఁ గనఁ జనరాదంచు ♦
ఱుఁగునుగాన। ఫలములం గొని యాయమి ♦ పరివరుఁ జేరి।
వానిముందిడి తత్పదా ♦ బ్జముల కెఱఁగె॥ ౫౦

ఉ॥ భస్మనిగూఢవహ్నిఁ బలెఁ ♦ బైకి జడాకృతినున్న పుత్త్రినా।
ర్యస్మరణీయ నాముఁడగు ♦ నయ్యమివర్యుని కాలిదమ్మికిన్।
శస్మృతితో నమస్కృతిని ♦ ఫల్పఁగఁ జేసె ద్విజుండు; బాలుఁడు।
న్విస్మృతగాత్రుఁడై పడి పరి ♦ విస్తృతజాడ్యుఁడునయ్యె లేవమిన్॥

కం॥ దయశంకరుఁడును ద్విజుని త।నయునినవాఙ్ముఖుని హ ♦ స్తనళి
నంబుల నె। త్తియతని నేకనుచుండ వి।నయమెసఁగఁ బ్రభాకరుం
డు ♦ నతినిడియని యెన్॥ ౫౧

గీ॥ అరిగనితనికిఁ బదుమూఁడు ♦ హాయనములు। లేదు సుంతయు
నవబోధ ♦ వేదములఁ బ। ఠింపలేదక్కరముల లి ♦ ఖింపలేద।
యిన నొనర్చితి సదుపన ♦ యనము నెట్లొ॥ ౫౩

కం॥ పలువురు బాలురు వీనిం। బిలిచెద రాడుకొనగనై న ♦ వీఁడరుగ
డు, శుంఠలు వారలెల్లరప్పుడు। కలిసి తనుం గొట్టుచున్నఁ ♦ గనఁ
డొడఁదరుషన్॥ ౫౪

కం॥ తినునొక్కప్పుడొకప్పుడు। తినఁడు, నిజేచ్ఛానుగతిని ♦ దిరుగు
నితఁడుసె। ప్పినఁ జేయఁడైనరుషఁగొ। ట్టను; బెరిఁగెడి నిత్యము
త్క ♦ టమగు నిజకృతిన్॥ ౫౫

కం॥ యమివర! వీనికిఁ గలజా। డ్యమునకుఁ గతమెద్ది? తెల్పు ♦
మనివిప్రుఁడు పరి। శ్నము చేసి యూరకున్న। న్యమివరుఁ డా
బాలు నప్పు ♦ డడిగెనిటులటన్॥ ౫౬

కం॥ బాలక! తెల్పఁడవీవిటు। లేల జడునిభంగి నుంటి ♦ వింతయు

నాకుం బోలవచియింపు మనవుడు । బాలకతనువౌ మహి
తుఁడు ♦ పలికె గురునితోన్॥ ౫౮

ప్రభాకరపుత్రు తత్త్వవేత్తృత బయల్పడుట

గీ॥ జడుఁడనేఁగాను; జడము మ ♦ త్సన్నిధాన। మునఁ బ్రవర్తించు
సంశయ ♦ ముంగననిట । గురువర ! షడూర్మి షడ్భావ ♦ విర
హితమును। బరమసుఖతానమైనత ♦ త్పదమెయేను॥ ౫౯

ఉ॥ భూమిని నాకెసంగునను ♦ భూతియి దేవిబుధా! ముముక్షువి।
త్స్రేమముచే నెఱుంగఁబడు ♦ చు న్విలసిల్లుత మంచు బాలక ।
గ్రామణిద్వాద శామలత ♦ రంబులఁ బద్యములం జిదాత్మతా।
త్త్వామలరూపముం దెలిపె ♦ నాస్యలు మెచ్చధుత ప్రపంచమున్॥

గీ॥ రవిజగచ్చేష్టలకును గా ♦ రణమగునటు। చిత్తనేత్రాతివృత్తిని ♦
మిత్తమగుచు । దూరితోపాధియైన భ ♦ స్తుల్యమైన । యట్టి
నిత్యోపలబ్ధిరూ ♦ పాత్మ నేనె॥ ౬౦

గీ॥ ఉష్ణమనలంబుఁ జేరితా ♦ నొప్పుపగిది। నిత్యబోధ స్వరూపత ♦
నెగడు నెవని। నద్వయు నబోధరూపేంద్రి ♦ యములు చేరి ।
యలరు నిత్యోపలబ్ధిరూ ♦ పాత్మ నేనె॥ ౬౧

గీ॥ ఆననాభాసకంబె యూ ♦ నద్దమందుఁ । గాంచఁబడునట్టి దా
స్యత ♦ కన్నవేఱు । గాఁగ నెద్దియు లేదట్టి ♦ కరణి జీవుఁ। డుండు
మతులఁ జిదాభాస. ♦ కుండగుచును । నట్టినిత్యోపలబ్ధి రూ ♦
పాత్మనేనె॥ (పంచపాది) ౬౨

గీ॥ ముఖ మొకఁడు కల్పనాహీన ♦ ముగఁదలిర్చు । నద్దమది లేమి
నాభాస ♦ హాని నట్లు। మతిలయింపనిరాభాస ♦ కతనగు నెవఁ।
డట్టి నిత్యోపలబ్ధి రూ ♦ పాత్మనేనె॥ ౬౩

గీ॥ చిత్తనేత్రాదికవియుక్తిఁ ♦ జెలఁగియెవఁడు । చిత్తనేత్రముఖ
మునకుఁ ♦ జిత్తచక్షు । రాదియైచిత్తముఖముల ♦ కనవగమ్యుఁ
డట్టి నిత్యోపలబ్ధి రూ ♦ పాత్మనేనె॥ ౬౪

గీ॥ ఎవ్వఁడు స్వతః ప్రకాశత ♦ నెంతయును వి । శుద్ధచిత్తుండు

నయ్యును ♦ బుద్ధుల బహు। భంగిగాఁదోఁచునీరస్థ ♦ భాను
పగిది। నట్టి నిత్యోపలబ్ధి రూ ♦ పాత్మనేనె॥ ౯౫

గీ॥ స్థిరములఁ జరంబులను నొక్క ♦ తిగ్మకరుఁడె। పలుతెఱంగులఁ
దోఁచెడు ♦ పగిదినెవఁడు। చలములుఁ బ్రభిన్నములునొాధి♦షణ
లనొకఁడె। యలరు? నిత్యోపలబ్ధి రూ ♦ పాత్మనేనె॥ ౯౬

గీ॥ అంబుదచ్ఛన్నదృష్టి క ♦ బ్జాప్తుఁడబ్ధ। పిహితుఁడుగ నిష్ప్ర
భుండుగఁ ♦ బ్రత్యేఁదోఁచు। పగిదినతిమూఢదృష్టికి ♦ బద్ధుపగిది
నలరు నిత్యోపలబ్ధి రూ ♦ పాత్మనేనె॥ ౯౭

గీ॥ సకలవస్తువులందు నె ♦ సంగియున్న। నెవని నద్వయునిఖిలవ ♦
స్తువులు దాఁకి। వెవఁడు నభమట్లలచ్ఛుండు ♦ ను విమలతను।
వట్టినిత్యోపలబ్ధిరూ ♦ పాత్మనేనె॥ ౯౮

గీ॥ మణులకును పాధులందునే ♦ మాడ్కిభేద। భావమగు విష్ణుఁ
డాభేద ♦ భావమట్లె। నీకుధీభేదములనగు ♦ నీటఁ జంద్రు।
కలకుఁబలెనీకునగును జం ♦ చలతయెన్న॥ ౯౯

గీ॥ పాణియందుండు నుసిరిక ♦ పండు పగిదిఁ। బరమగు పరాత్మ
తత్త్వంబు ♦ వఱలఁజేయు। కతన హస్తామలక సంజ్ఞ ♦ గలిగి
శ్లోక। ములుచెలఁగెఁ దత్కవికిఁబేరు ♦ వెలసెనదియె॥ ౧౦౦

చం॥ ద్విజనరుపట్టికి న్నదుప ♦ దేశమెలేక పరాత్మతత్త్వమా।
ద్యజననమందెసంగు సుకృ ♦ తాతిశయంబునఁ గల్గెనంచున।
క్కజమును సంయమీశ్వరుఁడు ♦ గాంచి స్వకీయ కరాంబు
జంబునా। ద్విజవరుబాలునొదల న♦వేల దయామతితోడ
నుంచెఁదాన్॥ ౧౦౧

మ॥ ఇటులాబాలుఁడు వల్కి యావలకుఁ దా ♦ నేగ న్యమీం
ద్రుండు తా। నిటులాబాలుని తండ్రితోఁ బలికెనీ ♦ కీ పట్టి
తోడాచునుం। డుటకున్యోగ్యుఁడుగాఁడువిప్ర!జడిమా ♦ ధ్యుం
డైన యాబాలుతో। నిటనీకయ్యెడు లాభమెద్దియునులే ♦ దిం
కేల నీకీతఁడుఁ॥ ౧౦౨

గీ॥ పూర్వజన్మ భవాభ్యాస ♦ మున నఖిలము। నెఱుఁగుఁ జెప్పఁ

డితండు తా ♦ నించుకయును। నట్లుగాకున్న నకట! ని ♦ రక్షు
రుండు। స్వానుభవముఖ్యతత్త్వ ప ♦ ద్యముల ననునె?॥ ౭౩
గీ॥ లేదితనికించుకేని గృ ♦ హాదివిషయ। సక్తి; స్వశరీరమందునె ♦
సంగడు భ్రమము। కతనఁదాదాత్మ్యత; యదిస్వాం ♦ గమునఁ
గల్గ। దన్నఁ జెప్పఁగ నేల బా ♦ హ్యాములయందు?॥ ౭౪

తత్త్వజ్ఞహస్తామలకు న్వెంటఁగొని శంకరుఁడు శృంగగిరికిఁజేరుట.

చం॥ అనివచియించి యయ్యమి వ ♦ రాగ్రణి విప్రతనూజువెంటఁ
గై। కొని తనయిచ్చవచ్చునెడ ♦ కుంజనెనంతట నాప్రభాకరుం।
డును నొక కొంత దూరముగ ♦ డు న్వినయంబున నయ్య
మీాందుత్రో। డ నరిగియింటికిం జనెది ♦ టంబగు బుద్ధిని
బూని యెట్టులో॥ ౭౫
సీ॥ ఆత్మభృదంతరుం ♦ డగు ఋశ్యశృంగుఁడి; ప్పటికిఁ దపంబు
నె ♦ చ్చట నొనర్చు। నెటఁ బ్రివహించుఁదాఁ♦ కుటనె సందా
పిత; భద్రదీవ్యత్తుంగ ♦ భద్రయలరి। సాంగవేదాధ్యేత ♦ ల
భ్యాగతార్చాల్పి;తసురభూజులు మహా ♦ ధ్వరకరులును,
శాంతాంతరాయుల ♦ శ్రాంతశాంతులువిజ్ఞు; లెటఁ దుష్టితో
వసి ♦ యింతురెలమి।
గీ॥ నట్టిశృంగ గిరికినిసం ♦ యమివరుండు। జలజపదముఖ్య శిష్యులు♦
గొలువనంబు। జాహ్నవిబుధేంద్ర ముఖులచే ♦ నభినుతింపఁ। బడు
చుసమవాప్తకాముఁడై ♦ పయనమయ్యె॥ ౭౬
గీ॥ శృంగగిరిఁ జేరియచట వ ♦ సించుచు విను। టనెపుమర్థంబుల
నొసంగు ♦ టకు సముచిత। ములగు నిజభాష్యముఖకోశ ♦
ములు మనీషి। వరులఁ బఠియింపఁజేసె శం ♦ కరగురుండు॥ ౭౭
గీ॥ శేషులజ్ఞావినమ్రిఁగాఁ ♦ జేయుచుజన। దురితములమీాఱకుండఁ
బోఁ ♦ ద్రోయుచుగురు। నిర్విశేషముగా జీవ ♦ శర్వులకెపు।
డగు నిరస్త విశేషంబు ♦ యమివచించె॥ ౭౮
చం॥ యమివరుఁడా నగంబున సు ♦ రాధిపరమ్యవిమానకల్పహా।
ర్మ్యమును సమస్తశిల్పముల ♦ రంజిలఁ గల్పనఁ జేసివిఘ్నధా।

తృముఖ సురేడ్యమైన పర ♦ దేవతకున్నతతంబు పూజఁదా।
నమిత వినీతితో జరుగు ♦ నట్లుగ యోజనచేసెన త్తఱిన్॥

ఉ॥ తీరుగఁదా నొనర్చిన ప్ర ♦ తిజ్ఞను బ్రోవఁగ శారదాంబయు।
న్బైరును బూనిభక్తుల క ♦ భీష్టవరంబుల నిచ్చుచుండి శృం।
గేరి పురంబునందఖిల ♦ కిల్బిషహారిణి య్యాచునిప్పు నా।
ప్పారెడు దేవిఁగొల్చుటకు ♦ నత్తఱినుంచె సురేశ్వరార్యునిన్॥

కం॥ చిత్తానుసారియున్నై। జోత్తమ ధర్మౌఘచారి♦యును భూత
దయా। యుత్తుఁడు మితవచనుఁడునౌ। సత్తముఁడొక శిష్యుఁ
డుండె ♦ శంకరయమికిన్ ॥ ౮౧

సీ॥ వెలికేగుగురునకు♦సలిలాదికము నిచ్చుఁ; దనుమార్జవస్త్రమి ♦
చ్చును గురునకు। బాగుగాఁగని దంత ♦ పరిశోధనమునకుఁ
దగుకాష్ఠ మొసఁగును ♦ దమివరునకు। ముందుగనే స్నాన ♦
ముంజేసి నిత్యంబుఁ; గంబళ ముఖ్యవ♦స్త్రంబులఁ దగ। సమ
ముగ మృదుమహా♦సనమును గల్పించు; గురునకు సంతుష్టి ♦
వఱలునట్లు।

గీ॥ శ్రీయుతయమీంద్రి పాదవా ♦ రి జయుగళము। నొత్తునేర్పు
గ నీడయ ♦ ట్లుద్వనీతి। ననుసరించుచు నన్వహం ♦ బును
ప్రమోద। భరితుఁ డానంద గిర్యాఖ్య ♦ వఱలునతఁడు॥ ౮౨

గీ॥ తావిజృంభింపఁ డొజ్జచెం ♦ తను నెప్పుడును। గూరుచుండఁడు
శాల్నాంచి ♦ గురునియెదుటఁ జెప్పఁదగుదాని నసకు పే ♦ క్షిం
పఁడెక్కు। దుగఁ బలుకఁ డొజ్జకుం బృష్ట♦మగపఱచఁడు॥ ౮౩

చం॥ గురుఁడొకచోటఁ దావిడియ♦గొబ్బున నాగెడు నేగనేగునా।
దరమున నాలకించు విత ♦ తంపుఁగృపం గురుఁడానతిచ్చుదా।
ని, రహీనను క్తుఁడైయు నువి ♦ నీతుఁడునై హితముంబొనర్చున।
గ్గురున కనిష్టమౌపనిని♦గూళతనంబునఁ జేయఁడెన్నఁడున్॥ ౮౪

గీ॥ శిష్యవరుఁడాతఁ డొకనాఁడు ♦ స్వీయశాటి। కాళిమదుకధునిం
దూర్చి ♦ యెఱుగవాని। రాకకై వేచుచును శంక♦ర యమి, భక్త
వత్సలతఁ జాతముల విలం ♦ బము నొనర్చె॥

గీ॥ శాంతిఁ బాఠముఁ జేయన ♦ సంఖ్యులైన । ఛాత్రులుద్యుక్తు
లగుచుండ ♦ శంకరార్యుఁ। డుండఁడు క్షణంబులో గిరి♦ యను
సమాఖ్య। తుండగు నటంచుఁ బలికె న ♦ ఖండదయను॥ ౮౬

చం॥ గురువరుఁ డాడినట్టి పలు♦కున్విని శాస్త్రమునందనర్హుఁడున్।
గరమును మందబుద్ధియు న♦నందగు వాని నిమిత్తమేటికో।
గురువర! వేచియుంటయని ♦ కూడనిభీతిని జూపెన త్తఱి।
న్నరసి జపాదమానియను♦ఛాత్రుఁడు దేశికవర్యముంగటన్ ౮౭

గీ॥ అతనిగురుతర గర్వంబు ♦ నపనయింప । స్వాశ్రితుల యందె
నంగు ద ♦ యన్యతివరుఁ। డొసఁగె నానందగిర్యాఖ్య♦ నెసఁగు
శిష్యు। నకుఁ బదియునాల్గు విద్యల ♦ నకలుషమతి॥ ౮౮

ప్రియశిష్యుఁడైన యానందగిరిని శంకరుఁడు సర్వజ్ఞుఁ జేయుట.

ఉ॥ ఆతఁడు తత్క్షణంబున నె♦యగ్ర్యగురూత్కరుణా న్వహించివి।
జ్ఞాత సమస్తవిద్యుఁడయి ♦ సత్పరతత్త్వముఁ దెల్పుతోటక।
ఖ్యాతసుసాధు వృత్తముల ♦ న త్తఱిభక్తి పరాత్ముఁ డౌచునీ।
రీతిని దేశికోత్తము బ♦రిస్ఫుటమానుతిఁ జేయుచున్వెసన్॥ ౮౯

తోటక॥ జనిమృత్యు జలంబును ♦ సౌఖ్యవిప। ద్ఝష మీనము నైన
యు ♦ గాధ భవా। బ్ధిని పాతితుఖిన్నుఁద్వ♦ దీయపదం। బును
జేరననుంగృపఁ ♦ బ్రోవుగురూ! ॥ ౯౦

తోటక॥ కరమున్విషయంబునఁ ♦ గష్టమునా । తఱిని న్మరలించి
గీ॥ అంతలో నాశ్రితుంబుచే ♦ నవరులుఁ గడు। దయితులు సతీ
ర్థ్యులనగు కొం ♦ దఱు ద్రుతగతిఁ। దీర్థయాత్ర నొనర్చుచుఁ ♦
దెన్ను నజల। జాంఘ్రియమిఁ గాంచి రోగి యదృ♦చ్ఛాగతులయి

చం॥ క్రమముగ వారలెల్లరు స ♦ రఃప్రభవాంఘ్రికి మ్రొక్కి తత్పదా
బ్జములఁ గడుం జెలంగెదుర ♦ జంబును మాళులఁ దాల్చి రంతశీ।
ఘ్రముగనె యేక కాలమునఁ ♦ గల్గిన యోగము చేత నొనమ।
స్సముదయముం బరస్పరము ♦ సల్పిరి; కైకొని రొక్కసారిగన్॥

గీ॥ తీర్థములనెల్లఁ గొలిచి య ♦ దృచ్ఛను దమ। చేరువకు నేగు
దెంచిన ♦ పాఱునలన। సుఖము నొసఁగ స్వదేశీయ ♦ సుప్ర
వృత్తి। నావినేయుల గుమియాట ♦ నాలకించె॥ ౩౩౬

గీ॥ గురువరేణ్యునిఁ గానకె ♦ క్కుడుగ వ్యధిత। చిత్తులై యొల్లొ గురు
సత్ప్ర ♦ వృత్తి నెఱిఁగి। కేరళ సుదేశములకు నే ♦ గిరి గురుఁ
గన। సత్వరంబుగ నంత నా ♦ ఛాత్రవరులు॥ ౩౩౭

కేరళ*తమహాసురాలయేశ్వరమున శంకరాచార్యశిష్యులు దర్శించుట.

చం॥ జననికి నంత్యకృత్యమును ♦ శంకర సాయమి నేతయంతలో।
నొనరిచి మిన్నుదాఁటఁ దగు ♦ నున్నతిఁ గ్రాలెడు కేరవృక్ష వా।
జినెసఁగు కేరళంబున వ ♦ సించి చరించెను దా స్వధర్మపా।
లననిరతుండునై కసుఁ జె ♦ లంగి స్వశిష్యుల రాకఁ గోరుచున్॥

గీ॥ అంత నిరుపమ మహిముఁడౌ ♦ నయ్యతీంద్రుఁ। డిట్లు కేరళమునఁ
జరియించుచున్నట। నలఱెడు మహాసురాలయే ♦ శ్వరుని వారిని
భక్తిఁ బ్రణమిల్లి యీగతిఁ ♦ బ్రస్తుతించె॥ ౩౪౧

చం॥ జగదధినాథ! నీవు సద ♦ సత్ప్రవిముక్తగఁ తుండు మాయచే।
నొగిఁ జిదచిత్స్వరూపమును ♦ నుత్కట చిత్రమునై చెలంగు నీ।
జగమును లీలఁ జేసెదు వి ♦ చారణ చేయఁ బ్రయోజనేచ్ఛయె

ష్ఠ్రుంగలుగం బోదునీకుఁ; బరి ♦ పూర్ణతఁ జేసి రవంత యేనియుఁన్

చం॥ చెలువుగ ముజ్జగంబును సృ ♦ జించెదవీవురజంబుతోడని।
స్తులపృథుసత్త్వవృత్తివగు ♦ చుందగఁ బ్రోచెదు దానినిందమః।
కలితుఁడవై హరింతువటు ♦ కావున నొక్కనినట్టి నిన్ను భ।
క్తులు వినుతింతు రెక్కుడుగఁ ♦ దోయజజాత హరీశ్వరాఖ్యలన్॥

చం॥ మడుగులఁ బెక్కిటంగిరణ ♦ మాలియొతాఁ బ్రతిబింబితస్వభా
వుఁడయి యొకండె యొప్పెసఁగు ♦ పోలికగా బహురూపమాచునో।
ప్పెడు నిఖిల ప్రపంచమునఁ ♦ బ్రీతిని జొచ్చి యొకండవైయుసుం
గడునలరారుచుండుదువు ♦ కాదె యనేకుఁడవై జగత్ప్రభూ॥

ఉ॥ ఈగతినయ్యమీంద్రుఁడు ర ♦ మేశు విశేషముగానుతించియా
దేవళమందె యుండఁ గడు ♦ దీర్ఘ వియోగజదైన్యచిత్తులై।
వేవరశిష్యులెల్లరును ♦ విస్ఫుటభక్తిఁ దదీయపాదరా।
జీవయుగంబునందలలఁ ♦ జేర్చినమస్సులఁ జేసిరేకమై॥

క॥ గురువర్యుఁడువారలనురు। కరుణాంగుశలాదికంబు ♦ గాఁబ్రి
శ్నింప। న్సరసిజపదుఁ డతిదీనాం। తరుఁడై గద్గదికదోఁపఁ ♦
దానిటులనియెన్॥ ౩౮౬

చం॥ గురువర! రంగనాయకున ♦ కుంఠితభక్తినిగొల్చియంత నే।
మరలఁగమత్పురాశ్రిమపు ♦ మాతులుఁడధ్వమునందుఁ గాంచి సా
దరముగ ముచ్చటించి తన ♦ ధామముఁగూర్చి వినీతియెంతయో
వలలఁగఁ దోడఁ బెట్టుకొని ♦ భవ్యమతింగొనిపోయెనన్నొగిన్॥

పద్మపదుఁడు గ్రంథనాశము నాచార్యులతోఁ జెప్పి తన మందమతిత్వకై వగచుట.

గీ॥ నేను దొల్లిటి దావాస ♦ నానుబంధ। మున భిదావదుఁడైన
యూ ♦ తని యెదుట భాష్యదవభిజ్ఞతనుభవద్భాష్యటీకానించుక
యుశంక లేక ప ♦ఠించినాఁడ॥ ౩౮౭

ఉ॥ ఆతనిపూర్వపక్షముల ♦ నన్నిటి దాపిత ముద్రవక్త్రసం।
ఘాత పిధానమంత్రములు ♦ ఖండిత గౌతమముఖ్యతంత్రము।
ఖ్యాతిద వేద సారమహి ♦ తామృత సిక్తములౌ భవత్సువా।
గ్రీతులచేత దేశికవ ♦ రేణ్య; దురితంబుగ నొంచి నించితిన్

సీ॥ కాణభుక్సేవాము ◆ ఖమున ఖడ్గాఖడ్గి; విహరణకల్పిత ◆ మహితరు
జను। నక్షపాదపదంబు ◆ నందు శస్త్రాశస్త్రి; నావవినవిషమ
మా ◆ నుచ్ఛ్రయంబుల బృథుతరంబైన కా ◆ పిల మతంబందు
యు; ష్టాయష్టి కల్పితో ◆ చ్ఛ్రయంబు। ఘనతరంబైన జై ◆ మిని
మతంబునఁ గచాకచిఁ గల్గినట్టియు ◆ గ్రశ్రమంబు।
గీ॥ నందఁ డెన్నఁడు విపుల స ◆ ద్యుక్తికశత। పర్వమౌక్తికమయ
ములై ◆ పరఁగుమీఁదు। సూక్తముల రక్షితుండైన ◆ సూరివరుఁడు।
కుమతభంజనగణ్యా! స ◆ ద్గురువరేణ్యా!॥ ౩౧౦
గీ॥ అంత; మునుపోలెననుమెచ్చి ◆ యతఁడుగూఢ। హృదయుఁడై
సత్కృతునిఁ జేసె ◆ హితునియట్లు। లక్కఁ తవశంక లేక భా ◆
ష్యంపుఁడీక। వానినిలయంబునందుంచి ◆ యేనరిగితి॥ ౩౧౧
గీ॥ విలయమప్పుడు నృత్యంబు ◆ సలుపురుద్రు। ఫాలమునయున్న
జ్వలనుని ◆ కీలలట్లు। భయదమై వహ్ని మామక ◆ భాష్య
టీక। వానినిలయంబుతోఁ బూది ◆ గానొనర్చె॥ ౩౧౨
కం॥ అహితగ్రంథంబును విని। సహియింపఁగలేక యతఁడు స్వక
గేహమువే। దహియింపఁ జేసె సద్బుద్ధి హారంబగుగరముఁ గలిపె
దివ్యాన్నమునన్॥ ౩౧౩
మ॥ అనునీవార్త యొకండు దేశికవరే ◆ ణ్యా! తా విజృంభించెమే।
దినిలో; నిప్పుడు నాదు బుద్ధితొలిమా ◆ ద్రిన్నిశ్చయుండైయెసం
గిననైర్మల్యమునందదక్కట; త్వదంఘ్రిద్వంద్వముం గొల్చుమా
కును వ్యర్థంబాకొ యిట్టిదీనదశ ద ◆ త్తుల్మేకపేక్షింపఁగన్॥
చం॥ గురువర! మీదుభాష్యమనఁ ◆ గూర్చితినేల? తంపువృత్తి; స్ఫు।
స్ఫురిత సుయుక్తి జాలమునఁ ◆ బొల్చెడునయ్యది త్రోవలోనను।
ద్ధురహుత భుక్శిఖాళిఁబడి ◆ తోనకటా! నశియించె దానికై।
తిరమగు యత్నమున్నలిపి ◆ తిన్మరలంబొనరింప నత్తఱిన్॥
కం॥ గురువర! నామతి నాపటు। తరఘున సద్యుక్తి వితతిఁ ◆ దగఁ
దొల్లిటి మా। దిరిఁ దానుపక్రమింపదు। విరచింపఁగ నిప్పు
డేమి ◆ విధిచెద మీకున్॥ ౩౧౪

మ॥ అనుకంపాంబునిధీ! గురూత్తమ! త్వదీ◆యంబౌ పదాగ్రింబుఁ జే
రిన వారెందఱు దీనులై యు మునుధా◆త్రింజూడ సర్వోత్సవం
బునుదామందఁగ లేదు? సంతతము మి◆మ్ముంగొల్చునా దోషమే
మి? నమద్దేవ! యఘాంశమన్న నదియు◆న్మీ పాదసేవాంతమా॥

చం॥ ఉరుతర భక్తినిట్లనుప◆యోజపదుం గరుణాకరం బితాం
తరుఁడయి యార్యపాదుఁడు సు◆ధాజలధిప్రతిమంబులౌ విభా
స్వర రచనాయుతంబులు న◆పాస్తవిమోహములు న్సుధీమనో
హరములునైన వాక్యముల◆నత్తఱిసాంత్వనముంబొనర్చెఁ దాన్॥

కం॥ కమలపద! వినుము దుర్వా|ర్యము విషమంబునగు నీధ◆రం
గర్మ విపాకమిది; కట! మున్నే యీవిమలయము నెఱిఁగి వచిం
చితిని సు◆రాధిపయమికిన్॥ 3౫౯

తానుమును విన్నతద్గ్రంథమెల్ల నాచార్యుఁడు చెప్పి వ్రాయించుట.

మ॥ మును శృంగాద్రిని నాదుచేత నిపుణ◆ప్రౌఢభక్తిన్ నీవు సె
ప్పిన యాపంచసుపాది మామకమనః◆పేటింగనుం గుప్తమా
చును రాజిల్లెడు నేఁడు శందువలన◆న్శ్లోకంబునుం బాసి దా
నినిసమ్మోదముతోడ వ్రాసికొనుమా◆నీరేజపాదా! యోగిన్॥

మ॥ సరసీరుట్పదునిట్టులార్య పదుఁడా◆శ్వాసించి తానంతఁ జె
ప్పెరయంబొప్పఁగఁబూర్వమైనయనుపూ◆ర్వింబ్రాలు నాపంచపా
దిరసాంచత్కృతినిం ద్రిలోకగురుఁడు◆స్స్వవ్యత్కలా మూలమా
పరమాఖండ విబోధుఁడీగతిని జె◆ప్పంజిత్ర మున్నే మహిన్॥

గీ॥ పద్మపాదుండు నంతన◆ప్పంచపాది| రయమున లిఖించుకొని
పరిహా◆ర్షపు భరమున| లేచునాసీనుఁడగు; హర్ష◆లీనుఁడగుచు|
విడుచు బాష్పంబులను బాడు◆గడునటించు॥ 3౬౦

ఉ॥ అంతట రాజశేఖర స◆మాఖ్యనెసంగెడు కేరళక్షమా
కాంతుఁడఖండభక్తియెసఁ◆గంజనుదెంచి సదాశ్రితావృత
ప్రాంతుని నంతరంగ రిపు◆భంజను శంకర సంయమీంద్రున
త్యంతవిభాశ్యనైజమకు◆టాగ్రనిఘృష్టపదాగ్రుఁ జేసెఁ దాన్॥

కం॥ యమి సార్వభౌముఁడా భూ|రమణుంగని నీవుమున్ను◆రచి

యించిన భావ్యములగు రూపకములు భూప! మహీంద్రభక్తి
ములెఱియనుచుఁ బ్రశ్నింపంగన్. 3౬౪

చం॥ నయమునఁబల్కెఁ గేరళజ నప్రభుఁడంజలిమౌళిఁ జేర్చియి
ట్లు; యమిసమాజశేఖర! పటుజ్వల నార్చులయందు నాటక
త్రయమదిమత్ప్రమాదపతితంబయియాహుతిభావమందె వెం
డియునొగిదానిఁగూర్చెదమ నీపమొసంగదునాకుసుంతయున్

గీ॥ పావకవిదగ్ధమైన య ప్పంచపాది నలినపదునకు దయచేసి
నారనివిని మీకడకు నేగుదెంచితి నాకమల పదుఁబలెఁ
గృతిఁజేయుఁడీ కృతా ర్థునిఁగనన్ను. 3౬౬

కం॥ అనుచుంబలు తెలుఁగులనా జనపతి ప్రార్థింపనంత శంకర
గురుఁడు స్తనదయనాటకములమూఁటిని నామూలాగ్రము
గవ డిన్వచియించెఁ॥ 3౬౭

కేరళేశ కృతనాటకత్రయమునట్లె శంకరుఁడు చెప్పివ్రాయించుట.

ఉ॥ కేరళనాథుఁడుంగడు నొగింబ్రమదంబలరార శంకరా
ర్యేరితనాటకత్రయము నెంతయు విస్మితుఁడై లిఖించి వి
స్తారపుభక్తిఁ దచ్చరణ సారసయుగ్మమున న్న్వమౌళికో
టీరమణిప్రభాతతి ఘటింపఁగ మ్రొక్కి-వచించునీగతిన్. 3౬౮

చం॥ యతికులవర్య! తావకద యామృతసిక్తుఁడనౌట నేఁడు ధ
న్యతముఁడనైతి మద్రచిత నాటకము ల్మహిలోనఁ గోవిదా
దృతిఁగనునింకఁ గింకరు వి ధింపుఁడు నన్నని వేడ నాయతీ
శిత; నృపుతోడ నీగతివచించెని దేశముగాఁగ నత్తఱిఁ. 3౬౯

చం॥ అమలమనస్క! నేమును మహోరుమఁ గాలటినామకాగ్రహా
రమున వసించువిప్రుని కరంబును సద్ద్విజబృంద శర్మ బా
హ్యముగ శపించినాఁడనిక నట్టులె నీవునొనర్పుమన్న భూ
పమణియమీంద్రునానతిని భక్తినినోఁదలఁ బ్రమొక్కి-పూనెఁదాఁ.

శా॥ నష్టవ్యాఖ్యను వెండియుంగురుకృప న్గంజాంఘ్రితానందిసం
తుష్టింజెందఁగఁ గేరళాధిపతి యుం దూర్ణంబ యోగీంద్ర ప
త్త్రాసష్టాంగ ప్రణతింబొనర్చియతిరా డాస్యంబున నూత్రపక

శ్రేష్ఠావాప్తినిబొందితుష్టిఁబులకించి ♦ జాతించు చేగెన్గురుల్ ॥ ౩౭౧

ఆశ్వాసాంతము.

ఉ॥ మోక్షనిదాన! దానవరి ♦ పుప్రికరార్చిత పాదకంజ! కం
జాక్షశరా! శరా శరాసనకృ ♦ తాంబునిధీ! నిధినాథమిత్ర! మి
త్రాక్షణదాధిపానిలహి ♦ తప్రథితాక్ష! కృపాకటాక్షసం
రక్షితమోహినీపురవ ♦ రస్థిత మానవ! పార్వతీశ్వరా!! ౩౭౨

కం॥ వేదాంత పంజరాంత! ర్వేదిష్టోంకార కీర ♦ వివిధేప్సితసం
పాదక! సత్తత్త్వమసీ। త్యాదిక సద్వాక్యలక్ష్య! ♦ యతి
హృల్లక్ష్యా!! ౩౭౩

మాలిని॥ శ్రుతిశిఖరసుదీపా! ♦ శుద్ధబోధస్వరూపా!।
హృతవినతజనార్తీ! ♦ హర్షసంపూర్ణమూర్తీ!।
క్రతుచయ భజనీయా! ♦ కంజజాతాండకాయా!।
సతత భసితలిప్తా! ♦ సర్వచేతఃప్రదీప్తా!॥ ౩౭౪

ఇది శ్రీ భమిడి పాట్యన్వయ .... వేంకట సుబ్రహ్మణ్య శర్మాభిధేయాంధ్ర కృతంబైన శ్రీశంకర విజయమందష్టమాశ్వాసము.

శ్రీ శంకర విజయము.

నవమాశ్వాసము.

శ్రీ షణ్ముఖజనక ! యహీం
ద్రభూషణ ! ఫాలోల్లసత్త్రి • పుండ్ర ! బుధమన
స్తోషక ! వికారరహిత ! య
శేషజనాంతర నివేశ ! • శ్రీ సకలేశా !॥

సీ॥ అవధరింపుము యమి • ప్రవరుఁడౌ శంకరా; చార్యుఁ డంతట
మహా • దార్యకలితుఁ డగుచు దిక్కులనెల్ల • నొగి జయిం
చెడు వేడ్కఁ; దామరసాంఘ్రి హ • స్తామలక సు । రేశ్వర
తోటక • కృష్ణదర్శన బుద్ధి; వృద్ధి సమిత్పాణి • విష్ణుగుప్త ।
భానుమరీచి వి • జ్ఞానకంద విరించి; పాదశుద్ధాంత శు •
భ్రతరకీర్తి॥

గీ॥ చిద్విలాస ప్రముఖులైన • సద్వినేయు లెల్లరు; సుధన్వుఁడ
నెడు ధా • త్రీశ్వరుండు భక్తిఁ దనవెంట వేడ్కరాఁ • బయన
మయ్యె మొదట మధ్యార్జునముఁ గూర్చి • ముద మెదఁ దగ॥ ౨

గీ॥ అజముఖ సురార్చితాంఘ్రివా • రిజుని దృష్ట్వ పూర్వ మధ్యా
ర్జునేశ్వరు • శర్వు నచటఁ గనిమతి మహోపచారము • లను
భజించి పలికె నద్దేవు గుఱిచి యి • ప్పగిది నతఁడు॥ 3

శంకరాచార్యుఁడు మధ్యార్జునప్రాంత జనులనెల్లఁ దనశిష్యులఁ జేసికొనుట.

శా॥ ఓ మధ్యార్జుననాథ! నీ వఖిలవే • దోత్తంస సూక్తి ప్రకాం
డామేయార్థముఁ దత్త్వవేదివియునై • దర్శాట నీమానవ।

స్తోమంబెల్ల వినంగఁ దెల్పు మఖిల ♦ శ్రుత్యంత భావంబు లన్
బ్రాముఖ్యంబుగ గోచరించునదియ ♦ ద్వైతంబొ? ద్వైతంబొకో?॥

మ॥ తిరమౌ భక్తిని శంకరార్యుఁ డిటు ప్రా ♦ ర్థింపంగ మధ్యార్జునే
శ్వరుఁ డాలింగ శిరంబునుండి జనులా ♦ శ్చర్యంబునం జూడ భా।
స్వర సర్వావయవాకృతి న్వెడలి య ♦ ద్వైతంబె సత్యంబటం।
చురు నాదంబున మూఁడుమారులని తా ♦ నూనెం దిరోధానమున్

సీ॥ అంతట మధ్యార్జు ♦ నాధీశుభక్తులై; వఱలెడు తద్దేశ ♦ వాసు
లెల్ల। శ్రీశంకరార్యస ♦ ద్దేశికుఁ గాఁ జేసి; కొని యుమా భాను
నై ♦ కుంభగణప। శర్వసంపూజనా ♦ సక్తమనస్కులు; నై ప్రా
తరవగాహ ♦ నాదులఁ బరి। శుద్ధులునై వేద ♦ చోదితాచారస్థ;
లై పంచ యజ్ఞప ♦ రాంతరులయి।

గీ॥ నిర్మలాద్వైతరతులునై ♦ నెగడి రచటి। వారి నెల్లర నిట్టుల ♦
ద్వైతవాదు। లగు గతినొనర్చి శ్రీశంక ♦ రార్యుఁ డంత। సేతు
వున కేగె శిష్యసం ♦ సేవితుఁడయి॥ ౬

శా॥ ఆ రామేశ్వరమందున న్గిరితనూ ♦ జార్చామిషం బొసరన్।
క్షీరంబుం బలెఁ గ్రోలి మత్తులగు శా ♦ క్తేయాళితో నయ్యె వి।
స్తారంబు న్నికటస్థ దత్తఘన మో ♦ దంబున్ స్ఫుటోద్యుక్తి పా।
శీరమ్యంబును నావివాద మిటులో ♦ లిన్మస్కరి స్వామికిన్? ౭

రామేశ్వరగత వివిధశాక్తేయు లెల్లను శంకరాచార్య శిష్యులగుట.

గీ॥ అచట నివసించు శాక్తేయు ♦ ల[illegible]। మొగిని యతికడ
కేతెంచి ♦ మూర్ధములను। వినతుల నొనర్చి యనిరిటు ♦ వినుఁడు
మాదు। పరమపావన మతము మ ♦ స్కరివర! యని॥ ౮

గీ॥ ఎల్లకర్జంబులకు జన ♦ యిత్రి యాద్య। కరము శంభుని గొన
ముల ♦ కంటెను బర। శక్తియే మహాదాద్యమా ♦ జగమిదెల్లఁ
దన్మహామాయచే గాంచెఁ ♦ దథ్యముగను॥ ౯

కం॥ ఆపెనునోవాఙ్ముఖ్యదు। రాపయగుటఁ గొలువరాము ♦ యమి
కుల వర! మే। మాపె వరాంశయె యగానా। శ్రీపార్వతిభక్తి నెద
భ ♦ జించెద మెపుడున్॥ ౧౦

కం॥ శ్రీవిద్యోపాసకులకు। జీవన్ముక్తియగు దేని ♦ చేనట్టియుమా
సౌవర్ణాంఘ్రులబద్ధ। గ్రీవా బాహువులమయి చ ♦ రించెద
మెపుడున్॥ ౧౧

ఉ॥ విద్యనవిద్య నుందగభు ♦ విన్మదిలోన నెవండెఱుంగునో।
వేద్యభివంద్యుఁడాతఁడెయ ♦ విద్యను మృత్యువునుందరించి స।
ద్విద్యను బొందునెప్పుడున ♦ విచ్యుతమా నమృతంబుగానన।
య్యాద్యనె కొల్వఁగావలయు ♦ నచ్యుత మోక్షమునందఁగోరినన్

గీ॥ విమలమైన కటాక్షలే ♦ శమునముక్తి। దయును, నీశ్వరసద్రూపి ♦
ణియు నగుపర। దేవతనె యత్నమునను ము ♦ క్తిరతులెపుడుఁ।
గొలువఁగావలెఁ జూఁడి యమి ♦ కులవరేణ్య!॥ ౧౩

గీ॥ వఱలు యతివర్య! ప్రకృతీ కీ ♦ శ్వరునకు శ్రుతి। వలన నెయభేద
సంసిద్ధి ♦ విలసనంబు। గన సదేవేతి ముఖ్యవా ♦ క్యములు తత్ప।
రములవియె ముఖ్యసత్ప్రమా ♦ ణములుసుండు॥ ౧౪

గీ॥ క్షీణవసంస్థితమగు నకా ♦ ర ప్రముఖము। నకు సముత్పత్తియే
విధా ♦ నమున నగునో। యట్లైతచ్ఛ్రుత్తులగును మా ♦ మాద్య
లకును। సత్తమ! యెసంగునాసము ♦ త్పత్తియెన్న॥ ౧౫

గీ॥ అనఘ! స్వాధీనవల్లభ ♦ యని వచింపఁ। బడిన శక్తియెరుద్రుని
కడ భవాని। యనఁ జెలంగెడు ననువిశ్చ ♦ యమున మేము।
నియతిసేవింతు మాభవా ♦ నినె సతతమ్ము॥ ౧౬

గీ॥ మనుజవర్యులకైన మీ ♦ రు నొగివేడ్కఁ। దన్మహాచిహ్నములఁ
దాల్చి ♦ తల్లిదైన। యట్టి పరమేశ్వరినె కొల్వుఁ ♦ డామె
యొసుఁడీ। శ్రేయము యమీంద్ర యొసఁగున ♦ మేయదయను॥

సీ॥ అనిపల్కు శాక్తేయు ♦ లను గూర్చి శంకర; యమివర్యుఁడని
యెఁదా ♦ నంతనిట్టు। లయ్యాది నిక్కంబె ♦ యనినను శ్రీప్రజ్ఞ;
తనె ముక్తిపురుషున ♦ కొనరునంచు। శాస్త్రంబులెల్లను ♦ చ్చ
ముగఁ బల్కుటనాత్మ; నాత్మచేధ్యానించి ♦ యంతముక్తుఁ।
డగుఁ గాని మానవుఁ ♦ డన్యమౌతెఱఁగునఁ; గాఁడెన్నటికిని
ని ♦ క్కమిది సుండు।

గీ॥ కనఁ"దమేవే"తి ముఖ్యవా ♦ క్యములు పెక్కు। లిటఁబ్ర
మాణంబులగును మొ ♦ దట "నజా"మి। తిముఖమంత్రంబు
నందజ♦ తీరుసెప్పి।ముక్తికిఁ బరేశుతత్త్వంబు ♦ ప్రోక్తమయ్యె॥
కం॥ మఱియును సాంఖ్యులు ప్రకృతికిఁ। బరుఁడునునవికారియునగు♦
పరమేశ్వరు గు। ర్తెఱుఁగుటనె ముక్తి యని తె। ల్పిరిగానఁ
బరాత్పరునిఁ దె ♦ లియ ముక్తియగున్॥ ౧౯
శా॥ బ్రహ్మైకత్వాది క వేదవాక్యమునఁ జె♦ప్పంగాఁ బడెంగాఁబర।
బ్రహ్మంబుందగఁగుర్తెఱుంగుఘనుఁడే♦బ్రహ్మంబెయౌఁగానియౌ।
బ్రహ్మత్వంబును జెందఁడచ్యుఁ"డనిని ♦ ర్వ్యాజంబుగాజ్ఞానికిన్
బ్రహ్మైక్యంబె, యచేటమీరునిఁక సం♦పాదింపుఁడాజ్ఞానమున్
కం॥ వినుఁడు భవాని యటంచీ! రనిన జగజ్జనని యెన్న ♦ నద్వైత
విబో। ధిని యగు విద్య యెసుఁడి యౌ। పెనుగొల్చుటఁ జిత్త
శుద్ధి ♦ విలసిల్లు నొగిన్॥ ౨౧
గీ॥ కానఁ గుంకుమపుండ్ర జాం ♦ బూనదపద। ముఖ్యచిహ్నము
లను వీడి ♦ మోదమెదను। వెలయు "బ్రహ్మాఽహమని" యెడు♦
విద్య నెరతి। నంది ముక్తులరగుఁడేటి ♦ కన్యపథము॥ ౨౨
మ॥ అనుచుంబల్కెడుసంయమిప్రవరువ్యా♦హారంబునాలించి వెం।
టనెవారెల్లరుత్యక్త చిహ్నులయిగా ♦ ఢంబైన సద్భక్తినా!
ఘనునేదేశికుఁగాఁ దలంచుచుఁ దదు ♦ క్తస్నాన సంధ్యానుర।
క్తిని బంచార్చన ముఖ్యసక్తిని సము ♦ ద్దీవ్యత్సదద్వైతభ।
క్తినివేగంగని పొందిరంతటఁ దదం♦తేవాసి భావంబునన్ ౨౩
గీ॥ అంతఁగంజాక్షమాలిక ♦ లఱ్ఱు లందు। వెలయు భుజములయం
దర ♦ విందచిహ్న। ములు సెలఁగఁగుంకు మాంకిత ♦ ముఖము
లెనఁగఁ। గొందఱునిరయ్యతీందుప్రవ ♦ కు వినతుఁడి॥ ౨౪
మ॥ వినుఁడీసంయమివర్య ! మాదుమతము ♦ న్విస్తారమానాదరం।
బున; విశ్వంబునకెల్లఁ దల్లి సకలం ♦ బుంగూర్చు కల్యాణి భ।
వ్య; నతార్తిఘ్న; సనాతనం బ్రకృతిసే♦వ్యస్త్రీమహాలక్ష్మినే।
మనిశంబున్భజియించుచుండెదముమో♦క్షావాప్తికైభక్తితోన్।

మ॥ "అస"దిత్యాదిక వేదవాక్యముల చే♦నశ్రాంతమో సంయమీం!
ద్ర "సదేవే"తి ముఖశ్రుతీరితమున ♦ నాగ్జీవజాతాదులు!
ల్లసితంబౌ పరమేశు దేహమున నే ♦ లక్ష్మీమహాదేవినుం!
డి సముత్పత్తిని జెందిరట్టి రమ దం♦ డి శ్రేష్ఠ! సంసేవ్యయా॥ ౨౬

కం॥ భావింప సతతమంత! ర్భావంబు పరేశునకు వి ♦ రాజిల్లెదు నే!
దేవేశియందు నాశ్రీ! దేవియె సంసేవ్య మోక్ష ♦ ధిషణుల కెల్లన్॥

చం॥ గళములఁ గంజమాలికలు♦ గ్రాలఁ; భుజంబులఁ బంకజాంకము
ల్వాలయఁగఁ గుంకుమంబునుసు♦విస్ఫురదాస్యము లొప్ప లక్ష్మిసం
గొలువఁగఁ గోరువారి కెసఁ ♦ గుంజుఁడి ముక్తికరంబునందె కే!
వలము గనెప్డుఁ గానయమి♦వర్య! భజింపుఁడు లక్ష్మినీరునుర్॥

కం॥ అనుచుం బల్కెడువారిని! గని శంకరయమి వచించెఁ♦ గడునక్క
జమ్మై! కనుపట్టునిదియటుంచియు! వినుఁడీ రెల్లరును దత్త్వ♦విష
యంబునిటుల్॥ ౨౯

మ॥ సదసద్రూపపరాత్మయా నొకఁడె ♦ శ్వసిష్టయా నేరుఁగా!
రిదినిక్కంబు "సఆత్మ" యంచు శ్రుతియం♦దే బోధితంబయ్యెఁ; దా
బృథులానందసురూపుఁడై సతతము♦న్విభ్రాజమానుండగు౦
దదధీనత్వముఁ గన్నయీ ప్రకృతికె♦న్నన్మోక్షతత్త్వం బెటౌ?॥

గీ॥ అనవరతమాత్మనెవఁడు "బ్ర♦హ్మాహ" మనుచు! ధ్యానము
నొనర్చునో ముక్తి♦యలరువాని! కరమున ననిత్యసముపాస♦
కప్రతతికి! నట్టిదౌ లోక సంప్రాప్తి ♦ యగునుజు ఁడు॥ ౩౧

ఉ॥ కావున మీరలెల్ల నిఁకఁ ♦ గంభవకుంకుమ ధారణాదులు!
న్వీడియాశ్రయింపుఁడు; ప♦ విత్రతరాద్వయవిద్య; దానమీ
కౌవెస ముక్తియంచు నిటు♦లార్య పదుండు వచించవారు; స!
ద్భావములొప్ప భక్తికలి ♦ తంబగు శిష్యత నందిరందఱున్॥

గీ॥ అంతఁ బుస్తక పుండ్రచి♦హ్నముల నెసఁగు! ఛాందోపాసకులు
యమి♦సార్వభౌము! నికడ కరుదెంచి విపులవి♦నీతితోడఁ! బ్రణ
తుల నొనర్చి నిలిచి యి♦ప్పగిదిననిరి॥ ౩౩

సీ॥ ఓయతివర్య! యా♦మ్నాయంబు నిత్యమా; టనదిజగత్కర్త్రి♦

యనియునిత్య। యనియు వాక్కను దెల్పు ♦ టను వాక్క
నంగళా; రదయాటవిద్యావి ♦ రాజితయగు। నాపెయే నిత్య
స్వ♦రూపిణి యెల్లలో; కమ్ములకుంగార♦ ణమ్ముఁబరుని। కన్నను
బరతత్త్వసన్నుత, బ్రహ్మవిష్ణ్వీశాత్మ ముఖ్యంబు♦లాశుభపద
గీ॥ ములవిరత్వమాపెనే తెల్పు; ♦ నలరునాపె। యేగుణాతీతమై
మోక్ష♦ధీగరిష్ఠు। లైనవారికిసేవ్యయాఁ♦ గానసింక। శారదో
పాసనమెసల్పుఁ ♦ డీరుభక్తి॥ ౩౪
శా॥ నావేదేతిముఖోక్తి లేదెననికా♦మ్నాయార్థవిత్త్వంబు; వాఁ।
డావాగ్భాసురదివ్యరూప మెఱుఁగం ♦డంచుంగడుం దెల్పఁగా।
దా? విద్వజ్జనవంద్య! గాననిగమా ♦ ర్థజ్ఞానపూర్వంబుగా
నేవిప్రుండెదవాక్స్వరూపమునుదా ♦ నేప్రార్థనిల్పన్వలెన్॥
మ॥ అనుచున్వారువచింప సంయమి వసుం ♦ డాలించితాఁ బల్కని
ట్లనిశంబున్గళతాలుముఖ్యములదే♦యూ సంగతిం జేసిపు।
ట్టిన వేదంబది నిత్యమెట్లగును? బా♦టింపంగ నిత్యత్వముం।
దునఁదావర్ణమెయొక్క! వర్ణములసం♦దోహంబొ? తెల్పుండిటన్॥
సీ॥ సకలలయమునవా ♦ నికివిలయముగల్గు; టను వర్ణములు నిత్య♦
తనుగనవిల। నిగమంబులీశుని ♦ నిశ్వసితంబను; నుడినిజన్యత
గానఁ ♦ బడెడుకతన। నేదిజన్యమొయది ♦ కాదు నిత్యంబను;
సత్ప్రమాణమునన♦ శాశ్వతంబె। యావేదతతియును♦ భావింప
మఱియును; గాంతసమయమున♦నంత మొందు।
గీ॥ నట్టి సాంగశ్రుతిని నఖి♦లాధిపుఁడగు। కమలబంధుండుసృష్టికా♦
లమునఁదెలిపెఁ। బరమమౌనుల కొఱకని♦పలుకఁబడియె। భాను
సిద్ధాంతమున వేద♦వర్తనంబు॥ ౩౫
కం॥ శ్రుతులే ప్రళయమునంబుజ। హితువలనం జెందినష్ట♦ జేరీతిని
నిత్యత శారదకుంబొసఁగునో మతిఁబరికింపుఁడిపుడీరు ♦ మంజుల
రీతిన్॥ ౩౬
చం॥ అమరులనిత్యులైనను స్వ♦యంభుఁడాద్యుఁడునిత్యుఁడౌనజ।
స్రము; నటుగాన శారదకు♦రాజిలు నిత్యతయున్న; నిద్దర।

మ్యమగునొకో యనిత్యుఁడగు♦నా చతురాననుఁడట్టి వానియా
స్యమున వసించుశారదకె♦సంగు నెనిత్యతబుద్ధిఁ జూచినన్?॥
సీ॥ పరమప్రకృతియాచుఁ♦బరఁగెడు నాసర; స్వతియెమహాన్మఖ్య
సకలమునకు। హేతువంచునువచి♦యించెద రేనియో; ప్పదుపర
మాత్మకుఁ ♦ బరము లేమి। వాగాద్యతీతుఁడై ♦ వఱలెడు పర
మాత్మయే; సదాది విబోధ్యుఁ♦డౌ సతతముఁ। గానియాప్రకృతి
తాఁ♦గా దెప్డుఁ దద్వాచ్య; యక్కతంబున నెస♦దాద్యములగు।
గీ॥ శబ్దముల నాపరాత్పర♦ జ్ఞానమెకడు। సాధనీయంబుసుండు;
మో ♦ క్షపదమునొగి। నందుటకు మార్గమాపర ♦ మాత్మ
నెఱుక। తక్క లేదెద్ది, యుననివే ♦ దంబు తెలిపె॥ ౭౦
సీ॥ కానమీారలు శుద్ధ♦మైన యద్వైతంబు; నందునాసక్తిని♦బొంది
జ్ఞాన। ముఖ్యంబులౌ కర్మ♦ములఁ బొనర్చుచుఁ దత్ఫ; లముఁ
బరమున కర్ప♦ణముగఁ జేసి। దురితంబులను గడు♦దూరంబుగాఁ
దోలి; శుద్ధచేతస్కులై♦సుఖఘనుఁడగు। పరమాత్మ నెఱుఁ
గుట♦వలన ముక్తిని బొందె; దరుగాని వేఱొండు♦దారినిగన।
గీ॥ రనుచు శంకరయమిపల్క ♦ నాలకించి। సుస్వభావము లెసఁగ
సా♦రస్వతమత। నిష్ఠులగు వారలయ్యతి♦ నేతకంత। నుండిసచ్ఛి
ష్యులైరి వే ♦ దండమఘన!॥ ౭౧
కం॥ అంతట వామాచారులు। నాంతేవాసియయి వెలయ ♦సఁయ
మిఁగనియా। చెంతకరుదెంచి యిటులు। త్యాంతక్రోధమునఁ బల్కి
రందఱువినఁగన్॥ ౭౨
గీ॥ ఈవుసంవిత్స్వరూపంబు ♦ నెఱుఁగకుండ। వ్యర్థవేషుండవైతి
వం ♦ ధ్యాతనూజుఁ। బోలునద్వైతమునసక్తిఁ ♦ బొందుకతన।
లయమునను భేదముంటన ♦ ద్వయమె లేదు॥ ౭౩
చం॥ అనిశమునుంబ రేశునెడ ♦ నైనవిమర్శము వేఱుగా నెయుం।
డును సుమి యేది లేమిని న ♦ ణుప్రతిమక్రియయైన నాశరే।
శునకును దుర్లభంబౌ వరి♦శుద్ధ యునిత్య జగద్విధాత్రి,యీ
శునకును బీజరూపయయి ♦ శోభిలునయ్యది శక్తియేయగున్॥

కం॥ విద్యారూపిణియును జగ। దాద్యయునగు నాపెయెడల ♦ ననిశము నిరతి। బ్రోద్యన్మతులగు జనులకె। సద్యస్కాలమున ముక్తి ♦ శయనిష్ఠమగున్॥ ౪౫

మ॥ సతతంబాపరశక్తి పాదజల జా ♦ ర్చానక్తులౌ వారికి। క్షితిలో లేదు సుమీనిషేధము కడు ♦ న్సిద్ధాత్ములౌ వారికా। గతినే సంవిహిత క్రియాళి సలుపం ♦ గాలేదు నిర్బంధమో। యతి! భృగ్వాదివిశుద్ధచిత్తులకుఁగా ♦ ర్యాకార్యముల్లేవుగా॥ ౪౬

గీ॥ కాన మీరును వేగన ♦ కలమునువిడి। పరయు విద్యాత్మికయు నౌచు ♦ వఱలుశక్తి। నాత్మమోక్షంబు కొఱకున్నై ♦ యాశ్రయింపుఁడో యతీ! యననిటుపల్కె ♦ నాయతిపతి॥ ౪౭

సీ॥ మీదుపల్కు నిజంబు ♦ గాదేలయన "యతి"; యనెడునామ్నాయవా ♦ క్యమున నాది। బోధకాలమున నా ♦ త్మ్మవకు వేఱగు నది; పరికింప లేదని ♦ పలుకఁబడియె। నీఁకను విమర్శంబు ♦ నకు లేదు నెలవున; త్యత్వంబు లేదనాత్మకును జూడఁ। గావున నిత్యంబు ♦ గాని యాప్రకృతిదా; సేవనమున ముక్తి ♦ చెందరాదు।

గీ॥ చూడ "మాయాభిరింద్ర" య ♦ న్స్మృతివచనము। వలన బహురూపత వినంగఁ ♦ బడియెనాత్మ। కట్లుగావున నెపుడుఁజి ♦ దాత్మయుఁ బ్రకృ। తికిఁబరుభజింపవలయు ము ♦ క్తికొఱకునయి॥

గీ॥ భూతిభవ్యేషుఁడని వేద ♦ ము పరమాత్ముఁ। జెప్పుచుండంగ మీరకిం ♦ చిత్కరుఁడని। పలుకు టెన్నంగ మౌఢ్యంబు ♦ వలననెయని। తోఁచె మాడెందమున కిప్డు ♦ దుష్టులార!॥ ౪౮

కం॥ అనిశము కళంజ భక్షణ। మునొనర్చుచు మద్యపాన ♦ మును జేసెడు మీ। కు నెగడపు బ్రాహ్మణత; గా। వున నిష్కృతిఁ జేసికొనఁగఁ ♦ బోలును మీకున్॥ ౫౦

గీ॥ భృగువు విష్ణునిఁ దన్నెన ♦ బ్ధిగతజలము। నెల్లఁగ్రోలెను గుంభజుఁ ♦ డెన్నఁదగిన। లీలఁదుత్రిటిలోన; నెందుచే ♦ లేదుమీకు। నట్టి సామర్థ్యమిపుడు మీ ♦ కది తెలుపుఁడు॥ ౫౧

గీ॥ కాన బ్రాహ్మణ్యమున భ్రష్టు ♦ లైనమీరు । మూర్ఖతనువీడి
నిగమసం ♦ ప్రోక్తమైన। తెఱఁగునను వేగముగ నిష్కృ ♦ తిని
బొనర్చి। కొని విశుద్ధుల రగుఁడని ♦ గురుఁడు తెల్ప॥ ౬౨

మా॥ విని వారెల్లరు నయ్యమీశ్వరునకు ♦ న్విస్తారమాభక్తి వం।
దనముల్చేసి తదుక్త నిష్కృతిని నా ♦ మ్నాయోరితంబౌ తెఱం।
గునఁ దూర్ణంబుగ సేయొనర్చికొని యో ♦ గ్యుల్మెచ్చ శుద్ధాద్వయం
బునసక్తిన్వరకర్మరక్తిఁగని ర ♦ ప్పూజ్యాంఘ్రి సచ్ఛిష్యులై ॥

చం॥ యతివరుఁడిట్లుయుక్తినిచ ♦ యంబున వేగన నార్యచిత్తులై ।
సతతమయోగ్యవృత్తిద్విజ ♦ జాతి బహిష్కృతిఁ గాంచినట్టిదు।
ర్మత గతులైన శాక్తులను ♦ మాఱువచింపఁగ శక్తిహీనులౌ ।
గతి నొనరించి లోక హిత ♦ కాంక్ష నొనర్చెను గర్మసేతువుల్

ఉ॥ రామకృతప్రతిష్ఠుని ధ ♦ రాధరరాట్తనయోల్లసన్మహా ।
వామవిభాగు; శక్రమణి ♦ వార లసన్మకుటున్విధీంద్రము ।
ఖ్యామరవంద్యు; నీశ్వరుని ♦ నయ్యమివర్యుఁడు భక్తినాశ్రవ ।
స్తోమ సమేతుఁడై కొలుచు ♦ చున్వసియించెను రెండుమాసముల్॥

లింగధారు లాచార్యునితో వాదించుట.

సీ॥ అంతలోన భుజద్వ ♦ యంబున లింగాంక; ముల శూలలాంఛ
న ♦ ములను ఫాల ౹ ములఁ దాల్చి కడు రౌద్ర ♦ మూర్తులై
యద్వైత; మత వైరులౌ శైవ ♦ మతగతులును । నంసంబు
లను డమ ♦ ర్వంకంబులును; శూల; చిహ్నంబు లురముల ♦
శిరములందు । లింగ చిహ్నములుఁ ద ♦ లిర్పఁగనురుభీతి; జను
లకుఁ గూర్చెడు ♦ జంగములును ।

గీ॥ భుజహృదయనాభిసులలాట ♦ ము లననేక । శూల చిహ్నంబు
లెసఁగఁ బా ♦ శు పతమతులు । నేకమై దేశికునికడ ♦ కేగు
దెంచి । ప్రణతులనొనర్చి పలికి రి ♦ ప్పగిదినపుడు ॥ ౬౬

గీ॥ సకల కారణభూతుఁ డీ ♦ శ్వరుఁడు శివుఁడ । కాన సేవింపవలయు
మో ♦ క్ష రతు లెపుడుఁ । దత్సుచిహ్నములఁగొనియా ♦ తనిన
భక్తి। నిటఁ బ్రమాణంబులగును వే ♦ దేరితములు ॥ ౬౭

ఉ॥ నాకము మూర్ధగా నభము ♦ నాభిగ సూర్యుఁడుఁ జంద్రముం డునా।
లోక యుగంబుగాఁగ దిశ ♦ లు శ్రవణంబులుగాఁగ నాగమా।
నీకము వాగ్వివృత్తముగ ♦ నిత్యము నెవ్వని కొప్పు వేదముల్।
వాకొను నట్టి శంకరు శి ♦ వం గరుఁ గొల్చెద మోక్షకాంక్షినై॥
గీ॥ ఋతుఁడు సత్యుఁడుఁ బరుఁడును ♦ కృష్ణపింగళుఁడును బ్రహ్మంబు
నూర్ధ్వరే♦తుఁడు విరూప। నయనుఁడును నైన విశ్వాత్ము ♦ న
కె యొసఁగుత। భక్తి యుక్తంబులైన మ ♦ త్ప్రణతు లెపుడు॥
కం॥ ఇవి మొదలుగఁ గలిగి యొసం। గు వచనముల నవిరతంబు ♦
నుం దేహముల। న్శివచిహ్నంబులఁ దాల్చిన। శివభక్తులు నిలు
తురనఘ! శివలోకమునన్॥ ౯౦
సీ॥ ఇదిగాక వినుఁడీవు ♦ చదలునందున శంక; రు నిగని మీరెవ్వ♦
రని సుపర్వ। లడుగఁగాఁ దొల్లియొ♦ల్లెడల నే నొక్కఁడ; నై
రాజిలితిఁ గాని ♦ వేరొరులిఁక। నిత్తఱి నెల్లజ ♦ గత్తేలు నేత నై;
సద్వితీయుఁడనై యొ ♦ సఁగుదు నేనె। సురలార! యనుచు
శం♦కరుఁడా సుపర్వుల; కానతిచ్చెఁ గృపాతి♦మానసుఁడయి
గీ॥ కాన సామాన్యుఁడును శివుఁ ♦ గర్తఁగాఁగఁ। బలుకు బ్రహ్మ
త్మ ముఖ్య శ ♦ బ్దముల చేతఁ। దనరు నతఁడే యుపాదాన ♦
తను బ్రభువయి। సర్వకాలములందునో ♦ సంయమీంద్ర।
సీ॥ వాసుదేవుఁడె మున్ను ♦ వఱలెఁగాని విరించి; యును శంకరుఁ
డునుగా ♦ దనెడునుడికి। వినుఁడు ప్రత్యుత్తరం ♦ బును జగం
బెల్ల నీ; తనియందు వసియించు ♦ టనగు వాసుఁ। డట్టివాఁడీ
దేవుఁ♦డగుట చే వాసుదే; వుఁడనఁగాఁ జెల్లె శ♦ర్వుఁడె యతఁడగు।
సుఖజీవనంబును ♦ నిఖిలంబునకుఁ జేయు; టను శంకరుండనఁ ♦
దనరె శివుఁడె।
గీ॥ పాలకుఁడు విష్ణుఁడనుఁ నెడఁ ♦ బాల్యుఁడైన। వాఁడె లేకున్న
బాలక ♦ త్వమె పొసఁగదు। వ్యాపకత దాని కర్థమై ♦ వఱలు
ననిన। నీశుఁడే విష్ణుపదవాచ్యుఁ ♦ డౌ శమీంద్ర!॥ ౯౧
గీ॥ సంయమివరేణ్య! శివరహ ♦ స్యంబునందు। దుర్వాసన మౌని

గుఱిచి యిం ♦ దు ధరుఁడువచి। యించిన సువాక్యముల నాల
కించుటకగు। సావధానతతోఁడ; ని ♦ దేవచింతు॥ ౬౩

సీ॥ అద్వితీయుండను ♦ నక్షరుండనుబరాఁ; త్పరవరుఁడను, శుభ ♦
ప్రదుఁడశివుఁడ। సద్రూపినాత్ముండఁ ♦ జతురాస్యవిష్ణుల; కెల్ల
లోకములకు ♦ హేతు భూతుఁ। డనుఁ బురాణుఁడ బూర్ణుఁ ♦
డను బూర్వగుఁడఁ బూర్వ; గజ్యేష్ఠుఁడను నేనొ ♦ కండనె
సుమి। ఘనమదిచ్ఛారూప ♦ యును జగత్సంహార; కర్త్రియునగు
శక్తి ♦ కలియునన్నె।

గీ॥ సృష్టికిని మున్ను మరల సృ ♦ జింతు నాపె। నదియుఁ ద్రిగు
ణాంకుర నిదాన ♦ మై చెలంగఁ। దగుమహత్తత్త్వము జనింపఁ ♦
దానొనర్చి। యొగిన హంకారమును నంత ♦ టఁ గలిగించె॥ ౬౪

గీ॥ సత్త్వమురజంబుఁ దమమునాఁ ♦ జనుగుణములు। మూఁటినంత
సృజించి యొ ♦ ప్పుగగుణత్ర। యాత్మకులరుద్రుల సృజించె ♦
నంతఁ బదియు। నొక్కటియునైన సంఖ్యచే ♦ నొప్పువారి॥ ౬౫

ఉ॥ వారలలోరజోగుణుని ♦ వాసిగ సృష్టికిఁ గర్తఁ జేసె, వి।
స్తారవయన్నసత్త్వుల వె ♦ సన్బరిపాలకులం బొనర్చె, సం।
హారముఁ జేయఁ దా మసగు ♦ ణాఢ్యులఁ దానియమించె నాపె,యీ
తీరుగ సృష్టివృద్ధి విర ♦ తి క్రియ లేర్పడియె జగంబులన్॥ ౬౬

చం॥ క్రమముగ సంభవించెను న ♦ కారము; దావనుకార; మయ్యుకా।
రము వలనన్మకారమును; ♦ బ్రహ్మయు, విష్ణువు,రుద్రుఁడన్న నా
మముల నెసంగి యాప్రణవ ♦ మంత్రిసదక్షరనిష; వారియం।
దు మహితులైరిమూఁగురిఁకఁ ♦ దోఁచిరొగుల్ల దనుప్రయాతలై

సీ॥ సకలదివ్యులు చరా ♦ చరము లా లోకంబు; లును వారలవిభూతు ♦
లుసుమి; మానిని విన్ముఁడ! వారెల్లను ♦ వేర్వేఱు పేరులఁ; గాం
తురా యాగుణ ♦ కర్మములను। ననుసరణంబున ♦ వినుమంత్య
కాలంబు; నందు వీరెల్లరు ♦ న స్తమయము గను, రాజసమును
ర ♦ క్తమునైన బ్రహ్మతే; జమున బ్రహ్మయు సమ ♦ స్తంబు దాల్చి

గీ॥ కృష్ణుఁడై విష్ణుతేజ మం ♦ దేలయుంచు। విష్ణుఁడును శుక్లవర్ణ

నై ♦ వెలయురుద్రు। తేజమున నస్తుఁడగుఁ బ్రకృ ♦ తినిరయ
మునఁ। జొచ్చురుద్రుండు శుక్ల వ ♦ ర్ణోచ్చయుతుఁడయి॥ ౧౮

గీ॥ శుక్లవర్ణంబుతో నొప్పు ♦ చును మదిచ్ఛ। యైన ప్రకృతిల
యించె నా ♦ యందె కాన। నేననంతుఁడనైతి న ♦ న్నానిగ
మము। లేనియెఱుఁగవు మన్మాయ♦యెఱుకపడదు॥ ౧౯

సీ॥ కానవిభూతిని ♦ మేననెల్లనుబూసి; యఱుతరుద్రాక్షభూ♦ షా
ళిఁదాల్చి। నిరతంబుమద్ధ్యాన♦ నిరతులై పంచాక్ష; రీజపపరులు
నై ♦ తేయిఁబగట। భద్రదాయకములౌ ♦ రుద్రసూక్తములజ;
పించుచునీశ్వరు♦ విమలు, వ్యక్త। రూపతీ్రజగతి,ని♦రూపింపనవ్య
క్తుఁ;డైన వానిని రుద్రు♦ నమితభక్తిఁ।

గీ॥ గొలుచునరవర్యులకుఁ జెలం♦ గును విముక్తి। హస్తమునఁ;గాన
నీవును♦ ననిరతంబు। భసితరుద్రాక్షధారివై♦ భక్తిశివుని। పూజ
నమొనర్పుము; విముక్తిఁ♦ బొందుమనఘ ॥ ౨౦

మ॥ అనిదుర్వాసునకానతిచ్చి యతివ ♦ ర్యా! యామహాదేవుఁడం।
డెన దృశ్యత్వమునుం; దదాదిఁగను భ♦క్తిప్రోల్ల సచ్చిత్తుఁడౌ।
చును దత్రోక్తప్రథావలంబియయియా♦శున్మానితాఁగొల్చు
చుండె నజస్రంబును గాన ముక్తినిగన♦న్సేవింపనానీశునిన్ ॥

గీ॥ "ప్రజలసృజియింతు" ననుచు నా♦రాయణుండు। తలఁచెఁదాన
ద్వితీయుఁడం♦తటనురుతర। భూతములు పుట్టెఁ గనిరి వి♦ ధాత
యుంబ్రజాపతియు జన్మమున నిప్రోఁ ♦ జదువువల్కు॥ ౨౨

గీ॥ చూడనారాయణ పదవా ♦ చ్యుండిటనుమ। హేశుఁడేయగుఁ
జుండు బ్ర ♦ హ్మేంద్ర విష్ణు। ముఖనరచయంబెనారంబు ♦ నిఖిల
బుద్ధి। గుఁడగు నీశునకయనమ ♦ గుటనదెపుడు ॥ ౨౩

చం॥ యతివర! యమ్మహేశ్వరుని ♦ యంశము లేయగు నెల్ల వేల్పులు
న్స్మృతియె యిటంబ్రమాణమగుఁ♦ జండు;ధరాదినిరుద్రు లేరుసం।
తతముఁ జెలంగుచుందురో? ప్ర♦ణామమువారికి నెల్లనంచున।
ద్ధితెలిపె; భూరియత్నమునఁ ♦ దృప్తిబుధాళికిఁ గల్గఁజేయఁగన్

గీ॥ కారణంబాటఁ జేసియు ♦ గ్రియత ఘటిల్లు। నట్టులెకనిష్ఠయును

గా ♦ ర్యాత్మతంబో। సంగునీశునకనుచువి♦స్పష్టముగను। జెప్పె
నాద్యామ్నాయము బుధరా ♦ జికిఁ దెలియఁగ ॥ ౨౫

కం॥ మహితుం బ్రభు; సత్యు, గుహా। నిహితు జ్ఞాన స్వరూపు♦ ని
న్బ్రహ్మముని। మ్మహి నెఱుఁగఁగవలెననుచు। న్స్పృహఁభంగులఁ దె
లుపు శ్రుతులు ♦ పరమథాధిపునే ॥ ౨౬

సీ॥ నిర్గుణుం డైన యా ♦ భర్గుండెమునుజిర; కాలంబు సృజియింతుఁ♦
గాక యనివి।చారించి తనదు తే ♦ జమును సూర్యాకార;ముగఁ;
జంద్రుఁగామనం♦బును సుసత్త్వ।మును భౌముఁగాఁగ సౌ♦మ్యు
నిఁగాఁగ వాఙ్మయం; బును గురుఁ గాజ్ఞాన♦ మునొగి శుక్ల।మును
శుక్రుఁగాఁ గ్లేశ ♦ మును శనైశ్చరుఁ గాఁగ; సృజియించె సర్వే
శుఁ ♦ డజుఁడు తాను।

గీ॥ సూర్యముఖమండలము లెల్ల♦ సోమధరుని। దైన తేజంబునం జేసి
యలరుచుండుఁ। గాని తమ యంత నలరవు ♦ మానమెన్నఁ।
గా "నతత్ర" యటన్న నై ♦ గమవచనమె ॥ ౨౭

గీ॥ కర్మమున నేజనించిలో ♦ కంబు కర్మ। మున నెలయమందునను
వాక్య ♦ మునను గర్మ। మే జగద్బీజమని పచి ♦ యింపఁజన
దు। జడమిడదు కర్మము ఫల మీ ♦ శ్వరుఁడు లేక ॥ ౨౮

గీ॥ కాన నీశ్వరుఁడే జగ ♦ త్కారణమగు। నట్టి యీశ్వరు నెఱుఁ
గని ♦ యట్టివానిఁ। గని "యసన్నేవ" యనెడు నై♦గమశిఖోక్తి
దూఱెఁగడు; నట్టి బ్రహ్మవి ♦ దుం బొగడను ॥ ౨౯

గీ॥ కానఁ బరమాత్మయును జగ ♦ త్కర్తయునగు। నమ్మహేశుని
నైన చి ♦ హ్నమ్ములమెయిఁ। దాల్చి యప్పరమాత్మునిఁ ♦
గొల్చుటతగు। ననిశమును ముక్తిఁ గోరెడు ♦ జనుల కెల్ల ॥ ౩౦

ఆచార్య బోధవిని వారామోదమునఁ దచ్ఛిష్యులగుట.

మ॥ అనిభాషించెడు శైవసంతతికి న ♦ య్యాచార్యవర్యుండు తా
నను; సృష్టిస్థితినిన్నయంబుఁదగ బ్ర ♦ హ్మాదిస్వరూపాళిచే।
తనుగావించెడు దేవుఁడొక్కరుఁడె; వే ♦ ద్యంబైన యర్థంబిదే।
యనవా; నాతనభీష్టమైన దిదితో ♦ యాఁజండజనస్రింబునున్

గీ॥ మూల శూన్యంబెయగులింగ ♦ ముఖ్యధార । ణంబు; వీడఁగ
వలయు నె♦ వ్వఁగనిఖల సు। పర్వమయమైనమెయికిఁదా ♦ పం
బులేశ । మైన శ్రేయంబునిడదు సుఁ ♦ డీ; నరులకు॥ ౪౨

కం॥ నాభికిఁ బయిసోమపులును । నాభికధస్థలమునందు ♦ ననసోమ
పులు । న్శోభిలెదరు; నిగమజ్ఞుం । డౌభూసురునందునమరు ♦
లశ్రాంతంబున్ ॥ ౪౩

సీ॥ శిఖను శీర్షంబునఁ ♦ జెలువౌ లలాటంబుఁ; గర్ణంబులును నా
సి ♦ కయుఁగపోల । కంబును జిహ్వనో ♦ ష్ఠంబును జుబు
కంబుఁ; గంఠంబునం సయు ♦ గంబు భుజయు। గంబు బాహు
ద్వయిఁ ♦ గరములునురమును; నాభిని గటిని లిం ♦ గమును వృ
షణ। ములఁ దొడలను జాను ♦ వులగుల్భములఁ బాద; ముల
నాశ్రయించి మ ♦ న్ముఖ్యులైన ।

గీ॥ వేల్పులెల్లను, మునులును♦బితరులును వ। సించిస్నానాది భుక్తి
మి ♦ శ్రితములైన। నిత్యకృత్యములను దృప్తి ♦ నింగనియెద।
రనుచు బుణకేతు గుఱిచి చె ♦ ప్పెను శివుండు ॥ ౪౪

గీ॥ వేల్పులెల్ల వసింతురు ♦ విప్రుమేన। ననుచు వేదంబెపల్కఁగా♦
వున శరీర। తాపమొనరింపఁ బడునెడఁ ♦ గోపముఁగని। యాసు
పర్వులు మెయినుండి ♦ యరిగెదరొగి ॥ ౪౫

కం॥ తాపమొనర్చెడు నరునకు। శాపమునిడి శీర్షముఖ్య ♦ సంస్థిత
దివిజా।ల్కోపమున నరుగనతఁడగుఁ। బాపియుఁ జితికాష్ఠమట్లు♦
పరిహార్యుఁడునై॥ ౪౬

ఆ॥ వె॥ కర్మయోగ్యమగుచుఁ ♦ గ్రాలు విప్రునిమేన । వ్యాధిలేశ
చిహ్నం♦ మమరఁజూచి। లోకనాథుఁడౌ ది♦ వాకరుఁజూడవ। లెను;
హ్రదమునన్నైన ♦ మునుఁగవలయు ॥ ౪౭

గీ॥ కలవు శ్రుతులందుఁ బెక్కువా♦క్యంబులిట్టివి; కడు "యోన్య"
మనంబడు♦ వేదమేవి। భేదయుగుపాసనంబును ♦ బెక్కుగతులఁ
జెప్పె నింద్యంబుఁగాఁగఁదా ♦ నొప్పిదముగ ॥ ౪౮

ఉ॥ తొన్మొడి విషజ్వరుండు నిజ ♦ కర్మచితంబయి కాలుసత్యనా

నాదికలోక పుంజమును ♦ హానియుతంబుగఁ జూచిలోనని।
ర్వేదమునంది యంతఁగడు ♦ వేగ ననన్యమతిం బరాత్మ వి।
ద్యాదయితుండగం గొలిచి ♦ యందు విముక్తినిర్వికారుఁడై॥
శా॥ వేదార్థజ్ఞుని బ్రహ్మబోధమునకై ♦ వేచేర నానంచు న।
వ్వేదం బేయనుఁ; గానముక్తిఁగనసం♦వేద్యంబు బ్రహ్మంబె యాఁ।
గాదొండొండగు చిహ్నధారణము మో♦ ఘం బేయగు నుమ్ముక్తియు।
న్నాదైవారెడుఁ జెండు కేవలము నా ♦ త్మజ్ఞాన సంపత్తినే॥ ౯౦
చం॥ అనిశము గహ్వరేష్టునిగు♦హాహితు; గూఢు; ననుప్రవిష్టుఁ బూ।
ర్ణునిబరుని౦ బురాణుని ఘ ♦ నున్నివు ధీరుఁడు తాహృదబ్జమం।
దున మహితాత్మయోగగతి♦ తోడుత భావనముంబొనర్చి వీ।
డును బ్రిమదంబు శోకముఁగ♦డున్ స్థిరచిత్తమునం జెలంగుచున్॥
గీ॥ ఘనతరాధ్యాత్మయోగాను ♦ గతిని ధీరుఁ। డనిశముఁ బురాణు
గూఢుగు ♦ హాహితు విభు। దుర్దశుని గహ్వరేష్టు; ని ♦ త్యు
నిననుపరి। విష్టుఁదలఁచి విడున్సుఖ ♦ క్లేశములను॥ ౯౨
గీ॥ ప్రవచనము చేతనైనను ♦ బహుతరశ్రు। తంబు చేనైన; రుచి
రమే ♦ ధనయినఁ బర। మాత్ముఁడు లభింపఁడె; వ్వని♦ వాత్ముఁ
డువరి। యించు నవ్వాని కేలభి ♦ యించు నాత్మ॥ ౯౩
కం॥ ధీరుఁడు శోకముగవఁగశ। రీరుని ననవస్థమాశ ♦ రీరాఘమునం।
దారయ నిలిచెడు నాత్మన। నారతము న్విభు మహితు ♦ నము
నఁ దలఁచి తాన్॥ ౯౪
కం॥ చదలును జర్మముఁజుట్టు ప। గిది నెప్పుడు భువిమనుజులొ♦గింజు
ట్టెదర। య్యదనున దేవు నెఱుంగక। యొదవెడు దుఃఖమున కం
త ♦ మూర్వరలోనన్॥ ౯౫
గీ॥ శానగురుని కృపా కటా ♦ క్షమునఁ బ్రాప్తమైన యట్టి పరాత్మ
వి ♦ ద్యనొగిఁ జేరి। యద్వయామృతపాన తృప్తాంతరంగు। లరయి
సుఖమును జెందుఁడు ♦ ర్వరనుమీరు॥ ౯౬
మ॥ అనుతుంబట్కొడు దేశిక ప్రవరు స ♦ ద్వ్యాహార మాలించి స।
ద్వినయంబొప్పఁ గనమ్రశీర్షుఁడగుచు ♦ న్విద్వేష సీయుండునాఁ।

జనులింగిప్రవరుండొకండు పరితు ♦ ష్టస్వాంతుండై యంతని।
ట్లను సంయమ్యధినాథునిం గుఱిచిదీ♦వ్యద్భక్తి తోడన్వడిన్।
మ॥ యతివర్యా! శరణంబు నీవసుమినా ♦ క్రాంత ముంగానసం।
సృతిదుష్టాహి విషాగ్నిదగ్ధతనునం ♦ జెల్వాభవత్సత్కృపా।
మృత వర్షంబునఁ బ్రోవుమింకఁగదు పే♦ర్మిన్యుష్మదుక్తశ్రుతీ।
రిత సందోహమున♦న్నశించె భిదయు♦ర్వి న్నేనయీశానుఁడన్।
కం॥ శివపూజకు ఫలమీవై। తి విఁ కద్వైత సుధనిడి ను ♦ తింగ
నెడుగురు। ప్రవరా! నీవుమహోత్తముఁ। డవురుద్రునికన్న నీవు♦
డమిఁ బరికింపన్॥ ౯౯
మ॥ స్తుతినీరీతిగ శంకరార్యు నుతిపా ♦ త్రుంజేసి యాశైవుఁడా।
నతులంబల్మరుచేసి తత్పదరవిం♦దద్వంద్వనీరంబుఁ దా౹
వి; తదుక్తాచరణోత్సుకుండగుచుఁ దా♦వేస్వాన్వయగ్రామసం।
స్థితులౌవారలనెల్లనద్వయగులం ♦ జేసెన్గురుంగొల్చుచున్॥
గీ॥ లింగచిహ్నితులును భస్మ ♦ విస్తతనులు।భవ్యరుద్రాక్షధరలు,
వి♦పక్షశూల। ముఖ్యులగునన్యులయ్యతి ♦ ముఖ్యుఁజూచి।
పటుతరక్రోధముననంతఁ ♦ బలికిరిట్లు॥ ౧౦౧

పరలఁ గొందఱు శైవులు మఱింత వాదమొనర్చుట.

శా॥ మాయావేషధరుండ వీవెవఁడ? వి ♦ ప్రాద్యున్నధీరాజికిన్
శ్రేయోదాయకమైప్రమాణమునునై♦చెల్వామతాగ్ర్యంబునం
దేయొప్పారెడు వీని భ్రష్టుఁగఁగడు ♦ న్హేలాగతింజేసి వే
పోయోజించెడువంచకుండవయి దు♦ర్బుద్ధీ! యిటన్నిల్వమీ
శా॥ భవ్యంబై కడుఁబొల్చు నీ ధరణిలో♦ బ్రాహ్మణ్యమెన్నంగవై
ష్ణవ్యంబోసుత! దానికన్నను గరి ♦ ష్ఠంబంతకన్నన్ గడున్
శైవ్యంబెన్నఁగనుత్తమంబనుచు న ♦ బ్జప్రోద్భవుండార్య నం।
స్తవ్యంబాగతిఁబల్కెనారదము నీ♦ శానుస్నమీక్షించితాన్॥
ఆ॥ వె॥ అట్టులౌట నేఁటి ♦ కారూఢశతనంబు। నీ వొనర్చినాఁడ ♦
విపుడితనికి। శ్రుతినినమ్మహేశ్వ ♦ రుఁడు నసుస్థైయంచు।
నభినుతింపఁబడియె ♦ నధికముగను॥ ౧౦౪

సీ॥ సర్వభూతసుగుహా ♦ శయుఁడు సర్వాననా; శీర్షకంధరుఁడున ♦
శేషభువన। సంవ్యాపియమ్మహే ♦ శ్వరుఁడు కావున సర్వ;
గతుఁడు శివుండంచు ♦ ఘనతరముగ । శ్వేతాశ్వతరినిని ♦ శ్చిత
ముగానాయుప; సూక్తంబు వచియించి ♦ యుపరమించెఁ ।
గాననాసూక్తిచే ♦ నైనసర్వాత్మకుం;డు శివుఁడేయని తేలె ♦
డుంగద! కన।
గీ॥ స్కాందమున యామళంబున ♦ గంగహ్రీయ । నియును బార్వతి
లక్ష్మి య ♦ నియును శివుఁడె। వారలకు భర్తయనియును ♦ నా
కానంగఁ। బడియెఁ దద్వాక్యవితతిని ♦ వ్వాదు ముని! విను॥
సీ॥ మునుహిమాచల శీర్ష ♦ మునసుండి యురువేగ; ముగగంగశివు
శీర్ష ♦ మునఁబడనతఁ । డంతఁదద్భార సం ♦ భ్రాంతుఁడైయుఁక
నింత; నుండి హ్రీమతివయి ♦ యుండుము ననుఁ। బొంది యా
చ్ఛైర్గతిఁ ♦ బోకుమీవనిగంగఁ; గనియానతిచ్చె శం ♦ కరుఁడు
గంగ।యును నదిమొదలుగా ♦ నురుభక్తిఁ బూరుష; శ్రేష్ఠునిం
బ్రహ్మహా ♦ రిప్రముఖుల ॥
గీ॥ కల్లఁగారణమైన య ♦ య్యాశ్వరునకు। నెఱఁగి హ్రీతోడఁ
గలియుట ♦ హ్రీయనంగ। బడియె విబుధులచేత న ♦ ప్పరమ
శివుఁడు। హ్రీవిభుండనునామంబు ♦ నెనసెదాన।
కం॥ పరశక్తి; సర్వచేతో।హార; మాహేశ్వరి; హిమాల ♦ యాత్మ
జ; శ్యామ । త్వరుచిర; యిత్తతినయ్యీ । శ్వరుతోడఁజెలఁగు
టనుదాన ♦ సఁగెలక్ష్మియన। ౧౦౭
శా॥ తత్తేజఃకణజాతులైరిమును ప ♦ ద్మాశారదాకోటులీ।
శో త్తేజంబుననందెఁగేశవసరో ♦ జోద్భూతకోటుల్సతుల్।
త్పత్తిస్వీరు లయింబుశందిమరలం ♦ దామీశుచేతన్సమ।
త్పత్తింగాంచదరచ్చటచ్చటఁ దద ♦ ధ్యక్షుండుశర్వుండయా।
గీ॥ నిర్మల స్ఫటికాభమై ♦ నెగడు దక్షి । ణంపుఁబార్శ్వంబునందు
ది ♦ నత్వమునకెు। వామపార్శ్వంబు నందున ♦ శ్యామవర్ణమైన
రాత్రిత్వమీశున ♦ కలరు నెపుడు। ౧౦౮

గీ॥ తనదుసర్వాత్మ, రూపత్వ ♦ మును శివుఁడును। పర్వలగుటెంచి
చెప్పె, న ♦ థర్వవేద।మున; జగద్ధేతు భూతత్వ ♦ మునటె;
శివర। హస్యమువచించుశివునిధ్యే ♦ యత్వమహిమను॥ ౧౧౦

సీ॥ ధ్యేయుండుశివుఁడని♦ తెలుపుటకునుమీకుఁ; గరుణాఢ్యులౌమహా
ని ♦ వరులెసాక్షు। లీశ్వరుండే జ్ఞాన♦మిచ్చెడువాఁడన; నెన్నంగ
శతకమౌని ♦ యేసుసాక్షి। సంవేద్యుఁడగువాఁడు ♦ శర్వుఁడే
యనిపల్కు; టకు వేదతతియుత్క ♦ టతరసాక్షు । లాత్మ
భక్తాహిత ♦ హర్షసూదనుఁడీశుఁ; డనుటకు యమముఖ్యు
లధికసాక్షు।

గీ॥ లీశుఁడేనిత్యుఁడనుటకు ♦ నెన్నదుహిణ। మూర్ధపృథుమాలి
కాబృంద♦ము, గురుసాక్షి। మృడుఁడెయాద్యంత శూన్యుఁడ♦
నెడు నుడికిల। సాక్షులు వరాహహంసలౌ ♦ హరియువిధియు॥

గీ॥ ఇట్లు వేదంబులందెల్ల♦ నెంచిచూడ। విశ్వమునకెల్లఁగారణ♦మీ
శ్వరుఁడగు। రుద్రుఁడేయగుఁ గారెవ్వ♦రునని బుధులు। తెలిసి
కొందగు నంచును ♦ దెలుపఁబడియె॥ ౧౧౨

గీ॥ తప్తలింగ విభూతి రు ♦ ద్రాక్షముఖ్య । ములను ధరియించు
టను బీర ♦ ముఖ్య పూజ । నమున సదుద్రసూత్రజ ♦ ప
మున నిఖిల। పాపనిర్ముక్తుఁడై శివ ♦ రూపముఁగను॥ ౧౧౩

శా॥ స్తేయంబుంబొనరించియుం గురునినా ♦ తింజెందియున్మద్యము।
న్బీయుక్తింగనకెప్డుఁ గ్రోలియును నీ ♦ పృథ్వీస్త్రీజాంజంపియున్
శ్రేయంబుంగను భూతిలిప్తుఁడయి హా ♦ సీన్మభస్మాశయ్యాస్థితుం।
డైయుత్కృష్టతరాఘముక్తుఁడగురు♦ ద్రాధ్యాయితానిమ్మహిన్

సీ॥ కనకంబు హరియించి ♦ యును గురుతల్పగుని; బొందియు బ్రా
హ్మణుఁ బొలియఁజేసి। యును మద్యముంగ్రోలి ♦యును భస్మ
సంఛన్నుఁ। డై భస్మశయ్యాశ ♦ యానుఁడునయి। యెవ్వఁడు
రుద్రాధ్యాయ♦జపమొనర్చెడు మర్త్యుఁ; డఖిలాఘనిర్ముక్తుఁ ♦
డగునటంచు। రుద్రకాండమున ని ♦ రూఢిగాఁ బలుకంగఁ;
బడియె శంకరునెడ ♦ భక్తియనిన॥

సీ॥ లింగచిహ్నిత తనుఁడైనమె ♦ లంగు వానిఁ । దప్తశంఖరథాం।
గాంక ♦ తతనునిగని। న యెడ నప్పుడస్నాన మొ♦నర్పవలయుం
సూర్యునేనియుఁ గడు నొగిఁ ♦ జూడవలయు॥ ౧౨౨

గీ॥ తప్తలింగాంక సంయుక్తుఁ ♦ డప్తశంఖ। చక్రచిహ్నితుఁ బతితుఁ
బా ♦ మండసంచ। యాచరణ తత్పరు నరు వా♦ క్యమున నైన।
గౌరవింతంగఁ జనదు ని ♦ క్కముగఁ బుడమి॥ ౧౨౩

చం॥ అవనినిదప్త చిహ్నధరు ♦ లౌనరులం బరికింపఁ బాపవ।
చ్ఛవ సదృశాకృతుల్పుఁడియ♦ జస్రముసంత్యజరాజి పోల్కివీ।
డవలయువారి; వారలకి ♦ డంబడు హవ్యముఁగవ్యము న్వితే।
యవు;మనుమంత్రితంబయిన♦నన్నముత్యాజ్యమువారుచూచినట్

కం॥ క్షితిసురునకుఁ దగుశూద్రే। క్షితమగు నన్నంబును న్మ ♦ ణం
పఁగ; లింగాం। కిత చక్రాంకిత జనవీ। క్షిత నుదికాకున్న యెడ
నొ ♦ గిన్మహిలోనన్। ౧౨౪

కం॥ వేదాంగ తత్పరుండును। వేదాచార రతుఁడునగు ♦ విప్రుం
డును లిం। గాదిక చిహ్న ప్రకరము। వేఁదానొగిఁబతితుఁడైన ♦
శించు నిజముగా। ౧౨౬

ఆ॥వె॥ అనివచింపఁబడె బ్ర ♦ హన్నార దీయంబు। నందునఁగడు
నిశ్చ ♦ యంబుగాఁగ। మఱియు సావధాన ♦ మతిని మార్కం
డేయ। మునఁగలట్టి సంగ ♦ తిని వినుండు॥ ౧౨౭

సీ॥ కలిగెను మునుబ్రహ్మ♦ణులకునుగాయత్రి; కిని భూరిసంవాద♦
మనుపమమయి।యందుఁగడుంగ్రుద్ధ ♦ యై యమ్మహాదేవి; యా
పాఱులంగని ♦ "పాపులార!। కలియుగంబున నబ్ద♦ములుమూఁడు
వేవేగ; వసుధఁ బాషండ దే ♦ వతలరగుచు । శ్రుతిసమీరిత
కర్మ ♦ శూన్యులరై కడుఁ; దాంత్రికాచారత ♦ త్పరులునగుచు।

గీ॥ భ్రష్టులయ్యెద"రంచు శా♦ పంబునొసఁగెనంత వారెల్లదీనులై ♦
యాభగవతి। నంతయును వేఁడ సత్కృపా ♦ స్వాంతయగుచు।
నాపె యాపాఱులకు నిట్లు ♦ లానతిచ్చె॥

శా॥ మీఠీశాపముచేత నెల్లరును భూ ♦ మిన్వేదసంశూన్యులై।

భూరిక్రోధముఖ ప్రపీడితులరై ♦ మూర్ఖతత్వసంయుక్తులై।
సారజ్ఞాన సుకర్మ సుస్థితుల భ్ర ♦ ష్టత్వంబునుం గాంచి లిం।
గారంభాంకితులై కలింజెడదరా ♦ ర్యానీకదూరస్థులై।
గీ॥ ఇట్లు నిశ్శ్రేమతఁగలి మీ♦రెల్లరుఁగని।యంతటసదద్వయార్థాను♦
చింతకులును। సత్యధర్మ పరులునయి♦జగమునందు। వెండియుఁ
జెలంగెదరుసుఁడీ ♦ విప్రులార॥ ౧౩౦
గీ॥ అనుచుగాయత్రి మున్నుతె ♦ ల్పిన కతమున । లింగముఖ ధా
రణంబు సే♦యంగఁజనదు। మానుజులకు వాక్కులెటనుండి♦ మన
ముతోడ । మరలునో యట్టి పరమాత్ముఁ ♦ దరమెకొలువ?॥
సీ॥ కావున శ్రుతిని బ్ర♦హ్మవతారుండగు; శివుని యుపాసన♦ము
విపులముగ। వాకొనంబడియె ని♦రాకరింపఁగరాద; దేరికైనను
భూతి ♦ ధారణంబు। రుద్రాక్షధృతియును ♦ భద్రప్రదము
తాటఁ; గావింపఁజను భూసు♦రావళికిలఁ। గాని లింగాద్యంబు♦
లైనచిహ్నంబుల; ధరియించుటకు నెట♦ దొరకదుతగు।
ఆ॥ వె॥ నట్టిమానమనుచు ♦ గట్టిగాశంకర। యమివరుండు దెలుప♦
నాలకించి। భక్తవర్యుఁడొ వి ♦ పక్షశూలుండిట్లు। పరమగురుని
గుఱిచి♦ పలికెనంత॥ ౧౩౨
చం॥ యతివర! వేల్పులెల్లఁ ద్రిపు♦రాసురులం బరిమార్పలేక మే।
శితృహుతభుక్సుధాకరుల♦చే నిషువున్మను జేసిరందున।
న్నుతవహుఁడాది; మధ్యశశి♦ యుందుదివిష్ణువునుందగంబ్రతి।
ష్ఠితులయిరంత, దీనిని బ్రి♦సిద్ధుఁ డెవండువహింపనోపునో॥
సీ॥ అనుచును వారెల్ల ♦ రును విచారించుచో; నందుఁగొందఱు
వల్కి♦రప్పుడిట్లు । దీనిని వహియింపఁ ♦ గానోపురుద్రుండు
వహ్నేందులతని నే ♦ త్రంబులగుట। సాత్వికంబైన తే ♦ జము
సనాతని దేహ; మునునుండి హరి సము ♦ ద్భూతుఁడగుట భా
రంబుగాఁ దోఁపఁ♦ దారుద్రునకునిద్ది; యనవిని వేల్పులె♦ల్లను
గడునోగి।
గీ॥ వెండికొండకునేగి యా ♦ ఖండపరశు। నింగని మహేషువును

వహిం ♦ పంగభక్తితోడఁ బ్రార్థింపరుద్రుండు ♦ తుష్టినంది।
పలికెనిట్టుల నాసుప ♦ ర్వుల గురించి॥ ౧౩౪

గీ॥ నేనె పశువులకెల్లఁ బ్ర♦ ధానపతిని। గాదె? కావునమీరు వే♦
గముగఁ బశుత। నెనయవంగీకరించిన♦ యెడలనిమ్ము। హేయమువును
లీలఁబోలె వ ♦ హింతు నేను॥ ౧౩౫

గీ॥ అనవుడు న్వేల్పులెల్లబ్రి ♦ హృష్టులమగు। మేమెపసులముమా
కెల్ల ♦ స్వామివీవె। ఫాలలోచన! యనిలింగ ♦ శూలముఖ్య।
చిహ్నములఁ దాల్చిరురుభక్తి ♦ చెలఁగనపుడు॥ ౧౩౬

శా॥ అంతన్వాసుకిఁద్రాడుగా ధనువుఁగా ♦ హైమాచలంబున్ధరం।
శాంతంబైన రథంబుఁగా శశినిసూ ♦ ర్యుల్ చక్రంబులంగాఁగవా।
క్కాంతున్సారథిఁగా శ్రుతిప్రతతివే ♦ గస్ఫూర్జదశ్వాళిఁగాఁ।
గంతుద్వేషి యొనర్చి యయ్యసురుల ♦ న్ఖండించెదేవేడ్కఁడై॥

గీ॥ కానయుక్తంబులింగాది ♦ కంబులైన। చిహ్నములను ధరించు
ట ♦ న్సేవ్యుఁడైన। శివునివౌచిహ్నములనుద ♦ త్సేవకులమ।యి
యలరారెడు మాకు వ ♦ హింపఁదగదె॥ ౧౩౭

కం॥ ఇలలోన సేవ్యచిహ్నం। బులనోయమిసంచయాగ్ర♦ పూజ్య!
యజస్రం। బులసితభక్తిని సేవకు। లెలమిమెయిందాల్చుటెన్న
నిపుడేర్పడనే?॥ ౧౩౮

ఆచార్యకృతబోధనీ లింగధారులు సామోదించి తచ్ఛిష్యులగుట.

చం॥ అనెడు విపక్షశూలుఁగని ♦ యయ్యమినంచయవర్యుఁడంతఁబ
ల్కెనిటుల; మానహీనమెయ ♦ గుంజఁడియీనుడి; వేల్పులందు నెం।
దునుగలయట్టుచిహ్నధృతి ♦ తోఁపదు;భూతినిదాల్చుటెన్న నా।
పనిమదవాక్యమక్కతన ♦ భస్మముధార్యము మానవాళికిన్ ।

మ॥ దమమేపారనెఱుంగనయ్యెదవు శ్రీ ♦ ద్ధాభక్తిసుధ్యానయో।
గముచే నాత్మనుగాని లింగముఖల ♦ క్ష్మావ్రాతసంధారణం।
బమలజ్ఞానమొసంగఁజాలదని వే ♦ దాంతోక్తియాఁగాన జ్ఞా।
నమునందంగఁదలంచువారలకుఁ జిహ్నవ్రాతమగ్రాహ్యమా॥

చ॥ అమృతతఁబొందఁగానగున♦కాత్మ నెఱుంగుటతక్క నొండుమా
ర్గము మహిలేదటన్న శ్రుతి♦కాండవచస్సులచేముముక్షు సం।
ఘమునకు దేహతాపనము ♦ నందగునర్థమదెన్న సున్న; శా।
స్త్రములనుదానినిందయుఁది♦ రంబుగఁగానఁగనయ్యెడింజుఁడీ ॥

గీ॥ భూపతికిఛత్రలాంఛన♦ ము విలసిల్లు।కరణిలింగాదిధృతియును♦
నరునకలరు । ననినచోరోషమేల? తా♦మామగుదానిఁ। బూనఁ
దగు భారమదిమీకుఁ ♦ బుడమిఁగాదు ॥

చం॥ భువిశివభక్తుఁడౌజనుఁడు ♦ పూనవలెన్భుజగాదికంబు బా।
హువు మొదలైన యంగముల♦నుత్కటభక్తినవన్యచిత్తుఁడౌ ।
చువిమలభూషణావళిఁగఁ ♦ జూతఁగసర్పభ్రాంతిచేతనై ।
నవెఱపుచేవికంపితమ ♦ నస్కనకియ్యదికాదుపూజ్యమై౧౪౪॥

కం॥ కావునఁబామరబుద్ధని । వేవిడిచిహ్నములఁదొరఁగి ♦ వేదేరిత
క । ర్మావలిశివునందిడి శివ । జీవులకైక్యానుచింతఁ ♦ జేయుమె
డందన్ ॥ ౧౪౫

కం॥ శివ జీవైక్యవిబోధము । నవెసన్నాశంబుఁగనుమ ♦ నస్థాజ్ఞా
ఘం । బు; విముక్తియంతనగు నీ । కువెలయదింకొండగు తెఱఁ♦
గున భువిలోనన్ ॥ ౧౪౬

సీ॥ అనుచిట్లు శంకర ♦ యమివర్యుఁడువచింప; నాలకించివిరక్తు ♦
శూలుఁడంత। ఘనభక్తినయ్యతిం ♦ ద్రునకుద్రమొక్కి సపుత్ర;
మిత్రబాంధవముగా ♦ నత్రపుఁడయి । లింగాది చిహ్నంబు ♦
లంగడునొగివీడి; యద్వైతమతసున ♦ క్రాంతయుఁడగు।శిష్యుఁడై
యలరె; దే ♦ శికునిదా సత్ప్రసా; దమున నన్యులు నవ్వి ♦
ధంబుగానె।

గీ॥ సురుచిరాద్వైత శరులును ♦ సుఖనిరతులు। నైతదాశ్రవతం
గాంచి ♦ యలరిరంత। యమివరుండు ననంత శ ♦ యన మనఁ
బడు। దేశముంజేరె శిష్యత ♦ తి తనుఁగొలువ ॥ ౧౪౭

శంకరాచార్యులనంతశయనమున వైష్ణవుల వశపఱచికొనుట.

చం॥ అటనిరతంబెసంగు నిఖ ♦ లామరసన్నుతుఁ బద్మనాభుని।

త్కటమగు భక్తియొప్పెసఁగఁ ♦ గాంచిభజించివసించె వేడ్కన
చ్చటనొకమాసమాత్రముని ♦జపిరియశిష్య గణంబుతోఁడుతం।
బటుమతియైనసంయమిన్న ♦పాలుఁడుశంకరుఁడార్యవంద్యుఁడై॥
గీ॥ భక్తులును బాంచరాత్రులు ♦ భాగవతులు। వైష్ణవులుఁ గర్మ
హీనులు ♦ వైఘనసులు। నసఁగనాఱుతెఱంగుల ♦ నలరువైష్ణ।
వులపుడే తెంచి యయ్యతి ♦ పులగనిరంత ॥ ౧౪౯
గీ॥ వారలంగని యయ్యతి ♦వర్యుఁడపుడు। మీదగుమతంపు లక్షణ♦
మేదొ చెప్పుఁ। డనుచునడుగఁగభక్తుల ♦ య్యతివరువకు। మొ్రి
క్కి పలుకంగఁ దొడఁగిరి ♦ ముందుగనిటు॥ ౧౫౦
మ॥ జగదీశుండగు వాసుదేవుఁడొకఁడే ♦ సర్వజ్ఞుఁడాతండెయో।
ప్పుగరామాద్యవతారధారియయియో♦ప్పుందానజుండైయునుం
దగమూఢాగుర్యిలమైనయెల్లరము నుం ♦ దత్సేవఁగావించుచో।
నొగి నయ్యాశుసలోకతం గనెద మా ♦ ర్యల్క్ష్మిరలాలింపుఁడీ॥
కం॥ అనికౌండిన్య మునీంద్రుఁడు । వినిపింపఁగ నెల్లరమును♦వినితగ
ననిశం। బునవంతుఁడా విభునిసే। వనమున నిరతింగనెదము ♦
వసుధాస్థలిలో॥ ౧౫౨
కం॥ నిర్మమివర! యాచారము । కర్మజ్ఞానభిధద్వివిధ ♦ గతిఁగ్రాలు
సిలం। గర్మతులు విష్ణుగుప్తసు। శర్మాదులగుదురు; విష్ణు ♦ శర్మా
దులమై ॥ ౧౫౩
గీ॥ మేము జ్ఞానులమై యుట ♦ నేముతమున । నుందుమన వినిమీ
జ్ఞాన ♦ మందలివిధ। మెట్టిదియొ తెల్పుఁడ నిమవ్క ♦ రీశుఁ
డడుగ। విష్ణుశర్మ యిటులఁబల్కె ♦ వినయమెసఁగ॥
చం॥ "వఱలుఁ గరంబనంతభగ ♦ వత్పదపాద సరోజమేసదా।
శరణముగా" నటంచునని ♦ శంబును మానమునూనుటేయతీ ।
శ్వర! యగు జ్ఞానమై, జగతి♦స్వాంతమునంగనఁగాఁ దృణాదిసం।
చరణము నారమాధవు ఘ♦నంబగు నానతిలేమిఁగామిచే।౧౫౪
చం॥ అనియెదు విష్ణుశర్మఁగని♦యార్యపదుండిటుపల్కె;జుర్యుఁడా
జననముచేత శూద్రుఁడు; ద్వి♦జన్ముఁడుఁ గర్మముచేత;నెష్ఠసం

ధ్యనుగొలువన్వతెన్మనుజుఁ ♦ డట్లొనరింపమిఁబ్రత్యవాయియౌ
నవఘుఁడు ప్రాతరాదికము ♦ లౌసమయంబుల వహ్నివేల్వనౌ॥

గీ॥ అట్టులొనరించు విజ్ఞుఁడై ♦ నట్టి బ్రాహ్మ। ణుండఖిల ధర్మము
లనుగ ♦ నునని వేద। వచనములు నిత్యమును గర్మ ♦ నిచయ
ముఁదగఁ। బొగడుచుండుఁగదా వైష్ణ ♦ వగణవర్య!॥ ౧౫౭

ఉ॥ కావున నెల్లరు న్నకల ♦ కాలముల న్నిగమోక్తమైన క।
ర్మావళిఁ జేయఁగావలయు ♦ నవ్విధిఁగర్మములం దొలంగుచో।
వేవెతలన్వహింత్రినుచు ♦ విద్వరుఁడౌ మనునన్న; జీవితుం
డై విడుఁగర్మరాజి నెవఁ ♦ డందెడునాతఁడు నారకార్తులన్॥ ౧౫౮

గీ॥ స్నానదేవార్చనాది క ♦ మైన యట్టి। కర్మమనిశంబె సంగును ♦
నిర్మములగు। యతులకైనను; బ్రాహ్మ్య వి ♦ చ్యుతులగుచుని।
ల నిటు మీరుంట యెంతకా ♦ లంబునుండి॥ ౧౫౯

చం॥ అనియమిశేఖరుండడుగ ♦ నాతఁడు పల్కెడు 'నాకుపప్తముం
డునరుఁడు నన్నుఁబోలిన య ♦ టుల్తగెనించుక వానితండ్రి క।
ర్మనిరతుఁడంచు బాల్యమున ♦ మస్కరిశేఖర!వింటి'నంచునం।
తనెయతి నేత'యేగు ముద్రి ♦ తంబుగదూరముగా'గనంచనెౕ॥

చం॥ అనవుడు విష్ణుశర్మ విపు ♦ లార్తిని బొందిసబంధుఁడౌచుఖ।
క్తిని యతినేతకంతటనొ ♦ గి౦బ్రణతింబొనరించిదేవ! న।
న్ను నుక్షమియింపుమంచనఘ ♦ నుండగు నార్యపదుండు తన్ను జే
రిన యతనిందయన్బధవ ♦ రేణ్యులశిష్యులఁగాంచి యిట్లనుౕ॥

కం॥ ఓ యాశ్రివాగుర్వులార! ధ। యాయుతులయిమీరువీరి ♦ నధిక
రయమునం। బ్రాయశ్చిత్త విశుద్ధులఁ। జేయుఁడు బ్రాహ్మణ్య
సిద్ధి ♦ సెలఁగననుచనౕ॥ ౧౬౨

శా॥ ఆయంతేవ సదగుర్వులున్గురునిదా ♦ నానందలందాల్చివే।
పాయశ్చిత్తమునుంగురాక్తగతిఁదీ ♦ ర్పన్ధానసంశుద్ధులై।
యామోగీంద్రునిఁజేరివారు'గురువ ♦ ర్యా! మీదయన్బుద్ధిమా।
కామెన్ముక్తిమెటానొతెల్పుఁ'డనయ ♦ త్యగ్ర్యుండు తానిట్లనుౕ॥

పంచాయతన పూజ నాచార్యుఁ డుపదేశించి యనేకులఁ జక్కఁబఱచుట.

మ॥ క్షితిగౌరీ గణపత్యహస్కరశివ ♦ శ్రీశుద్ధవిష్ణ్వాచారదే।
వతలై క్రాలెడ రేవురుండదురు సే ♦ వానక్తులౌ విజ్ఞులం।
చితకర్మంబులఁ గామ్యహీనులయి వా ♦ సింబాల్చి బ్రహ్మార్పణా।
వ్రితులై సంతతముం బొనర్చెదరు ధీ ♦ రస్వాంతులౌచుండగన్
సీ॥ ఇటు నిత్యకర్మంబు ♦ నిల నొనర్చినయెడ; నిర్మలమై క్రాలు ♦
నెమ్మనంబు। మనము నిర్మలమౌచుఁ ♦ దనరిన యెడజీవ; శివ
విభేదాభావ ♦ ము వెలయునొగి। జీవశివైక్యంబు ♦ సిద్ధించు
నేనియు; నాజ్ఞానవినివృత్తి ♦ యగును జుండు। అజ్ఞానవినివృత్తి
యేజ్ఞానహేతువౌ; లింగదేహము దాన ♦ భంగముఁగను।
గీ॥ లింగదేహంబు భంగంబు ♦ నుంగను నెడ। నొదవు మోక్షంబు
గాని వేఱొండుగతి నె। నఁగదనుచు భూరికరుణ యె ♦ సంగ
నిట్లు। నిర్మమి వచింప వినివిష్ణు ♦ శర్మయంత। ౧౬౪
ఉ॥ అంచితభక్తి నాతఁడొగి ♦ నయ్యతినేతకు వందనాళిఁగా।
వించి గురుండలంచుచును ♦ వేదసమీరితకృత్యమున్నుహ్యా।
త్నంచయయుక్తుఁడౌచుఁ దగ ♦ సల్పుచు స్మార్తసుకృత్యసక్తుఁడై।
పంచసమర్చనంబును స ♦ బాంధవుఁడై కడుఁ దా నొనర్చుచున్॥
గీ॥ స్నానముం దగఁ జేసి మృ ♦ త్స్నను సదూర్ధ్వ। పుండ్రమును; భూ
తిఁ జందనం ♦ బున ద్రిపుండ్రి। ముసొనరించుచు సత్కర్మ ♦
ముల ఫలేచ్ఛ। విడిచి బ్రహ్మార్పణముగఁగా ♦ వించుచుండె॥
గీ॥ ఇట్లు వారల నమ్మస్క ♦ రీశ్వరుండు। తనకు వశులుగఁ జేయ
నం ♦ తనొగి బ్రహ్మ। గుప్తముఖులేగు దెంచి మి ♦ క్కుటపు
భక్తి। నయ్యతీంద్రున కెఱఁగియు ♦ ట్లనిరి తారు॥ ౧౬౫
కం॥ నిర్మమిచయవర! మేమును। గర్మము నొవరించుచును ద ♦ గ
న్బ్రహ్మపరం। బర్మిలిఁ గావించుచు ఘన। శర్మము నవసించెదమిట
♦ సారెపున్నలమై॥ ౧౬౬
చం॥ అవపుడు వారిఁ గాంచి యిటు ♦ లార్యపదుండను నింతసుండిపా।
వనమతులౌచుఁ బంచసుస ♦ పర్య నొనర్చుచుఁ దాన భేదవా।

ననునొగిపీడిమీరలు వె ♦ సన్న్వపరాత్మవిబోధస్థూలమా ।
తనువుముబాసిచేరెదరు ♦ తథ్యనిఁజిద్ఘనునీశునద్వయుఁ ౧౭౦॥

కం॥ ఘనుఁడార్యపాదుఁడాదర। మునవిటులనబ్రహ్మగుప్త♦ ముఖ్యు
లు విని భ । క్తినిధత్పదంబులకు మ్రొ। క్కినెగడిరత్వయ
పరతన ♦ కిల్బిషమతులై ॥ ౧౭౧॥

ఆ॥ వె॥ అంత విప్రదేవుఁ♦డనియెదుభాగవ । తుండొకండు వేగ ♦
దండివర్యుఁ। జేరి మ్రొక్కి యిటువ ♦ చించె సంయమివర్య !
వినుము మామతంపు ♦ విధమునను చు ॥ ౧౭౨

సీ॥ ఎల్లవేదములందు ♦ నెల్లతీర్థములందు; నెట్టిఫలమొసందునట్టిఫల
ము । మనుజుఁడందునుజనా ♦ ర్దనునినుతించుచో; ననునిది
మొదలుగాఁ♦దనరునుడులు। నెగడుటచేనహా♦ర్నిశమును హారి కీ
ర్తనమునవాసక్తిఁద♦నరుచు శంఖ। చక్రాది సచ్చిహ్న ♦ చయ
చిహ్నతుండనై; ధృతవిమలోర్ధ్వపుం ♦ డ్రితతి నగుచు।

ఆ॥ వె॥ నిటవసింతు మోక్ష ♦ మొసఁగు నాదగుకేల । దనుచు
నాతఁడిట్టు ♦ లాడ వినియ।తిపరుఁడంత విప్ర ♦ దేవుని గనుఁజెచి
యిక్కరణిఁగరముయుక్తి ♦ వఱలఁబలికె । ౧౭౩

కం॥ చక్రాదిచిహ్నధారణ। మక్రమమగు నరుల కనుచు ♦ నఖిల
శ్రుతులం। దీక్రమముగఁ దన్నిందో।పక్రమ మొసఁగుటను జిహ్న
పాళితగనిదా॥ ౧౭౪

ఉ॥ ఇంతయొకాకయాభగవ ♦ దీడ్యసుమూర్తిరహించుఁజుమ్మితా।
నెంతయు నాల్గురీతులుగ ♦ నేకపరాంబరరూపయాచువా।
శ్వాంతయుగానవాప్యయును♦ నైరహియించెదునాద్యవానిలో
నెంతయునా"యతో"ఇతిము♦ఖేద్యతరశ్రుతులిందుమానముల్

గీ॥ రెండవదికూడనట్టిదై ♦ యుండితనరు। సర్వలోకాత్మక యనంగ
నిర్వికంక। మతిని నావిష్ణుచిహ్న సం ♦ ధృతిని వేగఁ। జేసికొను
ముసమర్థతఁ జెంగదేని॥ ౧౭౫

గీ॥ తేనిమెడఁ దప్తమహానొక ♦ దానిచేత। నైనగాటంబుగా నొగి ♦
నంఘ్రిముద్ర। గాశితముగాఁకమేని సం ♦ కనమొనద్ర। వైష్ణ

వలెఁ జెందెదవు మేనిఁ♦ బాసిదాన॥ ౧౭౭
సీ॥ మత్స్యముఖమూర్తులెల్లర♦మహాపతికను। మూఁడవదియైన మూర్తిసు ♦ మ్ము తగఁదప్తలోహమయి తత్సుమూర్తుల ♦ దేహమం॥ తమ్మునర్పుము శంఖాది♦కమ్ములేల? ॥ ౧౭౮
కం॥ శ్రీహరియట్టులనీవును। లోహములగు చక్రముఖము ♦ లందాల్పుమునీ। కౌహరిత దానవెస; సో। త్సాహమనస్కుండవయి యె ♦ సంగెదవెపుడున్॥ ౧౭౯
సీ॥ నాల్గవదిగాఁగ హరికి నె ♦ న్నంగఁబడును। భాసనెసఁగు శిలామయా ♦ ర్చాసుమూర్తి। దానిమేని నొగింజిహ్వ ♦ తంబొవర్చి। కొనుము మూఢుఁడ, దానము ♦ క్తినిగ నెదవు॥
గీ॥ ఇట్టిపాషండమతివేద♦హించి విధివి। హితమయిన స్వీయకర్మసం ♦ తతినొనర్చి। తత్ఫలంబును వేగఁ బ♦రాత్పరునకుఁ। దగ సమర్పింపుమిదియొక్క ♦ త్యంబుజగతి॥ ౧౮౧
గీ॥ దానశుద్ధుండవగుచున ♦ ద్వైతనిరతుఁ। డైన గురునంతఁ జేరుమీ♦యమ్మహాత్ము। సదుపదేశంబునను విన ♦ ష్టస్వకర్ము। పాశుఁడవయిఁవిముక్తిని ♦ బడయఁగలవు॥ ౧౮౨
ఉ॥ ఒందుతెఱంగు ముక్తిఁగన ♦ నుండదటంచు వచించు వేదమే। దండిగఁగాన బోధఁగన ♦ ధారుణి మోక్షముఁగోరుశుద్ధచి। త్తుండగు మర్త్యసత్తముఁడు ♦ తోరపుయత్నమొనర్పఁగావలెం। బండినదా ప్రియత్నమున ♦ భవ్యవిముక్తి లభించునంతటన్॥
మ॥ అనియాదండివరుండు వల్కవిని తా ♦ నవ్విప్రదేవుండు భక్తిని నెన్నని నమస్కృతుల్సలిపి ♦ శక్తైన్యమ్మదంఘ్రిబ్జద। ర్శనలాభంబుయతీంద్ర! నాదు సుకృత ♦ వ్రాతంబునంగానధ। న్యునిఁగాఁ జేర్మినినన్నొనర్పుమనిదీనుండౌచుఁ బ్రార్థింపఁగన్॥
చం॥ యమివరుఁ డాతనింగురు ద ♦ యాకలితంబగుదృష్టిఁజూచియా స్యమునను శేఁతనవ్వొలయ ♦ నాడునిటుల్ద్విజ దేవ! యింకశీ ఘ్రముగనె చిహ్నముల్తొరఁగి ♦ కామ్యములన్విడి కర్మపాళిఁజే, యుముతగఖ్రిహ్మమైలినని♦ యూహఁదళంపుము మోక్షమబ్బెడిన్

కం॥ అనుచు యమీంద్రుఁడు దెల్పఁగ। ననఘమతిన్విప్రదేవుఁ ♦ డా
లించి వెస। న్ఘనభక్తినంతఁ బంచా । ర్చన పరుఁడును సద్వ
యార్థ ♦ సక్తుఁడునయ్యెన్॥ ౧౮౬

సీ॥ అంతట శార్ఙ్గపా ♦ ణ్యభిధానుఁడగుమఱొ; కండిటులనియె
మ ♦ స్కరివరుఁగని। సారజ్ఞవర! "నమో ♦ నారాయణాయ"
య; నెడుమంత్రమును నేము ♦ నిరతముఁ దగ। జపియించుచు
ను శంఖ ♦ చక్రముఖ్యములైన; లక్ష్మీశులక్ష్మంబు ♦ లనుదనువునఁ।
దాల్చి సంసార బం ♦ ధమునుండి ముక్తుల; మై శాశ్వతంబయి ♦
యలరునదియు।

గీ॥ నిఖిలభూత ప్రతతికిని ♦ నిలయమగుచు। గురుసుఖదమును నైన
వై ♦ కుంఠమునొగిఁ। జేరెదము సుమ్మ వినుమిఁకఁ। జిహ్నధార
ణమునకుఁ గలట్టి సత్ప్రమా ♦ ణంబు నిపుడు॥ ౧౮౭

చం॥ చెలువుగఁ గంఠమందుఁ దుల ♦ సీనలినాక్షసుమాలికల్భుజం।
బులఁ దగ శంఖచక్రములుఁ ♦ బొల్పగునట్టి లలాటసీమయం।
దెలమిని నూర్ధ్వపుండ్రముర ♦ హించెదు నెవ్వని కాతఁడే యమీ।
ట్కులవర! వైష్ణవాగ్రణియ ♦ గున్ క్షితిఁ బూతఁగఁ జేయునాతఁడే॥

కం॥ అనెడు పురాణవచోబల। మునఁ దాల్తుము మేనఁ జిహ్న ♦ ముల
యతివర! మీ। రును నట్లొనర్చి మోక్షం। బును గనుఁడని
యతఁడన యతి ♦ పుండిటులనియెన్॥ ౧౮౯

సీ॥ ఓ శార్ఙ్గపాణిసీ ♦ కుచితంబుగాదిటు; పలుకఁగ నామ్నాయ ♦
మలరమినిటఁ। బరికింపఁగా "నత ♦ ప్తతనుఁడౌ నరుఁడు మో;
క్షమునందఁడను" శ్రుతి ♦ కలదటన్నఁ। గిట్టి మహానిష్ఠ ♦ కృచ్ఛ్ర
తపోముఖ్య; మానిజ కర్మంబు ♦ గాని యీశ్వ। రధ్యాసఁగాని
తి ♦ రంబుగఁ జేయక, కనఁ జాలఁడు విముక్తి ♦ మనుజుఁడంచు।

గీ॥ దానికర్థమగుంగాని ♦ తప్తచిహ్న। ధారణము కార్యమని కాదు ♦
తథ్యము గను। గానఁ జిహ్నంబులను దాల్పఁ ♦ గాఁ దగదిల।
మోక్షముం గోరునట్టి స ♦ త్పూరుషులకు॥ ౧౯౦

కం॥ "కనుబ్రహ్మంబు నెఱింగిన। మనుజుండె విముక్తినెందు" ◆
మహితశ్రుతిఁ జే। సినెగడు బోధయె మోక్షం। బునకు న్హేతు
వయి నిరత ◆ మును శార్ఙ్గశయా!॥ ౧౯౧

కం॥ ఒగిఁ జేరుదురు సుకృతముల। ఱేఁగిన యెడ న్మానవులు ధ ◆
రిత్రికి ననువాక్య గతిం జేసి మఱొందుతె। అఁగునవ నగుంజుమ్మ
నంస ◆ రణమునరునకుఁ॥ ౧౯౨

గీ॥ కడుబృహన్నారదీయ ము ◆ ఖ్యంబులగు పు। రాణములఁ దప్త
చిహ్న ధా ◆ రణ నిషేధ। మగపడెదుఁ; జిహ్నధృతిని నే ◆
హారి సముండ! నగుదునను ట మనోరాజ్య ◆ మగు నిజముగ।

గీ॥ వినుమవని శూద్రుఁడు శిఖోప ◆ వీతముఖ్య। ములధరించిన
మాత్రి వి◆ప్రుండుగాని। యట్లుగాఁ దప్తశంఖచ ◆ క్రాదిచిహ్న।
ములఁ గొనినమాత్రి విష్ణుస ◆ ముండుగాఁడు॥ ౧౯౪

కం॥ బ్రహ్మాత్మ బోధమున నే। బ్రహ్మప్రాప్తి యగున నెడు ◆ ప్రా
మాణ్యమునన్। "బ్రహ్మాహమస్మి" యనుచిటు। బ్రాహ్మణ!
చింతింపు మెపుడు ◆ భావమునందున్॥ ౧౯౫

కం॥ అనవరత బ్రహ్మవిభా। వనఁ జేసి నశించు భేద ◆ వాసన వెసనం।
తన శార్ఙ్గపాణి! జీవుఁడె। తనరుం జుమ్ము శివుఁడగుచుఁ ◆ దథ్య
ముగాఁగన్॥ ౧౯౬

గీ॥ అనిశము "శివోహమస్మి" యం◆ చనుకొనియెడు। మనుజు నెవ్వ
నినైనఁ జే◆ర్మిని శివుండు। వేగఁ దనతోడఁ దాదాత్మ్య ◆ భాగిఁ
గాఁగఁ। జేయునని శివగీతలఁ◆ జెప్పఁబడియె॥ ౧౯౭

సీ॥ అనుచిట్లు పలుకు సం ◆ యమివర్యునకు శార్ఙ్గ; పాణివిప్రాణామ
ము◆ల్భక్తిఁ జేసి। పలుకునిట్టులయతి◆ప్రవర! ధన్యుఁడనైతి; దివ్యమౌ
భవదుప◆దేశమునను నద్వైత నిష్ఠుఁడ◆నయ్యెద నిప్పుడు; నాపుడు
ముక్తుఁడ◆నై వెలసెద। వటులేని యనుచు సం ◆ యమిసార్వభౌ
ముండు; పలికె నాతనిఁ గూర్చి◆పరమకరుణ।

గీ॥ నతఁడు స్మార్తసదాచార ◆ రతుఁడుఁ బంచె। యజ్ఞకరుఁడును।

బంచార్చి నానురక్తుఁ। డునయియంత స్వదేశీయ ♦ జనుల నెల్ల।
భాసురాద్వైతనిరతులఁ ♦ జేసె నట్లు॥ ౧౯౮
సీ॥ అంత మాధవనామకుం ♦ డైన వైష్ణ। వుండొకఁడు సంయమీం
ద్రుని ♦ దండకరుగు। దెంచి సాష్టాంగనతినిగా ♦ వించి తనదు। మత
పుఁదెలుఁగునిటుల వచిం ♦ పం దొడంగె॥ ౧౯౯
ఉ॥ శ్రీగుగఁద ప్రశంఖముఖ ♦ పాళులఁ దాల్చి నమర్త్యుఁడందుఁదా।
వేగమె విష్ణులోకమును ♦ విష్ణుని దాకృపనంచుఁ బాంచరా।
త్రాగమమందుఁ జెప్పఁబడె ♦ నట్టిప్రమాణము తావకోక్తిచేఁ।
దాఁగనె నాశమిత్తతి య ♦ థార్థముగా యమివర్య! నావుడున్॥
మ॥ యమివర్యుండిటు పల్కు నాగమశిఖో ♦ క్తాచారమానందగుం।
జమియామ్నాయ వచోనుకూల్యమునసం ♦ చున్వేద వాక్యానుకూ।
ల్యము లేకుండిన నానరాదని యుఁదె ♦ ల్లం బాగతింబోక్రమ।
య్యె మహోచ్చంబుగఁగాన వేదవిహితం ♦ బేయాచరింపన్వలెన్
సీ॥ సంతతమతీంద్రియార్థ వి ♦ జ్ఞానమునఁబ్ర। మాణమై యొప్పునట్టి
దా ♦ మ్నాయ మొకద। శ్రుతిసదాచారమే మను ♦ జులకు నానఁ।
జెల్లుఁ దగదాగమాచార ♦ ముల్లఁగనిల॥ ౨౦౨
కం॥ ఎట వేదవిరుద్ధంబగు। నటమానమొకప్పుడైన ♦ నలరదుగానం
గుటిలంపుఁదెన్ను విడుమం। తట బ్రాహ్మణ్యాప్తికై యొ ♦ న
ర్పు నిజకృతిన్॥ ౨౦౩
కం॥ దానన్వృద్ధుఁడవై సు। జ్ఞానముఁ బడసెదవు దానఁ ♦ గలిగెడు
నీకు। న్వైనిశ్రేయస, మొండొక। దానం గలుగదు విముక్తి ♦ తథ్య
మిదిసుమా॥ ౨౦౪
ఉ॥ ఈవిషయంబునం గల శ్రు ♦ తీరితము న్వినుమీవు సర్వభూ।
తావళియందు నాత్మనన ♦ యంబును నట్టులె యాత్మనందు భూ।
తావళిఁగాంచుచున్మనుజుఁ ♦ డందుఁ బరంబగు బ్రహ్మముం ద్దరి।
త్రీవిబుధుండు వేఁబోకగ ♦ తింగనఁ జాలఁడు మాధవాభిధా!॥
గీ॥ కావఁబాషండ చిహ్నాళిఁ ♦ గడునొగివిడి। మోక్షసంసిద్ధికై జను
నా ♦ వృగసదద్వై। యావిరతనిష్ఠతాసము ♦ పార్జనంబుఁ। జేయు

యత్నింపుమింక వి♦శేషముగను॥ ౨౦౬

చం॥ అనుచు యమీంద్రుఁడాడఁగర♦యంబున మాధవనాముఁడంతఁ
దిన దగు వేడ్కచే స్వపర ♦ దేశకులస్థులతోడ నద్వయ। [జెం
త్వనిరతినూని సాంధ్యనతి ♦ వహ్నిసమర్చన ముఖ్యకర్మపా।
ళిని బొనరించుచుంగనె ల ♦ లిన్యమివర్యు కృపన్విశుద్ధుఁడై॥

వైఖానసమతాచార్య బోధవలనఁ జిక్కఁబడుట.

ఆ॥ వె॥ అంత వ్యాసదాసుఁ♦డనెడు వైఖానస। మతగురుండొకండు ♦ మస్కరీంద్రు। చెంత కరుగు దెంచి ♦ యెంతయురుపతోడ। నిట్లు పలికె సంయ ♦ మీంద్రుగుఱిచి ॥ ౨౦౭

కం॥ ఓ యతి! నాదగుమతమును। నాయజుఁడును మరలుపంగ♦
నసమర్థుఁడు నా। రాయణుఁడే పరదైవం। బైయనిశము నామ
నంబు ♦ నందుండుటచేన్ ॥ ౨౦౯

కం॥ కవ"తద్విష్ణోఃపరమం। పద" మిత్యాది శ్రుతిని వి ♦ భాస్వ
ల్లక్ష్మీ। ట్పదపువరిష్ఠత్వమె కో। విదవర! చెప్పంగఁబడియె♦
విశ్రుతరీతిన్ ॥ ౨౧౦

గీ॥ బ్రహ్మయును రుద్రుఁడుజని నా ♦ రాయణువల। న నేకనిరటం
చుఁ దెలుపు నా ♦ మ్నాయమహితః। వచనములఁ జేసిహరియె
స ♦ ర్వంబునకును। హేతువని తెల్లమౌనుయ♦ తీంద్ర! జగతి॥

కం॥ కావున నంతర్యామియు। నై విశ్వోత్పత్తివృద్ధి ♦ హానికృతి
చణుండై వెలయునట్టి మాధవు। నే విడువక కొల్వవలయు ♦
నెపుడు వరునకున్ ॥ ౨౧౨

గీ॥ అట్టి భక్తున కర్హమై ♦ నట్టిలక్షణంబు వైఖానసమతంబు ♦
నఁ దెలుపఁబడె। విపులముగ; శంఖచక్రప ♦ విత్రతనుతయు
ను ధృతస దూర్ధ్వపుండ్రత ♦ యును నటంచు ॥ ౨౧౩

చం॥ అనుచిటులాతఁడాడవిని ♦ యార్యపదుండువచించునిట్లు పా।
లన మొనరించువాఁడు కమ♦ల ప్రభవుండగుఁగాక విష్ణుఁడై।
ననునగుఁగాక యెవ్వరయి ♦ నం గలహంబిటనేల? తత్త్వబో
ధనె ధృవమాపదంబమరుఁ♦ దామతియొక్కటఁగల్గ దెప్పుడున్।

గీ॥ విష్ణుభక్తుండవగుచో న ♦ విరతము పలు। పు మిలఁదత్ప్రీతికొఱ
కుఁ గ♦ ర్మముఁదగుగతిఁ। గాని త ప్తరథాంగశం♦ఖముఖచిహ్న।
ధారణంబు నొవర్పంగఁ♦దగదునీకు ॥ ౨౧౪

మ॥ హరికిన్భక్తుఁడవౌచు నీవెసఁగుచో ♦ నశ్రాంతముంగర్మమా।
హరి సంప్రీతికినై రొయివర్పుమ యన♦ ర్హంబౌఁజుమీ తప్త శం
ఖరథాంగాదికచిహ్న ధారణము మా ♦ నంబెన్నఁగాలేమి భా।
స్వరవేదోక్తివిరుద్ధమాగమమిలం♦ బ్రామాణ్యముంగాంచమిన్॥

గీ॥ ఆగమాచార సక్తుఁడ♦వయ్యెదేనిఁ। గలుగు విప్రత్వమున కెభం♦
గము నిజముగ। ననుచు యమివర్యుఁడు వచింప ♦ నాలకించి।
వ్యాసదాసుఁడు మరలఁదాఁ♦బలికెనిట్లు॥ ౨౧౬

ఆ॥ వె॥ ఓయమీంద్ర! పూర్వ ♦ యుగమునఁ బంచము। ద్రావి
ముద్రితుఁడయి♦తనరె ధరణిఁ। గరముఁ బరుఁడు యోగి♦వరుఁడు
దత్త్రాత్రేయుఁ। డనుచువిజ్ఞులాడ♦వినమె మనము॥ ౨౧౭

ఉ॥ కాన ముముక్షులౌబుధులు ♦ గైకొని నట్టితెఱంగు నేనరు।
ల్పానవలెంజుమీ మఱియు ♦ భూరిగతిన్విననౌఁ బురాణసం।
తానమునందుఁ జక్రముఖ ♦ ధారణ మట్లులఁగానిచోనగు
న్హానిరొ వైష్ణవత్వమున ♦ కల్లగుటన్హరిచిహ్నమూననౌ॥

చం॥ అనవుడు సంయమి ప్రవరుఁ ♦ డాతనితోననునిట్లులోయి! నో।
మనఁదగు నీవివేకమిల ♦ నవ్భకులేనియఁదత్త్వదర్శి; యో।
గినిచయమాన్యుఁడున్మహాత ♦ భేదుఁడునై తగుదత్తయోగికం।
కనమున సుప్రయోజనము ♦ కల్గునొ కల్గదొగుర్తెఱుంగఁగన్॥

కం॥ పుడమిన్మను దత్తాత్రే। యుఁడు ముద్రాంకితతనుఁడయి ♦
యుండెననుచు మర్త్యుఁడెవండుఁ జెప్పవినమొ। న్నఁడుఁగావున
మూషమా ము ♦ నంబును విడుమా॥ ౨౨౦

కం॥ వినఁబడుఁ బురాణతతియం। దునఁజిహ్నపుధారణంబు ♦ తోరం
బుగఁగా। వునవదె షూకనిశము మహి। ఘనతరవిధియంచుఁ
బల్కుఁ ♦ గాఁదగదుసుమా॥ ౨౨౧

మ॥ ధరఁబ్రహ్లాదునకున్ విభీషణునకు ♦ న్దంతావళస్వామికి।

స్సరయుంబొగతి బాలుఁడొ ధ్రువునకు ♦ స్వామిూరికిన్ ద్రౌపదీ
తరుణీశేఖరకున్ వ్రజౌకసులకుం ♦ దథ్యంబుగానోయి మో।
వ్వరుచక్రాంకనముం బొనర్చిరి విభా ♦ స్వద్వైష్ణవత్వాప్తికై॥

మ॥ శానన్నివొగినిట్టి మూఢమతిని ♦ ఖండించి పాషండచి।
హ్నానీకంబుఁ బరిత్యజింపుమిఁక బ్రీ ♦ హ్మాంబైతినంచెప్పు డెం।
దావన్నావనముం బొనర్చికొనుమా ♦ దానన్సుఖంబొప్పఁగా।
వేనిర్వాణపదంబుఁగూర్చి చనుమా ♦ విద్వద్గణేడ్యుండవై॥

సీ॥ అటుగాక నీకవ ♦ శ్యము చిహ్నములఁదాల్పఁ; వలసినమొదఁ
చెక్క ♦ ళులఁగళమున। శేషునిచేతఁబ ♦ క్షిపతివరునిచేత; శంక।
సుంతయులేక ♦ యంకనమ్మఁ। గావించికొనుమయ్య ♦ కర్ణేంద్రి
యప్రథా; నమగునట్టి భుజద్వ ♦ యముఁదగుగతి। జ్ఞానేంద్రియ
సమీప ♦ గతమూకపోలద్వి; తయమునుకటు చిహ్ని ♦ తమ్ము
గునకఁ।

గీ॥ బశువునుంబోలెనీవు వి ♦ బంధనుండ। వైచరింపంగ నర్హుఁడ ♦
వగుదువనుమి। యిట్టినిజకర్మహీనుఁడై ♦ నట్టి వైష్ణ। వునకు దు
గూలునుసితపటం ♦ బుల ధరణమె॥ ౨౧౫

కం॥ అనుచిటుయమివర్యుఁడువ। ల్కినవిని యాతండువేగఁ ♦ గేల్మో
యివిమోడ్చి నితాంతభక్తితోనిటు। లనువయ్యమివరునిఁ గుఱి
చి ♦ యపుడా ర్తిమెయిన్॥ ౨౧౬

శా॥ స్వామీ! మీకృపచేవివేకమొదవె ♦ న్ఙక్రాదిచిహ్నంబులు। న్నే
మేనన్వహియింపలేదుమును మ ♦ న్నింపుడు లక్ష్మంబులం।
దామున్నొజ్జవహించెనంచు వినియే ♦ తదీతినున్నాఁడన।
న్నేమాన్యాద్వయనిష్ఠఁజేయఁగమిము ♦ న్నేమాఱుప్రార్థించెదన్।

మ॥ అనుచున్విన్నతముంబొర్చుచునుసా ♦ ష్టాంగంబుగా మ్రొక్కి మ్రో।
లనుగేలుంగవమోడ్చి భక్తిఁదలద్రా ♦ లంగ్రాలు నావ్యాసదా।
సునివీక్షించి కృపాబ్ధియై తగుయతీ ♦ శుండానవాబ్జంబునం।
దునఁ లేనవ్వలరంగఁ బల్కెవిబుధ ♦ స్తుత్యంబుగాఁ దానిటుల్॥

గీ॥ వ్యాసదాస! వచింతునా ♦ యాసరహిత। మాతెలుంగున మోక్షం

బు నందువిధము। సావధానమనస్కుండ వైవినుమిఁక। సర్వ
వేదాంత సారమా నుర్విని దియె॥ ౨౨౯

సీ॥ అరయ సంసారిఁగాను బ్రహ్మంబ నేను। ముక్తుఁడనటంచు భావ
న మునొనరించు। కొనుమనిశమట్టివిధినశ క్తుఁడవగు నెడ। వా
కొనుచునుండు మెప్పుడునీ వాక్యమెతగ॥ ౨౩౦

సీ॥ ఇట్టుల భ్యాసవశమున నీమణిత్రి। కంబుద్వంద్వాళినూర్మిమ
ట్కమును విడిచి। సత్యుఁబరమాత్మనెఱిఁగి మో తుంబుఁగ
నెదు। గాని వేఱొండు తెఱఁగునఁ గావలేవు। ౨౩౧

గీ॥ యమివరుండిట్లు బోధింప వ్యాసదాసుఁ। డేనుధన్యుఁడననివచి
యించుచు దృఢ। గతిని "బ్రహ్మేవా" మనెడు వా క్యమె
తలఁచుచుఁ। జనియెనిజభృత్యయుక్తుఁడై సదనమునకు॥ ౨౩౨

ఆ॥ వె॥ అంతనామతీర్థుఁ డనువైష్ణవుఁడుకర్మ। హీనుఁడొక్కఁడయ్యు
తీంద్రు చెంత। కేగుదెంచి సంయ మీశ్వర। నామతం। బును
వినుండటంచు ననియెనిట్లు॥ ౨౩౩

శా॥ "సర్వంవిష్ణుమయం జగత్తు" నెడుభా స్వద్వాక్యసంపత్తినీ।
యుర్విం దీనిని ద్రోయ శేషునకుఁగా దూహింపఁగా నొజ్జయో।
సర్వేశాన! మదీయశిష్యునొగియు న్మత్పాదకంజాతము।
న్నిర్వేదంబును బాపిచేర్చుమనియెం తే వేడ్కఁ బ్రార్థించుఁదా॥ ౨౩౪

కం॥ గురుఁడిట్లు వేడ జగదీ। శ్వరుఁడట్లె యొనర్పుఁగాన జనివెండి
యునీ। ధరనాకుంగలుగదు, యతి। వర! జీవన్ముక్తుఁడనయి
వఱలెద నెపుడున్॥ ౨౩౫

సీ॥ ఇట్లు వేమోక్షరతులగు నీరుఁ గర్మ। ములఁదొరఁగి సర్వమ
యము నివి భుంబ రేశు। విష్ణునెదనూనుకొనునెడ వెసవిముక్తి
నందెదరు నిక్కువంబుగా యమివరేణ్య! ॥ ౨౩౬

చం॥ అనవుడు వానిఁగాంచియిటు లార్యపదుండువచించు;నీమతం।
బు నిజముగా వచించితివి ముక్తుఁడ వేసుమి జీవితుండవ
య్యునునిలఁగర్మముందొరఁగి యొప్పుట,నింద్యమనింద్యముద్మ
నం। బునఁగన కే పిశాచమటు భూమిఁజరించెదులజ్జఁబాసియే।

సీ॥ కర్మమార్గంబు నా♦గను జ్ఞాన మార్గమ; నంగఁ దెన్నులు రెండె♦
సంగునవని। ఫలమునకై శ్రుతి♦ విహితసత్కర్మ; గణము
నొనర్చుట ♦కర్మపథము। వేదోక్త సత్కర్మ♦ వితతి నొనర్చి త;
త్ఫల సమర్పణమెప్పు ♦ బ్రహ్మమందె। చేయుటయే సుప్ర♦
సిద్ధమై క్రాలెడు; జ్ఞానమార్గంబనఁ ♦ గాఁదగుఁగడు।
గీ॥ రెండుపథములనుండి భ్ర♦ ష్టుండవగుట। నుర్వినిజముగ దండ
నీ ♦ యుండవైతి। ప్రకట కపటాకృతివిగాని ♦ యకుటిలమతి।
నెన్న శ్రీవిష్ణు భక్తుండ ♦ వీవుగావు॥ ౨౩౮

మ॥ అమలంబౌ నిజవర్ణ ధర్మమును బా♦ యం డెవ్వఁ డశ్రాంతము।
స్సమబుద్ధి స్స్వసుహృద్విపక్షజనప♦ క్షద్వంద్వమం దెవ్వఁడో।
ష్ఫా మహింసనొనర్పఁ డెవ్వఁ♦ డెవఁ డెప్పుం జౌర్యముం బూనఁడో।
దమియా నాస్థిత మానసుం డెహరిభ♦ క్తశ్రేష్ఠుఁ డౌ నిమ్మహిన్॥
గీ॥ చెలఁగెడు మదాజ్ఞలే శ్రుతి ♦ స్మృతులు వాని। మీఱియెవఁడు
చరించు భూ ♦ మిని మదాజ్ఞఁ। ద్రోహియువాఁడగు? నతఁడె వి♦
ద్రోహి నాకు। వైష్ణవుఁడతండు కాఁడు మ ♦ ద్భక్తుఁడయ్యు॥
గీ॥ చెలఁగెడు మదాజ్ఞలే శ్రుతి ♦ స్మృతులు వాని। మీఱియెవఁడు
చరించు భూ ♦ మిని మదాజ్ఞ। ద్రోహియువాఁడగు నతఁడు వి ♦
ద్రోహి నాకు। నరకముం బొందు నాతఁడ ♦ నారతంబు॥ ౨౪౧

కం॥ ఇత్యాదివచనములఁగ। ర్మత్యాగము విప్రునకు స♦మంజసమె య
గున్। క్షిత్యమరుఁడు కర్మంబును। నిత్యముఁ జేయంగవలెన ♦
నెడు నిగమోక్తిన్॥ ౨౪౨

శా॥ భూగీర్వాణుల కెన్నఁ డుండదిలనె ♦ ఘ్రుంజుమ్ము దేవాంతర।
త్యాగం బేనియు; "వహ్నిర్యే ద్విజాలకుం♦ దైవం" బటన్నట్టి వే।
దాగమోక్తిని జేసి; కావున నకా ♦ ర్యం బేయగుం గర్మసం।
త్యాగం బిమ్మహి బ్రహ్మచర్యముఖనా♦మాధ్యాశ్రమౌఘంబునన్॥
కం॥ విను సంధ్యాతిక్రమణం। బున నైన యఘంబు కృచ్ఛ్ర♦ములఁ
దొలఁగునుగా। వున నాకర్మత్యాగం। బునఁ దనరదిలం ద్విజ
త్వ♦ముజనావళికిన్॥ ౨౪౪

సీ॥ యతిసార్వభౌముఁడీ ♦ గతిఁబల్కఁగా విని; నామతీర్థుండు ప్ర
ణామశతము। చేతనయ్యమిని సం♦ప్రీతుని గాఁజేసి; ప్రాలెనెంత
యుఁ గర్మ ♦ శీలుఁడగుచుఁ। దమపక్షపువిఖండ ♦ నము నెల్ల
రుంగని; యట్లె నిష్కృతినిన ♦ ష్పట్టఁజేసి। భూతిత్రిపుండ్రస ♦
మేతులై పావనా; ద్వైతావలంబులై ♦ పూతులునయి।

గీ॥ వేదవిహిత సదాచార♦ సాదరమతు। లై సతతమయ్యతీంద్రుని♦
భాసమాన। దయకుఁ బాత్రతఁగాంచి మెం♦తయునుభక్తివిను
తిఁగావించి రార్యపాదునిఁ గరంబు॥ ౨౮౫

హైరణ్యగర్భ మతనిబర్హణము.

సీ॥ అంతట శంకర ♦ యతిసార్వభౌముఁడం; తేవసచ్చయముభ♦క్తి
మెయిఁ దన్నుఁ। గొలిచి రానటనుండి ♦ గుహాసముద్భవభూమి;
యైనసుబ్రహ్మణ్య ♦ మనెడు పుణ్య। భూమి నేను దివసం ♦ బు
లకుఁ జేరికుమార; ధారనాఁజనుధునిఁ ♦ దగనశిష్యుఁ।దగుచుఁ
గ్రుంకి సుభక్తి ♦ యలరఁగ శేషరూ;పియగు షడాస్యునో ♦
పికభజించి।

గీ॥ భవ్యకాషాయవసనస ♦ భాజితుండు। దండకరకల సత్కర♦ద్వ
యుఁడు భూతి।భూషితాఖిలతనుఁడునై♦పొలుపుమీఱె। నపరరు
ద్రునిఁబోలెఁ దా ♦ నటుఁగరంబు॥ ౨౮౬

మ॥ పలుదేశంబులనుండి విప్రతతి సు ♦ బ్రహ్మణ్యముం గూర్చివ।
చ్చిలసజ్జ్ఞానమహాధనుండయిన యా ♦ శ్రీశంకరాచార్యనా।
స్థలమందుంగని విస్మితాత్ములయి వి ♦ స్తారంపుభక్తిన్నమ।
స్సులఁగావించివచించి రత్తటియతీ ♦ శుంగూర్చి తారిగతిణా।

గీ॥ యమికులవరేణ్య! మేము బ్ర♦హ్మన్వయప్రభవులమగు విప్రు
లముమను ♦ ప్రముఖ విహిత। కర్మనక్తులము హిరణ్య ♦ గర్భ
సేవ। నాత్తహృచ్ఛుద్ధులమయి స్థై♦ర్యముఁగనితిమి॥ ౨౮౭

సీ॥ కడునెసంగె హిరణ్య ♦ గర్భుండు జగదాది; నాతఁడొక్కఁడె
భూత ♦ నేతయయ్యెఁ। దవిలియాద్యావాప్ర♦ థువుల రెంటిటి
ధరిఁ; యుంచె సంతతమా వి ♦ రించియొకఁడె। యట్టిబ్రహ్మను

వీడి ♦ హావిరాదికంబునే; దేవుని కొఱకు వి ♦ ధింతు మింక! నను
నివి మొదలగు ♦ మనుబలంబున జేసి; యఖిలంబునకుఁ గర్త ♦
యజ్ఞభవుఁడె!

గీ॥ పాలకుఁడు నాతఁడే మహా ♦ ప్రళయమును న। తండె కావిం
చు సర్వోత్త ♦ ముండతండె! రూఢి సర్వాధికావంద ♦ రూపుఁ
డాతఁ। డేయగు నటంచుఁ బ్రామిన్క ♦ లెపుడుఁ బల్కు॥

ఉ॥ ఈసకలంబునా జగతి ♦ నెక్కుడు వేదుకతో సృజించితా।
నేసకలాత్మతంగదుర ♦ హించెదు నాతఁడెదానఁ జొచ్చియం।
చాసు "తదైక్షతే" తిముఖ ♦ రాధిక వేద శిఖోక్తిసంఘము।
ల్లాసముతో వచించెఁ బ్రబ ♦ లంబుగ నంతతము న్యతీశ్వరా!॥

కం॥ అతఁడె యొనర్చెదు లక్ష్మీ। పతినింబళు పతిని గూడ ♦ శా
హ్నుల నని న। ష్మృతులు వచించెదుఁ గాన జ। గతి శాతఁడె
యతివరేణ్యా! ♦ కారణతఁగనుణ॥ ౨౧౧

గీ॥ జ్ఞాన నిష్ఠులమును గర్మ ♦ సక్తులమును। గూర్చు కరక శ్రితులమున ♦
జార్చనపరు। లము నయిన మేము నిన్నుసం ♦ యమివరేణ్యుఁ।
గాంచి మిగులఁ గృతార్థతఁ ♦ గంటిమనఘ!॥ ౨౧౨

ఉ॥ ఐనను సంయమీంద్ర! వినుఁ ♦ డాదర మొప్పఁగ మానుడిన్లవం।
బైనఁ బ్రయోజనంబుఁ గన ♦ నద్వయ విద్యను; గల్గదంబురు।
ద్యోనికతంబున న్లయము ♦ నొందుచు జీవగణంబు దుఃఖదం।
బైన భవంబు మాటికిని ♦ నందు స్వకర్మము చేతఁ గావున న్॥ ౨౧౩

మ॥ సువిచారార్థ్య! విరించి కుక్షిఁ దగఁ జొ ♦ చ్చుం దాలయంబందుఁ బ్రా
ణివితానంబుల యంబునందు; విలయా ♦ నేహంబునన్మోక్షము।
బ్బువెసన్ బ్రహ్మవిదగ్ర్యుఁ డవ్విధిపదం ♦ బున్ముక్తుఁడై చేరుఁ బ్ర
హ్మవిదాప్నోతి పరమ్మటన్న నిగమ ♦ వ్యాహార మేమానమా

కం॥ కానందండముఁ గరకము। నూని నెగడు మస్కరిని చ ♦ యో
త్తంసులు న। ద్ధినిధులునయి వెలఁగుమీ। రానలువ జగంబుఁ
జేర ♦ నర్హులరుసుఁడీ॥ ౨౧౫

చం॥ అనవుడు వారలం గుఱిచి ♦ యార్యపదుండు వచించు బ్రహ్మము।

ఖ్య నిఖిల భూతముల్లనిని ♦ గాంచెడు నెవ్వనినుండి యట్టివా।
నిని ఘనబోధమై నెఱుఁగ ♦ నిత్యవిముక్తి లభించునంచువా।
కొనఁబడె సర్వవేదచయ ♦ కోటులచే నవని ష్ఠునంబుగన్।

గీ। కాన నెవ్వఁడు నెఱుకకుఁ ♦ గారణమయి వఱలు। వేదాంత వాక్య
శ్ర ♦ వణముఖంబు। ననిశము నొనర్పవలయు లక్ష్యంబుముక్తి।
యనఁ బడదుసుండు నిజముగ ♦ వినుఁడొకండు॥ ౨౯౭

గీ। కార్యమైయుండిన హిరణ్య ♦ గర్భునిభజి। యించుటను నిత్య
ముక్తి ల ♦ భింపదుసుఁడి। కాన మాధ్యంబుఁ దొరఁగియిం♦
క నొగిశుద్ధ। మైన యాత్మవిబోధంబు ♦ నందుఁడీరు॥ ౨౯౮

గీ। అనుచుయమివర్యుఁడు వచింప ♦ నాలకించి। వారలాత్మీయ చి
హ్నము♦ త్రైవళమవిడి। ప్రవిమలాత్మ విబోధత♦ త్పరులగుచును।
శిష్యులై కొలిరయ్యతి ♦ శ్రేష్ఠునకును॥ ౨౯౯

వహ్నిమతనిషూదనము.

గీ। అంతవహ్నిమతాసక్తు ♦ లగు సుహోత్రి। ముఖ్యులరుదెంచి
యయ్యతి ♦ ముఖ్యునకును। వందనంబులొనర్చి యా ♦ చంద
ముగను। బలికిరంతయు వినయ మొ ♦ ప్పంగఁదారు। ౩౦౦

సీ। సృష్టికంటెను బూర్వ ♦ దిష్టమందున వేల్పు; లకునెల్లనొక్క
పా ♦ వకుఁడె ప్రథముఁ। డై యొప్పినయ్యగ్ని ♦ వనుసరించి
జనించి; నట్టి సుపర్వుల ♦ యందు విష్ణుఁడుత్తముండమ్యె నా♦
హుతవహుండుయజమా; నునికొఱకై యజ్ఞ ♦ మునరయదుస।
నాజ్యాదికహవిస్సు ♦ ననురక్తిని గ్రహించి; చేర్చుతవిబుధరా♦
జినిగుణించి।

గీ। యనెడు నిగమవచోబలం ♦ బుననలుఁడె। సర్వకారణమగుట
ని♦జంబు మఱియు। నగ్నిద్విజాలకు వేల్పను♦ నట్టివాక్య। బలము
వంజేసి యతఁడె వి♦ ప్రులకు వేల్పు। ౩౦౧

గీ। జాతవేదుండు మిగులఁ బ్ర♦జ్వరిలినాఁడు। పాపపురుషునిద్రుంచి
కృ♦పంబశువుల। సుఖవసతి జీవనంబుఁ గూ ♦ ర్చుతటన్న।
శ్రుతి వచనమునఁ బాపహా ♦ రుండతండె। ౩౦౨

ఉ॥ కావున నెల్ల విప్రులుఁ ద ♦ గన్నతతంబును వీతిహోత్రసం।
సేవనముం బొనర్చుచుని ♦ షిద్ధము వేవిడి విస్ఫులింగవి।
ఖ్యావిలతావిహీన శక ♦ లాంచి తఘాలతలాఢ్యులైన చో।। గేవ
లమున్వి మోక్షమునొ ♦ గింగన నొదు రిలం ధ్రువంబుగాన్॥

చం॥ యతివర! మేము వేదనిచ ♦ యప్రతిపాదితుఁడౌటఁ జేసి యా।
హుతవహునే యనారతము ♦ నుత్కటభక్తిఁ దగ న్భజించితి।
వ్రతముల నైతి మీరు నీక ♦ నట్టులె యాతని భక్తిఁ గొల్చితి।
వ్రత వెసనందిము క్తిఁ గనుఁ ♦ డంచు వచింపయమీంద్రుఁ డిట్లనున్

చం॥ వినుఁడిపుడీర లెల్లరును ♦ వేల్పులలోన వముందు వహ్నియం।
చును బరముందు విష్ణువను ♦ చున్నరలెల్లరుఁ దద్యగాంతరం।
బున నెపుడుందురంచు శ్రుతి ♦ మూర్ధము వాకొను చుండ నెట్టుల।
య్యనలుఁడు సర్వహేతువగు ♦ నారసి చూడ జగంబులో పలన్?॥

ఉ॥ పావకుఁ డెల్ల వేల్పులకు ♦ భాగముఁ జైతగు కర్మ దైవతం।
బైవిలసిల్లుఁ గానికన ♦ నాద్యుఁడుగాఁడు; కృశాను హేతు వా।
క్యావళి సర్వభూతనిచ ♦ యాత్మ కృశాను పరంబగుం జుమీ।
కావున వహ్న్యధీనముగఁ ♦ గర్మ మొనర్చుచు విష్ణుఁ గొల్చుచున్

కం॥ శుద్ధాద్వయమం దెప్పుడు। బద్ధాదరులగుచు మీరు ♦ బ్రహ్మం
బును సం। శుద్ధయగు బుద్ధి నెఱుఁగుఁడు। సిద్ధంబగు దానముక్తి ♦
శీఘ్రమె మీకున్॥ ౨౬౭

గీ॥ యమివరుం డిట్టుల వచింప ♦ నాసుహోత్రి। ముఖ్యులాలించి
యయ్యతి ♦ పునకు భక్త్యు। పేతముగ మ్రొక్కి స్వీకృతా ♦ ద్వైత
నిష్ఠు। లై మిగుల ధన్యతఁ జెలంగి ♦ రంతనుండి॥ ౨౬౮

సౌ ర మ త దూ రీ క ర ణ ము.

గీ॥ అంతర క్తసుమాళిచే ♦ నలరిపూర్ణ। మండలాకార తిలకంబు ♦
మానుగఁ గొని। కరము రవిభక్తులాదివా ♦ కరముఖులపు। డ చటి
కరుదెంచి యతిపుఁ గు ♦ ఁడిచి యనిరిట్లు॥ ౨౬౯

చం॥ ధ్రువమగు మామతంబును య ♦ తిప్రవరా! వినుమీ సమస్తలో
కవితతికిన్ సుచక్షువయి ♦ క్రాలెడు భానుఁడె యన్న యట్టివే।

దవచన స్తత్ప్రమాణమునఁ ♦ దామరసోద్భవముఖ్యరూపుఁడై;
యవిరతముద్భవస్థితి ల♦ యంబులకారవికారణంబగున్॥

కం॥ వేదంబకృతన "నసా। వాదిత్యో బ్రహ్మ" యంచు ♦ యమికు
లవర! యా। మోదము రహింపఁగానని। భూదేవప్రతతి దండ♦
మున నెఱుఁగంగన్॥ ౨౭౦

గీ॥ కన "ఘృణిస్సూర్య ఆదిత్య" ♦ యనెడుమనువు। కలదు వేదము
నందాని ♦ ఘనులు రక్త। గంధమును ఫాలమునఁ బెట్టి ♦ కంధర
ములు। రక్తసుమమాలికలఁ దాల్చి ♦ భక్తి నెంత్రు॥ ౨౭౧

సీ॥ ధండివరా! తూర్పు ♦ కొండయందుదయించు; తరణిమండలముఁ
గొం ♦ దఱు సుహోతు। వగుబ్రహ్మరూపమం ♦ చుగణించి
భజియింత్రు; మఱికొంద ఱాకాశ ♦ మధ్యనిష్ఠుఁ। డౌరవిసంహార♦
కారణుండనుచు; సంహారబలమున ♦ జగదుపకృ। మణాకార
ణుండనౌ ♦ స్మరహరుఁగా నెంచి; కొలుచుచుందురుమఱి ♦ కొంత
ఱవని।

గీ॥ నస్తమయ భానుబింబంబు ♦ నఖిలపాల। కుండు జనివృద్ధిలయకా
ర ♦ ణుండును బర। తత్త్వరూపుఁడు నౌరమా ♦ ధవుఁడటంచు।
నెంచి కడు భక్తితోడ సే ♦ వించుచుంద్రు॥ ౨౭౨

సీ॥ ముఖ్యప్రద్ధునందుఁ దిరి ♦ మూర్త్యాత్మకుండౌటఁ; దరణి బింబ
మును గొం ♦ దఱు భజింత్రు। మఱికొంద ఱపుడుఁద ♦ న్మం
డలేక్షణదీక్షు; నూని హేమశ్మశ్రు ♦ యుతుఁడుఁగనక। కేశ
భాసితునద్ది ♦ నేశమండలమందె; సఁగుపూరుషుని భక్తిఁ ♦
దగభజింత్రు। వారిలోఁ గొందఱా ♦ సూరమండలవీక్షణముఁ
జేసి పాద్యాది ♦ కములఁ గొల్చి।

గీ॥ రేభుజింతురు; కొందఱు ♦ హీనభక్తిఁ। దప్తలోహంబుచే
ఫాల ♦ తలమున భుజ। ములనురమునందు మంతల ♦ లలిత
చిహ్న। ములనొనర్చి భజింతురు ♦ పూషునెడను॥ ౨౭౩

ఉ॥ యతివర! వీరికెల్లరకు ♦ నారయఁగా ననిశంబునీసమీ।
రితమువవేయుపాస్యము త ♦ రింపఁగ నెల్లరకిద్దియే యనా।

రతము నుపాసనీయము తి ♦ రంబుగఁ దద్రవిమండలంపు సం।
స్తుతి నెవచించు సచ్ఛ్రుతులుఁ ♦ దోరముగావలరారెడుం గడున్॥

గీ॥ పురుష సూక్తంబు నందును ♦ గరము భానుఁ। డేనిరూపింపగాఁ
బడి ♦ యెను మఱియును। "ఋతగు" మనురుద్రమంత్రమం ♦
దెసఁగు పురుష। శబ్దమును సూర్యపరమై యె ♦ సంగుఁజుండు॥

గీ॥ అరుణుఁడును సూర్యుఁడును భానుఁ ♦ డర్యముఁడును। రవి
యు విష్ణుండు నజ్లైహి ♦ రణ్యరేతుఁ।డుఁ దపనుఁడుఁ జం
డు్రఁడును మిత్రుఁ♦ డును దివాక। రుండు విష్ణుండు ద్వాదశ
చండకరులు॥ ౨౭౬

ఉ॥ సత్యముగాఁగ వీరలనె ♦ సంగెడు విష్ణుఁడె విష్ణుఁడెన్న నా।
దిత్యులయందు విష్ణుఁడన ♦ "దీప్తివహింతును జ్యోతిరాశిలో।
నత్యధికాంశుమంతుఁడన ♦ నౌర వినాఁగ రహింతు" నంచునో।
యత్యధినాథ! కృష్ణుఁడుద ♦ యున్మనువర్జునుఁ గూర్చి తెల్పెఁ దాఁ।

చం॥ జననము సూర్యునుండియె య ♦ జప్రముఖుల్గ నిరెల్లరున్నమ।
స్తనిగమసన్నిరూప్యత నె ♦ సంగుట సర్వసుహేతుభూతుఁడౌ।
టననిశము న్విము క్తికిఁగ ♦ డంగెడు నెల్లరకీర్త యీామయుం।
డనఁబడు సూర్యుఁడే కొలువ ♦ నర్హుఁడగుం జుమి సంయమీశ్వరా!॥

చం॥ అన నిటు సంయమిప్రవరుఁ ♦ డాడు "దివాకర! మూఢ! నానుడి।
న్వినుము మనంబునుండి జని ♦ నింగ నెఁ జంద్రముఁడియ్య భాస్కరుం
డును నయనంబునుండి యెజ ♦ నుస్నమవాప్తిని గాంచె నంచుఁ బ।
ల్కెను నిగమంబు దీని బరి ♦ కింపుము డెందమునందు బాగుగాన్॥

గీ॥ ఏది జన్యంబగునో? యది ♦ యే యనిత్య। త యగునను
తర్కవాక్య సి ♦ ద్ధాంతమునన। నిత్యునం దెట్లు బ్రహ్మత ♦
నెగడె? నిగమ। బలమున నటన్న వినుఁడీర ♦ లలుకఁ దొఱఁగి॥

మ॥ సకలామ్నాయ నికాయమెన్నఁగ వివ ♦ స్వన్నిష్ఠసద్బ్రహ్మబో।
ధక మౌఁజుమ్ము నిజమ్ముగా మఱియువా ♦ తమ్ముం గృశానుండును।
ష్ణకరుండు న్బలవైరి మిత్రియును వి ♦ శ్వస్వామి చౌనానఁ జూ।
వె కడున్ భీతిని వీచుఁ బొల్చుఁ దిరుగు ♦ న్వీక్షించు వెన్నాడడున్॥

మ॥ అనుచున్స్పష్టముగావచించె నిగమం ♦ బర్కుండు దానన్బ్రిమిం।
చును విశ్వేశునియాన నెప్పుడు నటం♦చుం డెల్లమాఁ గాదెఁ యీ
శుని భానంబుననే రవిప్రిముఖులై ♦ చ్చుంగా విరాజిల్లుచుం।
ద్రను వేదోక్తిని జేసి సూర్యునకు వే♦ దాత్మీయమా భానమున్॥

ఉ॥ స్రష్ట్రుదినాది యందున ని ♦ జంబుగ సర్వవియచ్చరాళికి।
న్సృష్టియగుం; దదంతమునఁ ♦ జేటగువారికి నెల్ల నట్టిదా।
దిష్ట పుటాదియుందుదియు ♦ ధీయుతులందురు కల్పమంచునా।
స్రష్టకుఁగల్ప యుగ్మమున ♦ రాత్ర్యహమాదివసంబగుంజుమీ॥

కం॥ అనుచు జ్యోతి శ్శాస్త్రం। బున రవిముఖ్యులకు నిక్క ♦ ము
గ నిత్యత లే। దని తెల్పఁబడియె నిట్టిత। పనునకు నజముఖ్య
జనక ♦ భావమెటులగుఁ? ॥ ౨౮౪

ఉ॥ అంబుజగర్భనిష్టుఁబర ♦ మాత్మని నొక్కని నేవచించు వే।
దంబులు గాన మీరలెడ ♦ ధన్వ్రతి నింగొని వేగఁబూర్వచి।
హ్నంబుల నెల్లమున్వ్వడి స ♦ దాచరణోత్సుకులై కడున్వ్విశు।
ద్ధంబగునట్టి యద్వయవి♦ధంబు నెఱింగి విముక్తినందుఁడీ॥ ౨౮౫

కం॥ అని శంకరసంయమితె। ల్పినవిని వారెల్లరపుడు ♦ పృథుతర
మా భ। క్తిని గురున కెఱఁగి వినుతిం। చి నెగడి రమ్మహితు
నకు సు ♦ శిష్యులయికడుఁ॥ ౨౮౬

శ్రీ శంకరసంయమి గణవరమునకు సశిష్యుఁడై పయనమగుట

గీ॥ అంత శ్రీశంకర యమీంద్రుఁ ♦ డచట నలరు। విప్రవర్యులచే
గౌర♦వింపఁగఁబడి। యాశ్రివచయంబు తోడరా♦ నచటినుండి।
యేగెఁబవనాశగుఱిచి జ ♦ యేచ్ఛతోడ॥ ౨౮౭

మ॥ త్రిసహస్రాత్రవులెల్లఁ గొల్చిరురు భ ♦ క్తిన్శంఖరావాళిచే।
త సువాద్యంబులచేతఁ దాళముల హృ♦ద్యస్తోత్రివాక్యంబుల।
న్లసదచ్ఛవ్య జనానిలంబులను ఘం ♦ టారావపాళి న్నిర
స్త సుఖ క్లేశుని నయ్యతి ప్రివరు హ ♦ ర్షంబొప్ప వేర్వేఱుగన్॥

శా॥ తత్తద్దేశ సమాగతుల్ద్విజులు వి♦ ద్వద్వంద్యుఁడౌ నయ్యమీ।
శోత్తంసున్భగవత్పదుంగని సుధా ♦ ర్ధోపేత విజ్ఞానసం।

పత్తింగూర్చెదు తత్సదుక్తి గతమా ♦ భావంబు నాలించివే|
చిత్తస్థైర్యమునందిపొల్చిరటఁ ద ♦ చ్ఛిష్యాగ్ర్యులై యెల్లరున్|

శా॥ ఆదండ్యగ్రణియిట్టులాశ్రవసమా ♦ హంబెల్లఁ దోరాఁగనా|
యాదేశంబుల కవ్వహంబుఁజని యం ♦ దందుంగడుందుర్మతి|
స్థా దీనాత్ములఁ బాలులన్నిజ శుభ ♦ వ్యాహారరాజింబరా|
మోదోపేతులఁగానొనర్చుచునుస ♦ మ్మోదాత్ముఁడైయంతటన్

గీ॥ ఆశ్రిత శుభదమునుగణే ♦ శాశ్రమంబు| నైన గణవరమను
పురి ♦ కరిగియచటి| కౌముదీధునిఁ గ్రుంకి వి ♦ ష్ణుపతినవ్య|
యుని భజించుచు నొకనెల ♦ యుండెనచట॥ ౨౯౧

సీ॥ గణనీయసద్గుణ ♦ గణులును బరపక్ష; వారణోద్యుక్త భ ♦
వ్యవచనులును| బౌద్ధవాదులుఁ బర ♦ పటుతర విద్యా ప్ర;
భేదులుఁ బంచార్చ ♦ నాదరులును| నగు పద్మపాదముఖ్యా
శ్రిపుల్దిగ్గజం; బులను విఖ్యాతిని ♦ బొందిరికడు| గురువాక్య
మును మౌళిఁ ♦ గూర్చి శిష్యుండను; డు నియతుండై యాశ్ర ♦
వనిచయమున|

గీ॥ కెల్లఁ బాకాదికముసల్ప ♦ నుల్లమందు| మోదమెసఁగంగవారి
జ ♦ పాదుఁడుఁబర| మాత్ముఁడగు దేశికునిఁగొల్చి ♦ యంత
నమ్మ| హాత్మునకు భిక్షమిడు భక్తి ♦ నవ్వహమును॥ ౨౯౨

కం॥ పిమ్మట సద్రసనంయు| క్తమ్మగునో గిరముశిష్య ♦ తతికెల్లను
ని| త్యమ్మును బ్రహ్మార్పణమని| నెమ్మదిఁదలఁచుచును దుష్టి ♦
నెగడఁగ నొసఁగున్॥ ౨౯౩

మ॥ యమివర్యుండగు నార్యపాదునకుసా ♦ ష్టాంగంబుగాఁగన్ప్రణా|
మములన్నాయమునందుభక్తిమెయిన ♦ మ్మాన్యాశ్రిపుల్సల్పిహ్మా
త్కమలమ్ములవీక్షసింప హస్తములఘ ♦ క్కాతాళములూనినృ
త్యముఁ గావింతురుసచ్చిదద్వయ శివుం ♦ దారిట్లుకీర్తించుచున్|

మ॥ పరిపూర్ణంబయి నుత్యమత్యసు ఖరూ ♦ పంబై చిదానంద మై
కరమునాశ్రిజలు బ్రహ్మమేనగుదు లో ♦ కంబిద్ధినాయందునన్|

వ్వలు న్ము క్తిని రొప్పమట్టులటుగా ♦ నన్నిధ్యాయిద్దంచునే।
దిరమారీతిని నిశ్చయించితిని బు ♦ ద్ధిపౌభవం బొప్పఁగ॥

గీ॥ నింగియటు స్థూలకారణ ♦లింగతనువు। లందు నన్ప్రష్టఁడనయి
నే ♦ నుండు నెపుడు। నట్టినాయందుఁదారసు ♦ తాదికమగు।
నట్టి సంబంధమేరీతిఁ ♦ బుట్టఁగలదు?॥ ౨౯౬

సీ॥ జలకణావళిచే న ♦ జస్రంబునంటఁగాఁ; బడనట్టి వారి జ ♦
పత్త్రిమట్లు। నేనుందు నెపుడును ♦ నానుండి పుట్టెన; నంత
యా ప్రకృతి యు ♦ నంతరంబు। పుట్టెను దద్గర్భ ♦ మున మ
హత్త్రొగి దాని; కి సగుణయా నహం ♦ కృతిజనించె। నయ్య
హంకృతికి బ్ర ♦ హ్మయు విష్ణుఁడునురుద్రుఁ; డును జనించిరి
గుణా ♦ ధ్యులయి వరుస।

గీ॥ సృష్టిసంస్థితిలయములా ♦ స్రష్టృవిష్ణు। రుద్రులవలనఁగడునయ్యె♦
రూఢిగాఁగ। మేను కార్యార్థులగువీరి ♦ చేనయినను। దద్దృద
యగుఁడనగు పర ♦ద్రష్టనేను॥ ౨౯౭

గీ॥ లోనవెలినెల్లమెడలను ♦ నేనయుంటి। నురుతరజ్ఞాన ఫలమును
♦ నొసఁగుదేన। నేనెసర్వమయుండను ♦ జ్ఞానమేనె। సర్వ
మునవుండు ♦ బ్రహ్మంబు సత్యమేనె॥ ౨౯౮

శా॥ సర్వాధారుఁడ సర్వసంగతుఁడ నే ♦ సర్వైక హేతుండ నే।
సర్వాతీతుఁడ సర్వవాసుఁడను సు ♦ జ్ఞానస్వరూపుండ నే।
సర్వంబే నిలమండలాంతర విరా ♦ జత్పూరుషుండన్నదం।
తర్యేవదిస్థుఁడ నద్వయుండ విగత♦ద్వంద్వుండ నేవాద్యుఁడన్॥

గీ॥ ఈశ్వరుండను నిత్యుండ ♦ శాశ్వతవిభు। వుండ సదుపాసక
విముక్తి♦ దుండనేన। శ్రుతులు నధ్వరములునవా ♦ రతము
నన్నె। తెలుపు నద్వైతునజునిఁగాఁ ♦ బలుతెఱఁగుల॥ ౩౦౦

కం॥ వేదాదులచే నెఱుఁగం। గాఁదగు ననుసత్యు నెదఁద ♦ గ నన్ని
తతము నీ। మేదినిధ్యానించు సుధీ। మేదురులకు ముక్తియణువు♦
మెయిలభియించున్॥ ౩౦౧

మ॥ సమమన్నింటను నద్భుతంబును బ్రశ ♦ స్తంబున్నదద్వైతమా

ద్వము నుత్కృష్టమునై యెసంగెడుమదీ♦యంబైనసంవిత్స్వరూ।
పమునున్లోన యమూదియుక్తుఁడగుచు ♦ న్భావించునాతండు శ్రీ।
ఘ్రిమెసర్వాత్మకుఁడై సమత్వమున సం♦కాశించునెల్లప్పుడుꣳ

గాణాపత్యమత విపాటనము.

మ॥ ఇటుల న్బాడుచు నృత్యమున్సలిపి వా ♦ రెల్లన్సమంబందియం।
తట నాచార్యసమీప భూమినిఘనా ♦నందాధ్యులై విశ్రమిం।
చుటయు న్వారలఁగాంచి దేశికుడు తు♦ష్టుండౌచు నిత్యంబునో
ప్పటయున్నన్గోని తత్పురీ నిలయ వి♦ప్రుల్వల్కిరీ రీతిగꣳ॥ 303

సీ॥ అంబరంబటు నిరా ♦ లంబమానద్వయ; బ్రహ్మంబువాఙ్మనః♦
ప్రముఖవృత్త్య। గోచరంబిలను న ♦ గుంగాదె యజ్ఞబో; ధముఁ
జేయ నిట్టి మ ♦ తమెటు యోగ్య। మగుఁగాన మీామతం ♦
బార్యుల కున్బాగు; గాఁదోఁపదింతని ♦ క్కంబుసుండు। వెన
దాని విడిపోటు ♦ విధముల నలరిగా; గాపత్యమనఁగఘ ♦
నత్వముఁగని।

గీ॥ యెల్లవేదార్థములచే వి ♦ హితమునై మా। నుజులకురుశాంతి
మోక్షంబు ♦ నుంద్రుతమగ। నొసఁగికడుఁ గ్రొలుమూదగు ♦
ననదృశమత। మును శుభావాప్తికై గ్రహిం ♦ పుఁడిపుడీరు॥

గీ॥ అవనిఁదుండైక దంతచి ♦ హ్నద్వయాంకి। తుఁడును శక్తియు
తుండునై♦తోఁచెడుగణ। పతిని దన్మూలమంత్రి జ ♦ పము సలు
పుచు। భక్తిధ్యానించు పాటుండె ♦ పడయుముక్తి॥ 30౫

మ॥ కమలభ్రాజిత హస్తయాచు సదలం♦కారాఢ్యయై స్వీయయా।
రమణీశేఖరఁ గౌఁగిలింపఁగఁ గడు ♦ న్రంజిల్లి విశ్వంపుస।
ర్గము వృద్ధిన్విలయంబుఁజేయుటకున♦శ్రాంతంబుఁదాహేతువౌ।
చు మహాభీష్టదుఁడైన విఘ్నపతి నీ♦శుస్భక్తి ధ్యానింపనౌ॥

చం॥ అనువచనంబునందునమ ♦ హాగణనాథుఁడె సృష్టిముఖ్యకా
ర్యనిచయ కర్తయంచును ది ♦ రంబుగ నీరితమయ్యె నంబుజా।
ననముఖహాని యందునను ♦ శాశ్వతుఁడై తగునీగణేశునం।
దున నిధియుక్తమేయగు శు్రి ♦ తుల్వినుతించెదు నీగణేశునే॥

చం॥ తగుగణనాథుఁడొక్కఁడె బు♦తంబుగ మున్నని తెల్పు వేదవా
క్యగతినిజేసి యీగణపుఁ ♦ డయ్యజముఖ్యుల కాదికారణం।
బగు జగదీశులౌ విధిము♦ ఖామరులెల్లఁ గ్రమంబుగా సృజిం।
చఁగఁబడి రమ్మహామహుని ♦ మాయనెనిక్కముగా యతీశ్వరా!

కం॥ అని పల్కెడు గిరిజాసుతుఁ। డనుగాణాపత్యునినుడి♦ నాలించి
సుధీ। ఘనుఁడార్యపాదుఁ డిటుప । ల్కెను వానింగుఱిచితానో♦
గిన్యుక్తముగాన్॥ ౩౦౯

కం॥ ఓగిరిజాసుత గజముఖుఁ। డాగణపతిరుద్రపుత్త్రుఁ ♦ డగుటను
నగుఁదా। నేగతిఁగారణముగ సుతుఁ । డేగతిఁ దనజనకుజనికి♦
హేతుతఁ గనెడిన్? ॥ ౩౧౦

ఉ॥ కావున బ్రహ్మమే నిఖిల ♦ కారణమైతగు భవ్యవేదవా।
క్యావళి సత్ప్రమాణమున ♦ నారయనీవనినట్టి పల్కుఁదా।
బావనమైన బ్రహ్మమునె ♦ బాగుగఁదెల్పెడు 'బ్రహ్మవే'తిము।
ఖ్యావిల హీనవాక్యనిచ ♦ యంబునఁజేసి ♦సునిశ్చితంబుగాన్॥

చం॥ అనియనునార్యపాదుఁగని ♦ యగ్గిరిజాసుతుఁడిట్లుపల్కెమీ
దునుడియమీంద్రనిక్కముగఁ♦దోఁచెదునైననునంకశూన్యుడౌ
జనుఁడు నిజేష్టదైవతము ♦ సన్నిధికింజన నెట్లు యోగ్యతం।
గనునో వచింపుఁడంచనఁద ♦ గన్యతివర్యుఁడు పల్కెనీగతిన్॥

మ॥ వినుమోమూఢమనస్క! బ్రాహ్మణకులా♦విర్భూతివేదోక్తకృ।
త్యనికాయాచరణోత్సుకత్వము శిఖా ♦ యజ్ఞోపవీతాదిధా ।
రణముల్విప్రతఁగూర్చు విప్రుఁడుఁగృతా♦ర్థత్వంబుఁదానింతమా
త్రనెకాంచున్గమిధాత్రిఁబ్రహ్మవృతిచేఁ♦దానందుఁబామండలిన్

గీ॥ వేదబాహ్యంబునౌ బురాణ ♦ వితతినింది। తంబునగువట్టి కర్మం
బు ♦ ధాత్రిలోన। ముక్తిపదమునఁ గల యర్థ ♦ మును నెఱుంగు।
బుధున కొనరింపఁ జనదుసు ♦ మ్ము నిజముగను॥ ౩౧౪

సీ॥ దళచతుష్కమునరా ♦ జిలి హేమనిభమైన; యట్టి మూలా
ధార ♦ మనెడు చక్ర। మునగణేశుఁడు వసిం ♦ చును విద్రుమా
కార; మైన స్వాధిష్ఠాన ♦ మనఁగనెసఁగు। షడ్దళ భ్రాజిత ♦

చక్రంబునందునఁ; జతురాస్యుఁడెసఁగు ద♦శదళ మగుచున్
నీలవర్ణంబునఁ ♦ గ్రాలెడు మణిపూర; కాఖ్యచక్రమునందు ♦
హరివసించు।

సీ॥ ద్వాదశ దళాఢ్యమగుచు నెం ♦ తయును బింగి। శోభనొప్పున
నాహత ♦ మనెడు చక్ర। మందు నిరతంబు భూతచ య♦ప్రభుఁ
డగు। రుద్రుఁడు వసించుఁ జుమ్మని ♦ ర్నిద్రుఁడగుచు॥ ౩౧౫

సీ॥ షోడశదళాఢ్యమై ధూమ్ర ♦ శోభతోడఁ। గ్రాలెడు విశుద్ధ
మనెడు చ♦క్రమున జీవుఁ। డలరుఁ గర్పూరరుచియాప ♦ హప్రి
దళయు। తమగునాజ్ఞాఖ్యమున నొప్పుఁ ♦ దాఁబరాత్మ॥ ౩౧౬

ఉ॥ మేననెలావసించెదుఁ జు ♦ మీగణనాథుఁడు దానఁజేసి సం।
తైనఁ బ్రయోజనంబు మహి ♦ నంకమున న్లభియింపదెన్నఁడున్।
దానివసించుఁ జుమ్మసత ♦ తమ్ముఁ బరేశుఁడు వేయిరేకులం।
జానగునట్టి చక్రమున ♦ సర్వనియామకుఁడయ్యుసాక్షియై॥ ౩౧౭

గీ॥ నిర్గుణుఁడు సచ్చిదానంద ♦ నిత్యరూపుఁ। డు నఖిలాతీతుఁ డఖి
లాత్ముఁ ♦ డు నఖిలోత్త। ముఁడు నఖిలవేద సంవిహి ♦ తుఁ
డగు నప్పు। రేశుఁ జింతింపుడు విముక్తి ♦ నెనయఁగలవు। ౩౧౮

చం॥ యమివరుఁ డీగతి న్దెలుప ♦ నగ్గిరిజాసుతుఁ డాలకించి శీ।
ఘ్రమె నిజచిహ్నమున్విడిత ♦ గన్గణ సంయుతుఁడౌచు నగ్గురూ।
త్తముఁడగు శంకరార్యునకుఁ ♦ దావరశిష్యతనంది పంచయు।
జ్ఞములను బంచపూజనము ♦ సక్తినొనర్చుచు నుండెనచ్చటన్॥

హరిద్రాగణపతిమత నిరసనము

గీ॥ వేగముగ నంతటనుహరి ♦ ద్రాగణపతి। మతవివాది యగు
గణకు ♦ మారుఁడనెడు। మఱియొకండరుదెంచి యు ♦ మ్మాస్కు
రీంద్రుఁ। గాంచి కడురుష్టుఁడగుచు నీ ♦ గతివచించె॥ ౩౨౦

సీ॥ ఓయతివర్య! మీ ♦ రోపికతోడఁగా; గాణపత్య మతమిదె ♦
న్నఁగన యుక్తమని తెల్పి చిరకాల ♦ మునను౦డి సుమతస్థ;
స్థుఁడగు ♦ గిరిజాసుతుని దదాశ్రి। తులఁగూడ నిపుడు భ్ర ♦
ష్టులఁగానొనర్చితి; రిదిమీకుఁదగునొకొ ♦ యుక్త మేగు। దెంచిన

నన్నువా♦దిగణగర్వఘ్నుని; గణకుమారాభిధుఁ♦గా నెఱుఁగుఁడు॥
గీ॥ గణపతి మతంబునందునఁ ♦ గలదె న్యాస। భావము వినుండు
తత్ప్రీతి ♦ పాదకమగు। మంత్రమునకుంగలట్టి స ♦ మంజస
మగు। నర్థమును సావధానమై ♦ యలరుమతిని॥ ౩౨౨
సీ॥ బ్రహ్మేంద్రవిష్ణు రు ♦ ద్రము ఖామరగణంబు; లకుఁ బతియు
నుపదే ♦ శకులయితగు। భృగుగురుశేష ప్ర ♦ భృతులకు
నుపదేశ; కుఁడు నొక్కమాఱు బా ♦ గుగవినుటనె। విద్యల
నెల్ల స ♦ విస్తరంబుగ నెఱిఁ; గెడి వారిలో నుత్త ♦ ముఁడును
విశ్వ। కర్తలకెల్ల ని ♦ క్కముగ జ్యేష్ఠుండును; బ్రహ్మలకుం
గూడఁ ♦ బ్రభువయితగు।
గీ॥ నట్టి గణపతి ధ్యానింతు ♦ మమితభక్తి। నతఁడు మానంస్తు
తులనెల్ల ♦ నాలకించి। వేగమాకార్య వితతి ని ♦ ర్విఘ్నముగ
నొ। నర్పుఁగావుతఁ బ్రీతిన ♦ నారతంబు॥ ౩౨౩
మ॥ ఇదిమంత్రంబునకైన యర్థమగుదం ♦ డీశాన! శానన్మహేం।
ద్రదివౌకః ప్రముఖాఖిల ప్రజకు నీ ♦ దేవుండెకార్యాళి నా।
ల్లఁదగన్నెన్వ్యఁతుసక్కందమందెసఁగుఁదె♦ల్లంబాగతిన్ధ్యానమీ
త్రిదశాగ్రగణ్యుని దిద్దియేసుఁడి విము♦క్తింగూర్చునిక్కంబుగన్।
ఉ॥ పచ్చని పుట్టమున్మొయిని ♦ బాగుగఁదాల్చినవాని నాద్యునిం
బచ్చని జన్నిదంబుగల ♦ వానిఁ జతుర్భుజునింద్రినేత్రుని।
న్విచ్ఛయవంద్యు నావనవ ♦ నేజవిలిప్త హరిద్రునంకుశా।
త్యుచ్చసుదండపాశు నభ♦యోజ్వలువిఘ్నపు నెన్నముక్తియా।
సీ॥ పీతవాసోధరుఁ ♦ బీతయజ్ఞోపవీ; తునిఁ జతుర్భుజుఁద్రినే♦త్రుని
హరిద్ర। చూర్ణవిభ్రాజన్ము ♦ ఖార్ణోజుఁ బాశాంకు; శధరు దం
డాభయ ♦ శయసరోజు। నిఖిలబుధస్తవ్యు♦నిఖిలామరాగ్రిణ్యు;
నిత్యునింగణపతి ♦ ని నవిరతము। భక్తితో నెవఁడెద♦ భావించి
పూజించు; నతఁడు ముక్తుఁడసంశ ♦ యముగఁ బుడమి।
గీ॥ నీతఁడే విశ్వమునకెల్ల ♦ హేతువగును। జముఖులంశస్వరూపులై
సంభవంబు। నితనినుండియె కాంచి ర ♦ క్కతనవిఘ్న। పతిని
సర్వ పితామహు ♦ భక్తిఁగొలుఁడు॥ ౩౨౬

గీ॥ ఏకదంతమురీతిఁ దుం ♦ డాకృతిఁ దగ(ఁ)। ద ప్తలోహంబుచే భుజ♦
ద్వయమునందుఁ। జిహ్నితుండగు వానికే ♦ చెలఁగునిక్క-।
ముగ విముక్తి మహోడ్లకుఁ ♦ బొసఁగదద్ది॥ ౩౨౮

చం॥ అనవుడు సర్వవేదియు ద♦యాబ్ధియునై తగునార్యపాదుఁడా।
తనిఁ గనిపల్కె నిక్కరణిఁ ♦ దథ్యమునీవనినట్టి దప్పరా।
త్మునకె సమస్వయించెను వి ♦ భుండతఁడాతఁడె విశ్వకర్తయా
ననిశము సర్వనాముఁడు గ♦ ణాధిపవాచ్యుఁడు నమ్మహేశుఁడే

గీ॥ అంశకంశికిని విభేద ♦ మమరకునికిఁ। జేసి సర్వాత్ముఁడగు తా న♦
చెలఁగురుద్రి। సూనుఁడై సర్వవిఘ్నని ♦ షూదనుండు। సర్వ
దుండును సర్వ సం ♦ స్తుత్యుఁడు నయి॥ ౩౨౯

చం॥ ఇలగణనాథ ముఖ్యులగు ♦ నేవురుమోక్షము నందఁగోరువా।
రలకు భజింపనర్హులు తి ♦ రంబుగఁ గానిశ్రుతుల్పురాణముం।
దలియునుదూ తెడిజ్ఞమిషు ♦ నంబుగఁదుండముఖాంకసంచయం
బెలమిమెయింధరించునయ♦ నెప్పుడుఁగానఁపొఁ అంగుమంకముల్।

గీ॥ పంచపూజా పరత్వంబుఁ♦ బంచయజ్ఞ। తత్పరత్వమునందియ♦
ద్వైతనిరతుఁ। డవయి 'బ్రహ్మాహమస్మి' యం ♦ చవిరతంబు।
నెదను భావింపుము విముక్తి ♦ నెనసెదీవు॥ ౩౩౧

చం॥ కడుదయ నిట్టులయ్యతి శి ♦ ఖామణిపల్కఁగ నాలకించి[illegible]
తఁడునురుభక్తి నగ్గురు ప ♦ దద్వయికింబ్రణమిల్లితాఁ బవి।
తుఁడు నిలఁబంచ పూజనప ♦ రుండును దత్కృపనై విశుద్ధ
మా। నెడఁదనునయ్యమిాశు భజి ♦ యించుచునందె సుఖంబు
నెంతయున్ ౩౩౨

గీ॥ గణకుమారకుఁ డిట్లు మ ♦ స్కరివరేణ్యు। చేత నిరసింపఁబడి
చన ♦ క్షిప్రముగఁ బ। రమగురునిఁ జేరి యంతహే ♦ రంబ
సుతుఁడ। నెడు మహోత్కుండు పల్కెన♦ ప్పుడిటుతాను। ౩౩౩

ఉ చ్ఛి ష్ట గ ణ ప తి మ త ని రా స ము.

సీ॥ యతివర్య! హేరంబ ♦ సుతుఁడను వాఁడనేఁ; జనుదెంచితిని
గణే ♦ శమతమునిట। నొంచితీరనుచు నా ♦ లించినిన్ను

జయింప; గణపతి మతమయు ♦ క్తనును చెట్లు। గాఁబల్కెఁ—తివి
మహా ♦ గణపతి మతమొక్కఁ; డును హరిద్రాగణే ♦ శుని
మతము మ। ఱొక్కండు మఱియును ♦ నుచ్ఛిష్ట గణపతి;
మతముమఱొక్కండు♦ మఱియునునవ।

గీ॥ నీతగణపమతంబు వె ♦ డియు సునర్ణ। గణపమతమును సంతా
న♦ గణపమతము। ననఁగ నాఱుతెఱఁగులనై ♦ వాగమమున।
గణపమత మొప్పునని చెప్పఁ♦గా బడేఁదగ ॥ ౩౩౮

గీ॥ ఇవియుఁ బదిరెండు తెఱగుల♦ నెసఁగెడుఁజూమి। వామదక్షిణ
ములనెడు ♦ నామములను। వామమనజ్ఞానమార్గమై ♦ వఱలు
దక్షిణామనఁ గర్మపథంబు సం♦యమివరేణ్య!॥ ౩౩౯

శా॥ నేనుచ్ఛిష్ట గణేశు సన్మతము స ♦ న్నిష్ఠన్భజింతున్యమీ।
శానా! దక్షిణ వామమార్గము లజ ♦ స్రంబొక్కఁడౌ తీరు గా
దీనం గ్రాలుటఁ జేసి ధాత్రినిస ము ♦ ద్దీపించెనుచ్ఛిష్ట వి।
ఖ్యానంబాదిని దీనికి న్సతము సే ♦ వ్యంబిద్దియేసున్మిలన్॥

గీ॥ పాశమంకుశమును గదా ♦ భయములుఁగర। వవజములనొప్పఁ
గ్రాలువా ♦ నిని ద్రిణయను। మహిత తుండాంచలనిపీత ♦
మధుకు భుజచ। తుష్టయుగణేశుని భజియిం ♦ తునెపుడేను॥

గీ॥ మహితమణిపీఠ నిష్ఠవా♦ మమగు నంక। మునరహించెను దేవి
నిం ♦ పుమెయిఁగౌఁగి। లించి తుండమున భగము స్పృ♦శించు
వాని। భక్తినశ్రాంతమును గణ ♦ పతిని గొలుతు॥ ౩౩ర

మ॥ అనుచుం దక్షిణవామమార్గములను♦ధ్యానంబు ధాత్రిం గ్రమం।
బునఁ జెప్పంబడె నంగమంగియునునై ♦ పొల్పారు నీరెంటనె।
ప్పును వామాతిశయంబె క్రాలుటనుపొ♦ ప్పారజుమ్మీజీవేశులం
దునఁ బొలెన్మతత్రైక్య సిద్ధి యతిసం♦దోహాగ్రి! వీక్షింపఁగన్॥

ఉ॥ కావున నిట్టి సన్మత యు ♦ గంబును గైకొని కుంకుమంబునా।
దౌవర ఫాలమందలఁది ♦ యాత్మకధీనముగా నెసంగు క।
ర్మావళి నాచరించుచు గ ♦ ణాధిపుఁగొల్చుచు నిట్టి సన్మతం।
బీవసుధం జెలంగదను♦ చెంతయు సంతసమున్వహించెదన్॥

గీ॥ మఱియు నీమతమందు ధ ♦ ర్మమొకఁడెసఁగుఁ। బురుషులెల్లను
నొకజాతి♦యు రమణులిల। నెల్లనొక జాతియౌట చే♦ నెల్లనాతు
లును♦ బురుష సంతతికి భోగ్య ♦ లన యతీంద్ర॥ ౩౮౧

చం॥ పురుషుల కంగనాతతికిఁ ♦ బొందువియోగమును న్మహీన్వతీ।
శ్వర! దురితంబుఁ గూర్పవు ని ♦ జంబుగనీఫికితండెనాథుఁడం
చరయఁగ లేదు సుమ్మొక ని♦యామకమెన్నఁడుగానియుంబర
స్వరవరసంగ ళంబయి యొ♦సంగు ముదా ప్తియె ముక్తియైతగుౕ

శా॥ ఆనందాత్మకుఁగాగణేశ్వరుని బ్రి ♦ హ్మాదుల్లదంశోద్భవు।
ల్గానాహ్నాయమునందుఁ దెల్పఁబడెను♦ త్కృష్టంబుగాఁగన్గణే।
శానుల్యాఖ్రి గణస్వరూపులు నజ♦ స్రింబైన మీకుంబ్రిణా।
మానీకం బని యంశకంశికిని భే♦దాభావమానానుడిౕ॥

చం॥ యమికులవర్య!రుద్రుఁడుగ ♦ ణాధిపరూపుఁడెకానియొండుగా
దు మహి“నకర్మణా” యనెడు ♦ తోరపువేదసదుక్తిచేతఁగ।
ర్మమునకు మోక్షహేతుతవి♦రాజిలుఁ ద్యాగసహిష్ణుతాదిచి।
హ్నములనుగూడువృత్తియుఁద♦నర్చు విముక్తికిఁగారణంబుగౕ।

కం॥ ఈదృగ్వృత్త్యవలంబన। మోదండీశ! యనుకూల ♦ ముచ్ఛి
ష్టగణేట్సాధుమతంబున కగుటను। మేదినినిదె ముక్తిరతస♦ మి
తికిఁగొనఁదగుౕ॥ ౩౮౨

సీ॥ అనిపల్కు హేరంబ ♦ తనయునితోనిట్లు; పల్కు సంయమి
సార్వ♦భౌముఁడంత। సురఁగ్రోలఁగారాదు ♦ పరనారిఁగవయ
రా; దనునివి మొదలైన♦యట్టి బహుని। గమవాక్యములచేఁ ♦
గడునింద్యమగుదాని; నూనిన మతమును ♦ నొగిసుఖంబుఁ।
గోరువారలు కడు♦ దూరంబుగాఁద్రోయ;వలయును మఱియుఁ
ద♦త్త్వవిదుఁడగుయ।

గీ॥ శివరున కెతా ‘నకర్మణే’ ♦ తి శ్రుతివచి। యించు మోక్షంబుఁ
గాని మ ♦ హిన్నురాపుఁ। డుఁ బరనారీరతాత్మకుం ♦ డునగు
పాప। కలితునకుఁగాదు సూవె ని ♦ క్కముగ నెన్న॥ ౩౮౩

సీ॥ మద్యపానాదులౌ ♦ నుద్యమంబులచేత; ముక్తిఁగాంతు మటం

చు ♦ మురిసిపలుకు। బెన్నదౌష్ట్యమెయ్యాన ♦ హీనదుఃఖము
నిచ్చు; గాన నీమతము శీ ♦ ఘ్రముగ వీడి। భూ సుపర్వుల
వాక్య ♦ ములవారిదయచే వి; నిష్కృతిఁ జేసికొ ♦ ని నిగ
మాఢ్య। గాములఁ బంచపూ ♦ జామనస్కులఁ బంచ; యజ్ఞాది
నిరతులు ♦ నగుచుమీర।

గీ॥ లనిశమాధార ముఖ్యంబు ♦ లైన చక్ర। ముల గణేశాదుల
నుధ్యాన ♦ మునొనరించు। చునజపామంత్ర నిరతులౌ ♦ చును
విముక్తి। నందుఁడీడెందముల నంది ♦ యంబువీడి॥ ౩౮౭

గీ॥ అనుచు యమివర్యుఁడు వచింప ♦ నాలకించి। రయమున ద్విజాను
మతిని హే ♦ రంబసూను। ముఖులు కృతనిష్కృతులయి యొ ♦
ప్పుచు యమీంద్రుఁ। గొలిచితద్దయ విప్రతఁ ♦ జెలఁగిరపుడు॥

నవనీతసువర్ణ సంతాన గణపతి మతక్రియ విధమునము

గీ॥ అంతమిగిలిన మూఁగుర ♦ య్యతివరేణ్యు! చెంత కేతెంచి
మ్రొక్కి-వ ♦ చించిరిట్లు। దేవ! జగమెల్లను గణప ♦ తి స్వరూప।
ముగను భావింతుమెపుడు వి ♦ ముక్తిగుఱిచి॥ ౩౮౯

గీ॥ ముక్తినిరతులకెల్ల సం ♦ పూజ్యమైన। యీమతక్రియమును
నెట్టు ♦ లీరలు నిర। సించితిరొ తెల్పుఁడనఁగ వ ♦ చించెసం
య। మీశ్వరుఁడు వారిగుఱిచి తా ♦ నివ్విధముగ॥ ౩౯౦

సీ॥ కడుమాధురీరల ♦ క్కారణంబుననిశ్చి; తంబగు శాస్త్రత ♦
త్వంబు వినుఁడు। పుట్టెఁ బూర్వంబునఁ ♦ బూరుషాధిష్ఠిత;
యగు సత్త్వకృతికి మ ♦ హత్తుసుండు। కలిగెదానికి నహం ♦
కారంబుఁ త్రిగుణాత్మ; కమగు నద్దియెరుద్ర ♦ కంజజహరి।
రూపమై తగెనందు ♦ రుద్రపుత్త్రులుగణేశ; శుఁడుఁ గుమారుఁడు
భైర ♦ వుఁడు ననంగ।

గీ॥ ఖ్యాతినింగని స్వస్వాధి ♦ కారనిర్వ। హణ నిరతులౌచు ధాత్రిఁ
బూ ♦ జ్యతమగాంచి। రందుగణపతికమరన్ను ♦ బృందసాధ్య। కార్య
ములనాదిపూజ్యత ♦ క్రాలుఁజుండు॥ ౩౯౧

గీ॥ కాననాధారముఖములు ♦ గణపతిపిధి। విష్ణుజీవపరాత్ములు ♦ విప్రు

లనిశ। ముదగుభజియింపఁదగు జ్ఞాన◆ముపాసఁగనియొ। డనిను
హరి గణపు శివు మృ◆డానిఁగొలువ॥ ౩౫౭

మ॥ అనుచున్సంయమివర్యుఁడాడవినితా◆రవ్వీరభద్రాదులా। య్యె
వఁ జిహ్నంబులనెల్ల వీడియమి శి◆ష్యత్వంబునుం జెందితు।
ష్టినిన ద్వైతమతాభిమానమునన◆క్షీణంబుగానందిథా।
త్రిని బంచామరపూజ నాదిరతులై◆ దీపించిరెంతేనియున్॥

శా॥ శ్రీమచ్ఛంకర సంయమీంద్రుఁడిటు కాం◆చీమండలస్థప్రజా।
స్తోమంబున్స్వవశంబుఁ జేసి విబుధ◆స్తుత్యంబుగాఁ గాంచిపూ।
ర్ణామోదప్రదమై తనర్చు పరవి◆ద్యాంఘ్రివృక్షామహాచిత్రము।
న్శ్రీమీఱనర్చియుంపఁ జేసియటఁ జే◆సెం దేవి కర్చన్విధిన్॥

మ॥ యమివర్యుండు నిజాంఘ్రివారిరుహసే◆వార్థాగతాంధ్రప్రజా।
సమితిన్సత్కృపఁజూచి వేంకటనగే◆శానుంగడున్భక్తిధ్యా
నముఁ గావించి విదర్భరాణ్ణగరికా◆నందంబుతోఁ జేరిభూ।
రమణార్చ్యంగొని భైరవార్చకులన◆ర్హాప్రజ్ఞులం జేసెఁదాన్॥

దిగ్విజయార్థ మాచార్యుని కర్ణాటదేశ గమనోద్యమము.

కం॥ కర్ణాటదేశయాత్రా। నిర్ణయుఁడగు సంయమీంద్రు◆ నింజూచి
విద। ర్భార్ణోధిమేఖలాపతి। తూర్ణంబుగ మ్రొక్కిభక్తి◆తోనిటు
పల్కెన్॥ ౩౫౮

చం॥ యమికులసార్వభౌమ! వినుఁ◆డాదృతితోఁడుతనానుడింబ్రియా
ణము నిపుడీ రొనర్పఁగ మ◆నంబున నెంచిన దేశమద్దితా।
నమిత కపాలిభక్తయుత◆మైతన రారుటమీఁకగమ్యరూ।
పమగున టెట్టుతా ననినఁ◆ బల్కెద నేఁగనినంత పట్టనున్॥

చం॥ శ్రుతులయెడన్వహించెదర◆సూయజగంబులకెల్లఁదామనా
రతమును హానిఁగూర్పఁగఁగ◆రంబుసముత్సుకతన్వహింతురం।
చితుల యెడన్విరోధము వి◆శేషముగా నెదఁబూనుచుందుర।
కృతమున మీఁదుసద్యశముఁ। గాంచిసహింపరటంగపాలికుల్॥

గీ॥ ఇట్లుధాత్రీధవుఁడు వచి◆యింపఁగవిని। యొగినధిక్యసుధన్వ
డై◆తగుసుధన్వుఁ। డనె యతీశ్వర! త్వద్భక్తుఁ◆డనయి నేనె।

సంగనెటుదుష్ట భీతినొ ♦ సంగుననుచు॥ ౩౫౯
కం॥ సకలాశ్రవయుతుఁడైతీ। ర్థకరాగ్రిణియంత వెడలెఁ ♦ దగ
నొగిఁ గాపా। లికజాలము గెలువఁగనది। క్రకచాఖ్యకపాలిదే
శి ♦ కవరుఁడు విసితొక్॥ ౩౬౦
ఆ॥ వె॥ వల్లకాటిభూతి ♦ నెల్లమేననలంది। కేలశూలముంగ♦ పాల
మూని। తన్నుఁబోలురీతి♦నున్నపల్వురతోడ। వచ్చిపలికెదండి
వర్యుఁగాంచి॥ ౩౬౧

క్రకచుఁడను కాపాలికునితోడి వివాదము.

ఉ॥ మేననుభూతిదాల్చితిరి ♦ మీరిదియుక్తమెకాని పావనం।
బైనకపాలముంగరము ♦ నందునఁ బూనక హేయఖర్పరం।
బూనితిరేల? యెక్కరణి♦ నుర్విఁగపాలిభజింతురీరు? మీ
పైనదయాపయోధియగు♦భైరవుఁడెట్లు కృపన్వహించెడిక్॥
గీ॥ రుధిరయుత మానవశిరస్స ♦ రోజములను। మద్యమున భైరవ
సపర్య ♦ మహితభక్తిఁజేయకున్న యెడం బ్రహా♦ర్షించునెట్లు?
స్వసమయాను మతోనొప్పు♦భవ్యుఁడతఁడు॥ ౩౬౩
మ॥ అనుచున్భైరవతంత్రితత్త్వమునన♦ య్యత్యగ్ర్యసాన్నిధ్యమం
దున నాతండు వచింపఁగావిని సుధన్వుండాతనిం "దుష్ట" యం।
చును నిందించి నిజాధికారి పురుషస్తోమంబుచేఁ ద్రోయఁజే।
సెనొగిన్సత్సభనుండి దూరముగ వి♦స్తీర్ణంపుఁగ్రోధంబునక్॥
కం॥ దానన్భ్రుకుటీభీతిక। రాననుఁడయి పెదవులదుర ♦ నతఁడు
పరశువుం। బూనియొగిమీశిరంబుల। నేసఱకక పేరనుందు ♦ నే
యనుచరిగెక్। ౩౬౫
చం॥ ఇటులతఁడాత్మవాసమున ♦ కేగిలయాంబుద భీకరార్భటు।
ల్పటుగతితోనొనర్చుచుఁ గృ♦పాణముఖాయుధధారులౌచు నెం।
చుటకుసనంఖ్యలౌచునున ♦ నూనరుపాంతరులౌకపాలురం।
బటురుషఁబంపె భూసురుల ♦ పైకిరయంబునఁదజ్జిఘాంసచే।
ఉ॥ వారలఁగాంచి భూసురుల♦ వార్యభయాకులు లౌటఁగాంచి వే।
దాశ్రయున్నిషంగియును ♦ ధన్వియుఁగంకటియున్మహారథ।

ఘోరమణోత్తముండనఁనె ♦ సంగుసుధన్వుఁడు సాశుగుండునై।
భూరితరంపురోషమునఁ ♦ బోయికలంచెశరాళివారలన్॥

చం॥ అరితతితో సుధన్వుఁడుర♦యంబుననొక్కటఁబోరుచుండభూ।
సురహననార్థమింక నొక ♦ చోఁ క్రకచుండవినీతుఁడంపస।
త్వరముగనే గుదెంచిరని ♦ వార్యులు వేవ్రురుసాయుధుల్యతీ।
శ్వరునెదఁ గొల్చుచుండెడు ద్వి♦జన్ముల చెంతకురోషయుక్తులై॥

గీ॥ శమివరానీకినీసకా♦శమున కేగు। దెంచునట్టి కపాలభృ ♦ త్సంచ
యంబు। దూరముగఁ గాంచి వ్యథితచి ♦ త్తులయివిప్రు। లెల్ల
శంకరగురునాశ్ర ♦ యించిరపుడు॥ 3౭౯

చం॥ అసిముసలాదికంబులగు ♦ నాయుధపాళినిబూని పాణుల।
న్వసవధియింపఁగాఁ దలఁచి ♦ విస్తృతమారుషతోడనట్టహా।
ససమితిఁజేయుచుండనదు ♦ సన్నిధిఁజేరినయాకపాలుర।
న్బసితముఁగానొనర్చెయతి ♦ వర్యుడు రోషభవాగ్నిచేనొగిన్॥

గీ॥ పుడమిజేఁడును నొగిహేమ ♦ పుంఖములగు। తనశరంబులచే
ఖండి♦తములగునరి। వదనజలజపఙ్తిచేతఁ♦గదనమహిన।
లంకరించియతికడక ♦ లరుచువచ్చె॥ 3౮౧

గీ॥ అంతఁ క్రకచుండు దనవారు♦ హతులగుటయుఁ। జెక్కు చెదరక
ద్విజులెల్లఁ♦జెలఁగుటయును। గనికడువిషణ్ణచిత్తుఁడై ♦ చూనొగి
మస్క। రివరుచెంతకు మరలన ♦ రిగె నతిరుష॥ 3౮౨

చం॥ ఒగిఁగనె దీవుసమ్మిచట♦ నోకుమతాశ్రియ! నాప్రభావము
న్బగఁగొని తిప్పెయిప్పనికి ♦ బాగుగనర్హఫలంబునందె దం।
చుఁగరమునంగపాలమును ♦ జోద్యముగాఁగొని తాక్షణంబుక
న్నుఁగవనుమూసిచేసెనుఘ♦నుండగుభైరవుఁగూర్చిధ్యానమున్॥

ఉ॥ భైరవ తంత్రవేదియుఁ గ ♦ పాలియునొక్రకచుండుధ్యానమా।
తీరున సల్పఁగానొగి సు ♦ ధీవరులక్కజమంద మద్యసం।
పూరితమై కపాలమది ♦ పొల్పెఁద దర్థము కోలిశిష్టమా।
వారుణినుంచి లోఁదలఁచె ♦ భైరవునాక్రకచుండువెండియున్॥

ఉ॥ మోళిలఁబ్రిసన్నుఁడయ్యెహుత♦ భుక్షునహేతి సమస్ఫురజ్జటా।

జాలి పృథుత్రిశూలి నర ♦ సంచయశీర్షకపాలమాలి మ
ర్త్యాలి భయప్రదాతి విశ ♦ టారవయుక్ప్రకటాట్టహాససం
శాలి మహాకపాలి క్రకి ♦ చప్రథితుండు తలంచుమాత్రలోన॥

గీ॥ క్రికచుఁ డవ్వేల్పునకు బ్రహ్మ ♦ క్షమున నెఱఁగి। త్రుంపుడు
భవత్సుభక్తి వి ♦ దోహినితని। దేవ! యన నాదు నాత్మయం ♦
దేవిధినపరాధి వైతని యతనిశి ♦ రం బెత్రుంచె॥ ౩౨౭

గీ॥ పరమగురుఁడంత సంహార ♦ భైరవునకు। నమితమగు భక్తితోఁ
బ్రణా ♦ మములసల్పి। వినయమెసఁగంగ నెల్లరు ♦ వినుచునుండఁ
బలికె నవ్వేల్పుతో యుక్తి ♦ కలితముగను॥ ౩౨౮

సీ॥ స్వామి! యిమ్మహి వేద ♦ సంచయంబునఁ బురా; ణములందు
నెట్టి క ♦ ర్మము వచింపఁ। బడెనో దానినె మాన ♦ వుఁడువిధి
గాఁ జేయ; వలె నెప్పుడును భక్తి ♦ కలితముగను। గర్మంబు చేతనే ♦
ధర్మంబు ద్విజులకు; సాధ్యమౌనని వాదు ♦ సన్మతంబు। ధర్మంబు
చేదురి ♦ తంబులెల్ల నశించు; నఘహాని జిత్తంబు ♦ నమలి
నమగుఁ।

గీ॥ చిత్తము విశుద్ధమగు నెడఁ ♦ జెలఁగువేగ। నాత్మసాక్షాత్కృతి
తగన ♦ టంచు నెల్ల। విప్రులసదస్సులందేను ♦ విపులరీతిఁ। దెలి
పితిని ఘల్లరకుఁదగఁ ♦ దెలియుభంగి॥ ౩౨౯

ఉ॥ అంతట నీదుభక్తుఁ డన ♦ నొక్కకచుండు దుమన్దురుక్తులన్
వ్వంతముమీఱఁ బల్కుచు న ♦ భాజనభాజన మిద్ది కాదటం
చెంతయుఁ గోప మొప్పఁగన ♦ హీనతఁ గొట్టిరి మామకాశ్రవు
ల్పుంతయు మేల్మి లేమిఁ గ్రిక ♦ చుండును నాగతుఁ జేసె నిన్నుఁదాన

కం॥ ఈ కయి సత్య మసత్యము। నోపరమ దయానిధాన! యోగి
నీవ మది। న్గోపింపక తగనారసి। యాపయి శాసింపుము నను
నందఱు నెఱుఁగన్॥ ౩౩౦

చం॥ ఇటుయమిచంద్రముందువచి ♦ యింపఁగ భైరవుఁడిట్లు పల్కె నీ
విటకుయతీంద్ర సత్తమ! మ ♦ హీసురులన్ని యమించి వేగఁ బ్రో
చుటకరుదెంచినట్టి సువి ♦ శుద్ధదయాంతరంగ శంకరుండవై

ప్పటికిని బూజనీయుఁడవు ♦ భాసుర వేదపదార్థగుండవుర్‌॥
కం॥ నీచేఁగృతమగుకర్మము। నా చేతంగూడఁదగనొ ♦ నర్పఁబడినయు
ల్లోచెలఁగుఁగాన బొర్హస్మా । ద్యాచారతఁగూర్పుమీాద ♦ య
న్నోరికొఁగిఁ॥ 3౮౨
గీ॥ వికలమగు కలియుగముద్భ ♦ వించినంత। నేయతీశ్వర! వారల ♦
కిచ్చువచ్చు। మాదిగినయ్యొను వృత్తినే ♦ మంత్రబద్ధు। డనయి
తోఁచితిఁగాని బాధ ♦ విధిగాదు॥ 3౮3
సీ॥ అనుచు సంయమివరే ♦ ణ్యుని తోడఁబల్కి భి; రవుఁడ త్తఱిన
గోచరత్వముఁగనె। నమ్మహామునివా ♦ క్యమ్ములనాలించి;
కాపాలికమతాను ♦ గతులగువటు । కముఖులెంతయుభీతిఁ ♦
గని శంకరయమీాంద్రు; పదకంజయుగళికిఁ ♦ బడియు రెండు।
తెలుఁగులనెలుఁగిరో ♦ దేవ! మూాఢులమైన; మముఁ బ్రోవుఁడీ
రాదరమునననుచు॥
గీ॥ దీనులై వేడఁగాఁ గృపా ♦ ధీయుఁగు శంకరయమివరయుఁ బావ
నులఁగవా ♦ రలనొనర్చు। శిష్యులకునాజ్ఞనిడె; నర ♦ సిజపదా
ది। శిష్యులునుదేశికానుజ్ఞ ♦ శిరములఁగొని॥ 3౮౪
ఉ॥ వేకువఁ గుంకఁగోరునటు ♦ విప్రసదధ్వగుణొనటు త్రిసం।
ధ్యాకరణ వ్రతంబు సతి ♦ తంబుదృఢంబుగ నూనునట్లుగ।
రీకమలాక్షవిష్ణుపహ ♦ రిప్రముఖేశులఁ గొల్చునట్టుల।
వ్యాకులచిత్తులై నటుల ♦ వారినొనర్చిరివత్తురైకదుర్‌॥
కం॥ వారును శంకరగురుపద। నీరజయుగమునకుభక్తినింబావను
లై। మాానసతులఁ జేసివెస। న్నారుఁడు రెల్ల శిష్య ♦ తంగని
రెలమిఁ॥ 3౮౬
గీ॥ అంతనచటికిఁగముదారు ♦ నాకృతియుగు। నట్టికాపాలికుండొక్కఁ ♦
డరుగుదెంచి। శిష్యసర్వులనడుమనా ♦ సీనుఁడైన । శంకరయ
మిఁగనియనెని ♦ శ్శంకనిట్లు॥ 3౮౭
సీ॥ ఖరికింపఁగలదెకా ♦ పాలికమతమందు; న్యూనత్వమునుమాటి ♦
యొక్కమతము। నందునాధిక్యంబు ♦ నక్కటవటుకాదు; లుని

జమతభ్రష్టు ♦ తనుగనిరిటు। జాత్యభిమాన సం ♦ సక్తులౌటను
నాకు; జాతితోఁ దత్ప్రయోజనము లేదు। దేహంబు లెల్లభౌ ♦ తిక
ములౌటను జేసి; జాతిభేదముఁ జెప్పఁ ♦ జాలఁ డెవఁడుఁ॥

గీ॥ గానమాకుఁ బ్రమాణము ♦ లౌను బ్రాహ్మ। ణత్వముఖ జాతు
లెపుడు నె ♦ న్నంగ రెండె। జాతు లెసఁగెడుఁ జూడ స్త్రీ ♦ జాతి
యనఁగఁ। బురుషజాతి యనఁగ నీ ♦ పుడమిలోన॥ 3౮౦

మ॥ ప్రకటానందము దేనిఁ గూడుటను సం ♦ ప్రాప్తించునో యట్టిభా
వుకమా హేతువుఁ బట్టి శ్రేష్ఠమయి యొ ♦ ప్పం గామినీజాతి యిం।
చుకయుం గమ్యయి దిద్దగమ్యయనుచీ ♦ క్షోణిన్విచారింపనే।
రికినిం గూడదు సమ్మతింపము పర ♦ స్త్రీసంగనిందోక్తినిన్॥

ఉ॥ ఎల్లరు స్వీయలే యగుదు ♦ రిక్షితిలో యమివర్య! కూడుట।
న్గల్లయఘంబు కల్గుట త ♦ గన్బ్రమదంబును బొందజీవుఁడుం।
దెల్లముగాఁ గఁ జర్మమును ♦ నిత్యముఁ జర్మముతోడఁ గూర్చియే।
యల్లరి నందుఁ? దృప్తియిదె ♦ యాఁజుమి జీవునకెన్నముక్తిగన్॥

శా॥ నారీపూరుషసంగతిం గలుగు నా ♦ నందంబె యాత్రైరవ।
శ్రీరూపంబగు దేహపాతమునఁ దు ♦ ష్టింజీవుఁ డవ్వేల్పునే।
చేరున్మోక్షమనంగనిద్దియె యమి ♦ శ్రేణ్యగ్రణీ! కావున।
న్నీరుం గైకొనుఁ డీమతంబు నొగిఁ బే ♦ ర్మిన్శిష్యసంఘంబుతోన్॥

చం॥ అనవుడు సంయమీంద్రుఁ డిటు ♦ లాతనిఁ గాంచి వచించు నో నిజం।
బు నెవచియించి నాఁడవిటఁ ♦ బొందికతోఁ బడఁగ నీదుతల్లియో।
వ్వనిసుత యోవచింపు ముధృ ♦ వంబుగ నావుడు "దీక్షితుండు నా।
జననికిఁ దండ్రి" యంచ తఁడు ♦ సంయమికిన్ వినితోడఁ జెప్పఁగన్॥

కం॥ అతఁ డెట్టు లిమ్మహీనిదీ। క్షితుఁడయ్యెనో నీవు గిన్న ♦ చింపు
మనుచున్ యతిపుం డతనిఁ నడుగఁగ నీ। గతివాతఁడు దెల్పఁదొడఁ
గెఁ ♦ గౌతుక మెసఁగన్॥ 3౮3

ఉ॥ తాళముఖావనీరుహాగ ♦ తంబగు మద్యము నాహరించి తాఁ।
గోరిలఁదుసుంత దానిఁదన ♦ కునప్రసవిత్వము దెంతయున్న మా।
ర్వాలికి నమ్మునెప్పుడతఁ ♦ డక్కట వమ్మహిదీక్షితుండునాఁ।

గాలలిఁ గాంచెఁ జన్మమున ♦ కాండము తన్ను నుతింప నెంతయున్॥

గీ॥ యతికులవరేణ్య! యాతని ♦ సుతమొనాదు। తల్లి యానంద
ముంబొందఁ ♦ దలఁచి చెంత । కేగుదెంచిన వారికి ♦ నెల్లమేని।
నిశితనుపుచుండునాపె మె ♦ ప్పొదునువారి॥ ౩౯౫

గీ॥ అవని నన్నునన్మత్తభైరవుఁ డటంచు । జనులుపలికెదరనఘ!
నా ♦ జనకుఁడును సు । రాశరుండనఁ బరఁగు ది ♦ వౌకసు
లును మద్యగంధమునఁ జలాయ ♦ మానులగుట॥ ౩౯౬

గీ॥ కాకఁ బూజ్యుఁడఁ జూడి సత్కు ♦ లీనుఁడనగు। నేను మీకెల్ల
రకు నమితా ♦ చీనమైన। యీమతంబు నెకైకొని ♦ నీమము విడి।
నిశ్చరానందముఁ గనుండు ♦ నిర్భయులయి॥ ౩౯౭

గీ॥ అనుచుఁ బల్కెడు కాపాలి ♦ కుని గుఱించి। పలికె సంయమి
వర్యుఁడి ♦ ట్టులిఁక నింత। నుండి చరియింపుమీ మహీ ♦ మండ
లమున। మూఢ! కాపాలిక! యథేచ్ఛ ♦ ముగను నీవు॥ ౩౯౮

గీ॥ రసనుదుష్ట మతస్థులా ♦ బ్రాహ్మణులను । దండనమొనర్ప నే
నాగ ♦ తుండనైతిఁ। గాని యొరులను శాసింపఁ ♦ గాదు కాన।
దూరముగఁ బొమ్ము తగదు నీ ♦ తోడఁ బలుక॥ ౩౯౯

చం॥ యమివరునోటనీనుడి [illegible] ♦ యల్వడు నంతనె శిష్యులెల్ల దు।
ష్టమతిని వానినెంతయు ని♦సన్గడు దూరముగాఁగఁ బట్టి లా।
గిమహిఁ బడంగఁ ద్రోచిరతి ♦ కిల్బిషమౌ మతినంత పీడి యు।
య్యమివరశిష్యవస్త్రనిచ♦యంబువహించుచునుండె నాతఁడున్॥

చార్వాక మతఖండనము.

గీ॥ అంత నాశ్రవ వితతి త ♦ న్నావరింపఁ। బ్రమథ సంవృతుఁడౌ
ఖండ ♦ పరశుఁబోలె। వఱలు సంయమి వసునిఁ జా ♦ ర్వాకుఁ
డొకఁడు। దూరమునఁ గాంచి తలఁచెనీ ♦ తీరుగనెద॥ ౪౦౦

సీ॥ అక్కట! దేహము ♦ ఖ్యాతీత శూన్యాత్మ; వాదుతౌ మూర్ఖ
లీ ♦ వసుధనెల్ల। నావరించిరి వారి ♦ దౌ సంగతిని జేసి; యన్యు
లుఁ గడు మూర్ఖు ♦ లైరి కాన। మూకుఁ గూడను దుష్ట ♦ మతి
యగుఁ జేరిన; నైనను వారిలో ♦ వగ్రిచారి। యగునట్టి సన్యాసి ♦

యాటనుండెనొక్కఁడ; య్యతిమెట్టెఁడో యిప్పు♦డరయవలయు।
గీ॥ నాకతఁడు లేశమేని వి ♦ వేకవంతుఁ। డైనటులఁదోఁచె నేనియు♦
వ్వానియెదుట। నుండి భాషింతుసుంత లే♦ కుండెనేని। ఇనెద
వచ్చిన తెఱఁగున ♦ సత్వరముగ। ౪౦౨
కం॥ అనుచిటులాతఁడు డెందం। బునఁ గడు యోజించి వేగ ♦ మున
మస్కరి నా। థుని సభఁజొచ్చి యతీశా। నునితో వచియించె
నిటు ♦నుల్వనిమెచ్చన్॥ ౪౦౩
సీ॥ యమివర్య! నీవు త ♦ త్త్వము నెఱింగితివేని; మోక్షలక్షణముఁ
దె ♦ ల్పుము తగుగతి। ముందు నాదువివేక♦ మును దెల్పెదను
వినుము; మహదాదిరూపియై ♦ యలరుజీవు। నకు దేహాలయమె యొ♦
న్నఁగ మోక్షమగుఁగాని; వేఱద్దియుంగాదు ♦ వెజ్జులు మృతి।
నందిన దేహియి ♦ లందనువును వెండి; యును బొందిచేరు నం♦
చును వచింతు।
గీ॥ రద్ది నిక్కంబుగా దబ్ధి ♦ యందులయముఁ। గనినధునులకు
మరల నా ♦ గమనమొదవు। నెడలమృతుఁడగు వాఁడును ♦
బుడమిఁబుట్టుఁ। గాన దేహికి మృతియె మో ♦ క్షంబుసుండు॥
ఉ॥ చచ్చిన యట్టివారికిల ♦ శ్రాద్ధముఖంబుల నాచరించుచో।
హెచ్చుగఁ దృప్తికల్గునని ♦ హీని దొలంగివచించు మూర్ఖుల।
న్మెచ్చఁగవచ్చు స్వర్గమును ♦ నిర్భరమౌ నరకంబుఁ బుణ్యుల।
త్యుచ్చతరాఘముల్వరుస♦నొందెదరంచును బల్కుచుంద్రహా
గీ॥ పుణ్యులును బాపులును స్వర్గ ♦ మును నరకము। బొందిని
దొలంగి నంతనే ♦ పొందితదను। రూప సుఖ కష్టములను వ ♦
రుసనటఁగని। యవి తలఁగధాత్రిఁ జేరుదు ♦ రందురహహ!॥
గీ॥ స్వర్గసుఖమును నరకక ♦ ష్టంబనంగ। గలదె యిటకంటె
నింక నొ ♦ క్కట సుఖంబు। వసుధఁగనువాఁడు పరఁగుఁదా♦
స్వర్గియనఁగ। గ్లేశ భోక్తయె సుమి నార ♦ కియనఁగనిల॥
ఉ॥ వృక్షమునుండియింక నొక ♦ వృక్షముఁ జేరెడు పక్షిఁబోలదే।
మోక్షముఖంబులెల్ల నుల♦ యంబునుభూతములందుఁబొందఁగా।

నాక్షణమందె జీవుఁడుర ♦ యంబున నేగెడు నొండుచోటికి।
న్దక్షత నంచువాకొనుట ♦ తప్పగునట్లు ప్రసంగ దెన్నఁడున్॥

గీ॥ రూపయుతమాటచే నేగ ♦ నోపుఁబక్షి। గాని జీవుఁడనష్టటా ♦
కాశమట్లు। రూపహీనుండగుటఁ జేసి ♦ యోపఁడరుగఁ। గాన
మాదుమతంబె యు ♦ క్తమగుఁజుమ్ము॥ ౮౦౯

కం॥ అనుచుం బల్కెడు చార్వా। కుని నవలోకించి యోగి ♦ కుం
జరుఁడీరీ। తిని బల్కె నెల్లరును విన। ఘనమగు సద్యుక్తివళులఁ ♦
గాఁ దానచటన్॥ ౮౧౦

సీ॥ శ్రుతిబాహ్యమగు నీదు ♦ మతమట్లుగావున; వినుమిావు నా
మతం ♦ బును దగుగతిఁ। బరమాత్మ నాఁగఁబె ♦ ల్పబఁడు
జీవుఁడు దేహ; ముఖ్యంబుల విభేద ♦ ముంగనుఁగడ। నాతండె సర్వ
భూ ♦ తాంతఃకరణ సాక్షి; యై యొప్పి కూటస్థుఁ ♦ డనఁగఁ
బరఁగు। నంతఃకరణవృత్తి ♦ యందుఁగూటస్థుని; దగు భాసమే
జీవుఁ ♦ డన నెసఁగు।

గీ॥ నెప్పుడంతఃకరణవృత్తి ♦ యెంతయునువి। శుద్ధమై లింగదేహం
బు ♦ పోలఁజేయు। నపుడె జీవత్వవిభ్రాంతి ♦ హాని జీవు। నక
గునని తెల్పునెల్లనా ♦ మ్నాయములిల॥ ౮౧౧

గీ॥ దేహపాతముననె వినుము ♦ క్తియగు ననెదు। నీవునుడియప్ర
మాణమా ♦ వేదమువచి। యించె జ్ఞానంబు ననెముక్తి ♦ యం
చుఁగాన। నసుఁడుయత్నింపవలయు జ్ఞా ♦ నంబు నంద॥ ౮౧౨

సీ॥ జ్ఞానాగ్ని యెవ్వరి ♦ కర్మంబులను నెల్ల; దహియించునో సనా
తనమయితగు। బ్రహ్మంబు వేగ వా ♦ రలు చేరుదురటన్న;
నుడియమానంబంచు ♦ నుడివెదేని। నీనుడిమాత్ర మె ♦ న్నిక
నెట్టులందెవు?; మిగులఁగుచ్ఛితమనఁ ♦ దగునుగాదె। యగ్నిచే
స్థూలదే ♦ హము దగ్ధమైనను; జీవుండు లింగ వి ♦ శిష్టుఁడగుచు

గీ॥ నరుగుఁ బరలోకమును గూర్చి ♦ యరయమాన। ముగఁదన
రెడి జ్యోతిష్టోమ ♦ ముఖ్యవాక్య। గణము చటుల జీవుఁడేగుఁదా ♦
గడ్డిజలగ। పగిది నింకొక మెయిఁ కంచుఁ ♦ బలికె శ్రుతియె॥

ఉ॥ వానికినైనసుతాదులగు ♦ వారలు శ్రాద్ధముఖార్ధకృత్యసం।
తానమొనర్పఁ గానలయు♦దారుణమై తగుప్రేతతన్వడం।
గానుపుణ్యలోకములఁ ♦ గాంచఁగఁబిండములన్నయాదిని।
ర్వాణమునందనీదగుఁ బు♦రాణములందిటు తెల్పఁగాఁబడెన్॥

గీ॥ అక్కతంబునఁ బదునేడు ♦ నంశములనె। సంకలింగతనువ్రతో
వి ♦ హంగమట్లు। చనును జీవుఁడు పరలోక ♦ మునకటంచు।
రూఢిగాఁదెల్పఁబడెఁగాన ♦ మూఢ! చనుము॥ ౪౧౫

చం॥ యమివరుఁడిట్టులాడవిని ♦ యాతఁడు వేసముబాసనంతవే।
గముగఁ బరిత్యజించి యవి ♦ ఖండదయాంతరుఁడైన యగ్గురూ।
త్తమునిపదద్వయంబునకుఁ♦దానురుభక్తిని మ్రొక్కితత్సకో।
శముల భరమ్ము మోసెడుల ♦ సన్మతి రాజిలెనంతనుండియున్॥

సౌగతునితోడి వాగ్వాదము.

గీ॥ అంత బలిసిన మేనితో♦వింతదోఁప। సౌగతుండొక్కఁడయ్యతి
సత్తముకడ। కరుగుదెంచి పరిణామమ్ము ♦ లాచరించి। పలికె
నెల్లరు వినఁగని ♦ ట్లిగిది నపుడు॥ ౪౧౭

చం॥ యమివర! మూఢభావమున ♦ నక్కట! యీజనమెల్లఁగర్మశీ।
లమగుచు నుండెఁ జూడఁగఁజె ♦ లంగదుభౌతికమైనయీశరీ।
రమునకు స్నానదానముఖ ♦ రంబులచేత విశుద్ధియెప్పుడు।
న్విమలుఁడుజీవుఁడౌ మెయిభు♦వింబడుమాత్రనెముక్తుఁడౌఁజుడీ॥

చం॥ తనువుఁదొలంగిపెండియును ♦ ధారణిజీవుఁడుపుట్టు దారుణం।
బున ననికొందఱందు రతి ♦ మూఢులు వారు ధనంబనంగమే
దినిఁ దనుముఖ్యజంబగున ♦ దృష్టముచే నొగిలభ్యమౌనుగా।
వునఋణభీతిఁజెందమునఁ ♦ బొందఁగనక్కఱలేద యేరికిన్॥

కం॥ తనుహానికలుగనవల। క్షణమైననులేమి ఋణము ♦ సలిపియు
నాజ్యంబునుగ్రోలవలయున నెడువ। చనమేమానమగుఁజుమ్ము
సంయమివర్యా!॥ ౪౨౦

ఉ॥ కావునమేనిఁ బెంచికొనఁ ♦ గావలయుంజామిసంతతమ్ము మే।
ధావికిలన్ ఋణంబున సు ♦ కారముగా నఖిలాదనోత్సుకుం।

డా విమలాత్ముఁ డేసుఖము నందుసుఖా ప్తియొసూ విముక్తినా
గావిలసిల్లుఁగావున సు ఖంబును బొందునరుండె ముక్తుఁడా॥

మ॥ అనుచుం బల్కెడు సౌగతుం గని యతీ శాగ్రేణ్యుఁ డిరీతిఁ బ
ల్కెను నీవాడిన దెల్ల వ్యర్థము నున శ్లీలంబు నా ధాత్రిఁజే
సిన దా కర్మఫలంబునంద నిగమ స్మృత్యాదులం జొ క్తమ
య్యె నిరాఘం బరలోక యానముఖ మా యీ దేహభృత్పాళికిన్॥

గీ॥ శాన ఋణముఖ్యములఁ జేయు వానికి జన | నము మరల ధాత్రినగుట ని క్కము దురిత పి హితమయినయట్టి యజ్ఞాన మలినొగివిడి। నిలుము సత్పథమునననఁ బలుకు నతఁడు॥ ౮౨౩

సీ॥ మునుసుగతుం డను మునివర్యుఁ డిలనెల్లఁ; గనుఁగొని మిగుల న క్క జమునంది। జగమున కెల్లలో న త్త్వంబుఁ జింతించి; ప్రా ణిసేవా తత్ప రత్వముగాని। ధర్మంబులందు ను త్తమ ధర్మ మనఁ బొప్పుఁ; జామ్మ ప్రాణ్యవిహింస నమ్మనంగ। నట్టి ధర్మంబుఁ జే పట్టి కపాలవి; వర్తనంబునఁ దగ వఱలెడేని।

గీ॥ నొగివిముక్తుఁడవగుదంచు నురుకృపనుప దేశ। మొనరించె నాకు న ది మొదలుగను। నమ్మహాత్ముని యానతి రమ్ము గాని। దేహులందెల్లఁ గరుణ వ ర్తింతు నెపుడు॥ ౮౨౪

చం॥ అరయ నహింస కన్న ఘన మైతగు ధర్మము లేమిఁ జేసి యా। ధరణిని నెల్ల వారికి స తమ్మను నాదగు నీమతంబె సా। దరముగ నూనఁగాఁదగుఁదిగ్దండివరేణ్య! యటాటనీవు స। త్వరముగ దీనినూనికడు ధన్యత నందుము శిష్యపాళితోన్॥ ౮౨౫

కం॥ ఇటులా సౌగతుఁడు వచిం। చుట వినిసంయమివరుండు చో ద్యంబుగ నం। తట నాస్య మెఱుపుఁగన పి। స్ఫుటముగ వచియించె నిటుకు బుద్ధివిడంగన్॥ ౮౨౬

ఉ॥ వే్రిలకు మూఢ! సౌగత! ధ రిత్రిని ధర్మము శానహింస నే। దాలివచించె "జన్నముల నాపశుహింస సుధర్మ" మంచు నె। చ్చొలలి సోమముఖ్య సవ నావళిలోఁ బశుహింసనాకరం। బీలలి వేదవాగ్గతుల కేయగు నొడ్లనవేత్త్యువిత్తుహిం॥ ౮౨౭

మ॥ శ్రుతినిందాపరులై సదాచరణ సం♦శూన్యాత్ములౌ వారలీ।
క్షితిఁబాషండులనంబరంగెదరు ల ♦ క్షింపంగవారెల్ల స।
త్కృతిదేవోద్భవులయ్యును న్నరకముం ♦ జెందంగలారబ్జజ।
క్షితిదాకన్వసియింతురందని మను ♦ క్ష్మాభర్తమున్నాడఁడే?॥
గీ॥ కాన బ్రాహ్మణ ముఖ్యంబు ♦ లైన వర్ణ। ములకునెల్లను నా మ్నాయ ♦ ముఖ్యములని। రూపితంబగు నాచార ♦ మేపరమ ను। మానమధముండగునునది ♦ లేనినరుఁడు॥ ౪౨౯
కం॥ యతివరునుడివిని యూసా। గతుఁడభిమానముఁదొలంగి♦ కదు భక్తియతీ। శితకెలఁగికరముఁదచ్చి। వ్రతతి న్సేవించుచుండె ♦ నదిమొదలుగఁదాన్॥ ౪౩౦

క్షపణకునితోడి జైనమత ఖండనము.

గీ॥ గోచి మాత్రంబు దాలిచి ♦ గోల యంత్ర। మొక్క కేలను బూని వే ♦ ఱొక్కచేతి। చేఁ దురీయాంత్రముఁగొనియ ♦ చ్చెరువుగ నొక। క్షపణకుండంతవచ్చి శం ♦ కరయమికనె॥ ౪౩౧
సీ॥ యమివర్య! వినుము చిత్రిమ్మునై పరమశోభ; నమ్మునై వెసంగెడు ♦ నాదుమతముఁ। బూర్ణసమయనామ ♦ మున నొప్పునే నీను;యంత్రింబులను సమ ♦ యప్రవర్త।కుండయిగ్రాలుమా♦ర్తాండుని బంధించి; కాలమెఱిఁగి ముజ్జ♦గంబునందు। శుభము నశుభము విస్ఫుటముగాఁదెల్పెదఁ; గాలంబుదైవమై ♦ కాలు నాకుఁ।
గీ॥ జాలఁడీశుండు నాదు ప ♦ క్షంబునొంప। ననవుడు యతీంద్రుఁడాతనిఁ♦గనితగ వచి।యించితి వహైగనిను ఁఖరీ ♦క్షింపవలయు। నంతవఱికిటనుండుమీ ♦ వనివచించె॥ ౪౩౨
కం॥ దానికి క్షపణకుఁడునునటు। లేనిలిచెదనిచట సంయ♦ మీశ్వర!మీదౌ। నానతినని యంగీకృతి। నూనియతీశాంతికమున ♦ నుండెనయమునన॥
సీ॥ మెయిమెల్లఁగడుమల ♦ మయమహాచుఁదోఁపఁగా; పీనమాత్రిముఁదాల్చి♦జైనుడంత। శూన్యలాంఛనుఁడును ♦ శూన్యపుంద్ర

కుఁడున్నై; బిందుపుండ్రమునాస్య • మందుఁబూని। చూచునెల్ల
రకుఁబి • శౌచమట్లురుభీతి; గొలుపుచు శిష్యులఁ • గలిసిసతత।
గర్హితకర్ముఁడై • "యర్హాన్నమ" యటంచు; బిగ్గరగాఁగడు •
మ్రగ్గడించు॥

